ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నా ఇమేజ్ దెబ్బతీసేందుకు వేలకోట్ల ఖర్చు: రాహుల్ 5లో

కొవిడ్‌తో రైళ్లల్లో తగ్గిన వృద్ధుల ప్రయాణాలు

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

29-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 299, పేజీలు : 10+6 వెల : 6.50



## హైకోర్టు ఉత్తర్వులపై స్టేకు
# సుప్రీం నో

### ప్రభుత్వానికి కొంత ఊరట, నిర్మాణ పనుల పరిమితిపై స్టే

**విజయవాడ, నవంబరు28, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అంశంపై ఎపి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు కొంత వరకు ఊరట నిచ్చింది. ఎపి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వలేదు. అయితే నిర్దిష్ట వ్యవధిలో రాజధాని నిర్మాణం పూర్తి చేయాలన్న ఆ కోర్టు నిర్ణయంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం స్టే ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టు ఈ విషయంలో ఇచ్చిన తీర్పుపై కీలక వ్యాఖ్యలు చేసింది. నెల రోజుల్లో కొన్ని పనులు, ఆరు నెలల్లో మరికొన్ని పనులు చేయాలని హైకోర్టు ఎలా ఆదేశిందని ప్రశ్నించింది. ప్రభుత్వాన్ని హైకోర్టు నడిపిస్తుందా? అని అడిగింది. కోర్టే అన్ని నడిపితే మంత్రివర్గం, ప్రభుత్వం ఎందుకని ఘాటు గానే వ్యాఖ్యానించింది. హైకోర్టు ఈ విషయంలో తన పరిధిని అతిక్రమించిందని సుప్రీం కోర్టు అబి ప్రాయపడింది. హైకోర్టు ప్రభుత్వాన్ని నడిపిస్తుందా? లేక పట్టణ ప్రణాళికాసంస్థా? అని వ్యాఖ్యానించింది. అభివృద్ధిని ఒకే చోట ఎలా నిర్వహిస్తారు. మరోచోట అభివృద్ధి చేయకూడదనడం ఎలా సబబు అని న్యాయస్దానం సూటిగానే ప్రశ్నించి నిర్మాణ పనులపై పరిమితులు విధిస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీం కోర్టు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అమరావతి అంశంలో ఇంకా లోతుగా అధ్యయనం చేయాలని అభిప్రాయపడింది.

రాజధాని ఎక్కడ ఉండాలనేదికుడా కోర్టు నిర్ణయించాలా? అని ఆశ్చర్యం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున మాజీ అటార్ని జనరల్ కెకె వేణుగోపాల్, శ్రీరామ్, నిరంజన్‌రెడ్డి వాదనలు విన్పించారు. రాజధాని ప్రాంత రైతుల తరపున సీనియర్ న్యాయవాది శ్యాందివాన్ వాధించారు. హైకోర్టు ఆదేశించిన ఆయా అంశాలపై స్టే విధించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు సుప్రీం కోర్టును కోరారు. దానికి సుప్రీం కోర్టు నిరాకరిస్తూ కాలపరిమితికి సంబంధించి ఇచ్చిన ఉత్తర్వులపై మాత్రమే స్టేఇచ్చింది. కేసు విచారణను సుప్రీం కోర్టు జనవరి 31కి వాయిదా వేసింది.



ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ రుణాల కింద రూ.200కోట్లు పైగా జమ

సకాలంలో చెల్లించిన రైతన్నలకు రూ.160.55 కోట్లు వడ్డీ రాయితీ

పంట నష్టపోయిన రైతులకు రూ.39.39 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ: సిఎం జగన్

## రైతు సంక్షేమానికి
# 1.38 లక్షల కోట్లు

**విజయవాడ, నవంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి :** రైతన్నలకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. రైతు ప్రయోజనాల కోసం గత మూడున్న ఏళ్ల తమ ప్రభుత్వంలో రూ.1,37,975.47 కోట్లును కేటాయించినట్లు సిఎం జగన్ వెల్లడించారు. 2022 జూలై-అక్టోబరు మధ్య ఖరీఫ్‌లో కురిసన అధికవర్షాలకు, వరదలకు పంట నష్టపోయిన 45,998 మంది వ్యవసాయ, ఉద్యానవన రైతులకు రూ.39.39 కోట్లు ఇన్‌పుట్ సబ్సీడీని తరుణం(సీజన్)ముగియక ముందే ప్రభుత్వం కేటాయించింది. వరుసగా మూడో ఏడాది వైఎస్సార్ సున్నావడ్డీ రుణాలను రబీ 20-21, ఖరీఫ్ 2021లో రుణాలు సకాలంలో చెల్లించిన 8,22,411 మంది రైతన్నలకు రూ.160.55కోట్లు వడ్డీ రాయితీ సోమ్ము ప్రభుత్వం కేటాయించింది. ఈ రెండింటి సంబంధించిన సుమారు రూ.200 కోట్లకు పైగా మొత్తాన్ని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాలకు జమ సిఎం వైఎస్ జగన్ చేసారు. ఈ మొత్తానికిగాను భారీ చెక్కు నకళును ఆవిష్కరించారు. తన కార్యాలయం వేదిక సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో ముందుగా ర్యాప్తంగా ఆయా జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులతో సిఎం జగన్ వీడియో కాన్పరెన్స్‌లో మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రకృతి వైపరిత్యాల వల్ల పంటలు నష్టపోయిన 21.31లక్షల మంది రైతన్నలకు ఇన్‌పుడ్ సబ్సిడీ అక్షరాల రూ.1,824.78 కోట్లు అందించిందన్నారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు రూ.1,180 కోట్లుతో ఈ రోజు అందించిన రూ.160.55 కోట్లు కలిపి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు వైఎస్సాఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు కింద 73.88లక్షల మంది రైతన్నలకు అందించిన వడ్డీ రాయితీ రూ.1,834.55 కోట్లు రైతులకు అందించామన్నారు.

రైతు మోమున చిరునవ్వులు విరిసితేనే రాష్ట్రం కళకళలాడుతుందన్నారు. రైతులకు అత్యంత ప్రయోజనాన్ని కలిగించే మరో శుభకార్యానికి శ్రీకారం చుట్టామన్నారు. రైతులకు నష్టపరిహారం అందించే విషయంలో ఏ తరుణానికి ఆ తరుణాన్నే ప్రామాణికంగా తీసుకుంటున్నామన్నారు. మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చూడుతున్నామన్నారు. రైతులు ఇబ్బంది పడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతుందన్నారు. రాష్ట్రంలో 62శాతం జనభా వ్యవసాయం మీద ఆధారపడిజీవిస్తున్నారన్నారు. అటువంటిరైతు ఇబ్బంది ≫2

# 'మార్గదర్శికి' నోటీసులిస్తున్నాం



## స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజి రామకృష్ణ

**విజయవాడ, నవంబరు28, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో చిట్‌ఫండ్‌ల్లో అత్యధికం భాగం నిబంధలను విరుద్ధంగానే నిర్వహిస్తున్నారని స్టాంప్స అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ రామకృష్ణ స్పష్టంచేసారు. ఇందుకు మార్గదర్శి చిట్‌ఫండ్స మినహాయింపు కాదన్నారు. ఈ సంస్థల్లో డబ్బుకు ఏ మేరకు భద్రత ఉందనే సందేహం ఉందన్నారు. మార్గదర్శి ఖాతాదారులకు డబ్బుకు భరోసా ఇవ్వగలిగే స్థితిలో ఉందో ఆలోచించాల్సి ఉంది. చిట్స్ నిర్వహణకు సంబంధించి స్పష్టమైన నిబంధనలున్నాయన్నారు. వాటిని అతిక్రమిస్తే నేరమవుతుందన్నారు. చిట్స్, లాటరీలు తదితర అంశాలకు సంబంధించి నిబంధనలను ఉల్లఘించడం చట్టాన్ని నిర్లక్ష్యం చేయడం అవుతుందన్నారు. సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర విభజన తరువాత స్టాట్యూటరీ డాక్యుమెంట్లు ఫైల్ చేయలేదన్నారు. మార్గదర్శి ఆర్థిక ≫2

## వివేకా హత్య కేసు బదలీపై
# రెండు రోజుల్లో స్పష్టత

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ వ్యవసాయశాఖ మంత్రి దివంగత వైఎస్ వివేకానందరెడ్డి కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని పిటిషన్‌పై ఒకట్రెండు రోజుల్లో తీర్పు ఇవ్వనున్నట్లు సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంఆర్‌షా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు విషయంలో తమకు స్వరాష్ట్రంలో న్యాయం జరిగే అవకాశాలు లేకపోవడం, సాక్షులపు బెదిరించే అంశాలు ≫2

# కలెక్టరేట్‌లో మహిళ ఆత్మహత్యాయత్నం

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 28, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 29వ డివిజన్ కార్పొరేటర్ తన స్థలం అమ్మేశాడని, ఎన్ని కార్యాలయాలు ఎన్ని రోజులు తిరిగినా న్యాయం జరగలేదని సోమవారం బాధిత మహిళ సత్తార్ మస్తానమ్మ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోబోయారు. విషయం తెలుసుకున్న నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, రూరల్ ఇన్‌చార్జ్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరంరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు తిరుమలనాయుడు బాధితుల వద్దకు వెళ్లి వారితో చర్చించి డీఆర్‌వో నారాయణమ్మ వద్దకు తీసుకెళ్లి సమస్య వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ముఖ్యంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మన స్థిరాస్తులు అలాగే ఉంటాయనుకోవడం భ్రమపడటమేనని, రైల్వేస్టేషన్‌లో బ్యాగులు గల్లంతయినట్లు స్థిరాస్తులు కూడా గల్లంతయిపోతున్నాయని ఆరోపించారు. నెల్లూరు రూరల్ పరిధిలోని చాణిక్యపురిలో నివసించే మస్తానమ్మ వలస కూలీలుగా ఉంటూ నెల్లూరు 29వ డివిజన్‌లో 48 అంకణాలు స్థలాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. 17 సంవత్సరాల ముందు ఆ ≫2



29-11Pg2exHMNWJQE:Layout 1 11/29/22 11:58 PM Page 1





గోవాలో జరిగిన ఇఫీ ముగింపు వేడుకల్లో సోమవారం కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ చేతులమీదుగా 'ఇండియన్ ఫిలిం పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' అవార్డును అందుకుంటున్న చిరంజీవి

# జీవితాంతం సినీరంగంలోనే ఉంటా: చిరంజీవి

## ఇఫీ వేడుకల్లో 'ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' అవార్డు అందుకున్న మెగాస్టార్

**పనాజీ, నవంబరు 28:** గోవాలో జరిగిన 53వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ముగింపు వేడుకలో మెగాస్టార్ చిరంజీవి 'ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ..తాను ఈ అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు. గతంలో నిర్వహించిన చలన చిత్రోత్సవాల్లో ఒక్క దక్షిణాది నటుడి ఫోటో లేకపోవడంపై చాలా బాధపడ్డానన్నారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు ఇఫీ, భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

'నేను ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించా. శివశంకర వరప్రసాద్ అనే నాకు..సినీ పరిశ్రమ చిరంజీవిగా మరో జన్మనిచ్చింది. చిత్ర పరిశ్రమలో 45 ఏళ్ల ప్రయాణం నాది. మధ్యలో ఓసారి రాజకీయాల్లోకి వెళ్లా..అప్పుడే సినిమా విలువ ఏంటో తెలిసింది..ఏ రంగంలో అయినా అవినీతి ఉండొచ్చు..చిత్రరంగంలో ఉండదు. ఇక్కడ టాలెంట్ ఒకటే ఉన్నతస్థాయికి తీసుకెళ్తుంది అని చిరంజీవి అన్నారు. తానీ స్థాయిలో ఉండటానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులే కారణమని, వారి ప్రేమకు తాను దాసుడనన్నారు. కొన్నేళ్ల క్రితం జరిగిన చలన చిత్రోత్సవాల్లో ఒకదానికి వచ్చానని చిరంజీవి గుర్తు చేసుకున్నారు. ఆ సందర్భంగా జరిగిన అవార్డు ఫంక్షన్‌లో దక్షిణాదికి చెందిన ఒక్క హీరో ఫోటో కూడా లేకపోవడం చూసి చాలా బాధపడ్డానన్నారు. ఇదొక ప్రత్యేక అవార్డు. ఈ క్షణం కోసం తాను దశాబ్దాల నుంచి ఎదురుచూస్తున్నానని చిరంజీవి అన్నారు. సినిమా ఎక్కడైనా తీయొచ్చు. కానీ, అది భారతీయ సినిమా అని గుర్తు పెట్టుకోవాలి. ఇప్పుడు ప్రాంతీయభేదాలుపోయి భారతీయ సినిమా అనే రోజు వచ్చింది. తనకు యువ హీరోలు పోటీ కాదని, తానే వాళ్లకు పోటీ అని, వాళ్లకు ఇక కష్టకాలమే అని చిరంజీవి నవ్వుతూ అన్నారు.

# నోటీసులిస్తున్నాం

≫ స్థితిపై అనుమానాలున్నా యన్నారు. ప్రతి చిట్ వివరాలు ఇస్తేనే వాస్తవం తెలుస్తుందన్నారు.ఒక చిట్‌కు సంబంధించిన డబ్బును ఇతర వ్యాపారాలకు వాడ కూడదని స్పష్టం చేసారు.అలా చేయగం ఆర్థిక నేరమవుతుందన్నారు.ఉషోదయ, ఉషాకిరణ్ సంస్థల్లో మార్గదర్శి పెట్టుబడులు పెట్టిందన్నారు.ఇందుకు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి.ఈ విషయంలో మార్గదర్శి ఖాతాదారులకు మోసగించిందన్నారు.ఈ విషయంలో సమాచారం అడిగితే మార్గదర్శి సహకరించడం లేదన్నారు.అంతేకాకుండా తప్పుడు ప్రచారాన్ని చేస్తోందన్నారు.తాము ఆ సంస్థ ప్రతినిధులను దుర్భాషలాడినట్లు ప్రచారం చేస్తోందన్నారు.చాలా రకాలుగా అక్రమాలకు పాల్పడినందున చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.వారం రోజుల్లో షోకాజ్ నోటీసులు ఇస్తామన్నారు.మార్గదర్శి అకౌంట్ల నిర్వహణ సక్రమంగా లేనందున స్పెషల్ ఆడిట్ చేయాలని ఆదేశించామన్నారు. ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశాలు ఇస్తామన్నారు. తెలంగాణా అధికారుల సహకారంతో హైదారాబాద్ సంస్థల్లో తనిఖీ చేస్తామన్నారు.మాకు ఏ సంస్థపైనా వివక్ష ఉండదన్నారు.2018లో కఫిల్ చిట్‌ఫండ్స్‌పై చర్యలు తీసుకున్నామన్నారు.2022 వరకు కపిల్ చిట్‌ఫండ్స్‌కు కొత్త చిట్‌కు అనుమతి లేదన్నారు.2018లో కుడా మార్గదర్శి బ్యాంక్ స్టేట్‌మెంట్ ఇవ్వలేదని ఐజీ రామకృష్ణ తెలిపారు.ఇవాళ్టికి కుడా మార్గదర్శి సెకండ్ అకౌంట్ వివరాలు ఇవ్వలేదని ఐజి రామకృష్ణ తెలిపారు,ఈ చిట్ ఫండ్ కంపెనీనే కాదు,ఇతర చిట్ సంస్థల విషయంలోను తమ శాఖ పరిధిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.తాము నిబంధనలను అధిగమిస్తున్నామనడంలో నిజంలేదన్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# డాక్టర్ జవహార్‌రెడ్డి

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



**విజయవాడ.నవంబరు28.ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరిగి ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి పదవి డాక్టర్ జవహార్‌రెడ్డికే ఖరారైంది.ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.దీంతో ప్రధాన మంత్రి ఎవ్వరనే అంశానికి తెరపడింది.ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవిలో ప్రస్తుతం కొనసాగుతున్న డాక్టర్ సమీర్‌శర్మకు ఎక్స్‌టేన్షన్‌పై కొనసాగుతున్నారు.ఆయన పదవి కాలంపొడిగింపు మాసాం తానికి ముగుస్తోంది.అయితే ప్రభుత్వం ఆయన పదవి కాలాన్ని పొడిగించాలని అభిప్రాయపడింది. అనారోగ్యకారణాలతో ఆయన అందుకు సుముఖత చూపలేదు.ఇటీవలే ఆయన హృదయ సంబంధ చికిత్స జరిగింది.ఆ తరువాతకూడా ఆయన విధి నిర్వాహణలో ఉంటూ కుడా స్పృహ తప్పే పరిస్థితులు సంభవించాయి.ఈ మధ్య సీఎస్ హోదాలో చివరిసారిగా సమీర్‌శర్మ తిరుపతి వెంకన్నను దర్శించుకున్నారు. ఆయన స్థానంలో యర్రా శ్రీలక్ష్మిని నియమించాలని ప్రభుత్వం తొలుత భావించింది. అనారోగ్య కారణాలు ఉన్నందున, ఆమెకుడా సీఎస్ బాధ్యతల నిర్వాహణకు అంగీకరించలేదు. ఈ క్రమంలో వైద్య ఆరోగ్యశాఖలోను, టిటిడిలోను, ఇతర ప్రభుత్వపరంగా కీలక బాధ్యతలు నిర్వహించి. ప్రస్తుతం సీఎంవో కీలకబాధ్యతను వ్యవహిస్తున్న డాక్టర్ జవహార్‌రెడ్డి అవుతారని ప్రచారం జరిగింది.అయితే ఆయన స్థానంలో గిరిధర్ అరుణిమేకు సీఎం అవకాశం కల్పించినట్లు బలీయమై కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే చివరి నిమిషాల్లో జవహార్‌రెడ్డికి ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ సోమవారం అధికారికంగా ఉత్తర్వులు వస్తాయనన్నట్లుగా అవి విడుదలయ్యాయి..జవహార్‌రెడ్డితో సీఎం జగన్‌కు అత్యంత సాన్నిహిత్యం ఉంది.



సోమవారం న్యూఢిల్లీలో వివిధ శాఖలతో ప్రిబడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# ఆత్మహత్యాయత్నం

≫ స్థలాన్ని కొనుగోలు చేశారని, స్థలం వీళ్లదేనని ఎమ్మార్వో కూడా సర్టిఫికేట్ ఇచ్చి ఉన్నారని, అందులో కొంత భాగం ఆక్రమణకు గురైందని అన్నారు. 2019 నుంచి ముఖ్యమంత్రి కార్యాలయానికి 15 సార్లు తిరిగారని, నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి 15 సార్లు తిరిగారని, అన్నింటికీ రసీదులు ఉన్నాయని వివరించారు. ఎవరు న్యాయం చేయకపోవడంతో తమ బిడ్డలతో కలిసి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి కూడా సిద్ధమైపోయారని బాధను వ్యక్తపరిచారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రక్షించాల్సిన వారే భక్షకులుగా మారిపోయారని, కష్టపడి సంపాదించుకున్న 48 అంకణాలు స్థలాన్ని ఆక్రమించి అక్కడ పెద్ద బిల్డింగ్‌లు కడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. వారి స్థలంలో ఉన్న చిన్న రేకులు ఇంటిని కూడా ధ్వంసం చేశారని, అధికారం శాశ్వతం అనుకుని ఒళ్లు తెలియకుండా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని ఒక దోమకాటుకే మన ప్రాణాలకు అపాయం ఉందని, అధికారాన్ని చూసుకుని విర్రవీగొద్దని హితవు పలికారు. పేదలపై ప్రతాపం చూపిస్తున్నారని అరాచకాలను సృష్టిస్తున్నారని ఇదంతా సరైన పద్ధతి కాదని, ఈ విషయంప కలెక్టరేట్‌తో చర్చిస్తామని అన్నారు. పేద మైనారిటీ మహిళ ఆత్మహత్య చేసుకునే స్థితికి ప్రభుత్వం తీసుకొచ్చిందని, అధికారులు పోలీసులు అందరూ కలిసి వారికి అన్యాయం చేశారని ఆరోపించారు. మస్తానమ్మకు న్యాయం చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. తక్షణమే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# రెండు రోజుల్లో స్పష్టత

≫ న్నందున మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత సుప్రీంకోర్టులో పిటిషన్ వేసారు.ఈ కేసులో సోమవారం విచారణ జరిగింది.ముందుగా వచ్చిన సమాచారాన్ని అనుసరించి ఈ రోజు ఈ విషయంలో తీర్పు రావాల్సి వుంది.అయితే తీరును ఒకటి లేదా రెండు రోజుల్లో వెల్లడిస్తామని సుప్రీం కోర్టు ధరా ్మసనం తెలిపింది.ఇదే సందర్భంలో ప్రధాన నిందితుడు ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సుప్రీం కోర్టులో సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది.కేసు బదిలీ అంశంపై తగిన నిర్ణయం తీసుకున్న తరువాతనే బెయిల్ రద్దుపై విచారణ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.ఈ అంశానికి సంబంధించి కేసును డిసెంబరు2కి వాయిదా వేసింది.

### వారం - వర్జ్యం

**29-11-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి అనూరాధ
షష్ఠి మ.03-30; శ్రవణం మ.01-28
వర్జ్యం సా.5-12 ల 06-41
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:28/11/22

| DAY - SINGAM SERIES Dr No:163 | DAY - KUIL SERIES Dr No:163 |
|---|---|
| 1st Prize Rs.100000/- 739982 | 1st Prize Rs.100000/- 249395 |
| 2nd Prize Rs.7000/- 21013 | 2nd Prize Rs.7000/- 42472 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13527 15688 54152 56077 62647 | 01678 02653 07103 08397 36301 |
| 71916 82324 85019 85186 86621 | 56809 63942 79657 88643 95880 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0598 1819 2426 2507 2584 3893 4322 | 0788 3535 5332 5447 5487 6914 7762 |
| 7281 7521 7671 | 8120 9089 9694 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0663 1183 1920 4904 5772 6034 6461 | 0554 0711 0782 1954 2835 3412 4245 |
| 7744 7998 8152 | 5475 7718 9678 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1536 3473 5260 6494 7662 9179 | 0046 2131 3609 4969 6344 7912 8806 |
| 0133 1597 3477 5285 6559 7672 9298 | 0215 2139 3706 5108 6531 7914 8853 |
| 0277 1708 3636 5313 6594 7721 9312 | 0263 2145 3792 5271 6539 7935 8877 |
| 0421 1760 3712 5540 6724 7836 9353 | 0508 2256 3822 5301 6579 7964 9147 |
| 0433 1890 3724 5614 6815 7852 9364 | 0542 2313 3954 5309 6734 7980 9405 |
| 0592 1903 3908 5673 6879 7926 9519 | 0577 2587 4134 5495 6994 8104 9409 |
| 0629 2218 4125 5906 6901 8036 9580 | 0589 2609 4158 5610 7037 8126 9424 |
| 0681 2602 4191 6025 7002 8123 9602 | 0858 2906 4205 5671 7136 8135 9719 |
| 0861 2842 4563 6038 7031 8442 9719 | 0962 2953 4259 5804 7176 8164 9781 |
| 1155 2940 4603 6054 7132 8472 9805 | 1047 3176 4287 5820 7439 8186 9984 |
| 1282 2959 4783 6181 7317 8479 | 1585 3204 4334 5822 7497 8318 |
| 1403 2971 4959 6244 7399 8506 | 1698 3420 4452 5925 7585 8354 |
| 1425 3014 5042 6304 7427 8577 | 1741 3480 4500 6009 7651 8398 |
| 1483 3262 5063 6307 7518 8789 | 1756 3483 4760 6019 7692 8514 |
| 1494 3312 5201 6462 7554 8836 | 2007 3549 4812 6071 7853 8569 |

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:28/11/22

| DAY - ROSA SERIES Dr No:163 | DAY - DEER SERIES Dr No:163 |
|---|---|
| 1st Prize Rs.100000/- 926587 | 1st Prize Rs.100000/- 529826 |
| 2nd Prize Rs.7000/- 46263 | 2nd Prize Rs.7000/- 70314 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09404 12520 28958 37185 45324 | 03116 11122 14770 20626 25642 |
| 56881 67633 76015 91068 96912 | 42360 77972 82889 96649 98565 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0925 2191 3958 4770 7001 7421 7625 | 1760 1782 1878 1916 2619 5640 6326 |
| 8232 8971 9400 | 7719 8658 9868 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0491 1996 2077 6225 6896 7010 7251 | 1912 2513 2999 4407 5275 5505 7439 |
| 7265 8334 9575 | 8880 9401 9693 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0031 1365 2900 3989 5622 7440 9348 | 0035 1397 3451 4619 6543 8091 9305 |
| 0051 1601 2948 4001 5764 7593 9373 | 0142 1419 3490 4710 6569 8398 9314 |
| 0052 1633 2997 4100 5780 7688 9402 | 0188 1677 3505 4804 6730 8545 9402 |
| 0121 1639 3143 4246 5819 7839 9560 | 0230 1779 3513 4990 6837 8607 9423 |
| 0356 1780 3147 4360 5869 7842 9606 | 0651 1858 3556 5131 6903 8674 9466 |
| 0506 1782 3164 4489 5934 8138 9734 | 0750 2258 3629 5133 7171 8700 9469 |
| 0582 1864 3203 4689 6009 8139 9846 | 0873 2303 3791 5308 7197 8995 9553 |
| 0678 1998 3312 4698 6049 8624 9862 | 0883 2462 3954 5334 7791 9092 9920 |
| 0939 2030 3328 4709 6176 8625 9893 | 1071 2718 4082 5361 7837 9106 9955 |
| 1003 2179 3354 4760 6290 8633 9998 | 1139 2939 4141 5449 7850 9133 9973 |
| 1048 2253 3409 5018 6455 8715 | 1229 3087 4193 5460 7923 9175 |
| 1094 2261 3631 5098 6612 8899 | 1288 3190 4318 5593 7974 9220 |
| 1115 2481 3644 5287 6978 8961 | 1303 3195 4544 5910 8008 9272 |
| 1164 2722 3669 5415 7162 9113 | 1358 3273 4575 6292 8043 9296 |
| 1181 2802 3919 5505 7258 9294 | 1377 3415 4576 6322 8066 9297 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:28/11/22

| DAY - THANGAM SERIES Dr No:163 | DAY - VAIRAM SERIES Dr No:22 |
|---|---|
| 1st Prize Rs.100000/- 457638 | 1st Prize Rs.50000/- 243154 |
| 2nd Prize Rs.7000/- 50275 | 2nd Prize Rs.7000/- 59521 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00354 18393 20222 31003 57412 | 14015 26616 28712 29426 39408 |
| 68122 75954 81314 85164 94784 | 44152 51729 69154 83122 98067 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0038 0197 0327 1981 2084 4264 4651 | 0020 0623 1083 2275 5734 5878 6039 |
| 5673 8927 9169 | 7281 8863 9150 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2425 3220 4909 5794 7859 8375 8432 | 2200 2767 4583 4685 5671 6078 7892 |
| 8821 8885 9217 | 8109 9537 9806 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1006 2742 4587 5806 7349 8706 | 0040 1791 3127 5124 6481 7437 9122 |
| 0119 1219 3023 4648 5907 7370 8795 | 0061 1864 3324 5217 6521 7506 9232 |
| 0172 1232 3314 4669 6139 7426 9246 | 0110 1925 3874 5245 6638 7633 9446 |
| 0180 1351 3448 4678 6333 7447 9496 | 0257 2010 3945 5287 6640 7674 9493 |
| 0184 1797 3682 4827 6444 7474 9510 | 0277 2171 3976 5305 6740 7815 9550 |
| 0247 1921 3798 4846 6472 7654 9529 | 0456 2186 3985 5447 6808 7828 9732 |
| 0298 2029 3846 4937 6490 7757 9678 | 0499 2201 4043 5463 6859 8035 9811 |
| 0535 2091 4048 5218 6552 7870 9841 | 0540 2211 4302 5556 6938 8118 9837 |
| 0689 2109 4106 5227 6726 7896 9904 | 0815 2336 4340 5794 6986 8213 9896 |
| 0727 2119 4134 5269 6776 8034 9946 | 0971 2383 4513 5903 7035 8262 9963 |
| 0757 2258 4177 5304 6920 8251 | 1026 2500 4672 6158 7081 8274 |
| 0820 2378 4269 5306 6971 8490 | 1066 2740 4748 6175 7124 8346 |
| 0830 2397 4343 5447 7012 8615 | 1429 2756 4777 6231 7148 8523 |
| 0904 2573 4429 5448 7153 8691 | 1497 3042 4949 6349 7272 8577 |
| 0907 2691 4496 5564 7198 8693 | 1656 3091 5055 6423 7356 8580 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:28/11/22

| DAY - NALLANERAM SERIES Dr No:163 | DAY - MANI SERIES Dr No:22 |
|---|---|
| 1st Prize Rs.50000/- 329733 | 1st Prize Rs.50000/- 744756 |
| 2nd Prize Rs.7000/- 86069 | 2nd Prize Rs.7000/- 89272 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08821 15653 25996 30161 40238 | 04781 25027 28571 62351 68932 |
| 55159 57362 93587 98947 99593 | 79817 81952 82825 88051 94494 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1308 1329 3392 3974 4516 5546 5903 | 0992 1430 3706 4315 4548 5673 6063 |
| 6479 7968 8565 | 7266 7840 8857 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0604 1952 3515 3837 4407 4896 6743 | 1911 4287 5452 5540 6060 6111 6622 |
| 9328 9877 9953 | 7063 7844 9643 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 1832 3192 4944 6225 7668 9002 | 0026 1543 3257 4330 5537 7083 9092 |
| 0054 2037 3436 5232 6305 7943 9057 | 0051 1577 3402 4434 5901 7151 9137 |
| 0311 2133 3458 5265 6415 8026 9123 | 0239 1582 3499 4629 5980 7163 9226 |
| 0460 2457 3491 5327 6457 8104 9223 | 0246 2058 3507 4677 6057 7205 9252 |
| 0541 2478 3495 5340 6512 8163 9258 | 0330 2159 3551 4908 6106 7239 9279 |
| 0664 2504 3553 5390 6684 8197 9436 | 0369 2191 3583 4920 6110 7310 9315 |
| 0849 2545 3647 5397 6787 8259 9582 | 0568 2194 3595 4980 6126 7315 9679 |
| 0994 2591 3710 5452 6801 8270 9584 | 0642 2218 3691 5033 6271 7349 9933 |
| 1025 2592 3866 5492 7026 8416 9604 | 0702 2295 3696 5042 6283 7391 9945 |
| 1041 2659 4013 5666 7042 8458 9655 | 0809 2333 3826 5183 6378 7426 9969 |
| 1195 2719 4246 5684 7080 8494 | 1005 2486 3839 5240 6569 7680 |
| 1235 2890 4583 5832 7287 8606 | 1089 2555 3954 5241 6580 7785 |
| 1258 2894 4621 5912 7329 8813 | 1142 2624 3995 5252 6724 7828 |
| 1345 3017 4659 6100 7352 8858 | 1276 2902 4270 5377 6736 8418 |
| 1824 3127 4780 6123 7360 8938 | 1481 3103 4297 5434 7014 8908 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:28/11/22

| DAY - KUMARAN SERIES Dr No:163 | DAY - VISHNU SERIES Dr No:163 |
|---|---|
| 1st Prize Rs.50000/- 643846 | 1st Prize Rs.50000/- 837542 |
| 2nd Prize Rs.7000/- 32399 | 2nd Prize Rs.7000/- 47878 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15192 21181 34350 35787 46460 | 05456 07362 21035 31408 31735 |
| 54855 62641 76104 82240 93163 | 45655 71552 78680 82167 95801 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0342 1042 2682 2802 3127 4478 6295 | 0770 2130 3900 4751 5702 7546 8333 |
| 7565 8908 8971 | 8346 8839 9683 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0378 1328 1928 3380 3539 3577 3590 | 0168 0223 2054 3207 6583 6692 6891 |
| 5547 5693 6394 | 8669 9775 9832 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0082 1670 3244 4394 5773 7060 8958 | 0015 1444 3015 4550 6755 8094 9037 |
| 0101 1689 3368 4413 5911 7284 9033 | 0068 1727 3088 4792 6778 8181 9059 |
| 0117 1791 3459 4483 6067 7336 9054 | 0072 1731 3152 4968 6832 8215 9275 |
| 0348 1795 3593 4524 6107 7389 9266 | 0246 1905 3276 5075 6973 8252 9300 |
| 0380 1834 3615 4652 6145 7393 9372 | 0533 2068 3284 5143 7005 8308 9364 |
| 0446 1992 3621 4703 6169 7731 9539 | 0583 2135 3335 5175 7168 8345 9554 |
| 0557 2200 3724 4846 6255 7929 9549 | 0623 2145 3508 5268 7231 8467 9565 |
| 0832 2343 3988 4967 6314 8005 9578 | 0954 2216 3675 5404 7416 8494 9654 |
| 0876 2347 4102 4981 6508 8006 9762 | 0959 2230 3848 5435 7522 8543 9752 |
| 0900 2354 4123 5014 6525 8472 9900 | 1029 2308 3920 5453 7533 8553 9813 |
| 0949 2367 4321 5151 6654 8594 | 1116 2622 4185 5740 7598 8560 |
| 0966 2829 4335 5156 6735 8812 | 1170 2706 4237 5881 7769 8712 |
| 1011 2885 4340 5572 6759 8822 | 1228 2742 4280 6484 7856 8850 |
| 1476 2887 4349 5715 6813 8860 | 1279 2792 4339 6676 7996 8994 |
| 1635 3089 4356 5718 7053 8915 | 1299 2948 4343 6744 8011 9028 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:28/11/22

| DAY - SWARNALAXMI SERIES Dr No:163 | DAY - LION SERIES Dr No:22 |
|---|---|
| 1st Prize Rs.50000/- 321304 | 1st Prize Rs.50000/- 386589 |
| 2nd Prize Rs.7000/- 65145 | 2nd Prize Rs.7000/- 75713 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19264 21704 32504 43479 54356 | 18342 29829 31918 42499 53417 |
| 65565 76193 76706 87277 98632 | 64153 75334 86147 97318 97899 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0822 1965 4398 4841 5039 6098 6615 | 0444 1014 2958 3358 6027 6488 7469 |
| 7658 9134 9920 | 8585 9185 9851 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0000 0261 0852 1114 2043 3801 4992 | 0811 2307 2709 3395 3424 6541 6684 |
| 5176 8572 9929 | 9396 9457 9874 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0026 1372 2876 4802 6483 7452 8876 | 0028 1363 2927 4292 6252 8360 9247 |
| 0042 1601 2904 4999 6547 7565 8884 | 0134 1439 2950 4343 6439 8377 9254 |
| 0204 1696 3046 5036 6686 7749 8914 | 0155 1458 2964 4422 6471 8482 9595 |
| 0477 1751 3179 5411 6688 7884 9069 | 0275 1559 3007 4750 6564 8498 9664 |
| 0621 1768 3268 5506 6698 7918 9402 | 0395 1643 3093 4761 6656 8534 9673 |
| 0629 1889 3276 5537 6741 7973 9431 | 0596 1660 3263 5081 6657 8562 9713 |
| 0737 1901 3611 5554 6783 8044 9473 | 0671 1841 3366 5278 7019 8616 9736 |
| 0763 2005 3761 6014 6815 8105 9625 | 0682 1986 3588 5353 7169 8687 9879 |
| 0771 2084 3799 6035 6821 8322 9656 | 0710 2005 3694 5489 7261 8725 9920 |
| 1028 2457 3923 6150 6838 8337 9691 | 0800 2058 3843 5637 7335 8787 9949 |
| 1038 2528 4073 6183 6971 8435 | 0813 2175 4078 5750 7370 8790 |
| 1165 2542 4322 6300 7063 8488 | 0902 2376 4097 5777 7445 8837 |
| 1226 2543 4417 6326 7110 8489 | 0995 2404 4216 5832 7623 8872 |
| 1229 2737 4621 6369 7320 8586 | 1212 2605 4217 6087 7779 9016 |
| 1254 2811 4801 6457 7446 8790 | 1298 2847 4224 6106 7914 9142 |

# 1.38 లక్షల కోట్లు




రైతులకు పంటనష్టం, వడ్డీలేని రుణాల చెల్లింపు సంబంధిత చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

≫ పడితే మొత్తం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ రోడ్డున పడుతుందన్నారు. ఇది తెలిసి కుడా గతంలో రైతు సంక్షేమానికి ప్రయత్నించలేదన్నారు,తమ ప్రభుత్వం రైతుల కోసం ఆలోచించినట్లుగా ఏ ప్రభుత్వం ఆలోచించలేదన్నారు. ఇవాళ మన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు.ఈ-క్రాప్‌ద్వారా పారదర్శకంగా సచివాలయాల్లో జాబితాను ప్రదర్శించి మరీ నమోదైన వాస్తవంగా బాధితులైన వారికి పంట నష్ట పరిహారం అందిస్తున్నామన్నారు.ఈ క్రాప్‌డేటా ఆధారంగా శాస్త్రీయంగా పంట నష్టాలు అంచనా వేయడం జరిగిందన్నారు.పారదర్శకతకు పెద్దపీట వేస్తూ సామాజిక తనిఖీని నిర్వహిస్తున్నామన్నారు. తద్వారా రైతు భరోసా కేంద్రాల్లో లబ్దిదారుల జాబితాల ప్రదర్శన జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలోనే రైతులు తమ వివరాలు చూసుకొని పేర్లులేకపోతే ఫిర్యాదు చేసుకునే వెసులుబాటు, పరిశీలనానంతరం పొరపాటు జరిగితే సరిదిద్దే కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. ఏ సీజన్ జరిగిన పంటనష్టానికి ఆ సీజన్ ముగిసేలోగా క్రమం తప్పకుండా ఇన్‌పుట్ సబ్ స్డీ నేరుగా రైతన్నల ఖాతాల్లోనే జమచేస్తున్నామన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 21.1లక్షల మంది రైతన్నలకు అందించిన ఇన్‌పుట్ సబ్సీడీ రూ.1,834.78కోట్లు అని తెలపారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక వంటి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా సంస్కరణలను తీసుకుని వచ్చిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఏ ఒక్క రైతు వ్యవసాయంపై పెట్టుబడి నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ దిశలో రైతు భరోసా కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో అండగా నిలుస్తోందన్నారు.వ్యవసాయరంగంలో ఆర్బీకెలు కీలకంగా వున్నాయన్నారు. వీటిని కేంద్ర బిందువుగా చేసుకుంటూ వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ళు జరుగుతాయన్నారు.,ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతాంగానికి అదే వ్యవసాయ తరుణంలో నష్ట పరిహారాన్ని చెల్లిస్తున్నామన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 39నెలల కాలంలో 52.38 మంది లక్షల రైతులకు రూ.25,971.33 కోట్లు మేరకు రైతు భరోసా లబ్ది, ఉచిత పంటల బీమా కింద 44,28లక్షల మందికి రూ.6,684.84 కోట్లు, ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన 2.34లక్షల మంది రైతులకు 1,834.78కోట్లు అందజేసామన్నారు. నేటి రూ.48,793.87 కోట్ల మేరకు ధాన్యం,7,156.00 కోట్లు మేరకు ఇతర పంటలను కొనుగోలు చేసామన్నారు.ఉచిత వ్యవసాయ విద్యుత్తు రాయితీ కింద కింద రూ.27,800కోట్లు,ఆక్వారైతులకు విద్యుత్తు రాయితీ కింద రూ.2,647కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన ధాన్యం సేకరణ బకాయిలు రూ..960కోట్లు చెల్లించామన్నారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన విత్తన బకాయిలు రూ.384కోట్లు కేటాయించామన్నారు.శనగరైతులకు బోనస్‌గా రూ.300కోట్లు కేటాయించామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ పథకాల కింద రైతన్నలకు జగనన్న ప్రభుత్వం అందించిన సాయం రూ.61.400.28కోట్లు కేటాయించామన్నారు.విత్తనాల సబ్సీడి కింద రూ.383కోట్లు బకాయిలను చెల్లించామన్నారు. విత్తనం నుంచి అమ్మకం వరకు రైతలకు తోడుగా ఉంటున్నామన్నారు. గ్రామాల్లో గిడ్డంగులు, ప్రాథమిక ప్రోసెసింగ్ సెంటర్లు, జనతా బజార్లు. నియోజకవర్గ స్థాయిలో సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్లు, ఈ ఏడాదిలో పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఉచిత విద్యుత్తు శాశ్వత ప్రాతిపదికన ఇవ్వడానికి 10వేల మెగా వాట్ల ప్రాజెక్టు టెండర్లు పిలిచినట్లు తెలిపారు.వ్యవసాయం రాష్ట్రానికి కీలక ఆర్థిక వనరుగా ఉందన్నారు.తదనుగుణంగా ఈ రంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే లక్ష్యంతోనే ప్రతి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు,రైతులు క్షేమంగా ఉండాలన్నదే తమ ప్రభుత్వఉద్దేశమన్నారు.ఆ దిశలోనే రైతులకు వ్యవసాయరంగంలో యాంత్రీకరణ దిశలో వినియోగించే పరికరాలను సైతం రాయితీపై ప్రభుత్వం అందిస్తుందన్నారు.అంతేకాకుండా రైతు బజారుల్లోను వీటిని వ్యవసాయ అవసరాలకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు, సూక్ష్మ సేద్యం, పండ్ల తోటల అభివృద్ధికి రూ.13.58లక్షలకు ప్రయోజనం జరిగే విధంగా రూ. 1,264.24 కోట్లు కేటాయించామన్నారు.ఆయిల్‌ఫామ్‌రైతులు 0.32 లక్షల మందికి రూ.85.47 కోట్లు, వైఎస్సార్ యంత్రసేవ కింద రూ.1,023కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ప్రకృతి వైపరీత్యాల నిధికింద రూ.2000కోట్లు,పంటల ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3000కోట్లు కేటాయించినట్లు తెలిపారు.రైతు భరోసా కేంద్రాల ద్వాం రైతులకు విత్తనం దగ్గర నుంచి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ వరకు ప్రభుత్వం సహకరిస్తోందని స్పష్టం చేసారు.వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఏపీ అగ్రిమిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి,సీఎస్ డాక్టర్ సమీర్‌శర్మ వ్యవసాయశాఖ ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య,ఉద్యానం,పట్టుశాఖ కమీషనర్ డాక్టర్ ఎస్ఎస్ శ్రీధర్,వ్యవసాయశాఖ కమీషనర్ పి.హరికిరణ్, రెవెన్యూశాఖ ఎక్ అఫిషియో డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వార్తాఫలం

**మేషం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శత్రువులు మిత్రులవుతారు.

**వృషభం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. దేవాలయాలు సందర్శిస్తారు.

**మిథునం:** తీర్థ యాత్రలు చేస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**సింహం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉద్యోగులకు స్థాన చలనం.

**కన్య:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. శుభ వార్తలు వింటారు.

**తుల:** సాహస నిర్ణయాలు అమలు చేస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. విశేష వస్తువులు కొనుగోలు.

**ధనుస్సు:** ఉద్యోగులకు స్థాన చలనం అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. చిరకాల కోరిక తీరుతుంది. గృహ ప్రాప్తి.

**కుంభం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. ప్రయాణం లాభిస్తుంది.

**మీనం:** కుటుంబ ఖర్చులు అధికం. దేవాలయాలు సందర్శిస్తారు. చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 64.63కోట్లు
మరణాలు-66.37 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 291
మరణాలు - 2

**తెలంగాణలో**
తాజా కేసులు- 2
మృతులు -0

# చెరువులు ఖాళీ: వ్యవసాయం ప్రశ్నార్థకం

## ఈ యేడాది సాధారణ వర్షపాతమే!

**శ్రీకాళహస్తి,నవంబర్ 28 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి ఇరిగేషన్ శాఖ పరిధిలోని చెరువులన్ని ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఈ ఏడాది వరుణుడు ముఖం చాటేశాడు. సాధారణంగా అక్టోబర్ నెలలో 230 మి.మీల వర్షపాతం కురవాల్సి ఉండగా ఈ ఏడాది 88 మి.మీలు మాత్రమే వర్షం కురిసింది. కాగా నవంబర్ సాధారణ సగటు వర్షపాతం 332 మి.మీలు కాగా ఇప్పటి వరకు కేవలం 250మి.మీలుమాత్రమే నమోదైంది. ఇక్కడి వాతావరణ పరిస్థితి దృష్ట్యా అక్టోబర్‌లో కురిసే వర్షాలతో నేల బాగా తడిసి కాలువలు పారి నవంబర్ మాసంలో కురిసే వర్షాలతో చెరువులు నిండేది. అయితే ఈ ఏడాది ఆది నుంచి వర్షం కురవటం లేదు. తుఫానులు కూడా ఆదుకోలేదు: గత దశాబ్దంగా ఈ ప్రాంతాల్లో ఈశాన్య రుతుపవనాల వల్ల వర్షాలు కురవటం లేదు. బంగాళాఖాతంలో ఏర్పడే అల్ప పీడనాలు, తుఫాన్లతో మాత్రమే వర్షాలు కురిసి చెరువులు నిండి పంటలు పండి గాదులు నిండుతున్నాయి. అయితే ఈ ఏడాది రుతుపవనాలే కాదు తుఫాన్లు



కూడా ముఖం చాటేశాయి. దాంతో ఈ ఏడాది ఈ ప్రాంతంలో వ్యవసాయం ఎత్తుభారంగామారింది. ఇప్పటికే బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. ఈ ప్రాంతల్లో ఇడ్లి,దోసెలకు వాడే బుడ్డోడ్లు బియ్యం ఇప్పటికే మార్కెట్లో 38 నుంచిరూ.40వరకు పలుకుతుంది. ఈ ధరలు కిలో రూ 28 ఉండేది ఒక్క నెలలో కిలోపై పది రూపాయలు పెరిగింది. చెరువులు 917. నీళ్లు 25శాతమే:- శ్రీకాళహస్తి ఇరిగేషన్ సబ్‌డివిజన్‌లో 917 చెరువులున్నాయి. ఈ సబ్‌డివిజన్ పరిధిలో 11మండలాలు ఉన్నాయి. మూడు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు కాళంగి,ఆరణియార్, స్వర్ణముః ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో చెరువులు ప్రాజెక్టుల పరిధిలో 1.06లక్షల ఎకరాల వ్యవసాయం సాగుతుంది. ఒక సీజన్‌లో పంట సాగు చేయటానికి కనీసం 20 టిఎంసిల నీరు అవసరం. ప్రస్తుతం చెరువుల్లో పరిస్థితి పరిశీలిస్తే కేవలం 25శాతం నీరుమాత్రమే ఉన్నట్లు ఇరిగేషన్ ఇఇ మదనగోపాల్ శనివారం తెలిపారు. అయితే ప్రస్తుతం తెలుగుగంగ పరివాహక ప్రాంతంలోని సుమారు 30 చెరువుల్లో తప్ప మిగిలిన చెరువుల్లో కేవలం 25శాతం నీరుమాత్రమే ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. దాంతో శ్రీకాళహస్తి,సత్యవేడు, కెవిబిపురం,తొట్టంబేడు,ఏర్పేడు మండలాల్లోని చెరువులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. మరి ఈ ఏడాది వ్యవసాయం సాగేదెట్టా? అని అన్నదాతలు ఆందోళనచెందుతున్నారు. అయితే బావులు, బోర్ల కింద వ్యవసాయం తప్ప చెరువుల కింద వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారింది.

# శిల్పగురు అవార్డును అందుకున్న కలంకారి కళాకారుడు

## - దక్షిణ భారతదేశంలో ఎపికే ప్రాధాన్యం



ఉపరాష్ట్రపతిచే శిల్పగురు అవార్డు అందుకుంటున్న శ్రీనివాసులు రెడ్డి

**శ్రీకాళహస్తి,నవంబర్ 28 ప్రభాతవార్త** :భారత ప్రభుత్వం 2019కి సంబంధించిన సంప్రదాయ కళాకారులకు అవార్డులను ప్రకటించింది. దక్షిణ భారత దేశానికి సంబంధించి శిల్ప గురు అవార్డు ఒక్కటే వచ్చింది, అది ఆంధ్ర ప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సంబంధించిన కలంకారి కళాఖండానికి దక్కింది. అవార్డులను సోమవారం న్యూఢిల్లిలోని ఆశోకా హోటల్‌లో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవంలో భారత ఉపరాష్ట్రపతి జగదీప్‌ధనకర్ ద్వారా కళాకారుడు శ్రీనివాసులురెడ్డి అందుకున్నారు. సోమవారం అవార్డుల ప్రధానోత్సవంలో కూడా శిల్పగురు అవార్డు బహూకరణలో ప్రథమ స్థానం ఆంధ్రప్రదేశ్‌కే ఇచ్చారు. భారతదేశంలోని కళాకారులకు ప్రభుత్వం అందించే సత్కారం, గుర్తింపు అవార్డులు. కలంకారికి విశేష గుర్తింపు: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కలంకారి కళ రాణిస్తుంది. ఇక్కడి కళాకారులకు జాతీయ స్థాయిలో అవార్డుల పంట పండించింది. అంతేకాక గతంలో శిల్పగురు అవార్డును కలంకారి కళాకారులు గుర్రప్పచెట్టి అందుకున్నారు. ప్రస్తుతం శ్రీనివాసులు రెడ్డికి అవకాశం దక్కింది. శ్రీనివాసులు రెడ్డి సుమారు 30 సంవత్సరాల పాటు కలంకారి కళలో రాణిస్తున్నారు. ఎన్నో రాష్ట్ర స్థాయి అవార్డులను అందుకున్న ఆయన చిరకాల వాంఛ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటం. ఆయన కల ఫలించింది. ఆయన చిత్రించిన నవగ్రహాలు, అష్టదిక్పాలకులు, శ్రీచక్రంలో అష్ట దిక్పాలకులు, దశావతారాలు, పద్మవ్యూహంలో అభిమన్యుని చంపే దృశ్యాలను చిత్రించారు. ఈ కళాఖండాలకు ప్రతిష్టాత్మకమైన, అరుదైన శిల్పగురు అవార్డు లభించింది, జాతీయ స్థాయిలో పది శిల్పగురు అవార్డులను ప్రకటిస్తే ఆంధ్ర ప్రదేశ్‌కు ఒక్కటి మాత్రమే లభించింది. తమిళనాడుకు రెండు అవార్డులు దక్కింది. పలువురి ప్రశంసలు: శ్రీకాళహస్తికి చెందిన కళాకారుడు శ్రీనివాసులురెడ్డికి జాతీయ స్థాయి శిల్పగురు అవార్డు లభించటం పట్ల స్థానిక కలంకారి కళాకారులే కాకుండా ఇతర సంప్రదాయ కళాకారులు కూడా అభినందించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం రాహుకేతుదోష నివారణ పూజలతో ధార్మికత వెల్లి విరిస్తుండగా సంప్రదాయ కళాకారులు కలంకారిలో రాణిస్తున్నారు. జాతీయ స్థాయి అవార్డులు సాధించి కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేస్తున్నారు.

# బిసిల అభ్యున్నతే ప్రధాన ఉద్దేశం:సిఎం వైఎస్ జగన్

### మహాత్మాజ్యోతిరావు జాతిమరువలేని మహనీయుడు - పూలే స్ఫూర్తితో బిసిల అభ్యున్నతికి కృషి - బిసిల కోసం అనేక సంక్షేమ పథకాలు - వర్ధంతి సభలో నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్త ప్రతినిధి:** బడుగు,బలహీనవర్గాల అణగారిన ప్రజల హక్కుల సాధన కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఆయన స్ఫూర్తితోనే బీసీలకు అండగా తమ ప్రభుత్వం నిలిచిందన్నారు. జ్యోతిరావుపూలే ఆదర్శాలు,ఆశయాలకనుగుణంగా తమ ప్రభుత్వ బడుగు,బలహీనవర్గాల సంక్షేమానికి పలు పథకాలను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు,బలహీనవర్గాల్లో మహిళలు చదువుకోవాలని ఆశించారన్నారు,దేశంతో మహిళా విద్య కోసం పూలే స్ఫూర్తితోనే తొలి మహిళా విద్యాలయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. సామాజిక తత్వవేత్త,ఉద్యమకారుడ,సంఘం సేవకుడిగా జ్యోతిరావు పూలే చేసిన సేవలను మరువలేమన్నారు. మహాత్మా జ్యోతిరావు వర్ధంతి సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి చిత్రపటానికి ముఖ్యమంత్రి జగన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ట్వీటర్లలోను,సీఎంవో వర్గాల సమాచారాన్ని అనుసరించి తన కార్యాలయంలోని పూలే చిత్రపటానికి సీఎం జగన్ ఘన నివాళిని అర్పించారు. పేదల సంక్షేమానికి, బడుగుబలహీన, అణగారిన వర్గాల సంక్షేమానికి కృషి చేసారన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర మహనీయుడు సైతం ఆయనను ఆదర్శనీయంగా తీసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు ఎసీ,ఎస్టీ,బీసీ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నా,ప్రధానంగా బీసీల అభ్యున్నతికి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు,బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సేవలందిస్తూ వస్తోందన్నారు,మంత్రివర్గంలో బీసీలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు..ఉప ముఖ్యమంత్రి పదవితో కలిపి ఏడుగురికి మంత్రివర్గంలో స్థానం కల్పించామన్నారు. బీసీలకుశాసన సభ స్పీకరు పదవినిచ్చామన్నారు..బీసీల స్థితిగతుల అధ్యయనం,వారి సమస్యలకు శాశ్వత ప్రతిపాదికన పరిష్కారానికి బీసీ కమీషన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. వివిధ పథకాల ద్వారా గత మూడున్నర ఏళ్ళలో మొత్తం సుమారు.2.90కోట్ల మందిపైగా బీసీలకు దాదాపు రూ.35000కోట్లుకు పైగా ప్రయోజనం కల్పించినట్లు చెప్పారు సంక్షేమ.పథకాల వారిగా బీసీ లబ్దిదారులకు కల్పించిన ప్రయోజనాన్ని గమనిస్తే జగనన్న అమ్మఒడి పథకం కింద1965589 మందికి రూ.2,948కోట్లుకు పైగా వైఎస్సాఆర్ చేయూత కింద 13,48 మందికి రూ.2,527.73కోట్లుకుపైగా వైఎస్సాఆర్ సున్నా వడ్డీ(మహిళలకు)కింద 48,38,886మందికి రూ.720.16కోట్లుపైగా వైఎస్సాఆర్ పెన్షన్ కానుక కింద 29,94,725 మందికి రూ.10,799.66కోట్లుపైగా వైఎస్సాఆర్ రైతు భరోసాకింద 23,29,754మందికి రూ.4,780.53కోట్లు, మత్స్యకార భరోసా కింద1,07,921మందికి రూ.210.39కోట్లు,జగనన్న వసతి దీవెన కింద9,30,004 మందికి రూ.1,683.92కోట్లు, విదేశీ విద్యాదీవెన కింద 425మంది రూ.22.,36కోట్లు,జగనన్న వసతి దీవెన కింద7,43,030మందికి 552.68కోట్లు,జగనన్న విద్యాదీవెన కింద కింద 930004మందికి రూ.1,683.02కోట్లు ,వైఎస్సాఆర్ వాహన మిత్ర కింద1,17,096 మందికి రూ.224.44 కోట్లు, లా నేస్తం కింద 708మందికి రూ.3.19కోట్లు,వైఎస్సాఆర్ నేతన్న నేస్తం కింద 71.980 మందికి ం ా . 3 2 3 . 31కోట్లు,ఎమ్ఎస్ఎమ్ఈ రీస్టార్ట్ ద్వారా 266మందికి రూ.10.63 కోట్లు, జగనన్న చేదోడు కింద 1, 88084మందికి రూ.188.08 కోట్లు, వైఎస్సాఆర్ ఆసరా కింద 42,59,599మందికి రూ.3.260 కోట్లు, ఆరోగ్యశ్రీ పరిధిలో4,02, 656 మందికి రూ.963కోట్లు, ఆరోగ్య ఆసరా కింద 69,751 మందికి రూ.56.28 కోట్లు, గోరుముద్ద కింద 17,53,646 మందికిపైగా రూ.224. 46కోట్లు పైగా వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ కింద14,77,840మంది రూ.912కోట్లు కేటాయించారు .వైఎస్సాఆర్-జగనన్న ఇళ్ళ స్థలాల పట్టాలు13,42,105 మందికి రూ.2,675.59కోట్లు,విద్యాకానుక కింద 21,95,057మందికి రూ.335. 64కోట్లు. మొత్తం అన్ని పథకాల మీద 2,71, 37,253 మందికి రూ.33, 424,06 కోట్లు ప్రయోజనం కల్పించింది. ప్రతి బీసీ కార్పోరేషన్‌కు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించామన్నారు,వృత్తుల పరంగాను, విద్యావిషయ కంగాను, ఆర్థికంగాను వారికి అండగా నిలుస్తోందన్నారు,బీసీలకు కులాల వారిగా కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తానన్న ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకున్నట్లు సీఎం జగన్ తెలిపారు. వాగ్దానానికి అనుగుణంగా బీసీ కులాలకు ప్రత్యేకంగా సంక్షేమ,ఆర్థిక సంస్థలు(కార్పోరేషన్లు) ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు,ఆయా కార్పోరేషన్లు నామినేటెడ్ ఛైర్మనులను ఏర్పాటు చేసామన్నారువచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు,పురుగు మందులు,ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఇప్పుడు ప్రతి



జ్యోతిరావు పూలే చిత్రపటానికి సీఎం జగన్మోహనరెడ్డి నివాళిని అర్పిస్తున్న దృశ్యం

గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు. ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయసహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు. ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు,సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంటే,మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు. అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఇదంతా కుడా జాయింట్ కలెక్టరు ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఇవన్ని కుడా రైతు భరోసా కేంద్రాల పరిధిలోకి తీసుకుని వచ్చే దిశలో చాలా అడుగులు ముందుకు వేస్తూ వస్తున్నామన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 7.2లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీటిపారుదల సౌకర్యం కల్పించడంతో పాటు మరో 23.5లక్షల ఎకరాలను స్థిరికరించేందుకు పోలవరం నుంచి నీటిని సరఫరా చేయలేమన్నారు.

# కెసిఆర్ అమలుచేసే పథకాలకు ఆటంకాలు రాకూడదు

## - తిరుమలలో తెలంగాణా బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం

**తిరుమల,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రంలో ప్రజల సంతోషం, సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన సాగిస్తున్నారని, తమ కమిషన్ పలు కీలకమైన అంశాలపై అధ్యయనం నిర్వహిస్తోందని తెలంగాణా రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు తెలిపారు. కమిషన్ చేస్తున్న అధ్యయనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు చెప్పారు. తెలంగాణా రాష్ట్రంలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ,కార్యక్రమాలు అమలుచేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దూరదృష్టితో అమలు చేస్తున్న పథకాలన్నీ ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని, ఆయనకు గొప్ప శక్తిని ప్రసాదించాలని శ్రీవారిని వేడుకున్నట్లు వకుళాభరణం తెలిపారు. తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు సోమవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమల వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ నుంచి ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. శ్రీవేంకటేశ్వరస్వామిని ఉదయం విఐపి బ్రేక్‌లో దర్శించుకున్న ఆయన స్వామివారి ఆశీస్సులందుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి శేషవస్త్రం బహుకరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.



# అల్లూరి జిల్లాలో 356 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు అత్యవసరం : జిల్లా పిడి సూర్యలక్ష్మి

**రాజవొమ్మంగి, నవంబరు 28, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 19 ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయాల పరిధిలో 356 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు అత్యవసరంగా గుర్తించడం జరిగిందని జిల్లా పిడి సూర్యలక్ష్మి అన్నారు. సోమవారం రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేసారు. ఉద్యోగులు హాజరుని పరిశీలించి, అంగన్‌వాడీ కేంద్రాలకు పెండింగ్ బిల్లులుపై ఆరా తీసారు.



అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ 356 మినీ కేంద్రాలను గుర్తించిన వాటిలో 110 మినీ కేంద్రాలకు ప్రతిపాదనలు పంపామన్నారు. జిల్లాలో ఏడు సిడిపిఓలు, మరో ఏడు ఏసిడిపిఓలు పోస్టులు భర్తీ కావాలన్నారు. జిల్లాలో 3,214 అంగన్‌వాడీ కేంద్రాలు పరిధిలో గర్భిణీలు 11,031 మంది, బాలింతలు 11,017 మంది, 7నెలల నుండి 3సం.లోపు వారు 57,027 మంది చిన్నారులు, 3సం. నుండి 6సం.లోపు చిన్నారులు 44,840 మందికి ప్రతీ రోజూ పోషకాహారం అందిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. జిల్లాలో 1,791 ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు, 1,423 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా వాటిలో 1,328 సొంత భవనాలు, అద్దెలేకుండా 218 భవనాల్లో కొనసాగుతున్నాయని అన్నారు. పాడేరు డివిజన్‌లో 130 అంగన్‌వాడీ భవనాలు నాడు.నేడు పథకంలో నిర్మిస్తున్నట్లు వివరించారు. పాడేరు డివిజన్‌లో 50 అంగన్‌వాడీ భవనాలను ఒక్కో భవనానికి రూ.5లక్షలు వంతున మరమ్మత్తులను చేయించనున్నట్లు పిడి అన్నారు. ప్రాజెక్టు కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పిడి సూర్యలక్ష్మి, సిడిపిఓ మణేమ్మ, సూపర్‌వైజర్ నాగజయలక్ష్మి, సిబ్బంది వీరబాబు, చక్రవేణి పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు నియామకాలకు నోటిఫికేషన్

## 6,100 కానిస్టేబుల్, 411 ఎస్ఐ పోస్టులు

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు నియామకాలకు నోటిఫికేషన్ విడుదలైంది. పోలీసు శాఖలోని వివిధ విభాగాలకు సంబంధించి మొత్తంగా 6,100 కానిస్టేబుల్,411 ఎస్ఐ పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. వీటిలో 315 ఎస్ఐ.,96 రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టరు,3,580 కానిస్టేబుల్(సివిల్), ఏపీఎస్పీలో 2,520 కానిస్టేబుళ్ళ పోస్టుల భర్తీకి నోటిషికేషన్ విడుదలైంది. అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నారు. కానిస్టేబుల్ పోస్టులకు జనవరి22న,. ఎస్ఐ పోస్టులకు ఫిబ్రవరి19న ప్రిలిమినరీ రాత పరీక్ష నిర్వహించనున్నారు. ఎస్ఐ పోస్టులకు డిసెంబరు14 నుంచి జనవరి18 వరకు దరఖాస్తులు స్వీకరించారు.

# పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సలహాదారునిగా పాతిరెడ్డి నాగార్జునరెడ్డి

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వానికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సలహాదారునిగా పాతిరెడ్డి నాగార్జునరెడ్డిని నియమిస్తూ ఆ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది ఉత్తర్వులు జారీ చేసారు. రెండేళ్ళ పాటు ఆయన పదవిలో కొనసాగుతారని సమాచారం. నెలకు రూ. లక్షకుపైగా వేతనం,వాహనం,కార్యాలయం సదుపాయం కల్పిస్తారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రభుత్వం తీసుకుని వస్తున్న సంస్కరణలు,తదనుగుణంగా అనుసరించాల్సిన విధానాలపై పాతిరెడ్డి నాగార్జునరెడ్డి మార్గ దర్శనం,,సలహాలు అంద జేస్తారు.

# ఎమ్మెల్యే ఇంటి వద్ద నుంచి ఎస్పీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ

### తోపుదుర్తితో కలిసి అడుగులేసిన పార్టీ శ్రేణులు

### - జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసిన పైలా నరసింహయ్య, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి

**అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో:** వచ్చే ఎన్నికల్లో ఓటమిని తప్పించుకునందుకు తోపుదుర్తి కుటుంబంపై అభాండాలు వేస్తున్న పరిటాల డౌన్‌డౌన్.. టిడిపి గూండాల్లా ఖబడ్దార్ అంటూ వైఈసపీ శ్రేణులు అనంతపురంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామంటూ టీడీపీ నాయకులు ప్రకటించడంతో సమాచారం అందుకున్న వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. వైసీపీ సీనియర్ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబునాయుడు సలహాతో పరిటాల సునీత, శ్రీరామ్ ప్రోద్బలంతో టిడిపి గూండాలు మా ఇంటిపై దాడికి వచ్చారని పోలీసులు సకాలంలో స్పందించి అడ్డుకున్నారని తోపుదుర్తి చందు ఎస్పీకి వివరించారు. వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తోపుదుర్తి చందు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో రాప్తాడులో గెలవలేమని తెలిసే పరిటాల సునీత,పరిటాల శ్రీరామ్ తదితరులు కలిసి నిత్యంప్రజాసేవ చేస్తున్న మా సోదరుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మా కుటుంబ సభ్యులపై దుష్ప్రచారాలు, అసత్యప్రచారాలు చేస్తూ వ్యక్తిత్వహరించే చర్యలకు పాల్పడుతున్నారన్నారు. మీకు మీడియా ఉందని ఇష్టం వచ్చినట్లు మామీద అబాండాలు వేస్తూ కథనాలు రాయిస్తుంటే మాకెంత బాధ ఉంటాది. గెలిచినప్పటి నుంచి ప్రజాసేవచేస్తున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపైన, మా కుటుంబ సభ్యులపైన లేనిపోని ఆరోపణలు చేస్తూ కథనాలు రాయిస్తే బాధకాదా..? మీ ప్రభుత్వంలో ఏర్పాటు కావాల్సిన ఫేజ్ కంపెనీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దాన్ని మీద రుద్దుతారా..? ప్రజలకు సేవ చేసుకుంటున్న ఎమ్మెల్యే అన్యాయంగా, దుర్మార్గంగా ఇలాంటికథనాలు రాయిస్తున్నారన్నారు. మా అమ్మ, నాన్న, ఇతర కుటుంబ సభ్యులను మనోవేదనకు గురి చేసే విధంగా కథనాలు రియిస్తారా.... ఇదేనా భవిష్యత్ తరాలకు నేర్పించేది.

వయసులో పెద్దోడిని చంద్రబాబుకు గౌరవిస్తాం. అపద్దాలు చెబుతూ దాన్ని నిజం అని నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నా రన్నారు. హైదరాబాద్ నవాబుల నగరం అనేది అందరికీ తెలుసు. అయినా చంద్రబాబు తానే నిర్మించానని చెబుతూ నమ్మించాలని చూస్తున్నారన్నారు. హైదరాబాద్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసింది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఐటి పార్కుకు శంకుస్థాపన చేసింది నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి. చంద్రబాబు చేయని వాటిని కూడాచేసినట్లు ఓ వర్గం మీడియాను అడ్డుపెట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వయస్సులో పెద్దవడు ఇలా అపద్దాలు చెబితే ఎలా..? న్యాయబద్దంగా ఉంటూ ఆదర్శంగా ఉండాల్సిన పెద్ద మనిషి వ్యక్తిత్వాన్ని హరించేలా జగన్‌మోహన్‌రెడ్డి మొదలు ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతున్నారు. గాలి నా కొడుకు అని మాట్లాడతారా..? చంద్రబాబు గురించి తాను మాట్లాడితే మీకు బాధ కలిగిందా..? మరి జగన్‌మోహన్‌రెడ్డి గురించి పశుభాష మాట్లాడితే మాకెంత బాధ ఉంటాది. భవిష్యత్తు తరాలకు నేర్పించేది ఇదేనా..? ఆ రోజు ప్రాణాలను ఫణంగా పెట్టి పరిటాల రవీంద్ర దౌర్జన్యాల మీద ఉద్యమించాం. ఈ రోజు కూడా ఇలాంటి దుర్మార్గులను ఎదుర్కొనేందుకు మా ప్రాణాలు వీడేందుకు కూడా సిద్ధం. మా జెండా.. అజెండా వైఎస్ఆర్ మాత్రమే.. వైసీపీ ఏ రోజు కూడా ఫ్యాక్షన్‌ను ఎంకరేజ్ చేయలేదన్నారు. 30 ఏళ్లుగా రాప్తాడు ప్రాంతం తీవ్ర అన్యాయానికి గురైంది. అనేక మంది హత్యలకు గురయ్యారు. రెండు కుటుంబాల మధ్య ఉన్న ఫ్యాక్షన్‌ను రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నాయి. వాటన్నింటినీ అధిగమించి ఈ రోజు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సస్యశ్యామలంగా పంటలు పండించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వంపైనా, ఎమ్మెల్యేపైనా ఉన్మాదంగా రాతలు రాయడం భావ్యమా.. అని వైకాపా నేతలు ప్రశ్నించారు.

# జిల్లాలో పంచాయతీలకు రూ. 21 కోట్లు నిధులు

## డిపిఓ కొండలరావు

**రాజవొమ్మంగి, నవంబరు 28, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 430 పంచాయతీలకు టైడ్, బేసిక్ గ్రాంటులో భాగంగా రూ.21 కోట్లు నిధులు విడుదల అయ్యాయని జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు అన్నారు. సోమవారం రాజవొమ్మంగి సచివాలయంలో అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో గల పంచాయతీ కార్యదర్శులుతో శానిటేషన్, త్రాగునీటిపై సమావేశం నిర్వహించారు. తదుపరి పాత్రికేయులుతో ఆయన మాట్లాడుతూ టైడ్ నిధులను త్రాగునీరు, పారిశుద్యానికి ఖర్చు చేయా లన్నారు. జిల్లాలో 22 మండలాల్లో 993 మంది గ్రీన్ అంబాసిడర్లకు సెప్టెంబరు నెలవరకూ 15వ ఆర్థిక సంఘ నిధులు నుండి రూ.2కోట్ల 21 లక్షల 75 వేలు జీతాలు చెల్లించామన్నారు. గ్రామాల్లో చెత్తను చెత్త సంపద కేంద్రాలకు తరలించడంలో విధులను నిర్వహి స్తున్నారని అన్నారు. జిల్లాలో 399 చెత్త సంపద కేం ద్రాలకు 249 పూర్త య్యాయని, 31 కేంద్రాల నిర్మాణానికి అను మతులు రావా లన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, రంపచోడవరం డియల్‌పిఓ వివేక్, ఇఓపిఆర్డీ ఐ.వి. వి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఆకుల మల్లేశ్వరరావు, బాలశివప్రసాద్, సుదీర్ పాల్గొన్నారు. 1,000 లీటర్లు బెల్లం ఊట ధ్వంసం చేసిన పోలీసులు అల్లూరి జిల్లా రాజవొమ్మంగి గ్రామస మీప అటవీ ప్రాంతంలో సారా తయారీకి సిద్ధం చేసిన 1000 లీటర్లు బెల్లం ఊటను జెడ్డంగి ఎస్ఐ షరీఫ్ ఆధ్వర్యంలో దాడులు చేసి ధ్వంసం చేసి పాత్రలను పోలీ స్టేషన్‌కు తరలించారు.




**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

Finkurve Financial Services LTD., through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd., వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : 02.12.2022 వ సమయం 10 గంటలకు 12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

SRIKAKULAM VIZAG: SRIK-Y4U4, SRIK-VVA1, SRIK-LQ4M, SRIK-L0YW, SRIK-01616, SRIK-13935, SRIK-74913, SRIK-30089, SRIK-64735, SRIK-99040, SRIK-57116.

VIZAG : VIZA-SAH3, VIZA-KUXY, VIZA-S4DZ, VIZA-9JW7, VIZA-VGYA, VIZA-JS1N, VIZA-9AT1, VIZA-2X03, VIZA-I66R, VIZA-90DU, VIZA-OC02, VIZA-XPF7, VIZA-XL04, VIZA-L84W, VIZA-YIV0, VIZA-7Q6Q, VIZA-B2MA, VIZA-E7HV, VIZA-HLJS, VIZA-6FU5.

For More Details, Please Contact: VEERA BHADRARAO, Mob. 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

వార్త

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్ రోగర్స్

# విస్తరిస్తున్న ర్యాగింగ్ భూతం!


ఎన్ని చట్టాలు చేసినా, కఠిన చర్యలు తప్పవని కేంద్ర,రాష్ట్ర పాలకులు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతంవదిలిపెట్టడం లేదు. పాలకులు ఎంత తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేసినా ఈజాడ్యం ఆగకపోగా విస్తరించిపోతున్నది. చాలా సందర్భాల్లో ఈ ర్యాగింగ్ ఉదంతాలు వెలుగుచూడడం లేదు. అక్కడక్కడ బాధితులు ఫిర్యాదులు చేసిన సందర్భాల్లో కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఏదో నామమాత్రపు సస్పెన్షన్‌తో చేతులు దులుపుకుంటున్నారు. మొన్న హైదరాబాద్ శివారులో ప్రైవేట్ యూనివర్సిటీలో ఒక విద్యార్థిపై పలువురు సీనియర్లు ర్యాగింగ్ చేసి తీవ్రంగా కొట్టారు. దీనిపై ఆ విద్యార్థి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. స్పందించిన యూనివర్సిటీ పన్నెండు మందిని యేడాదిపాటు సస్పెండ్ చేసింది. ఈ నెల మూడోవారంలో 'సార్' అని పిలవడం లేదని కొందరు సీనియర్లుజూనియర్లపై దాడిచేసి కొట్టారు. దీనిపై ఐదుగురు సీనియర్ విద్యార్థులపై యూనివర్సిటీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతకు ముందు రాజేంద్రనగర్ వెటర్నరీ కాలేజీలో ర్యాగింగ్‌కు పాల్పడినట్లు కొందరు జూనియర్లు వేర్వేరుగా లేఖలు రాసి ఫిర్యాదు బాక్సులో వేశారు. దీనిపై అక్టోబరు 26న ఉపకులపతి ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీ దర్యాప్తు అనంతరం ర్యాగింగ్ నిజమేనని నిర్ధారణకు రావడంతో 25మంది సీనియర్లను సస్పెండ్ చేశారు. మొత్తం మీద ఒక్క తెలంగాణలోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ దేశవ్యాప్తంగా ఈర్యాగింగ్ జరుగుతూనే ఉంది. వాస్తవంగా కొత్తగా అడుగుపెట్టిన వారికి బెరుకు,భయం పోగొట్టేందుకు చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం కేవలం కొందరి విద్యార్థుల కారణంగా ప్రాణాంతక వికృత క్రీడగా మారిపోయింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తిచేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీల్లో అడుగుపెట్టే విద్యార్థులు ఎదురయ్యే అవమానాలు భరించలేక కొందరు తమలో తాము కుమిలిపోతుండగా, మరికొందరు అర్థాంతరంగా ప్రాణత్యాగాలు చేస్తున్నారు.2009లో దేశవ్యాప్తంగా 160కిపైగా ర్యాగింగ్ కేసులు నమోదుకాగా పదిమంది బాధితులు ఏకంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారు. దీంతో సుప్రీంకోర్టు ఆదేశాలతో ర్యాగింగ్ నిరోధానికి యుజిసి మార్గదర్శకాలను విడుదల చేసింది. భౌతికంగానే కాదు, మానసికంగా వేధించినా, ర్యాగింగ్ కిందికే వస్తుందని సవరణలు తెచ్చింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా కొందరు చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను సున్నితమనస్కులు తట్టుకోలేకపోతున్నారు. గతంలో ఈ బాటలోనే మెరికల్లాంటి ఇంజినీరింగ్ విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకున్నారు.మరికొందరు ఈ ర్యాగింగ్ క్రీడకు భయపడి ఏకంగా విద్యాభ్యాసానికే స్వస్తి చెప్తున్నారు. ఒకదశలో దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ శృతి మించడంతో ఉన్నతస్థాయిలో చర్చలు జరిగాయి. దీనిని ఆపకపోతే మరిన్ని ప్రాణాలు బలయ్యేప్రమాదం ఉందని సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఆ పరిస్థితుల్లో కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ కల్పించుకుని ర్యాగింగ్‌ను నిరోధించడానికి చర్యలు చేపట్టాల్సిందిగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను దేశంలోని విశ్వవిద్యాలయాలను, ప్రొఫెషనల్ విద్యాసంస్థలకు లేఖలు రాసింది. అప్పట్లోనే ఆరు రాష్ట్రాలు ఈ విషసంస్కృతిని అరికట్టేందుకు చట్టాలు తీసుకువచ్చాయి. 1997లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తెచ్చింది. 1997 మార్చి 18న రాష్ట్ర శాసనసభ ఆమోదించిన చట్టంప్రకారం వేధింపులకు గురి చేస్తే ఆరునెలలు జైలుశిక్ష, లేదా వెయ్యి రూపాయల జరి మానా, లేదా రెండు శిక్షలూ విధించవచ్చు. ర్యాగింగ్‌లో భాగంగా దౌర్జన్యంచేస్తే యేడాదిపాటు జైలుశిక్ష,రెండువేల రూపాయల జరిమానా అవసరం అనుకుంటే రెండు శిక్షలూ వేయవచ్చు. అలాగే గాయపరిస్తే రెండేళ్లపాటు జైలుశిక్ష, ఐదువేల రూపాయల జరిమానా లేక రెండూ విధించేఅవకాశాలు ఉన్నాయి. ర్యాగింగ్ పేరిట కిడ్నాప్ చేసినా, రేప్ చేసినా ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువు అయినా ఐదేళ్లపాటు జైలు, పదివేల రూపాయల జరిమానా కూడా విధించవచ్చు. మరణానికి కారకుడైనా, ఆత్మహత్యలకు ప్రేరేపించినా జీవితకాలం లేదా, పదేళ్ల పాటు జైలు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటి కంటే మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయా సంస్థల నుంచి డిస్మిస్ చేయడమేకాక మరో చోట అడ్మిషన్ ఇవ్వరాదని చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ విషయంలో అధికారులు మంత్రులు, ఎందరు హెచ్చరికలు చేస్తున్నా ఈ రాక్షసక్రీడ కొనసాగుతూనే ఉంది. ఇప్పుడు ఈ వికృత క్రీడ కళాశాలల ఆవరణదాటి ఏకంగా బస్సుల్లో, రైళ్లల్లో, హోటళ్లు తదితర పబ్లిక్ ప్రదేశాల్లోకి ప్రవేశించింది.ఈ వికృత చేష్టల పట్ల ప్రజల్లో అసహనం ఏర్పడుతున్నా అవేమీ పట్టించుకోవడం లేదు. అన్నింటి కంటే ముఖ్యంగా కొందరు సీనియర్లు తమ కాలే జీలకు చెందిన జూనియర్లు కాకపోయినా, ఏ కాలేజీల్లో చదువుతున్నా ర్యాగింగ్ చేసే హక్కు తమకు ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో వెలుగు చూశాయి. ఈవిషసంస్కృతికి ఇప్పటికైనా ఫుల్‌స్టాప్ పెట్టించాల్సిన అవసరం ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు ప్రత్యక్ష సాక్ష్యాలు ఉండే అవకాశం లేదు. ఒకవేళ ఉన్నా వారు కోర్టుకువచ్చి సాక్షాలు చెప్పడానికి ఇష్టపడరు.దాంతో న్యాయస్థానాల్లో రుజువు కాదనే ధైర్యంతో కొందరు వ్యవహరిస్తున్నారు. ఏది ఏమైనా ఈజాడ్యం విద్యార్థుల జీవితాలను కబళించ కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింట్రో

రాజు కూడా నాలాంటి మనిషే అనుకుంటాను. పుష్పం వాసన ఇద్దరికీ ఒకే విధంగా ఉంటుంది.



షేక్స్పియర్

# 'ఎర' రాజకీయాలకు తెర!

**నిజానికి ప్రజలు ఎన్నుకున్న శాసనసభ్యుడు అమ్ముడుపోకుండా కొన్ని జాగ్రత్తలు ఉన్నాయి. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలు చేయాలి కానీ అది జరగడం లేదు. ఒక పార్టీలో గెలిచిన వ్యక్తి మరొకపార్టీలోకి వెళ్లాలంటే రాజీనామా చేసి వెళ్లాలి తప్పపార్టీ కండువా మార్చుకొని వెళ్లకూడదు. అలా చేస్తే ఈ చట్టం వర్తిస్తుంది. కానీ రాజకీయ పార్టీల అతితెలివి వల్ల అవన్నీ నిరుపయోగంగా మారాయి. అంతే కాకుండా అధికార పార్టీకి అమ్ముడుపోయే వారికి కావాల్సినంత రక్షణ, నిధులు దొరుకుతాయనే ఆలోచనలో ఉన్నారు నాయకులు.**

మోటె చిరంజీవి

తెలంగాణ గడ్డ పోరాటాల అడ్డ. నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా పోరాట పటిమను ప్రదర్శించిన నేల, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని స్వరాష్ట్ర సాధనకై ఆత్మత్యాగాలను సైతం త్యాగం చేసి, త్యాగాల పునాదుల మీద ఏర్పడిన 60 ఏళ్ల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం. అమరవీరుల అమరత్వం కెసిఆర్ నాయకత్వంలో ఎనిమిదేళ్ల పాలనలో సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్రానికే దక్కుతుంది. తెలంగాణ మోడల్‌ను దేశవ్యాప్తం చేయాలనే ఉద్దేశ్యంతో బిఆర్ఎస్ పార్టీని నెలకొల్పిన నాటి నుండి తెలంగాణలో అధికార పార్టీని అస్థిరపరచాలని ఎన్నో కుట్రలు చేస్తుంది ఓపార్టీ. ప్రలోభాలకు గురి చేస్తూ, రాజ్యాంగానికి విలువ ఇవ్వకుండా, అభివృద్ధి, సంక్షేమం గాలికివదిలేసి, నియంతృత్వ పోకడలకు పోతూ, స్పష్టమైన మెజారిటీ ఉన్నా ఎనిమిది రాష్ట్రాలు మినహా మిగతా రాష్ట్రాలపై కన్నేసి ప్రాంతీయ పార్టీలను నిర్వీర్యం చేయాలనే దృఢ సంకల్పంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ లేనిపోని అపనిందలు, అభాండాలు వేస్తూ, ఐటి,ఈడి, సిబిఐ దాడులు చేస్తామని బెదిరింపులకు గురిచేస్తూ, పబ్బం గడుపుకుంటుంది. ఒకప్పుడు రాజకీయాలంటే సేవ చేయాలనే దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చేవారు. కానీ ఇక్కడా పరిస్థితి లేదు. ప్రస్తుత రాజకీయాలు ఓట్లను కొనడం, ఓటర్లను కొనడం,ఓట్లేసి గెలిపించిన ప్రజాప్రతినిధుల్ని కొనడం,ఆ ప్రజాప్రతినిధుల్ని, ప్రభుత్వాలను సైతం ఏర్పాటు చేసేంతగా కొనడం వంటి స్థాయికిఎదిగిపోయింది. అందుకే ఇప్పుడు మనదేశంలో పొలిటికల్ పవర్‌కాదు మనీ పవరే కీలకం. డబ్బుతో అధికారం కొనేస్తున్నారు. ఆ అధికారంతో తిరిగి డబ్బు సంపాదిస్తున్నారు. డబ్బులతో ఏదైనా చేయవచ్చని అధికారాన్ని చేజిక్కించుకోవచ్చని అనుకుంటున్నారు. ఫలితంగా ఇప్పుడు దేశంలో ప్రజాస్వామ్యం ప్రతిరోజూ అమ్ముడుపోతుంది. ఎవరో ఒకరు ఎక్కడో ఒకచోట ప్రజాప్రతినిధుల్ని కొనుగోలు చేస్తూనే ఉన్నారు. ఇది నిరంతరం ప్రక్రియ. తాజాగా నలుగురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓ ఫామ్‌హౌస్‌లో తమను తాము అమ్మకం చేసుకోవడానికి బేరాలు జరుపుతుండగా పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురు మధ్యవర్తులు కూడా అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్యేలను యాభైకోట్లకు, వందకోట్లకు ఎరవేసి, ఇక్కడున్న ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి ఓ రాజకీయపార్టీ చేసిన కుటిల ప్రయత్నం. ఆ ప్రయత్నం విఫలమైంది. కాగా అడ్డంగా దొరికిపోయిన వారు కటకటాలు లెక్కిస్తున్నారు. ప్రభుత్వం దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలని సిట్ వేసి విచారణ జరుపుతుంది. ప్రజలు మాత్రం డబ్బులు తీసుకుని ఓట్లేయడం మానేయాలి కానీ డబ్బులు తీసుకొని ఓట్లు వేసే పరిస్థితి దాపురించింది. ఇక్కడ ప్రజాస్వామ్యం అమ్మేది ప్రజలే. ఓటును వెయ్యికో రెండువేలకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. కులం,మతంతో పాటు నోటు కూడా తప్పనిసరి అయింది. రాజకీయ పార్టీలు కుల రాజకీయాలను చేస్తూనే మరోవైపు డబ్బు ఆశచూపి ఓటర్లను ఆకర్షించుకుంటున్నారు. ఇంతకుముందు రాజకీయ పార్టీలకు న్యాయమనేది ఉండేది. న్యాయాన్ని పక్కకుపెట్టి అధికారమే పరమావధిగా పనిచేస్తూ ముందుకు వెళుతున్నాయి. రాజకీయ పార్టీలు, రాజ్యాంగ విరుద్ధమైన, చట్టవిరుద్ధమైన ఫిరాయింపులు చేస్తున్నాయి. ప్రజాస్వామ్య కొనుగోళ్లు, అమ్మకాల విషయంలో బరితెగింపులకు దిగి ఈడీ, సిబిఐ దాడులు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ ఎమ్మెల్యేలను, ఎంపిలను వారి పార్టీవైపు తిప్పుకునే దుస్థితి ఏర్పడింది.విజ్ఞానవంతులైన భారతదేశ ప్రజలు ఒక్కసారి వాస్తవాలను గమనించాలి.



29రాష్ట్రాల్లో కేవలం 8 రాష్ట్రాలలోనే బిజెపికి స్పష్టమైన మెజారిటీ ఉంది. స్పష్టమైన మెజారిటీ లేని రాష్ట్రల్లో కూడా బిజెపి పాగా వేయాలని చూస్తుంది. మనదేశ భవిత కోసం, మనదేశ పిల్లల భవిష్యత్తు కోసం భారతదేశ గడ్డమీద పుట్టిన ఒక సామాన్యుడు నుండి మొదలుకొని మేధావులంతా ఆలోచించాలి. మంచి నిర్ణయం తీసుకోవాలి. గుజరాత్ మాడల్ పేరుతో దేశ రాజకీయాలలో మార్పులు తీసుకవస్తా అని ప్రతిన బూనిన నాయకులుఅనుకున్న స్థాయిలో హామీలను నెరవేర్చకపోవడమే కాకుండా కార్పొరేట్ సంస్థలకే వెన్నుదన్నుగా నిలిచాయి.ఇప్పుడు గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నాయి పార్టీలు. మెజారిటీ ఎమ్మెల్యేలు గెలుచుకొని అధికారంలోకి వచ్చినా పార్టీలను సైతం కేంద్రంలో ఉన్న పార్టీ న్యాయమనేది లేకుండా ప్రభుత్వాలను కూల్చివేసి అధికారపార్టీని కూల్చి ప్రభుత్వాలనే మార్చేశారు. ఎమ్మెల్యేలకు డబ్బులు రాజకీయం కొత్త వాటిని చూసేసరికి ఆగలేకపోతున్నారు. 2019లో కర్ణాటకలో మార్చి 2020లో మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టడం ద్వారా బెదిరించడం ద్వారా ప్రభుత్వాల కూల్చివేతలు సఫలీకృతమయ్యాయి. మొన్నటికిమొన్న శివసేన ఎమ్మెల్యేల్లో చీలిక తీసుకువచ్చి ఉద్ధవ్‌ఠాకరే నాయకత్వంలోని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కొనేశారు.రాజకీయ పార్టీల అధికార, డబ్బుదాహమే ప్రజాస్వామ్యానికి పెనుశత్రువుగా మారింది.నిజానికి ప్రజలు ఎన్నుకున్న శాసనసభ్యుడు అమ్ముడుపోకుండా కొన్ని జాగ్రత్తలు ఉన్నాయి. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలు చేయాలి కానీ అది జరగడం లేదు. ఒక పార్టీలో గెలిచిన వ్యక్తి మరొకపార్టీలోకి వెళ్లాలంటే రాజీనామా చేసి వెళ్లాలి తప్పపార్టీ కండువా మార్చుకొని వెళ్లకూడదు.అలా చేస్తే ఈ చట్టం వర్తిస్తుంది. కానీ రాజకీయ పార్టీల అతితెలివి వల్ల అవన్నీ నిరుపయోగంగా మారాయి. అంతే కాకుండా అధికార పార్టీకి అమ్ముడుపోయే వారికి కావాల్సినంత రక్షణ,నిధులూ దొరుకుతాయనే ఆలోచనలో ఉన్నారు నాయకులు. అధికారంలో ఉన్నపార్టీలు కేవలం డబ్బుతోనే కొనుగోళ్లు చేయడమే కాకుండా పార్టీలో చేరని వారిపై కేసులుపెట్టడం ఇటీవలి కాలంలో ఒక ధోరణిగా మారింది. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి పాలక పార్టీకి చెందిన ఏ ఒక్క సభ్యుడిపైన ఎలాంటి కేసులు లేవు. ఆ పార్టీలో చేరిన వారిపై కూడా అప్పటివరకున్న కేసులు ఆగిపోయాయి అంటే కొనుగోళ్లలో ఈ కేసులు కూడా కీలకమైన వస్తు మార్పిడి అంశం అని చెప్పవచ్చు. రాజకీయ పార్టీలు కొన్ని వందల, వేల కోట్లు వెచ్చించి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపిలను కొనడం చట్టరీత్యానేరం. అయినప్పటికీ అధికారం కోసం వారు అనేక తప్పులు చేస్తున్నారు. దేశంలో రాజకీయ అవినీతి ఏస్థాయిలో ఉందో ఎమ్మెల్యేలకు ఇన్నివేల కోట్లు వెచ్చించి కొనడం ఏంటని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఒక్కసారి అధికారం వచ్చిందంటే చాలు రాష్ట్రసంపద మొత్తం తమ గుప్పిట్లోకి వస్తుందని, సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేస్తున్నారు. ఎన్నికల నిధులు తీసుకుంటున్నారు. హవాలా మార్గంలో రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నారు. రాజకీయపార్టీగా ఆర్థికపరంగా అండగా ఉండేందుకు పారిశ్రామికవేత్తలను ఎంచుకొని వివిధరకాలుగా వారికి సంపదను కట్టబెడుతూ వారిద్వారా సంపదను తీసుకొని,ఎన్నికల్లో కొన్ని వందలకోట్లు ఖర్చుపెడుతున్నారు. ప్రజల్ని కుల,మత,ప్రాంత ఉచ్చులో సోషల్ మీడియా, ఇతర మీడియా ద్వారా ప్రలోభానికి గురిచేసి అంగడిలో సరుకులాగా ఓటర్లు మొదలుకొని ఎన్నికైన ప్రజాప్రతినిధులను సైతం కొనేస్తున్నారు. చివరకు నిత్యం కొలిచే దేవుళ్లతో సైతంరాజకీయాలు చేస్తున్నారు. ప్రజల మధ్య భావోద్వేగాలు రగిలించి వారి ఒకరినొకరు తన్నుకోనేట్టుగా ఉసిగొల్పుతున్నారు. సర్పంచ్ ఎంపిటిసి, జెడ్పీటిసీ, ఎమ్మెల్యే, ఎంపి ఇలా ఏ ప్రజాప్రతినిధి అయినా ఉన్న లోపాలను గుర్తించి డబ్బును ఎరగా చూపిక్యాంపు రాజకీయాలుచేస్తూ అధికార పార్టీలు లొంగదీసుకుంటున్నాయి.ఇంతకుముందు ప్రజాప్రతినిధులు అంటే సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవారు.కానీ ఇప్పుడున్న రాజకీయనాయకులు తమ సిద్ధాంతాలను గాలికివదిలేసి చదువు లేని వారు, నిరక్షరాస్యులు, రాజకీయాల్లో గెలిచి తమ కులం, తమ మతం పేరు చెప్పుకుని గెలిచి అన్ని రంగాల్లో అంగబలం, ఆర్థికంగా ఎదుగుతున్నారు. ప్రజలు మేలుకోవాలి. పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలి. ●

# మానవ హక్కుల అమలు తీరు తెన్నులు!

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

ప్రతి ఐదు సంవత్సరాల కొకసారి అంతర్జాతీయంగా ఐక్యరాజ్యసమితిలోని 'మానవ హక్కుల సంఘం' సమావేశమై తన సభ్యదేశాల్లో మానవ హక్కులు ఏ విధంగా అమలు జరుగుతున్నాయి? లోపాలు ఏమిటి? వాటిని భవిష్యత్తులో ఏ విధంగా క్రియాశీలకంగా అమలు చేయాలనే విషయంపై సమీక్ష చేస్తుంది. ఆ సమావేశంలో జరిపిన చర్చల ఆధారంగా సభ్యదేశాలకు ఆచరణయోగ్యమైన సలహాలు, సూచనలను ఇస్తుంది.ఇందులో భాగంగా 10 నవంబరు 2022నాడు సభ్యదేశాలలోని ప్రభుత్వ,ప్రభుత్వేతర మానవతావాద,మానవ హక్కులసంస్థలు, పాత్రికేయులు, పరిశోధకులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సంస్థలు పేర్కొన్ననివేదికపై కూలకషంగా చర్చలు జరిపింది. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితిలో మానవ హక్కుల మండలిలో సభ్యత్వం గల 43దేశాలవారు భారత దేశంలో మానవ హక్కుల అణచివేతపై అనేక ప్రశ్నలను లేవనెత్తారు. వాటిలో ముఖ్యంగా భారతదేశంలోని కవులు, కళాకారులు, పత్రికా విలేఖరులు, ప్రజాస్వామిక వాదులను, పౌర హక్కుల నేతలను అక్రమంగా అరెస్టు చేయడం, వారిని జైళ్లలో నిర్బంధించి చిత్రహింసలు పెట్టడం, వారికి చట్టప్రకారం బెయిల్ రాకుండా సెక్షన్లు బనాయించడంపై లోతుగా చర్చించారు. అలాగే భారతదేశంలో స్వచ్ఛంద సంస్థలకు, ప్రభుత్వేతర సంస్థలకు అంతర్జాతీయంగా అందించే విదేశీ ఆర్థిక సహాయాన్ని, ఛారిటీ సంస్థల నిధులను నిలిపివేయడం, అందు కోసం రూపొందించిన ఫారన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ చట్టం అమలుపై అనేక ప్రశ్నలను లేవనెత్తడం జరిగింది. ఈ ఎఫ్‌సిఆర్ఎ చట్టంలో వున్న నిబంధనలు వివక్షతతో కూడుకున్నవని అత్యంత కఠినంగా వాటిని రూపొందించి స్వచ్ఛంద సేవా సంస్థలకు ఆర్థికంగా నిధులు రాకుండా అడ్డుకోవడంతోపాటు, సుమారు ఆరువేల ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను అక్రమంగా మూసివేయడంపై అనేక ప్రశ్నలు లేవనెత్తారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన పౌర హక్కులకు, రాజకీయ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకు పత్రికల భావప్రకటనా స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తున్నారని, శాంతియుత సమావేశాలకు సైతం పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనగా భావించి వారు తమ అసంతృప్తిని వెల్లడించారు. జమ్మూ, కాశ్మీరులో సుదీర్ఘకాలం ఇంటర్నెట్‌ను నిలిపివేయడాన్ని అప్రజాస్వామిక చర్యగా, బహిరంగ మానవ హక్కుల ఉల్లంఘనగా పేర్కొన్నారు. ముఖ్యంగా క్యూబా, కోస్టారికా, మెక్సికో, బ్రెజిల్, జార్జియా, వెనుజులా, కెనడా, ఐరిష్ మొదలైన చిన్న సభ్యదేశాలు సైతం భారత ప్రభుత్వ చర్యలను తప్పుపట్టాయి. గతంలో మానవ హక్కుల ఉల్లంఘన విషయంలో వచ్చిన ఆరోపణలపై భారత ప్రభుత్వం నివారణా చర్యలు తీసుకుంటామని ఇచ్చిన అనేక హామీలను ఆచరణలో నెరవేర్చలేదని సభ్యదేశాలు ఆక్షేపించాయి. భారత దేశంలో మైనారిటీ మతస్తులపై సామూహిక దాడులపై వచ్చిన పత్రికా కథనాలు, స్త్రీలపై జరిగిన హత్యాచారాలపై, బాలబాలికలపై అలాగే అనేక హింసాత్మక సంఘటనలపై వివిధ సంస్థలు సమర్పించిన ఆడియో, వీడియో, మీడియా కథనాలను డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌ల ఆధారంగా భారత ప్రభుత్వం చర్యలపై తమ తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తపరిచాయి. అయితే పై ఆరోపణలకు భారత అటార్నీ జనరల్ నాయకత్వంలోని పదిమంది సభ్యులుగల ప్రతినిధి బృందం భారత ప్రభుత్వం తరపున అధికారికంగా సమాధానం ఇచ్చింది. తమ దేశంలో కొన్ని స్వచ్ఛంద సంస్థలు చట్టప్రకారం నడుచుకోవడం లేదని, భారతదేశ చరిత్ర, సంస్కృతికి, మతవిశ్వాసాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని తెలిపింది.భారతదేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను విధ్వంసం చేసే ఉగ్రవాద సంస్థలపై మాత్రమే చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.భారతదేశంలో 'ఉపా' చట్టం, నేషనల్ సెక్యూరిటీ యాక్ట్, ఆర్మడ్‌ఫోర్స్ స్పెషల్ పవర్స్ చట్టాలు కూడా దేశంలో ఉగ్రవాదుల ఏరివేతకు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం మాత్రమే వాడుతున్నామని తెలిపారు. భారత దేశంలో తమ ప్రభుత్వ పౌరహక్కులకు,మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉందనిఅంతర్జాతీయ చట్టాలను, సూచనలను, సలహాలను గౌరవిస్తుందని తమ తరపున ప్రతిస్పందనను వినిపించారు. ●

# ప్రజావాక్కు



## విద్యుత్ ప్రమాదాలను నివారించాలి

గ్రామాల్లోను, పట్టణాల్లోను తరచుగా విద్యుత్ తీగలు తెగిపడి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో జనావాసాల మధ్య నుండి ఇళ్ల మీదుగా 33కెవి విద్యుత్ లైన్లు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి ఇటీవల వైఎస్సార్ కడప జిల్లాలోపొలంలో విద్యుద్ఘాతంతో ఇద్దరు కౌలు రైతులు, ఒక కూలీ చనిపోయారు. కాకినాడలో మూడు సంవత్సరాల బాబు విద్యుద్ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్‌సిబ్బంది నిర్లక్ష్యంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరగక ముందే తగిన రక్షణ చర్యలు తీసుకోవడం వల్లనేప్రాణాలు రక్షించగలం. జనావాసాల మధ్య నుండి ఇళ్ల మీదుగా వెళ్లిన విద్యుత్ లైన్లను వెంటనే మార్పు చేయాలి. పొలాల మధ్యగా వెళ్లిన విద్యుత్ లైన్లు ఎత్తు పెంచేలాచర్యలు చేపట్టాలి. విద్యుత్‌శాఖ అధికారులు తక్షణమే రక్షణ చర్యలు చేపట్టి, ప్రమాదాలను నివారించాలి.

-భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

## చౌకబారు ప్రచారాలు

రాష్ట్రంలో విద్యుత్ సరఫరావ్యవస్థ పూర్తిగా లోపభూయిష్టంగా మారింది. నిత్యం తీగలు తెగిపడడం,లేదా తీగలు నివాస కట్టడాలకు అతిదగ్గరగా ఉండటంతో పలువురు ప్రమాదాలకు గురై ప్రాణాలుకోల్పోతున్నారు. తాజాగా కాకినాడ ప్రాంతానికి చెందిన మూడేళ్ల చిన్నారి దర్శిత్ చనిపోవడం పతి ఒక్కరినీ కలిచివేసింది. పలుమార్లు విద్యుత్ శాఖ వారికి చెప్పినా తీగలను మార్చకపోవడంతో చిన్నారి ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది. అలాగే వైద్యసహాయంలో మంత్రిగారి రాకకోసం శస్త్రచికిత్స ఆలస్యం చేయడంతో చిన్నారి ప్రాణాలు కాపాడలేకపోయారు. పాలకులుప్రాధాన్యతలు మరచి చౌకబారు ప్రచారాలు చేసుకోవడంతోనే ప్రజల కష్టాలు పెరిగిపోతున్నాయి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## కులం కార్డుని తిప్పికొట్టండి!

రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి రాజకీయ పార్టీ కులం కార్డును ప్రయోగిస్తున్నారు. ఈ కులం కార్డు ప్రయోగం ఆయా కులాల్లోని పేదలను మోసగించడమే! ఈ రకంగా కుల విభేదాలు సృష్టించి విభజించి పాలించు సూత్రాన్ని తెలివిగా అమలు చేస్తున్నారు. కుల సమావేశాలు పెట్టి భావోద్వేగాలను పెంచుతూనేమరల ఒకకులం ఓట్లతో అధికారం రాదని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. నిజానికి ప్రాంతాలకతీతంగా కులాంతర,మతాంతర వివాహాలు అన్నికులాల వారు చేసుకుంటున్నారు. ఇంకాకుల ప్రస్తావన, దురాభిమానం అవసరమా?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక, ఉన్నత ప్రాథమికోన్నత పాఠశాలలో శాశ్వత ప్రాతిపదికన స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి.ఆరునెలల నుండి రాష్ట్రవ్యాప్తంగా బడులు ప్రారంభమయ్యాయి. పాఠశాలలో స్కావెంజర్‌లు లేక అనేక పాఠశాలలో ఉపాధ్యాయులే చీపుర్లుపట్టి ఊడ్చేపరిస్థితిదాపురించింది. గ్రామ పంచయాతీ సిబ్బందిని పాఠశాలలు ఊడ్చడానికి వాడుకోవచ్చునని ఆదేశాలున్నా అరకొర సిబ్బంది ఉన్న గ్రామ పంచాయతీ వారుపాఠశాలలు శుభ్రం చేయడానికి ముందుకు రావడం లేదు. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులే వారి వేతనాల నుండి కొంత మొత్తం తీసి దినసరి పనిచేసే వారిని గదులు శుభ్రం చేయడానికి నియమించుకుంటూ ఉన్నారు. ఇకనైనా విద్యాశాఖ, ప్రభుత్వం స్పందించి అన్ని పాఠశాలల్లో శాశ్వత ప్రాతిపదికన స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## మానవ హక్కుల ఉల్లంఘన

ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళ లేదా బాలిక హత్యకు గురవుతోందని ఐక్యరాజ్యసమితి ప్రకటించడం ఆందోళన కలిగిస్తోంది.మహిళలు, బాలికల విషయంలో ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కులఉల్లంఘన తీవ్రస్థాయిలో జరుగుతోందని ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ప్రకటించారు. కొవిడ్-19 మహమ్మారి తదితర ఉత్పీర్ణత కారణంగా కుటుంబ ఆర్థికపరిస్థితులు తలకిందులు అవడం వల్ల ఆడవారిపై శారీరకహింస పెరిగింది.ఆన్‌లైన్‌ద్వారా కూడా మహిళలు,బాలికలు హింసనుఎదుర్కొంటున్నారు.ఫొటోల మార్ఫిడి, లైంగిక వేధింపులు, అసభ్యపదజాలంతో దూషణలు ఎక్కువైనాయి. వేధింపులకు గురైన బాధితులకు తక్షణమే ఉచిత న్యాయ సహాయంఅందచేయాలి.కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలుకూడా మహిళా హక్కుల ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## నాణ్యత లోపించిన జగనన్న గోరుముద్దలు!

జగనన్న గోరుముద్దలు తిన్న పాఠశాల విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్న వార్తలు నిత్యంపత్రికల్లో చోటు చేసుకుంటున్నాయి. నిర్వాహకులకు బిల్లులు చెల్లించకపోవడంతో వారు నాసిరకం పదార్థాలతో మమ అనిపిస్తున్నారు. వండి వడ్డించే వారికి వేతనాలు కూడా సరిగా ఇవ్వడం లేదు. నాడు-నేడు విద్యారంగంలోవిప్లవాత్మక మార్పులు అంటూపత్రికల్లో భారీ ప్రకటనలు గుప్పిస్తున్న పాలకులు వాస్తవ పరిస్థితిని గుర్తించి గోరుముద్దలు కాస్త నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి!

ఉజ్జిని రత్నాకర్ రావు

ఏఐటీయూసీ 42వ జాతీయ మహాసభలు 2022 డిసెంబరు 16-20 తేదీలలో కేరళరాష్ట్రం అల్లపూజలో జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణరాష్ట్ర మూడవ మహాసభలు ఈ నెల నవంబర్ 27,28,29 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జరుగుతున్నాయి. ప్రతిమూడు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే మహాసభలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. గత మహాసభలో తీసుకున్న నిర్ణయాలు, నిర్వహించిన ఉద్యమాలు,కార్యక్రమాలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక విధానాలపై, కార్మికవర్గ చట్టాలను అమలు చేయకపోవడం వారి ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్న నేపథ్యంలో ఈ మహాసభలో ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుంది. ఈమహాసభకు దాదాపు లక్షసభ్యత్వం కలిగి ఉన్నఆర్గనైజడ్ కార్మిక సంఘాల నుండి రెండులక్షల సభ్యత్వం కలిగి ఉన్న అసంఘిత రంగ కార్మిక సంఘాల నుండి వెయ్యిమంది ప్రతినిధులు పాల్గొంటారు. కేంద్రంలో తిరిగి రెండోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలతో పూర్తిగా కార్పొరేట్ అనుకూల విధానాలతో ముందుకుపోతున్నది. అభివృద్ధి, మార్పు, ఉపాధి కల్పన, అవినీతిరహిత పాలన అంటూ అధికారంలోనికి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వంపాలన మొదటి ఐదు సంవత్సరాలు గడిచింది. తిరిగి రెండవసారి అధికారంలోకి వచ్చిన వెంటనే 'మేక్ ఇన్ ఇండియా' నినాదంతో విదేశీ పెట్టుబడుల కోసం ఎర్రతివాచీలు పరిచి మోకారిల్లుతున్నది. అభివృద్ధి పెరుగుతుందని చాటింపు చేస్తున్నారు. స్థూలంగా ఈ విధానాలు కార్మికుల్ని యథేచ్ఛగా దోపిడీ చేసేందుకు, బడా కార్పొరేట్లకు మరింత సంపద చేకూర్చేందుకే దోహదపడుతున్నాయి. అచ్చేదిన్ సంపన్నులకే కానీ సామాన్య ప్రజానీకానికి ఒరిగిందేమీ లేదు.మోడీ పాలన 2022 మే నాటికి ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ ఎనిమిదేళ్ల పాలనలో మోడీ ప్రభుత్వం అనుచిత, అనాలోచిత, ఏకపక్ష విధానాలైన పెద్దనోట్లరద్దు మొదలుకొని ఎన్నో భారాలను మోయలేక సామాన్యజనం సతమతమవుతున్నారు. అన్ని రంగాలు మోడీ పాలలో అధోగతిపాలయ్యాయి.రాజ్యాంగ వ్యవస్థలు స్వతంత్రతను కోల్పోయి ప్రభుత్వ జేబు సంస్థలుగా మారాయి. మోడీ నాయకత్వంలో చేపట్టిన రాజకీయ,ఆర్థిక విధానాలు,ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారానికి గాని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు గాని, రాజ్యాంగం నిర్దేశించిన మౌలిక భావనలకు గాని, దేశ ఆర్థిక వ్యవస్థ పురోగమనానికి గాని తోడ్పడలేదు.సరికదా అవిసమాజంపై ప్రతికూల ప్రభావాన్ని చూపాలి.మోడీప్రభుత్వం రాష్ట్రాల హక్కులు హరిస్తూ అధికార వికేంద్రీకరణ చర్యలుతీసుకుంది.ప్రణాళికసంఘం రద్దుచేసి, నీతిఆయోగ్ ఏర్పాటుతో రాష్ట్రాలు ఆర్థిక అవసరాలకు కేంద్రం మీద ఆధారపడే పరిస్థితి తీసుకొచ్చింది. ఆ తరువాత ఒక దేశం- ఒకేపన్ను అంటూ తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జిఎస్టీ) సమాజంలోని అన్నివర్గాలపై తీవ్ర ప్రభావం చూపింది. కేంద్రానికి లక్షలకోట్ల ఆదాయం పెరిగింది.రెండోవైపు పేదప్రజలకు, రైతులకు సబ్సిడీలను తగ్గిస్తూ కొద్దిమంది కార్పొరేట్ పెట్టుబడిదారులు చెల్లించాల్సిన 13 లక్షలకోట్లు ఎనిమిది సంవత్సరాలలో రద్దు చేశారు. కేంద్రం 2021-22 వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతూ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాలను అమ్మివేస్తామని వ్యాపారం చేయడం ప్రభుత్వాల బాధ్యత కాదని చాలా బాధ్యతారాహిత్యంగా ప్రకటించింది. దేశ స్వావలంబనకు మూల స్తంభాలుగా ఉండే 300 ప్రభుత్వరంగ పరిశ్రమలను, సంస్థలను కారుచౌకగా స్వదేశీ,విదేశీ కార్పొరేట్లకు అప్పగించడానికి నిర్ణయించి మొదటి ఐదేళ్లకాలంలో 64కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను మూసివేసింది. బ్యాంకు, ఇన్సూరెన్స్ సంస్థలను ప్రైవేట్‌కు అప్పచెప్పే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మానిటైజేషన్ పైప్‌లైన్ పేరుతో దేశ ప్రజా,ప్రభుత్వ సంపదను, ఆస్తులను లీజుపేరుతో అప్పనంగా ప్రైవేట్‌కు అప్పచెప్పేటందుకు నిర్ణయించారు. నిజానికి 1990 నుండి ప్రభుత్వరంగ సంస్థల వాటాలను విక్రయించడం మొదలైంది. అందువల్లనే కార్మికవర్గం దేశవ్యాప్తంగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం,ఆ తరువాత ఎన్డీయే,యూపిఏ ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా నేడు కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ విధానాలపై కార్మిక వర్గం 100 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో ముఖ్యమైన 29 చట్టాలను నాలుగు కోడ్‌లుగా మారుస్తూ పార్లమెంట్‌లో తనకున్న మందబలంతో కనీస చర్చలు జరపకుండా బిల్లులను ఆమోదించుకున్నారు. దానికి కారణం బిజెపియేతర ప్రభుత్వాలు ఈ కోడ్లను అమలు చేయడానికి నిరాకరించడం ఒక కారణమైతే,మరో కారణం దేశంలో కార్మికవర్గం నిరంతరంచేస్తున్న పోరాటాలు, ఆందోళనలు 21సార్లు దేశ వ్యాప్తంగా చేసిన సమ్మెలు చివరిసారిగా 2022 మార్చి 27,28 తేదీలో జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో 25 కోట్ల మంది కార్మికులు ప్రభుత్వం విధించిన నిర్బంధాలకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా పాల్గొని నిరసన తెలిపారు. మనదేశంలో 90శాతానికి పైన శ్రామికశక్తి అసంఘటిత రంగంలోనే ఉంది.అంతర్జాతీయ కార్మికోద్యమ ప్రభావంతో స్వాతంత్ర్యానికి ముందే అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగా అనేక చట్టాలను సాధించుకోవడం,స్వాతంత్ర్యం తరువాత గత ఆరు దశాబ్దాలకాలంలో మరికొన్నిచట్టాలను సాధించుకోవడం జరిగింది.వీటిని నిర్వీర్యం చేస్తూకార్మికుల హక్కులను హరిస్తున్నారు.నరేంద్రమోడీ ప్రభుత్వం భారతదేశంలో సులభతరం వ్యాపారం పేరుతో కార్మిక హక్కులను హరించి వేస్తున్న తీరు వ్యాపారుల, కార్పొరేట్ల అనుకూల పార్టీగా కార్మికవర్గ వ్యతిరేక పార్టీగా నిరూపితం అవుతుంది. కోడ్ల మూలంగా కార్మికులకు లాభంజరుగుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.ఇది వాస్తవంకాదు ఎనిమిది గంటల పని దినాన్ని 12గంటలుగా మార్చడం, ఎన్ని గంటలు పనిచేస్తే అన్ని గంటలకి వేతనం చెల్లించే పద్ధతిని, పనిప్రదేశాలలో చట్టం ప్రకారం కల్పించాల్సిన సౌకర్యాలు ఎత్తివేయడం ప్రమాదనష్టపరిహార చట్టం ఎత్తివేయడం, ట్రేడ్‌యూనియన్ పెట్టుకునే హక్కును ఏడుగురు నుండి వందమంది సభ్యులకు తప్పనిసరి చేయడం, యూనియన్ పెట్టుకునేందుకు కష్టతరంచేయడం, సంప్రదింపుల హక్కులు కాలరాయడం,హరించడం లాంటి అనేక చట్టవ్యతిరేక నిబంధనలతో కార్మికులకు అన్యాయంచేస్తూ కార్మికులకు లేబర్ కోడ్‌లమూలంగా లాభం జరుగుతుందని ప్రచారం చేయడం కుట్రపూరితమైనది.ఓటిగంటలు పెంచి ఉన్నకార్మికులపై పనిభారం పెంచికొత్త ఉద్యోగాలు లేకుండా చేయడం కేంద్రప్రభుత్వ కార్మికవ్యతిరేక విధానాలలో భాగమైపోయింది.స్వరాష్ట్రంకోసం ఉద్యమించి సకలజనుల సమ్మెచేసి రాష్ట్రం సాధించుకున్న తెలంగాణలో కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.ప్రజాఉద్యమాలపైన గతంలో కన్నా రెట్టింపుతో ఉక్కుపాదం మోపుతుంది. అందుకు ధర్నాచౌక్ వద్ద నిషేధాజ్ఞలు,ఆర్టీసీలో యూనియన్ల నిషేధం,కార్మిక,ఉద్యోగ సంఘాల సమ్మెలను నిషేధించడం, సింగరేణిలో ప్రతిరెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికలను జరపకుండా ఆపివేయడం. సమస్యలను చెప్పుకునేందుకు ఏఉద్యోగ కార్మిక సంఘాలకు ప్రవేశం లేకుండా ఉన్నది. ఈ నేపథ్యంలో జరుగుతున్న మహా సభలో కార్మిక,ఉద్యోగ,శ్రామిక ప్రజాసమస్యలపై చర్చించి ఐక్యఉద్యమాలకు సిద్ధం కావాలి. ●

(రచయిత:ఏఐటియుసి వర్కింగ్ కమిటీ సభ్యులు)

29-11Pg5:Layout 1 11/29/22 11:56 PM Page 1



## ఇమేజ్ దెబ్బతీసేందుకు బిజెపి వేలకోట్లు ఖర్చు

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**ఇండోర్:** తనపై జరిగే వ్యక్తిగత దాడులు తాను సరైన మార్గంలోనే వయని స్తు న్నానని విషయాన్ని చెపుతున్నాయని అంటున్నారు కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ. భారత్ జోడో పేరిట యాత్ర కొనసాగిస్తున్న ఆయన ఇండోర్‌లో మాట్లాడారు. నా ఇమేజ్‌ను దెబ్బ తీసేందుకు బిజెపి వేల కోట్లు ఖర్చు చేస్తోంది. వాళ్లు నా గురించి ఒక నిర్దిష్ట చిత్రాన్ని సృష్టించారు. కానీ, ప్రజలు ఇది హానికరం అని అనుకుంటారు. ఏది ఏమైనా నిజం నా వెంటే ఉంది. కాబట్టి ఇది నాకు ప్రయోజనకరం ఉంటుంది. నాపై వ్యక్తిగత దాడులు నేను సరైన దిశలో వెళుతున్నానని చెబుతున్నాయి అని ఆయన పేర్కొన్నారు. అమేథీలో మళ్లీ పోటీ అంశాన్ని అడిగిన ప్రశ్నకు ప్రస్తుతం తన ఫోకస్ అంతా భారత్ జోడో యాత్ర మీదే ఉందని, యేదాది లేదంటే ఏడాదిన్నర తర్వాత అమేథీ పోటీ అంశం గురించి ఆలోచిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ నేతృత్వంలో సోమవారం ఇండోర్‌లో పాద యాత్ర చేపట్టిన సమయంలో మోదీ, మోదీ అంటూ నినాదాలు వినిపించాయి. దారి పక్కన నిలుచున్న కొందరు జైశ్రీరామ్‌తో పాటు మోదీ, మోదీ నినాదాలు చేసిన వీడియోలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి.

## ఢిల్లీలో స్కూల్‌లో బాంబు కలకలం

### అటువంటిదేమీ లేదని తేల్చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ, నవంబరు 28:** దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపు కలకలం సృష్టించింది. దక్షిణ ఢిల్లీలోని డిఫెన్స్ కాలనీ ప్రాంతంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపు వచ్చింది. ఈ మెయిల్ ద్వారా బెదిరింపులు రావడంతో భయాందోళనకు గురైన యాజమాన్యం పాఠశాలను ఖాళీ చేయించింది. ఆ తర్వాత పోలీసులకు సమాచారం అందించగా పాఠశాలలో సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. ఆ తర్వాత ఎలాంటి బాంబు దొరక్కపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆకతాయిల పనిగా పోలీసులు భావిస్తున్నారు. బిఆర్‌టి మార్గ్‌లోని సాదిక్ నగర్‌లో ఉన్న పాఠశాల అధికారిక ఈ మెయిల్‌ఐడికి పాఠశాల ఆవరణలో బాంబు పెట్టినట్లు మెయిల్ వచ్చిందని పోలీసులు తెలిపారు. దీంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే విద్యార్థులను ఖాళీ చేయించారు. స్కూల్ మొత్తం వెతికినా బాంబు దొరకలేదని తెలిపారు. సైబర్ బృందం ఈ మెయిల్ చెక్ చేసిందని, బాంబ్ డిస్పోజబుల్ స్క్వాడ్‌తో పాటు డిఫెన్స్ కాలనీకి పోలీస్‌స్టేషన్ నుంచి బలగాలు సంఘటనా స్థలానికి చేరుకుని బాంబు కోసం గాలించాయి. ఎలాంటి బాంబు దొరక్కపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆకతాయిల పనే ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై దర్యాప్తు జరుపుతున్నట్లు వివరించారు.

## పంజాబ్ మాదిరిగానే గుజరాత్‌లోనూ గెలుస్తాం

### ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ధీమా



**న్యూఢిల్లీ, నవంబరు28:** పంజాబ్ ఫలితాలే గుజరాత్‌లోనూ పునరావృతం అవు తాయని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ధీమా వ్యక్తంచేశారు. సూరత్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుజరాత్‌లో ఈ దఫా ఆప్ ప్రభుత్వం ఏర్పాటు అవడం ఖాయమని అన్నారు. ఈ మేరకు గుజరాత్‌లో ఆప్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందంటూ ఓ కాగితంపై రాసి మరీ మీడియాకు చూపించారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ విజయం సాధిస్తుంది. ఢిల్లీ, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ గెలుస్తుందని నేను చెప్పా. అది నిజమైంది. గుజరాత్‌లోనూ అదే జరుగుతుంది. ఈ ఎన్నికల్లో పార్టీ గెలవాలంటే ప్రభుత్వ ఉద్యోగుల మద్దతు కూడా చాలాముఖ్యం. ఎన్నికల్లో మాపార్టీకి మద్దతివ్వాలని ప్రభుత్వ ఉద్యోగులకు చేతులుజోడించి అభ్యర్థిస్తున్నా. రాష్ట్రంలో ఆప్ అధికారం లోకి వస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తాం. వచ్చే యేడాది జనవరి 31నుంచే పాతపింఛను పథకాన్ని తిరిగి అమల్లోకి తీసుకొస్తాం అని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు.

## కొవిడ్‌తో రైళ్లలో తగ్గినవృద్ధుల ప్రయాణాలు

### వెల్లడించిన భారతీయ రైల్వే



**న్యూఢిల్లీ, నవంబరు28:** దేశంలో అతి పెద్ద ప్రజా రవాణా వ్యవస్థగా భారతీయ రైల్వే సేవలందిస్తోంది. కోట్ల మంది పౌరులు సుదూర ప్రయాణాల కోసం రైళ్లను ఆశ్రయిస్తుంటారు. అయితే ఇటీవల రైళ్లలో ప్రయాణించే వయోవృద్ధుల సంఖ్య తగ్గినట్లు వెల్లడయింది. 2019, 2020తో పోలిస్తే 2021,2022లో వయో వృద్ధుల ప్రయాణికుల సంఖ్య సుమారు 24 శాతం తగ్గినట్లు సమాచార హక్కు చట్టం కింద వెల్లడయింది. కొవిడ్ రెండో వేవ్ ఉధృతి కొనసాగడం వల్ల రైలు ప్రయాణాలకు దూరంగా ఉండటం ఇందుకు కారణమై ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతోపాటు వయోవృద్ధులకు ఇచ్చే రాయితీ ఎత్తివేయడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. 2018,19లో మొత్తం 7.1 కోట్ల మంది వయోవృద్ధులు రైళ్లలో ప్రయాణించగా 2019,20 నాటికి ఈ సంఖ్య 7.2 కోట్లకు పెరిగింది. అయితే కరోనా మహమ్మారి విజృంభణ తర్వాత 2020,21 లో కేవలం 1.9 కోట్ల మంది మాత్రమే ప్రయాణించారు. అదే 2021,22 వచ్చేసరికి ఈ సంఖ్య 5.5 కోట్లకు పెరిగింది. ఇక ఆదాయ పరంగా చూస్తే వయోవృద్ధుల విభాగంనుంచి 2018,19లో రూ.2920కోట్లు రాగా 2019,20 లో రూ.3010కోట్లకు చేరింది. 2020,21లో రూ.875 కోట్లు, 2021,2022 లో రూ.2598 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ యేడాదిలో సెప్టెంబర్ వరకు 3.8 కోట్ల మంది వృద్ధులు రైళ్లలో ప్రయాణించగా వారి నుంచి రూ.2335 కోట్ల ఆదాయాన్ని భారతీయ రైల్వే పొందింది. కరోనా మహమ్మారి సమయంలో విధించిన ఆంక్షలు రెండో వేవ్ చివరి వరకు కొనసాగడం రైల్వేపై ప్రభావాన్ని చూపింది. రైలు ప్రయాణాల్లో 58 ఏళ్లు నిండిన మహిళలకు 50శాతం, 60 యేళ్లు నిండిన పురుషులకు 40 శాతం రాయితీని భారతీయ రైల్వేఅందిస్తోంది. అయితే కరోనా కారణంగా మార్చి 2020 నుంచి వాటిని నిలిపివేసింది. ఇప్పటివరకు వాటిని తిరిగి పునరుద్ధరించలేదు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 291, మృతులు 2

### దేశంలో మొత్తం బాధితులు 4,46,71,853

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 291 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,71,853కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,36,116 మంది కోలుకోగా 5123మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,614కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,684కి చేరగా,79,86,827 మంది వరకు కోలుకున్నారు.1,48,406మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,035కి చేరింది.అందులో 67,52,798 మంది కోలుకున్నారు.71,492మంది మరణించారు.కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,116కి చేరింది.అందులో 40,29,188మంది కోలుకున్నారు.40,303మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,087కి చేరింది. అందులో 35,55,770మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# నగలు అమ్మేశాడని భర్త హత్య

### కొడుకు సాయంతో ముక్కలు చేసిన భార్య



**న్యూఢిల్లీ, నవంబరు 28:** వివాహం చేసుకున్న మహిళ ఆమె భర్తతో సంతోషంగా కాపురం చేసింది. దంపతులకు పెళ్లి వయసుకు వచ్చిన కొడుకు ఉన్నాడు. ఢిల్లీలో ప్రియుడు అతని ప్రియురాలిని హత్య చేసి ఆమెను 35 ముక్కలు చేసిన కేసు దేశాన్ని కుదిపేసిన విషయం విదితమే. అలాంటి సంఘటన కేసును పోలీసులు అనేక కోణాల్లో విచారణ చేస్తున్నారు. పోలీసులు దర్యాప్తు ఓ మనిషి శరీరంలోని భాగాలను స్వాధీనం చేసుకున్నారు. శరీరంలోని భాగాలు కుళ్లిపోవడంతో ఆ భాగాలను స్వాధీనం చేసుకున్నారు. శరీరంలోని భాగాలు కుళ్లిపోవడంతో ఆ భాగాలు శ్రద్ధా అనే అనుమానంతో వాటిని పోలీసులు ల్యాబ్‌కు పంపించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న ముక్కలు శ్రద్ధ కాదని, మరో వ్యక్తివి అని వెలుగు చూడడంతో కథ కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో ఓ మహిళ, ఆమె కుమారుడు అరెస్టు కావడం కలకలం రేపింది.అక్రమ సంబంధం కారణంగా హత్య జరిగిందని వెలుగు చేసింది. అయితే పోలీసు విచారణలో శరీరంలోని ముక్కలు పాండవ్ నగర్‌లో నివాసం ఉంటున్న అంజన్ దాస్ అనే వ్యక్తివి అని వెలుగు చూసింది. అంజన్ దాస్ ఆరు నెలల నుంచి కనపడడం లేదని పోలీసులు గుర్తించారు. అంజన్ దాస్ ఆరు నెలల నుంచి మాయం అయినా అతని భార్య పూనమ్ పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. పోలీసులు రంగంలోకి దిగి అంజన్ దాస్ భార్య పూనమ్‌ను, ఆమె కొడుకు దీపక్ దాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో కలకలం రేపే విషయాలు వెలుగు చూశాయి. అంజన్ దాస్‌కు అక్రమ సంబంధం ఉందని, ఇదే విషయంలో మా మధ్య చాలా గొడవలు జరిగాయని పూనమ్ దాస్ పోలీసులకు చెప్పింది. గత నెల జూన్‌లో భోజనంలో నిద్రమాత్రలు కలిపిన పూనమ్ ఆమె భర్తకు పెట్టింది. తర్వాత నిద్రమత్తులో ఉన్న భర్త అంజన్ దాస్‌ను కొడుకు దీపక్ దాస్‌తో కలిసి చంపేసింది. హత్యచేసిన తర్వాత భర్త అంజన్ దాస్ శవాన్ని 22 ముక్కలు చేశారు. అంజన్ దాస్ శరీరంలోని ముక్కలు ఫ్రిజ్‌లో పెట్టారు. ఎవ్వరికి అనుమానం రాకుండా అంజన్ దాస్ శరీరంలోని ముక్కలు మాయం చేయాలని స్కెచ్ వేశారు. అర్ధరాత్రి పూట దీపక్ దాస్ అతని తండ్రి అంజన్ దాస్ శరీరంలోని ముక్కలు కొన్ని కొన్ని తీసుకెళ్లి పాండవ్ నగర్ సమీపంలోని గ్రౌండ్‌లో విసిరేశాడు. పోలీసులు అంజన్ దాస్ నివాసం ఉంటున్న పరిసర ప్రాంతాల్లోని సిసి టివి ఫుటేజీలను పరిశీలించారు. దీపక్ దాస్ అతని తండ్రి అంజన్ దాస్ శరీరంలోని ముక్కలను బయటకు తీసుకెళ్లి గ్రౌండ్‌లో విసిరేస్తున్న సమయంలో అతని తల్లి పూనమ్ కూడా వెంట తిరిగి కొడుకును అనుసరించిందని వెలుగు చూసింది. అంజన్ దాస్ హత్య కేసులో అతడి భార్య పూనమ్, కొడుకు దీపక్‌ను పోలీసులు అరెస్టు చేయడం ఢిల్లీలో కలకలం రేపింది.

## ఉగ్రవాదంపై పోరులో కాంగ్రెస్ ఇద్దరు ప్రధానులను కోల్పోయాం

### ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే



**అహ్మదాబాద్, నవంబరు 28:** వందేళ్లకుపైగా చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో పార్టీకి చెందిన ఇద్దరు ప్రధానమంత్రులను దేశం కోసం త్యాగం చేసిందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సోమవారం అన్నారు. ఉగ్రవాదం పేరు చెప్పుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నదని ప్రధానమంత్రి నరేంద్రమోడీ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించిన ఒక రోజు తర్వాత కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే పైవిధంగా ప్రధానికి కౌంటర్ ఇచ్చారు. అలాగే బిజెపికి చెందిన ఏ నాయకుడైనా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన దాఖలాలున్నాయా అని ఖర్గే ప్రధాని మోడీని సూటిగా ప్రశ్నించారు. దేశంలో ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు తాము పోరాడుతున్నాం. దేశంలో శాంతిని కాపాడటం కోసం పార్టీ తమ నాయకులను త్యాగం చేసింది. దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి ఇందిరాగాంధీ తన జీవితాన్నే ఫణంగా పెట్టారు. గాంధీ కూడా దేశ ఐక్యత కోసమే అమరుడయ్యారు. కనీసం బిజెపిలో ఏ నాయకుడైనా దేశ స్వాంతంత్ర్యం కోసం పోరాటం చేశారా అని కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఖర్గే ప్రశ్నించారు. గుజరాత్‌లోని ఖేడాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆదివారం ప్రధానమంత్రి మాట్లాడుతూ ఉగ్రవాదం సాకుగా చూపుతూ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నదని అన్నారు. అయితే దేశంలో ఉగ్రవాదం ఇంకా ముగిసిపోలేదు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో ఎటువంటి మార్పు కనిపించలేదన్నారు. దీనికి బదులుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే మాట్లాడుతూ దేశాన్ని బలోపేతం చేయడానికి, ఐక్యంగా ఉంచడానికి ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరుప్రఖ్యాతులు గల ప్రసిద్ధులైన ఇద్దరు ప్రధానమంత్రులను తమ పార్టీ కోల్పోయింది. గుజరాత్‌లో జరుగుతున్నవి అసెంబ్లీ ఎన్నికలే తప్ప పార్లమెంట్ ఎన్నికలు కావు. అలాగే ప్రధాని గుజరాత్‌లోని సమస్యల సాధన విషయాల్లో విజయాలు, అపజయాల గురించి మాట్లాడితే మంచిదని మల్లికార్జున ఖర్గే అన్నారు. గుజరాత్‌లో యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేస్తామని బిజెపి ఎన్నికల వాగ్దానం చేసిందని, ఓట్ల కోసం చేసే ఇటువంటి వాగ్దానాలు సమాజాన్ని విడదీసే ప్రయత్నం చేయడమే కాకుండా, ఓట్ల కోసం వివాదాల సృష్టించడం ఎంతవరకు సమంజసమని మల్లికార్జున ఖర్గే అన్నారు. బిజెపి నాయకులు ఎంత రెచ్చగొట్టినా తమ నాయకులు సంయమనాన్ని కోల్పోరని, రెచ్చిపోయి ఆగ్రహావేశాలు చెందేవారు కాదని, కాంగ్రెస్‌ను ఎంతగా రెచ్చగొట్టినా బిజెపి ఉచ్చులో తమ నాయకులు పడరని ఆయన అన్నారు. గుజరాత్‌లో జరిగిన అభివృద్ధి అంతా తన వల్లనే అని ప్రధాని చెప్పుకుంటున్నారని, ఆయన కన్నా ముందు ఆ రాష్ట్రంలో నాయకులే లేరా? వారు చేసిన అభివృద్ధి మాటేమిటని ఖర్గే అన్నారు. 70 యేళ్ల కాలంలో దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదని ప్రధాని అంటున్నారు. ఏడు దశాబ్దాల్లో దేశ నిర్మాణం ఈ స్థాయిలో జరిగిందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ వల్లేనని మల్లికార్జునఖర్గే అన్నారు.

ఇదిలా ఉండగా.. బిజెపి నాయకులు గుజరాత్ మోడల్ అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారని, అయితే 28వేల ఉపాధ్యాయ పోస్టులుసహా ప్రభుత్వ విభాగాల్లో ఐదు లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, అభివృద్ధి అంటే ఇదేనా అని ఖర్గే అన్నారు. గుజరాత్ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని మల్లికార్జున ఖర్గే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## ఎయిర్‌పోర్టులో రూ.50 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్



### ఇద్దరు విదేశీయుల అరెస్ట్

**ముంబై, నవంబరు 28:** డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ.50 కోట్ల విలువైన డ్రగ్స్‌ని సీజ్ చేశారు. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ ఎయిర్ పోర్టులో హెరాయిన్‌తో ఇథియోపియన్ జాతీయుడిని అరెస్టు చేశారు. డిఆర్ఐ అధికారులు ఒక ఆపరేషన్ సమయంలో ముంబై విమానాశ్రయంలో 50 కోట్ల విలువైన 7.9 కిలోల పౌడర్ హెరాయిన్‌తో ఇథియోపియన్ జాతీయుడిని పట్టుకున్నారు. అడిస్ అబాబా నుంచి ముంబైకి ప్రయిణికుల ద్వారా కొన్ని మాదక ద్రవ్యాలు భారతదేశంలోకి అక్రమంగా రవాణా అవుతున్నాయనే పక్కా సమాచారంతో డిఆర్ఐ, ముంబై జోనల్ యూనిట్ విస్తృత తనిఖీలు చేపట్టింది. విదేశాల నుంచి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల నుంచి డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు 7.9 కిలోలు డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.50 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. అనుమానాస్పద ప్రయాణికులను డిఆర్ఐ అధికారుల బృందం గుర్తించి అడ్డుకున్నారు. ట్రాలీ బ్యాగ్‌లలో తెలివిగా దాచిపెట్టిన లేత గోధుమరంగు పౌడర్‌తో కూడిన కొన్ని ప్యాకెట్లు రికవరీ చేసిన అధికారులు వాటిని టెస్టులకు పంపించారు. ఆ పౌడర్‌లో హెరాయిన్ ఉన్నట్లు పరీక్షల్లో పాజిటివ్‌గా తేలింది. మొత్తం 7.9 కిలోల హెరాయిన్ స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత వస్తువుల అక్రమ అంతర్జాతీయ మార్కెట్ విలువ రూ.50 కోట్లకుపైనే ఉంటుందని తేల్చారు. ప్రయాణికులను అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. దీని వెనుక ఉన్న డ్రగ్స్ స్మగ్లింగ్ సండికేట్‌ను ఛేధించేందుకు ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ర్యాగింగ్‌కు భయపడి రెండో అంతస్తు నుంచి దూకిన విద్యార్థి!

**డిస్పూర్, నవంబరు 28:** మన దేశంలో ర్యాగింగ్‌పై నిషేధం ఉన్నప్పటికీ, ఇంకా ఈ విష సంస్కృతి కొనసాగుతూనే ఉంది. ర్యాగింగ్ పేరుతో కొన్ని చోట్ల విద్యార్థులు హద్దుతు దాటుతున్నారు. ఇటీవల ఒడిశాలోని ఓ విద్యార్థినిని ర్యాగింగ్ పేరిట లైంగికంగా వేధించిన విషయం విదితమే. దీనికి సంబంధించిన విడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే ఇలాంటి ఘటనే తాజాగా అస్సాంలో చోటు చేసుకుంది. అయితే ఇక్కడ బాధితుడు అబ్బాయి కావడం విశేషం. సీనియర్ల వేధింపులు తట్టుకోలేక, వారి నుంచి తప్పించునేందుకు దిబ్రూగఢ్ యూనివర్సిటీలో చదువుతున్న ఆనంద్ శర్మ అనే విద్యార్థి రెండో అంతస్తు నుంచి కిందకి దూకేశాడు. తీవ్ర గాయాలపాలైన అతడిని సమీపంలోకి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. బాధితుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు దిబ్రూగఢ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనలకు కారణమైనట్లుగా భావిస్తున్న ఐదు గురిని అరెస్టు చేశారు. తాజాగా ఘటనలపై ముఖ్య మంత్రి హిమంత బిశ్వ శర్మ స్పందించారు. ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులను కోరారు. అయితే మరోపక్క విద్యార్థి తల్లి తన కొడుకును సీనియర్ విద్యార్థులు శారీరకంగా, మానసికంగా వేధించేవారని పోలీసు లకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అతడి డబ్బులు గుంజుకునే వారని, మొబైల్ లాక్కొని హింసించేవారని, కొన్నిసార్లు చంపేందుకు కూడా యత్నించారని అన్నారు. మద్యం తాగించి అభ్యంతరకరమైన ఫొటోలు తీసేవారని, వాటిని సామాజిక మాధ్యమాల్లో పెడతామంటూ బెదిరించే వారని పోలీసులతో చెప్పారు. తీవ్రంగా ర్యాగింగ్ చేస్తున్నారంటూ గత నాలుగు నెలలుగా చెబుతూనే ఉన్నాడు. రాత్రంతా ర్యాగింగ్ చేసి హింసించారని ఫోన్ చేసి చెప్పాడు అని బాధితుడి తల్లి వాపోయారు.




# ప్రపంచదేశాల్లో శాంతించని మహమ్మారి

### 64.63 కోట్లకు పెరిగిన కేసులు

### 66.37 లక్షలకు చేరుకున్న మరణాలు



**జెనీవా, నవంబరు 28:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో అయితే ఈవైరస్ వ్యాప్తి మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి మొత్తం 64.63 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.37 లక్షలమంది చనిపోయారు. మరో 36,421 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.78 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.60 లక్షలమందిచనిపోయారు. మరో 7617 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.63 లక్షలమంది చనిపోయారు.మరో 8110 మ ందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.45 కోట్లకుపైగా నమోద య్యాయి. మరో 29.31 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసా గుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.87 కోట్లమందికికరోనాసోకి వారిలో 14.97 లక్షలమందిచనిపోయారు. మరో 9537 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.02కో ట్లకుపైగా నమోదు కాగా మరో 69.84 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.50కోట్ల మందికి కరోనా సోకి వారిలో 13.35 లక్షల మందిచనిపోయారు. మరో 10,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.31కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.54లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతూ సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనాసోకి 2,58,073 మం దిచనిపోయారు. రికవరీలు 1.20కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,31,132 మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో 1.30కోట్లమందికి కరోనా సోకి వారిలో 22,215 మందిచనిపోయారు. రికవరీలు 1.27 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 2,05,310 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలువెళ్లాయి.

## నాపై ముగ్గురు షూటర్ల హత్యాయత్నం

### పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆరోపణ



**ఇస్లామాబాద్, నవంబరు 28:** పంజాబ్ ప్రావిన్స్‌లోని వజీరాబాద్‌లో నవంబర్ తొలి వారంలో తనపై జరిగిన హత్యాప్రయత్నంలో ముగ్గురుషూటర్లు పాల్గొన్నట్లు పాక్ మాజీ ప్రధాని, పాకిస్తాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్ అన్నారు. దేశంలో మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్‌తో ఆయన చేపట్టిన లాంగ్‌మార్చ్‌లో ప్రసంగించేందుకు సిద్ధమవుతుండగా దుండగుల కాల్పుల్లో ఆయన కుడికాలికి గాయమైన విషయం తెలిసిందే. ఆ ఘటన తర్వాత పార్టీ కార్యకర్తలను ఉద్దేశించిన ర్యాలీలో ఆయన తొలిసారి ప్రసంగించారు. పాక్‌లో అత్యంత శక్తిమంతమైన సైన్యం ప్రధాన కార్యాలయం ఉన్న రావల్పిండిలో నిర్వహించిన భారీ ర్యాలీలో మాట్లాడిన ఇమ్రాన్‌ఖాన్ తనను హత్య చేసేందుకు ముగ్గురు షూటర్లు ప్రయత్నించారని అన్నారు. లాంగ్‌మార్చ్‌లో ఒకరు తన పైన, పిటిఐ నేతలపై కాల్పులు జరపగా మరోవ్యక్తి కంటెయినర్ ముందు భాగంలో కాల్పులు జరిపాడన్నారు. అలాగే మూడో షూటర్ మొదటి సాయుధుడిని చంపేందుకు వచ్చాడని ఆ క్రమంలో జరిపిన కాల్పుల సమయంలోనే తూటా తగిలి ఒకరు బలైపోయారన్నారు. వజీరాబాద్‌లో తన హత్యకు ప్రయత్నాలు విఫలం కావడంతో మళ్లీ తనను టార్గెట్ చేసుకునేందుకు ఎదురుచూస్తున్నారంటూ ఆరోపించారు. తనపై దాడివెనుక ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రి రాణా సనావుల్లా, ఐఎస్ఐ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం అధిపతి మేజర్ జనరల్ ఫైసల్ నసీర్ ఉన్నారంటూ పదే పదే ఆరోపిస్తున్న ఇమ్రాన్ ఖాన్ కొత్తఎన్నికల తేదీలను ప్రకటించే వరకు తన నిరసన కొనసాగుతుందని తేల్చి చెప్పారు. మరోవైపు తనపై కాల్పులఘటన మరుసటి రోజు జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో తన కుడికాలికి నాలుగు బుల్లెట్లు తగిలాయని ఇద్దరు షూటర్లు కాల్పులుజరిపినట్లు ఇమ్రాన్‌ఖాన్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

## అన్యాయంపై ధ్వజమెత్తిన తేజ్‌బహదూర్

### సిక్కుగురువు వర్ధంతిరోజు ప్రధానిమోడీ నివాళి



**న్యూఢిల్లీ, నవంబరు 28:** అన్యాయంపై ధ్వజమెత్తిన గురుతేజ్‌బహాదుర్ తలవం చేందుకు ఎంతమాత్రం అంగీకరించలేదని అందుకే ఆనాటి ముఘల్ రాజులు ఆయన్ను పాశవికంగా ఉరివేసారని ప్రధా ని మోడీ పేర్కొన్నారు. ఆయన చూపించిన తెగువ, ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని మోడీ అన్నారు. తేజ్‌బహాదుర్ వర్థంతి సందర్భంగా ప్రధానిమోడీ ఆయనకు నివాళులర్పించారు. అన్యాయం, ఆశ్రితపక్షపాతంపై తేజ్‌బహాదూర్ ఎనలేని పోరాటం చేసారని, ఆయన ప్రవచనాలు నేటి తరం ప్రముఖులుసైతం అను సరణీయమని, ఆయన చూపించిన బాటలోనే మనం ముందుకువెళుతున్నా మన్నారు. తొమ్మిదవ సిక్కుగురువు అయిన తేజ్‌బహాదుర్‌ను నాటి ముఘల్‌చక్రవర్తి ఔరంగజేబు ఆదేశాలమేరకు ఉరితీసారు. ఆయన వర్థంతి సందర్భంగా ప్రధానిమోడీ ఆయన సాహసాలను గుర్తుచేసుకున్నారు. సిద్ధాంతాలపై రాజీపడని వ్యక్తి తేజ్ బహాదుర్ అని కొనియాడారు. ఆయన భోధనలు మనల్ని మరింత ముందుకు నడిపిస్తాయని మోడీ పేర్కొన్నారు.

## మహిళలకు రాందేవ్ బాబా క్షమాపణ



**ముంబై, నవంబరు 28:** మహిళల వస్త్రధారణపై ప్రముఖ యోగా గురువు రాం దేవ్ బాబా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వస్తోన్న నేపథ్యంలో ఆ వ్యాఖ్యలపై రాందేశ్ క్షమాపణలు తెలిపారు. మహిళలను కించపర్చాలన్న ఉద్దేశం తనకు లేదని, తనవ్యాఖ్యలతో ఎవరైనా బాధపడినట్లయితే అందుకు తనను క్షమించాలని కోరారు. దుస్తులు ధరించకపోయినా మహిళలు అందంగానే ఉంటారంటూ గతవారం చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన విషయం విదితమే. దీంతో ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన మహారాష్ట్ర మహిళాకమిషన్ ఆయనకు నోటీసులు జారీచేసింది. దీంతో ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన మహారాష్ట్ర మహి ళా కమిషన్ ఆయనకు నోటీసులు జారీచేసింది. ఈనోటీసులకు స్పందించిన రాందేవ్ బాబా, తన వ్యాఖ్యలపట్ల క్షమాపణలు తెలియచేసినట్లు మహారాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రూపాలీ చకాంకర్ ట్విట్టర్‌లో వెల్లడించారు. రాందేవ్ బాబా క్షమాపణ లేఖను కూడాపోస్ట్ చేశారు. మహిళలు ఈ సమాజంలో గౌరవ ప్రదమైన స్థానం పొందాలనే ఉద్దేశంతో వారి సాధికారత కోసమే నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన బేటీ బచావో-బేటీ పడావో' కార్యక్రమాలను నేను ప్రోత్సహిస్తానని, మహిళలను అగౌరవపర్చాలన్న ఉద్దేశం నాకు లేదు. సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న విడియో క్లిప్ పూర్తిగా వాస్తవం కాదు. అయినప్పటికీ, ఎవరైనా బాధపడినట్లయితే నేను తీవ్రంగా చింతిస్తున్నా. నా వ్యాఖ్యల పట్ల బాధపడిన వారికి బేషరతుగా క్షమాపణలు తెలియచేస్తున్నా అని రాందేవ్ బాబా ఆ నోటీసులకు సమాధాన మిచ్చారు.



## చైనాలో విద్యాసంస్థలకు వ్యాపించిన ఆందోళనలు

**చైనా, నవంబరు 28:** చైనాలో జీరో కొవిడ్ విధానానికి వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనలు మరింత విస్తరించాయి. తాజాగా అవి పలు విశ్వవిద్యాలయాలు క్యాంపస్‌ల్లో కూడా మొదలయ్యాయి. గత దశాబ్ద కాలంలో చైనాలోని కమ్యూనిస్టుపార్టీ ఇలాంటి ఆందోళనలను చూడలేదు. దాదాపు 50కిపైగా విద్యాలయాల్లో ఇవి జరుగుతున్నాయి. ఉరుమ్‌ఖీలో అగ్ని ప్రమాదం కారణంగా 10 మంది ప్రాణాలు కోల్పోవడం ఈ ఆందోళనలకు బీజం వేసింది. మరోవైపు రికార్డుస్థాయిలో కొవిడ్ కేసులు నమోదవుతుండడంతో చైనా అధికారులు కఠిన లాక్‌డౌన్‌లను కూడా విధిస్తున్నారు. ఆదివారం ఒక్కరోజే చైనాలో 39,500 కొవిడ్ కేసులు నమోదయ్యాయి. కొవిడ్ మొదలైన నాటి నుంచి ఆ దేశంలో ఇవే ఒక్కరోజు అత్యధిక కేసులు. షాంఘైలో ఆందోళనలను అడ్డుకునేందుకు పోలీసులు భారీస్థాయిలో బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ నగరంలో ఆందోళనలు చేస్తున్న కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు చైనాలో కీలక నగరాల్లో జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలపై చైనా అధికారిక మీడియా మౌనం వహిస్తోంది. మరోవైపు ఈ ఆందోళనలను కవర్ చేస్తున్న పశ్చిమదేశాల మీడియాపై గ్లోబల్ టైమ్స్ వ్యతిరేక కథనం ప్రచురించింది. చైనాలో జరుగుతున్న ఆందోళనలకు మద్దతుగా పారిస్, ఆమ్‌స్టర్‌డామ్, డబ్లిన్, టొరెంటో, అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో ఈ ప్రదర్శనలు జరిగాయి. చైనాలో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు కవర్ చేస్తున్న ఓ విదేశీ జర్నలిస్టును స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో అతడిపై దాడి కూడా చేసినట్లు విడియోలు వెలువడుతున్నాయి.

## ఆఫ్తాబ్‌కు మరోసారి పాలిగ్రాఫ్ టెస్ట్



**న్యూఢిల్లీ, నవంబరు 28:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన శ్రద్ధావాకర్ హత్య కేసులో నిందితుడు ఆఫ్తాబ్ ఆమిన్ పునావాలాకు అధికారులు మరోసారి పాలి గ్రాఫ్‌పరీక్ష నిర్వహించారు. ఢిల్లీ రోహిణిలోని ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీలో ఆయనకు మరోసారి ఈ పరీక్ష చేపట్టారు. ఉదయం 9.50గంటలకు ల్యాబ్‌కు చేరుకోగా, 11గంటల నుంచి నిపుణులు పాలిగ్రాఫ్ పరీక్ష మొదలుపెట్టినట్లు సమాచారం. గతవారం కూడా ఆయనకు ఈ పరీక్ష నిర్వహించినప్పటికీ, అందులో కొన్ని సెషన్లపై అధికారులు సంతృప్తికరంగా లేనట్లు తెలుస్తోంది.తాజా పాలిగ్రాఫ్ పరీక్షలో ఆఫ్తాబ్ సహకరించాడా లేదా అనే విషయంపై మాత్రం స్పష్టతలేదు. ఈ హత్య కేసులో కీలకాధారాలను చేజిక్కించుకునేందుకు అన్వేషణ కొనసాగిస్తోన్న దర్యాప్తుఅధికారులు, ఇప్పటికే నిందితుడి కుటుంబసభ్యులను ప్రశ్నించారు.నవంబరు 28, 29తేదీలతో పాటు డిసెంబర్ 5న ఎఫ్ఎస్ఎల్ పరీక్షలు నిర్వహించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.

29-11Pg6exHMNWJQE:Layout 1 11/29/22 12:24 AM Page 1



# రాష్ట్రానికి 3 రాజధానులు అవసరం : సజ్జల

## కర్నూలులో వివిధ జెఏసిలతో చర్చలు

## డిసెంబర్ 5న కర్నూలులో వికేంద్రీకరణ, న్యాయ రాజధానిపై సభ

**కర్నూలు,నవంబరు 28, ప్రభాతవార్త :** రాష్ట్రానికి 3 రాజధానులు అవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అందుకు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. కర్నూలులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ జేఏసీ నాయకులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి సమావేశం అయ్యారు. వికేంద్రీకరణకు మద్దతుగా కర్నూలులో ఉద్యోగ, ఉపాధ్యా, ప్రజా సంఘాలు మద్దుతు ఇస్తున్నాయని ఏపి సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. కర్నూలు నగర శివారులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, విద్య సంస్థల జేఏసి నాయకులు సజ్జలను కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉందని, వికేంద్రీకరణ దిశగా అడుగులు వేస్తుందని సజ్జల రామకృష్ణరెడ్డి తెలిపారు. అమరావతికే తెలుగు దేశం పార్టీ నేతలు మద్దతు ఇస్తూ, రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రానికి 3 రాజధానులు చాలా అవసరమని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు. 3 రాజధానుల పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం న్యాయమైనదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. హైకోర్టు లో విభిన్నంగా తీర్పులు వచ్చాయని, న్యాయ వ్యవస్థ రాజకియ పార్టీ విధానాలు తప్పు బట్టేందుకు ప్రయత్నాలు చేశాయని ఆయన తెలిపారు. సీఎం వైఎస్ జగన్ ఆశయాలు నెర వేరుతున్నాయని, ఆయన తీసుకున్న నిర్ణయం వల్ల ఏపి ప్రజలు మద్దతు ఇస్తున్నారని, వారు స్వాగతిస్తున్నారు. ఒకే ప్రాంతానికి అభివృద్ధి కేంద్రికృతం కావడం వల్ల రాష్ట్రానికి నష్టం కలుగుతుందని, సుప్రీం కోర్టు కూడా తప్పు పట్టిందన్నారు. చంద్రబాబు నాయుడు కేంద్రీకరణ అభివృద్ధి కారణ ంతోనే, మంగళగిరి లో లోకేష్ ఓటమికి కారణం అయిందన్నారు. న్యాయవ్యవస్థ కూడా సిఎం వైఎస్ జగన్ కు సహకరిస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు కుట్రలకు సుప్రీం కోర్టు మొట్టికాయలు కొట్టిందన్నారు.

వికేంద్రీకరణకు మద్దతుగా కర్నూలులో డిసెంబర్ 5వ తేదీన తలపెట్టాలని నిర్ణయంలో ఇలాంటి వార్త రావడం సంతోషంగా వుందన్నారు. ఒక్కే చోట రాజధాని కట్టాలని హైకోర్టు చెప్పడం సరైనది కాదని, దానిపై సుప్రీంకోర్టు తప్పుపట్టి ప్రశ్నించింది. పవన్ కళ్యాణ్, రామోజీ రావు కోరిక చంద్రబాబు సీఎం కావాలని కోరుతున్నారు.

కానీ ఇది ప్రజలు తప్పుపడుతున్నారు. పవన్ కళ్యాణ్ అధికారంలోకి రావాలని కోరిక లేదని, చంద్రబాబు సీఎం కావాలని ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు పూర్తి మద్దతు ఇస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. న్యాయ రాజధాని కోసం డిసెంబర్ 5వ తేదీన వికేంద్రీకరణ, న్యాయ రాజధాని గొంతు బలంగా వినిపిస్తుందన్నారు. కర్నూలు జిల్లాలోని న్యాయవాదులు, విద్యార్థి యువజన సంఘాలు, ఉద్యోగ సంఘాలు పూర్తి మద్దతు ఇస్తున్నారని, ఈ వేదిక కర్నూలు నగరంలోని ఎస్టిబిసి కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల్లో చైతన్యం కలిగించి, ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వికేంద్రీకరణ ను అడ్డుకునే వ్యక్తులపై ఈ సభతో సమాధానం కావాలన్నారు.



## శాస్త్రోక్తంగా పద్మావతి అమ్మవారి పంచమీతీర్థం

**తిరుపతి,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో శ్రీనివాసుడి పట్టపురాణి తిరుచానూరులో వెలసిన శ్రీపద్మావతిఅమ్మవారికి అంగరంగవైభవంగా నిర్వహించిన కార్తీకమాస బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం శుభముహూర్తాన పంచమీతీర్థంతో ముగిశాయి. తొమ్మిదిరోజుల అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చివరఘట్టంగా జరిగే పంచమీతీర్థం మహోన్నతమైన పవిత్రత కలిగింది. అమ్మవారి పద్మపుష్కరిణిలో దేవేరి చక్రత్తాళ్వార్‌కు ,అమ్మవారి సారెకు విశేష స్నపనతిరుమంజనం నిర్వహించి పుష్కరిణిలో అభిషేకం చేశారు. మూడుసార్లు ఆలయ అర్చకులు, టిటిడి పెద్దలు వేదమంత్రోచ్చరణల నడుమ భక్తులు కూడా పుణ్యస్నానాలాచరించారు. ఉదయం 6.30గంటల నుంచి 7.30వరకు పద్మావతి అమ్మవారి ఉత్సవమూర్తిని పల్లకిలో ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. అమ్మవారికి ఆస్థానం నిర్వహించి ఉత్సవర్లను ఊరేగింపుగా పంచమీతీర్థం మండపానికి వేంచేపు చేశారు. ఉదయం 10గంటల నుంచి 11.30గంటల వరకు వేడుకగా అర్చకులు వేదమంత్రాలతో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు,కొబ్బరినీళ్ళుతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమపువ్వు, అత్తిపండు,బాదం, జీడిపప్పు, నెల్లికాయలు, రోజా, తులసి మాలలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

తమిళనాడు తిరుపూర్‌కు చెందిన షణ్ముగసుందరం, బాలసుబ్రమణ్యన్ ఈ మాలల తయారీకి విరాళం అందించారు. ఉదయం 11.30గంటల నుంచి 11.40వరకు పంచమీతీర్థం మహోత్సవంలో లక్షమంది భక్తులు పుణ్యస్నానాలాచరించి పులకించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, పాలకమండలి ఎక్స్‌అఫిషియో సభ్యుడు.తుడ ఛైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు, బోర్డు సభ్యులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా పక్కా ప్రణాళికలతో అమ్మవారి పంచమీతీర్థానికి తరలివచ్చిన లక్షలాది మంది భక్తులకు అసౌకర్యం కలగకుండా, తోపులాట కలగకుండా తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి స్వీయ పర్యవేక్షణలో భారీ పోలీసు బలగాలు గట్టి చర్యలు తీసుకోవడంతో పంచమీతీర్థం విజయవంతమైంది.

## రికార్డు స్థాయిలో రాష్ట్ర ఆహార, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు

### ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త** ఆహార ఉత్తత్తుల ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ దూసుకుపోతోందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధా కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలను వెల్లడించారు. 2018-19లో రాష్ట్రం నుంచి 31.48లక్షల టన్నుల ఆహార ఉత్పత్తులు ఎగుమతి జరిగితే... 2020-21లో 52.88 లక్షల టన్నులు, 2021-22లో ఏకంగా 79.33 లక్షల టన్నుల ఎగుమతులు జరిగాయని తెలిపారు. ఇది అరుదైన రికార్డుగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ వెల్లడించిందన్నారు. ఇక ఈ ఏడాది తొలి అర్ధ సంవత్సరంలోనే 35.90 టక్షల టన్నుల ఆహార ఉత్పత్తులు ఎగుమతయ్యాయని తెలిపారు. రైతన్నకు తోడుగా జగన్ ప్రభుత్వం రైతన్నలకు ప్రతి కష్టంలోనూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తోడుగా నిలుస్తోందని విజయసాయిరెడ్డి వివరించారు. రబీ 2020-21, ఖరీఫ్ 2021 సీజన్లకు సంబంధించిన వైఎస్సార్ సున్నా వడ్డీ రాయితీ, ఖరీఫ్ 2022 సీజన్‌లో దెబ్బతిన్న పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తం రూ.199.94 కోట్లను సీఎం జగన్ రైతుల ఖాతాల్లో జమ చేశారని పేర్కొన్నారు. ఫైబర్ నెట్ స్కాంలో లోకేష్ జైలుకెళ్లడం ఖాయం రూ.321 కోట్ల ఫైబర్ నెట్ స్కామ్‌లో నారా లోకేష్ జైలుకు వెళ్లడం ఖాయమని, ఇంటింటికి టెలిఫోన్, ఇంటర్నెట్ సర్వీసులివ్వమని కేంద్ర ప్రభుత్వం నిధులిస్తే స్వాహా చేశారని విజయసాయిరెడ్డి అన్నారు. వేమూరి హరికృష్ణ చౌదరి అన్ని విషయాలు కక్కుతాడని వివరించారు. చిత్తూరులో చంద్రబాబుకు మూడినట్లే పేదల ఇళ్ళ నిర్మాణంలో చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు 82 శాతం ఇళ్ళ నిర్మాణం పూర్తిచేసుకొని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని విజయసాయిరెడ్డి తెలిపారు. పేదలకు ఇళ్లేంటని అడ్డగోలుగా వాదించిన చంద్రబాబు ఇప్పుడు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని, ఇక చిత్తూరులో చంద్రబాబు మూడినట్లేనని వివరించారు.

## మంత్రి అప్పలరాజుకు మళ్లీ టికెట్ ఇచ్చారో ఓడిస్తాం జాగ్రత్త

### -హెచ్చరించిన అసమ్మతి వర్గం

**శ్రీకాకుళం, నవంబర్ 28 ప్రభాతవార్త:** మంత్రి సీదిరి ఎమ్మెల్యే కావడం కోసం సీనియర్లు సహకరించారన్న నేతలు ఇప్పుడు వారినే ఆయన అవమానిస్తున్నారని ఆగ్రహం, మంత్రి అవినీతి, అక్రమాలపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్, మంత్రి సీదిరి అప్పలరాజుకు మరోమారు టిక్కెట్ ఇస్తే ఓడిస్తామని పలాస నియోజకవర్గ వైసీపీ అసమ్మతి నేతలు హెచ్చరించారు.

జిల్లాలోని మందస మండలం దున్నూరు సముద్రతీరంలో ఆదివారం వనభోజనాల సందర్భంగా జరిగిన సమావేశంలో వారు ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రి సీదిరి నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆయన ఎమ్మెల్యే అయ్యేందుకు సీనియర్లు ఎంతగానో సహకరించారని, ఇప్పుడు వారినే ఆయన అవమానిస్తున్నారని మండిపడ్డారు. మంత్రి అవినీతి అక్రమాలపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా ఈ కార్యక్రమంలో పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, పలువురు పాల్గొన్నారు.

### గోవిందనామస్మరణలతో

# వెంకన్న నుంచి పద్మావతికి చేరిన సారె

## కాలినడకన తిరుమల నుంచి తిరుచానూరుకు

**తిరుమల,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దేవేరి తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారికి సోమవారం వేకువజామున తిరుమల ఆలయం నుంచి సారెను తీసుకెళ్ళారు. ఎంతో భక్తిశ్రద్ధలతో, గోవిందనామస్మరణలతో , గజరాజులు ,వేదపండితులు, అర్చకులు, పరిచారకులు ముందు నడుస్తుండగా టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు సోమవారం వేకువజామున 4.30గంటలకు వెంకన్న పాదాలచెంత ఉంచిన పసుపు,కుంకుమ, పూలు, ప్రసాదాలు, తులసీ, వస్త్రాలు, అభరణాలకు పూజలు చేసి ఊరేగింపుగా ఆలయమాడవీధుల నుంచి బయలుదేరారు. భక్తిశ్రద్ధలతో స్వయంగా టిటిడి పెద్దలు తలపై పెట్టుకుని ఈ సారెను కాలినడకన తిరుపతి అలిపిరి వద్దకు తీసుకెళ్ళారు. అక్కడ నుంచి కోమలమ్మసత్రం, కోదండరామాలయం, గోవిందరాజ ఆలయం, లక్ష్మీపురం కూడలి, శిల్పారామం నుండి తిరుచానూరు పసుపుమండపం మీదుగా అమ్మవారి ఆలయం వద్ద పద్మావతిదేవికి సారెను సమర్పించారు. అంతకుముందు తిరుమల ఆలయంలో వేకువజామున 2.30గంటలకు పరిమళాన్ని నామకోపు,శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ సుగంధద్రవ్యాలు కలగలిపిన మిశ్రమం)విమాన ప్రాకారంలో ఊరేగింపు చేపట్టారు. అనంతరం శ్రీవారి వక్ష:స్థలలక్ష్మీఅమ్మవారికి ఏకాంతంగా తిరుమంజనం నిర్వహించారు. తిరుచానూరు వద్ద ఆభరణాలతో కూడిన సారెను ఇఒ ధర్మారెడ్డి తిరుపతి జెఇఒ వీరబ్రహ్మంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ ఏవిఎస్ఓ అల్లంసురేంద్ర, అర్చకులు పాల్గొన్నారు. అమ్మవారికి వెంకన్న కానుక: తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి పంచమితీర్థం సందర్భంగా శ్రీవేంకటేశ్వరస్వామి కానుకలు పంపారు. 25లక్షలు రూపాయలు విలువ చేసే 500 గ్రాముల బరువుగల రెండు బంగారు పతకాలు, ఒక హారం, సారెతో బాటు తిరుపతి పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్ళి అమ్మవారికి అలంకరించారు.



తిరుమల ఆలయంలో ఊరేగింపుగా తీసుకొస్తున్న సారె

# హత్యారాజకీయాలను మరోసారి చేయాలని చూస్తున్నారు

## ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి సోదరులపై విరుచుకు పడ్డ టిడిపి నేతలు - ఘటనలపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు



**అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లాలో వైసీపీ నేతలు హత్య రాజకీయాలు చేయాలని చూస్తున్నారని, దీనిని తెలుగుదేశం పార్టీ సహించేది లేదని జిల్లా టీడీపీ నేతలు హెచ్చరిచారు. జాకీ పరిశ్రమ తరలిపోయిన నేపథ్యంలోరాప్తాడు నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై టీడీపీ నేతలు జిల్లాఎస్పీ పక్కీరప్పకి సోమవారం ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రులు కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్‌చౌదరి,పార్థసారథి, ఈరన్న, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి పలు నియోజకవర్గాల ఇన్‌చార్జులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బెదిరింపుల వలనే జాకీ పోయిందని మేము విమర్శిస్తే.. దీనిపై ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డితోపాటు ఆయన సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి స్తాయి మరచి చంద్రబాబు, రామకృష్ణ, సోము వీర్రాజు, పాటు పరిటాల కుటుంబంపై వ్యక్తిగత ధూషణలకు పాల్పడ్డారని తెలియజేశారు. చెప్పలేని భాషలో అసభ్య పదజాలంతో దూషించారని, ఇది కూడా మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారమైందన్నారు. అలాగే గంటాపురం జగ్గు అరెస్టుపై పోలీసులు వ్యవహరించిన తీరు, వైసీపీ నాయకుల దాడుల గురించి ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. మొద్దుశీనును జైల్లో చంపించింది ప్రకాష్‌రెడ్డి సోదరులేనా.. మాజీ మంత్రి పరిటాల సునీత జిల్లా ఎస్పీని కలిసిన అనంతరం మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ.. చంద్రబాబు లాంటి పెద్ద వ్యక్తులను ఇష్టానుసారం దూషిస్తే వారిపై నామ మాత్రపు కేసులు పెట్టారని, అదే మా వాళ్లు అన్న మాటలకు 307 కేసులు పెట్టారని ఆగ్రహంవ్యక్తం చేశారు. కొందరు పోలీసులు వైసీపీ నాయకుల్లా వ్యవహరిస్తున్నారని, ఇష్టానుసారం కేసులు నమోదుచేయడం, బెదిరింపులకు పాల్పడటం చేస్తున్నారని అన్నారు. రామగిరి సిఐ చిన్నగౌస్ గురించి ప్రత్యేకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తోపుదుర్తి చందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, చంద్రబాబును విమర్శించే స్తాయి నీకు లేదంటూ హితవుపలికారు. పోలీస్ వ్యయస్థ మీదే నమ్మకంసన్నగిల్లే ప్రమాదం ఉంది.. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు చంద్రబాబునాయుడు, నారా లోకేష్ లాంటి నాయకులనే టార్గెట్ చేస్తామంటూ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరులు అంటున్నారంటే వారి మనస్థత్వం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని కాలవ శ్రీనివాసులు అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రత్యర్థులను భయపెట్టి దాడులు చేసి రాజకీయాలు చేయాలని చూస్తుంటే.. దీనికి వైసీపీ నేతలు మద్దతు తెలుపుతారా అంటూ ప్రశ్నించారు. రాజకీయ నాయకులంటే అసహ్యం కల్గే విధంగా చందు లాంటి వారు వ్యవహరిస్తున్నారన్నారు. రేపు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడుమీరు స్వేచ్ఛగా తిరగగలరా అని ప్రశ్నించారు. మేము అధికారంలోకి వచ్చాక పోలీస్ వ్యయస్థ మీద విచారణకు కమిషన్ వేస్తాం :ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ నారా లోకేష్‌ను చంపుతామంటూ ప్రత్యక్షంగా చెబుతున్నా.. పోలీసులు కేసులు నమోదు చేయడం లేదని కేశశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ అనే పదానికి ఈ ప్రభుత్వంలో అర్థం మార్చేశారని, పోలీసు అధికారులు, సలహాదారుల కాల్స్ లిస్ట్ తీస్తే అసలు రంగు బయటపడుతుందన్నారు.

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీస్ వ్యవస్థ మీద ఒక కమిషన్ వేస్తామన్నారు. ఈ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు. వారిపై బెయిలబుల్ కేసులు. మాకు నాన్ బెయిలబుల్‌కేసులా..? మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి రాజకీయాల్లో ఒకరినొకరు విమర్శించుకోవడం సహజంగాఉంటుందని, కానీ ఇళ్లలో ఉన్న మహిళల మీద కూడా విమర్శలు చేసే స్థాయికి వైసీపీ నేతలు వెళ్లారని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ చందు మాట్లాడిన మాటలేఅన్నారు. ఇప్పటికైన సీఎం జగన్ వీటిపై స్పందించి, నాని, వంశీ, చందు లాంటి వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్ ఫ్యాక్షనిస్టులా పాలన సాగిస్తున్నారు.. మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి గతంలో ఎంతోమంది ముఖ్యమంత్రులను చూశాం కానీ.. ఇలా కక్ష సాధింపులకు పాల్పడే సీఎం జగన్‌ను చూస్తున్నామని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి అన్నారు. ఎవరైనా బహిరంగ సభల్లో మాల్డాఇనా వారిపై అక్రమ కేసులు పెట్టారని గుర్తు చేశారు. మరి ఇప్పుడు తోపుదుర్తి బ్రదర్స్ మాట్లాడిన మాటలపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. చంద్రబాబు ఆ రోజు ప్రతికారచర్యలు ప్రోత్సహించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదన్నారు.

# సంకల్ప సిద్ధి మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీం కేసులో 5గురు నిందితుల అరెస్ట్

## 10 సెల్‌ఫోన్లు,728 గ్రాముల బంగారం,వెండి,రూ.51లక్షల60వేల నగదు,కంప్యూటర్లు స్వాధీనం

**విజయవాడ క్రైం,నవంబరు 28,ప్రభాతవార్త:** సంకల్ప సిద్ది మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీం కేసులో విజయవాడ పోలీసులు వేగం పెంచారు.ఈ స్కీం ద్వారా అమాయక ప్రజలకు ఒకటికి మూడు రెట్లు డబ్బులిస్తామని అత్యాశ చూపించి,మోసం చేస్తున్నారనే ఫిర్యాదుపై సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసిన విషయం విదితమే. దీనిపై తీవ్రంగా స్పందించిన సిపి క్రాంతి రాణా టాటా అమాయక ప్రజలు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో దర్యాప్తు నిమిత్తం పలు దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. సంకల్ప సిద్ది సంస్థకు చెందిన వివిధ ప్రదేశాల్లో సోదాలను నిర్వహించారు. సోమవారం పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ స్కీం కేసులో 5గురు నిందితులను అరెస్ట్ చేసామని వెల్లడించారు. విజయవాడ,గాంధీనగర్‌కు చెందిన ఈ స్కీంను నిర్వహిస్తున్న గుత్తా వేణుగోపాల్, కర్ణాటక రాష్ట్రం,బళ్ళారి,విద్యానగర్‌కు చెందిన గుత్తా కిషోర్,గంజాల లక్ష్మి,గుంటూరు జిల్లా సీతానగరానికి చెందిన సయ్యద్ జాకీర్ హుస్సేన్,విజయవాడ నిడమానూరుకు చెందిన మావూరి వెంకట నాగలక్ష్మిలను అరెస్ట్ చేసామని వెల్లడించారు. వారి నుండి రెండు కార్లు,10 సెల్ ఫోన్లు,సుమారు 728 గ్రాముల విలువైన బంగారపు వస్తువులు,సుమారు 9.5 కిలోల వెండి వస్తువులు,రూ.51లక్షల60 వేల నగదు,నాలుగు కంప్యూటర్లు,ఒక లాప్‌టాప్,రెండు నగదు లెక్కింపు మిషన్లు,కొన్ని ల్యాండ్ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నామని,లావాదేవీలు జరిపిన బ్యాంక్ అకౌంట్లు,స్థిర నిధులు,కొన్న ఆస్థులను గుర్తించామన్నారు. వాటిని చట్ట ప్రకారం స్వాధీనం చేసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ప్రాథమిక దర్యాప్తులో ఇది ఒక మనీ సర్క్యులేషన్ స్కీం,పిరమిడ్ స్కీంగా తెలియవచ్చిందని, ఇది చట్ట ప్రకారం ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం నేరంగా పరిగణించబడుతుందని ఆయన స్పష్టం చేశారు.విచారణలో కర్ణాటకకు చెందిన గుత్తా వేణుగోపాలకృష్ణ 5వ తరగతి వరకు చదువుకొని,జీవనోపాధి కోసం కొంతకాలం వ్యవసాయం చేయడమే కాక వివిధ కంపెనీలలో పనిచేసాడు. 1998లో క్వాంటం అనే మనీ సర్క్యులేషన్ స్కీం ద్వారా రూ.1500 పెట్టి వస్తువులను కొని అలాగే ఇతరులను కొనమని ఆ కంపెనీ తరపున ప్రచారం చేసి, కమీషన్ డబ్బులు తీసుకునేవాడు. ఆ సంస్థపై పోలీసులు కేసు నమోదు చేయగా దానిని మూసివేశాడు.తద్వారా ఇటువంటి సంస్థల ద్వారా ప్రజలను మెసం చేసి తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించవచ్చని తెలుసుకున్నాడు. కొంత కాలం పాటు లారీ క్లీనర్‌గా,సెక్యూరిటీ గార్డ్‌గా,స్వీపర్‌గా పనిచేసే సమయంలో వచ్చిన డబ్బులు సరిపోక తిరిగి ఎన్ మార్ట్,ఫ్యూచర్ మల్టీ లెవెల్ మార్కెటింగ్ వంటి మనీ సర్క్యులేషన్ స్కీంలలో పనిచేసి వీటిపై అవగాహన తెచ్చుకొని,పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించాలనే దురుద్ధేశ్యంతో తానే స్వంతంగా ఒక సంస్థను ఏర్పాటు చేయడం కోసం హైదరాబాద్ వెళ్ళి అక్కడ ప్లాంట్ ఎన్‌రిచ్ ఎంటర్‌ప్రైజెస్ అనే సంస్థను ఏర్పాటు చేశాడు. తన సంస్థలో పనిచేసే ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నుండి ఒక వెబ్‌సైట్ ద్వారా ఒక మనీ సర్క్యులేషన్ స్కీంను ఏ విధంగా నడపాలో తెలుసుకుని, విజయవాడ వచ్చి మరి కొంతమందితో కలిసి 2021 అక్టోబర్‌లో విజయవాడ,విజయా టాకీస్ సమీపంలో సంకల్ప మార్ట్‌ను ప్రారంభించారని ఆయన తెలిపారు. చట్ట ప్రకారం తీసుకోవాల్సిన అనుమతులు లేకుండా ఈ సంస్థను ఏర్పాటు చేశారు. ఈ స్కీం ద్వారా మనీ సర్క్యులేషన్ స్కీం పద్ధతిలో సూపర్ మార్కెట్ ద్వారా కిరాణా,ఎర్రచందనం మొక్కలు,బంగారం,భూమి,నగదు వంటి మార్గాల ద్వారా అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేశారు. 2022 మే నెల నుండి సంకల్ప సిద్ది ఈ కార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ ద్వారా ఈ మనీ సర్క్యులేషన స్కీంను కొనసాగించాడు. ఆన్‌లైన్ ట్రేడింగ్,మార్కెటింగ్,వినియోగ వస్తువుల ఎగుమతులు,దిగుమతులు వంటి చట్టబద్ధమైన వ్యాపారం చేస్తానని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నుండి అనుమతులు పొంది ఆ అనుమతులతో చట్ట విరుద్ధమైన మనీ సర్క్యులేషన్ స్కీంను నడిపించారని తెలిపారు.ఎక్కువ మందిని చేర్చిన వారికి కమీషన్‌తో పాటు వారికి లభ్యమైన స్థాయిని బట్టి కారు,బైకు,ఫోన్లు,వెండి వస్తువులను గిఫ్ట్‌గా ఇస్తానని నమ్మించాడు. ఈ పథకాలకు ఆకర్షితులైన ప్రజలు చాలా మంది దీనిలో చేరి, వారి తరపున ఎక్కువ మందిని చేర్పించి మోసపూరితంగా కమీషన్లను పొందారని ఆయన తెలిపారు.సూపర్‌మార్కెట్ పథకం అనే దానిని ఏర్పర్చి, సంకల్ప్ మార్ట్ యాప్ ద్వారా రూ.3వేలు చెల్లిస్తే సదరు వ్యక్తికి యాప్‌లో ఇచ్చిన చిరునామాకు 28 గ్రాసరీ వస్తువులను నిడమానూరులో ఉన్న సంకల్ప్ మార్ట్ నుండి అందిస్తారు. నేరుగా కూడ గ్రాసరీ వస్తువులను కూడ కొనుగోలు చేయవచ్చు. అనంతరం సదరు వ్యక్తి యొక్క యాప్ వ్యాలెట్‌లో ప్రతి రోజు రూ.10ల చొప్పున 300 రోజుల వరకు క్యాష్ బ్యాక్ జమ చేయబడుతుందని తెలిపారు. వీరు ప్రవేశపెట్టిన బంగారం పథకంలో రూ.లక్ష విలువైన రెండు సవర్ల బంగారాన్ని కొనుగోలు చేయాలని, దానిపై 30 శాతం క్యాష్ బ్యాక్ అందిస్తారని, రోజుకు రూ.100ల క్యాష్ బ్యాక్‌గా వారి వాలెట్లలో జమచేయబడుతుందని తెలిపారు. ఓపెన్ ప్లాట్ల పథకంలో రూ. 5లక్షల విలువైన ఒక సెంటు భూమిని రిజిష్టర్ చేసి వారి వాలెట్లలో 300 రోజులోల 30 శాతం జమచేస్తారని తెలిపారు.ఎర్రచందనం మొక్కల పథకంలో రూ.6వేలు కొంటే 15 సంవత్సరాల త్వరాత ఒక్కొక్క మొక్కకు గాను రూ.5లక్షలు చెల్లించడం జరుగుతుందని, చెల్లించే సొమ్మును ప్రతి రోజు 1 శాతం చొప్పున 300 రోఉలకు గాను 300 శాతం చెల్లిస్తారని తెలిపారు. నగదు పథకంలో ఒక వ్యక్తి కొంత మొత్తాన్ని చెల్లించి స్కీంలో చేరితే ప్రతి రోజు 1 శాతం చొప్పున 300 రోజులకు గాను 300% తిరిగి చెల్లిస్తారని, అతను ఎంత మందిని స్కీంలో చేరిస్తే చేర్చిన కొత్త సభ్యుల నుండి 0.2% నుండి 0.5% వరకు కమీషన్ వస్తుందని తెలిపారు. సంకల్ప మార్ట్ వారు ప్రజల నుండి వసూలు చేసిన డబ్బును ఏ విధమైన వ్యాపారం చెయ్యకుండా,రొటేషన్ పద్ధతిలో పరిమితంగా తిరిగి ప్రజలకు చెల్లిస్తూ, మిగిలిన డబ్బులను దారి మళ్ళించడం ద్వారా వ్యక్తిగత ఆస్థులను కూడగట్టుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. దీనితో గత కొన్ని రోజులుగా వినియోగదారులకు చెల్లించాల్సిన రోజు వారి మొత్తాలను చెల్లించలేని పరిస్థితికి వారు వచ్చారన్నారు.



మాట్లాడుతున్న సిపి క్రాంతి రాణా టాటా

## యుటిఎస్‌కు సంబంధించిన బుక్‌లెట్ ఆవిష్కరణ

### 40 వేల సిబ్బందికి పంపిణి ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. నవంబర్ 28. ప్రభాతవార్త.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నూతనముగా ఆధునిక సాంకేతికతతో (నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించుటకు) యూనిఫైడ్ టికెటింగ్ సొల్యూషన్ (యుటిఎస్) సంబంధించి డిపో స్థాయిలో కండక్టర్ మరియు డ్రైవర్‌కు మెషిన్‌ను ఉపయోగించు విధి విధానాలను మరియు పాటించవలసిన నియమ నిభంధనల చేతి పుస్తకమును సంస్థ ఉన్నతాధికారుల సమక్షములో సంస్థ వైస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు ఆవిష్కరించారు. సదరు పుస్తకము సంస్థ యందు ఉన్న దాదాపు 40 వేల మంది సిబ్బందికి పంపిణి చేయనున్నారన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ సంస్థలోని సిబ్బంది అందరు ఈ యుటిఎస్ చేతి పుస్తకమును వినియోగించుకొని సంస్థ అభివృద్ధికి ప్రయాణికులకు ఆధునిక సౌకర్యములు కల్పించుటకు సహకరించాలన్నారు.

## 'బూడి'ని మర్యాదపూర్వకంగా కలిసిన 'పంచకర్ల'



విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త

నగరంలోని ఎంవీపీ కాలనీలో వున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు కార్యాలయంలో సోమవారం మిగతా11లో

## సమాజాభివృద్ధికి జ్యోతిరావు పూలే చేసిన కృషి శ్లాఘనీయం

### కె.కోటపాడు జెడ్పీటీసీ ఈర్లె అనురాధ

ప్రభాతవార్త, విశాఖపట్నం

సమాజ అభివృద్ధికి జ్యోతిరావు పూలే చేసిన కృషి అమరం అని, మహిళలకు అన్ని విభాగాల్లో అభివృద్ధి అనే నినాదంతో వైసీపీ ప్రభు త్వం పాలన సాగిస్తుందని మాడుగుల నియోజకవర్గ ఇన్‌చార్జి, కె.కెటపాడు జెడ్పీటీసీ ఈర్లే అనూనాధ అన్నారు. దేవరా పల్లి మండలం తారువ గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కా ర్యాలయంలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు ఆదేశాల మేరకు జ్యోతిరావుపూలే 132వ వర్ధంతి సంద ర్భంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎంపిటీసీలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, వైసీపీ విభాగాల అధ్యక్షులు నాయులు, కార్యకర్తలు పాల్గొని ఘన మిగతా11లో



## రికార్డు స్థాయిలో రాష్ట్ర ఆహార, ఆక్వా

# ఉత్పత్తుల ఎగుమతులు

### ట్వీట్టర్ వేదికగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త



ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో ఆంధ్ర ప్రదేశ్ దూసుకుపోతోందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధా కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలను వెల్లడించారు. 2018-19లో రాష్ట్రం నుంచి 31.48లక్షల టన్నుల ఆహార ఉత్పత్తులు ఎగుమతి జరిగితే... 2020-21లో 52.88 లక్షల టన్నులు, 2021-22లో ఏకంగా 79.33 లక్షల టన్నుల ఎగుమతులు జరిగాయని తెలిపారు. ఇది అరుదైన రికార్డుగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ వెల్లడించిందన్నారు. ఇక ఈ ఏడాది తొలి అర్ధ సంవత్సరంలోనే 35.90 టక్షల టన్నుల ఆహార ఉత్పత్తులు ఎగుమతయ్యాయని తెలిపారు.

**రైతన్నకు తోడుగా జగన్ ప్రభుత్వం**

రైతన్నలకు ప్రతి కష్టంలోనూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తోడుగా నిలుస్తోందని విజయసాయిరెడ్డి వివరించారు. రబీ 2020-21, ఖరీఫ్ 2021 సీజన్లకు సంబంధించిన వైఎస్సార్ సున్నా వడ్డీ రాయితీ, ఖరీఫ్ 2022 సీజన్‌లో దెబ్బతిన్న పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తం రూ.199.94 కోట్లను సీఎం జగన్ రైతుల ఖాతాల్లో జమ చేశారని పేర్కొన్నారు.

**ఫైబర్ నెట్ స్కాంలో లోకేష్ జైలుకెళ్లడం ఖాయం**

రూ.321 కోట్ల ఫైబర్ నెట్ స్కామ్‌లో నారా లోకేష్ జైలుకు వెళ్లడం ఖాయమని, ఇంటింటికి టెలిఫోన్, ఇంటర్నెట్ సర్వీసులివ్వమని కేంద్ర ప్రభుత్వం నిధులిస్తే స్వాహా చేశారని విజయసాయిరెడ్డి అన్నారు. వేమూరి హరికృష్ణ చౌదరి అన్ని విషయాలు కక్కుతాడని వివరించారు.

**చిత్తూరులో చంద్రబాబుకు మూడినట్లే**

పేదల ఇళ్ళ నిర్మాణంలో చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు 82 శాతం ఇళ్ళ నిర్మాణం పూర్తిచేసుకొని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని విజయసాయిరెడ్డి తెలిపారు. పేదలకు ఇళ్లేంటని అడ్డగోలుగా వాదించిన చంద్రబాబు ఇప్పుడు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని, ఇక చిత్తూరులో చంద్రబాబు మూడినట్లేనని వివరించారు.

# సాగరతీరంలో నావికా విన్యాసాలు










నేవీ డేను పురస్కరించుకొని ముందస్తుగా సోమవారం సాగరతీరంలో విన్యాసాలు నిర్వహిస్తున్న నేవీ యంత్రాంగం.
(ప్రభాతవార్త, విశాఖపట్నం )

## సుప్రీం వ్యాఖ్యలు..

# ప్రతిపక్షాలకు చెంపపెట్టు

-త్వరలో మూడు రాజధానులపై బిల్లు
-విజయవాడ, విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసే అవకాశం -రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్



ప్రభాతవార్త, విశాఖపట్నం

రాష్ట్ర హైకోర్టు తీర్పుపై భారత సర్వోన్నత న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలను తాము స్వాగతనిస్తున్నామని, మూడు రాజధానులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ప్రతిపక్షాలకు ఇవి చెంపపెట్టు అని రాష్ట్ర ఐటి, భారీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యానించారు. సోమవారం సాయంత్రం ప్రభుత్వ అతిధిగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని విషయమై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలపై చర్చ జరగాలని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు పాలనా వికేంద్రీకరణకు అడ్డంకులు సృష్టించడం మానడం మంచిదని అన్నారు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా అడ్డమైన యాత్రలు చేయడం ప్రాంతాల వారీగా ప్రజలను రెచ్చగొట్టడం మానుకోవాలని హితవుపలికారు. అమరావతి అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అమరావతితోపాటు ఉత్తరాంధ్ర రాయలసీమ కూడా అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఆలస్యమైనా న్యాయమే విజయం సాధించిందన్నారు. దేశంలో లెజిస్లేటివ్, జ్యూడిషియల్ ఎగ్జిక్యూటివ్, వ్యవస్థలు మిగతా11లో

# ప్రభుత్వం వేసే ప్రతి అడుగు రైతు శ్రేయస్సు కోసమే

### రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి

### పంట నష్టపరిహారంగా 151 మంది రైతులకు రూ.6.28 లక్షలు

### సున్నా వడ్డీ రాయితీగా 2132 మంది రైతులకు రూ.42లక్షలు విడుదల

ప్రభాతవార్త, విశాఖపట్నం

ఈ ప్రభుత్వం వేసే ప్రతి అడుగు రైతు శ్రేయస్సే లక్ష్యంగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని రీతిలో రైతుల కోసం పతకాలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. రైతులు బాగుంటేనే అందరూ బాగుంటారని అన్నారు. సోమవారం ఆయన తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైయస్ ఆర్ సున్నా వడ్డీ (పంట రుణాలపై వడ్డీ మాఫీ) పథక ం రబీ 2020-21, ఖరీఫ్ 2021 కింద 8,22,411 మంది రైతులకు రూ.160.55 కోట్ల వడ్డీ రాయితీ నిధులను కంప్యూటర్ బటన్ నొక్కి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. అదే విధంగా ఖరీఫ్ 2022 పంట నష్టపరిహారం కింద 45998 రైతులకు రూ.39.39 కోట్లు రైతులకు అందించారు. కాగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లాస్థాయిలో కలెక్టరేట్ వి.సి హాలులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం విశాఖపట్నం జిల్లాలో జిల్లా వ్యాప్తంగా 2132 మంది రైతు కుటుంబాలకు రబీ 2020-21, ఖరీఫ్ 2021 సున్నా




వడ్డీ రాయితీ కింద రూ.42లక్షలు, పంట నష్ట పరిహారం కింద ఖరీఫ్ 2021కి సంబంధించి 151 మంది రైతులకు రూ.6.28 లక్షల మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో జిల్లాకలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సూర్యనారాయణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మన్మధరావు, జిల్లా వ్యావసాయ శాఖ అధికారి అప్పలస్వామి, ఎల్డిఎమ్ శర్మ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి విశాఖ పర్యటనపై పోలీస్ అధికారుల సమావేశం

### కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లపై చర్చ

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగరంలో వచ్చేనెల 4వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖ పర్యటన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. సోమవారం కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో రాష్ట్రపతి విశాఖ పర్యటన భద్రతకు అవసరమైన అధికారులు, సిబ్బంది కోసం, సభ ప్రాంగణం వద్ద భద్రతా ఏర్పాట్లు, బీచ్ రోడ్డు వద్ద బేరికేడింగ్, పార్కింగ్ ప్రాంతాలు, విఐపి కాన్వెయ్లు, వాటిని నిలిపే ప్రాంతాలు, రోప్ పార్టీస్, రిజర్వు ఫోర్స్, చెక్ పోస్టు, ఆర్‌ఒపి టీమ్‌లు, బిడి టీమ్‌లు, ఎఎస్‌సి టీమ్‌లు, క్విక్ రియాక్షన్ టీమ్‌లు, వెహికల్




చెకింగ్, లాడ్జి చెకింగ్‌లు తదితర అంశాలు చర్చించారు. ఈ సమావేశంలో డిసిపి-1 సునీల్ సుమిత్ గరుడ్, డిసిపి-2 కె.ఆనందరెడ్డి, క్రైమ్స్ డిసిపి జి.నాగన్న, ఎడిసిపిలు ఎంఆర్‌కెరాజు, ఎడిసిపి డి.గంగాధర్, ఎడిసిపి అరిపుల్లా, ఎసిపిలు సిఐలు ఆర్‌ఐలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకుల నియామకం

**ఉత్తర్వులు జారీచేసిన కేంద్ర పార్టీ కార్యాలయం**

విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ జాతీయ అధ్యక్షులు, సీ ఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అసెంబ్లీ మిగతా11లో



వరుదు కళ్యాణి | రెహమాన్ | రొంగలి | మళ్ళ | కోలా గురువులు | చింతలపూడి

## ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో..

# అభ్యసనాభివృద్ధికి కార్యక్రమానికి శ్రీకారం

### పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్

విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త

అభ్యసనాభివృద్ధి కార్యక్రమం(ఎల్ఐపి)లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పది జిల్లాల్లో ఆరు, ఏడు, ఎనిమిది తరగతి చదువుతున్న విద్యార్థులకు హిందీ మినహా మిగిలిన ఐదు సబ్జెక్టుల్లోనూ రానున్న నాలుగు నెలల్లో తరగతి వారీ, విషయ వారీ కనీస సామర్థ్యాలు సాధించేటట్లు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం నరవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి అభ్యసనాభివృద్ధి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి మొదటి ఎనిమిది సంవత్సరాల వయస్సు వరకు చదవడం నేర్చుకుంటాడని, చదవడంపై మనందరం దృష్టిసారించాలని వివ రించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఐపి కార్యక్రమం సోమవారం నుంచి వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకు జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ, ప్రతి పాఠశాల రెండో గృహమని, ప్రతిగృహం రెండో పాఠశాల అని వివరించారు. జిల్లాలోని ఉపాధ్యాయులందరూ ఎల్ఐపి కార్యక్రమాన్ని విజయ వంతం చేసి, విద్యార్థులందరిలో కనీస సామర్థ్యాలు పెంపొందించాలన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసరావు



మాట్లాడుతూ, విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలను సాధించడంపై ఆత్మావలోకనం చేసుకోవాలన్నారు. సిలబస్ పూర్తిచేయడం అంటే తరగతిలోని విద్యార్థులందరూ సామర్థాలని సాధించడమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ఎల్.చంద్రకళ, ఆర్‌జెడీఎస్ఈ జ్యోతికుమారి, భీమిలి డైట్ ప్రిన్సిపల్ మాణిక్యంనాయుడు, ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, ఎస్ఐఈఎంటి డైరెక్టర్ మస్తానయ్యలతో పాటు సమగ్ర శిక్షణ ఏపీసీ శ్రీనివాసరావు, డైట్ సిబ్బంది, జిల్లాలోని సీనియర్ హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన జగనన్న కాలనీల్లో నిర్మాణాలు పూర్తి చేయాలి

### ప్రతీ శనివారం హౌసింగ్ డే గా అధికారులు పాటించాలి

### రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు జోగి రమేష్



విశాఖపట్నం, నవంబర్ 28 ప్రభాతవార్త

జిల్లాలో జగనన్న హౌసింగ్ కాలనీలలో గృహ నిర్మాణాలు గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు జోగి రమేష్ అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు జగనన్న హౌసింగ్ కాలనీల గృహ నిర్మాణ ప్రగతిపై ప్రజా ప్రతినిధులతో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఒక లక్ష 34 వేల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి పురోగతిని జిల్లా కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. కోర్టు కేసులు ఇతర సమస్యలను అధిగమించి జగనన్న కాలనీల నిర్మాణంలో పురోగతిని మిగతా11లో

# విశాఖలో పటిష్టంగా పోలీస్ గస్తీ

**- విస్తృతంగా వాహనాల తనికీలు - డ్రంక్ అండ్ డ్రైవర్లపై కొరడా... 42 మందిపై కేసులు నమోదు - ప్రజా శాంతికి భంగం కలిగించిన 89పై కేసులు - సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన సదస్సులు**





(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగరంలో నేరాలను నియంత్రించేందుకు నగరమంతా పోలీసులు విస్తృత తనికీలు నిర్వహిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టి ప్రజా శాంతికి భంగం కలుగజేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది ఈనెల 27వ తేదీన ఇసుక, మద్యం, ఎన్‌డిపిఎస్ కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా అండ్ ఆర్డర్, క్రైమ్ బీట్స్, మొబైల్స్‌తో గస్తీ నిర్వహించి 307 వెహికల్స్‌ను తనిఖీ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో 35 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు. పోలీసులు, సెబ్ అధికారులు దాడులు నిర్వహించి 2 కేసులు నమోదు చేసి ఇద్దరిని అరెస్ట్ మిగతా11లో

# 33వ వార్డులో 300 మంది గర్భిణులకు సీమంతం కార్యక్రమం



అల్లిపురం, నవంబర్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర బ్రహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ ఉత్తరాంధ్రా వైస్సీ ర్సీపీ ఎంఎల్‌సి అభ్యర్ధి సీతం రాజు సుధాకర్ ఆర్థిక సహాయంతో సోమవారం 33వ వార్డులో అల్లిపురం, కుమరివీధిలో ఉన్న జీవీంఎసీ సచివా లయం ఆవరణలో ఎక్స్ కార్పొరేటర్ పచిర్లపల్లి రాము ఆధ్వర్యంలోమిగతా11లో



# మంత్రి జోగి రమేష్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన కెకె రాజు



11లో

## బీసీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే వర్ధంతి



ఆరిలోవ, నవంబర్ 28, ప్రభాతవార్త

సామాజిక ఉద్యమకారుడు, మహాత్మ జ్యోతిరావుపూలే 132వ వర్ధంతిని నగర బీసీ సెల్ అధ్యక్షురాలు సత్యాల సాగరిక ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర బీసీ కార్యలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే యొక్క జీవితం విద్యార్థులకు ఆదర్శనీయమని, విద్యార్థులు జ్యోతిరావుపూలే ఆచరించిన నియమాలను విద్యార్థుల అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. విద్యార్థులు తమ యొక్క విద్యార్థి జీవితంలో మహాత్ముల యొక్క జీవిత చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మెంబర్ పక్కి దివాకర్, రాష్ట్ర అదనపు కార్యదర్శి రవిరెడ్డి, రామన్న పాత్రుడు, మత్స్యకారు డైరెక్టర్ పేర్ల విజయ చందర్, మాజీ మార్కెటింగ్ చైర్మన్ అల్లంపల్లి రాజబాబు, సిటీ జనరల్ సెక్రటరీ సత్యాల వెంకట్, ఎన్‌హెచ్‌ఆర్‌పి జాతీయ ఎస్సీ,ఎస్టీ ఇంచార్జు పారిపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో నృసింహదీక్షలు ప్రచారం



సింహచలం, ప్రభాతవార్త

సింహాద్రిమఠం శ్రీనృసింహదీక్ష భక్త బృందం వారి ఆధ్వర్యంలో ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మల్కాజిగిరి (ఒడిశా) ముంచంగిపుట్ మండలంలో బుంగాపుట్టు, బరడ పంచాయితీ గ్రామాల్లో) హిందూ ధర్మం ప్రచారంలో భాగంగా శ్రీనృసింహదీక్ష (చందన) దీక్ష చేసి శ్రీస్వామి అనుగ్రహం పొందమని ప్రచారం. స్నేహితులు శ్రేయోభిలాషుల సహకారముతో పేద గిరిజనులతకు (పివీటిజిలకు) 360 కుటుంబాలు సింహాద్రి నాదుని చిత్రపటములను, దుప్పట్లు పంపిణి చేయడం జరిగినది అని, అదేవిధంగా మొదటిసారిగా శ్రీనృసింహదీక్ష చేయబోయే పేద గిరిజనులకు దీక్షా వస్త్రములు, మహిళలకు ఒక చార, కండువా దీక్ష చేయువారికి ఉచితంగా సింహాద్రి మఠం ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుంది.కశిరెడ్డి సురేంద్రస్వామి అన్నారు

## సింహాద్రినాథుని దర్శించుకున్న డిసిపి



సింహచలం, ప్రబాతవార్త

సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని జోన్ 2 డిసిపి ఆనందరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి పులి రాంబాబు, పర్యవేక్షకులు పూలమాలలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వా నించారు. తొలుత కప్పస్తంభం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ ధర్మకర్తలు దినేష్‌రాజు, శ్రీదేవివర్మ, వస్త్రాములతో సత్కరించి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి నరసింహరాజు, పిఆర్ఓ నాయుడు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరితో గోపాలపట్నం సిఐ సతీష్ పాల్గొన్నారు.

## సింహచలం ఘాట్‌రోడ్డులో ప్రమాదం



సింహచలం ప్రబాతవార్త

శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి ఘాట్‌రోడ్డులో ద్విచక్రవాహనం ప్రమాదం జరిగింది. సీతంపేట బీ.టి.ఆర్.కాలనీ చెందిన వంకా కాశీబాబు (52) అతని భార్య అమ్మాజీ (46) మనవరాలు జ్ఞానేశ్వరి (8) ఒక బైక్ పై కొండ నుండి కిందకు దిగుతుండగా మరొక బైక్ పై కాశీబాబు బావమరిది అప్పల నరసయ్య అతని భార్య దిగుతున్నారు.ఎన్టీఆర్ ఘాట్ వద్ద మలుపు తిరుగుతుండగా కాశీబాబు బైకు అదుపు తప్పడంలో లోయవైపుకి వెళ్ళిపోయాడు. సుమారు 20 అడుగుల లోయలో కాశీబాబు, అతని భార్య పడిపోయారు. వెనుక కూర్చున్న మనవరాలు రోడ్డు పై పడిపోయింది. వారిని వాహనదార్లు, గిరిజనులు, దేవస్థానం సిబ్బంది పైకి తీసి దేవస్థానం చెందిన అంబు లెన్స్‌లో సింహచలం ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారికి ప్రాథమిక చికిత్స చేసి కె.జి.హెచ్‌కి తరలించారు. కాశీబాబుకు తలకు తీవ్రగాయాలయ్యాయి. అతను వైభవ్ జ్యూయలర్స్‌లో సెక్యూరిటిగా పని చేస్తున్నాడు.

## విశ్వబ్రాహ్మణులంతా ఐక్యతతో ముందుకు సాగుదాం

### ఆత్మీయ కలయికలో కార్పొరేటర్లు కెల్ల సునీత, గోడి విజయలక్ష్మి



ఆరిలోవ, నవంబర్ 28, ప్రభాతవార్త

వేలాదిమంది విశ్వబ్రాహ్మణులు ఐకమత్యంగా ఆత్మీయ కలయికకు హాజరుకావడం విశ్వబ్రాహ్మణుల సత్తా తెలియచేస్తోందని, అందరూ ఐక్యమత్యంతో మందుకు సాగాలని విశ్వబ్రాహ్మణ కార్పొరేటర్లు కెల్ల సునీత సత్యనారాయణ, గోడి నరసింహాచారి సంతోషం వ్యక్తం చేశారు. ముడసర్లోవలో నిర్వహించిన విశ్వబ్రాహ్మణ ఆత్మీయ కలయికలో వేలాది మంది కుటుంబసమేతంగా పెద్దఎత్తున హాజరయ్యారు. ఎన్నో ఏళ్ళ తరువాత మనమందరం కలిసి తమ కష్టసుఖాలను పంచుకునే ఆత్మీయ కలయిక ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. భవిషత్తులో ఐక్యమత్యంగా ప్రభుత్వం అందజేసే ప్రభుత్వ పథకాలు ప్రతి విశ్వబ్రాహ్మణుడికి చేరేలా కృషి చేస్తామన్నారు. ఆత్మీయ కలయిక నిర్వహించకుండా అడ్డుపడేందుకు



ఎన్ని శక్తులు అడ్డు పెట్టినా వేలాది మంది హాజరై తమ ఐక్యతను చాటి చెప్పారన్నారు. భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా ఆత్మీయ సమావేశాలు నిర్వహించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా కార్యవర్గంతో రాష్ట్ర అధ్యక్షులు పాలూరి హనుమంతరావు ప్రమాణ స్వీకారం చేయించి నియామకపత్రాలు అందజేసి అభినందించారు. నూతన కమిటీ .. జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన శివకోటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా బందరు శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి గిరిజాల పార్వతీశం, ఆర్గనైజేషన్ సెక్రటరీగా కొండబాబు, మహిళా అనుపోజు సీతామహాలక్ష్మి, కార్యదర్శిగా తిరుమల రాణి, జాయింట్ సెక్రటరీగా జి. గంగాధర్ బంగారు సురేష్ ఏ. ఆచారి ఎన్నికయ్యారు.

## ఫార్మా నిర్వాసితుల సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన కసిపల్లి




అగనంపూడి నవంబర్ 28, ప్రభాతవార్త

ఫార్మా నిర్వాసితుల సమస్యలుపై స్పందనలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాధన్ కలిసి వినతిపత్రం అందజేసిన విశాఖ జిల్లా టిడిపి అధికారి ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు ముఖ్యంగా ఫార్మా నిర్వాసితులు కాలనీకి అధికారికంగా శాశ్వత శ్మశానవాటిక కేటాయించాలని కోరారు. ఈ మధ్యకాలంలో ఏపీఐసీపీ ఇండస్ట్రీయల అంగనంపూడి లేఔట్ కొన్ని కంపెనీలు చెత్తను వేసి స్మశానవాటిక డంపింగ్ యార్డుగా మార్చేసారని అందుచేత మాకు అంధికారికంగా శాశ్వత స్మశానవాటిక కేటాయించాలని కోరారు. అలాగే సీఎస్ఆర్ నిధులతో ఫార్మా కంపెనీలు ఫార్మా నిర్వాసిత గ్రామలను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫార్మా నిర్వాసిత యువత చాలామంది డిగ్రీలు, పిజిలు చదువుకొని ఉపాధి, ఉద్యోగాలు లేక వలస వెళ్లిపోతున్నారు. అని జియంట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. మేజర్, మ్యారేజ్ సన్స్ పట్టాలపై కూడా సానుకూలంగా స్పందించాలని కోరారు. ఫార్మా నిర్వసిత గ్రామాల్లో వీధిలైట్లు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని వివరించారు. సానుకూలంగా స్పందించిన జేసి విశ్వనాథ్‌న్ తొందరలోనే అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## అక్రమంగా గ్రావెల్ తరలింపు - పట్టుకున్న పోలీసులు

### - మైనింగ్ అధికారులకు అప్పగింత

వార్త ప్రభావం



పాయకరావుపేట, నవంబర్ 28 ప్రభాతవార్త

గ్రావెల్ ఇక్కడ,, మైనింగ్ అధికారులు ఎక్కడ అనేశీర్షికన ప్రభాతవార్తలో నవంబర్ 26వ తేదీన ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ వార్తపై పోలీస్‌అధికారులు స్పందించి పోలవరం కాలువకు చెందిన గ్రావెల్‌ను అక్రమంగా ట్రాక్టర్లలో తరలిస్తుండగా సిఐ అప్పలరాజు ఆదేశాలమేరకు పాయకరావుపేట పోలీసులు బిర్లాకోరు మెట్టసమీపంలో రైల్వేగేటువద్ద అక్రమంగా గ్రావెల్‌ను 5 ట్రాక్టర్లపై తరలిస్తుండగా పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని అక్కడ ఉన్న 5 ట్రాక్టర్లను పట్టుకునే ప్రయత్నం చేసారు. ఇందులో రెండుట్రాక్టర్లు తప్పించుకోగా 3 ట్రాక్టర్లనుపట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసుల అదుపులో ఉన్న ట్రాక్టర్లును సిఐ అప్పలరాజు మైనింగ్ అధికారులకు అప్పగించారు.

## 20,451 మంది రైతు ఖాతాలకు రూ. 3.70 కోట్లు సున్నా వడ్డీ రాయితీ

### -995 మంది రైతు ఖాతాలకు 44,503 లక్షల పంట నష్టపరిహారం జమ

### : జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి



అనకాపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో 3వ విడత వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం పంట పెట్టుబడి రాయితీకింద 20,451మంది రైతులకు బ్యాంకు ఖాతాలకు రూ.370కోట్లు జమ చేయడం జరిగిదని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి చెప్పారు. రబీ 2020-21తో పాటు ఖరీఫ్ 2021సీజన్ లో లక్ష రూపాయలు లోపు రుణాలు తీసుకొని సకాలంలోచెల్లించి అర్హత పొందిన రైతులకు సున్నావడ్డీ రాయితీ ఖరీఫ్ 2022పంట నష్ట పరిహారాన్ని వర్చువల్ ద్వారా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రైతుల ఖాతాలకు జమ చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి లోని గుండాల జంక్షన్ వద్ద నున్న వార్డ్ సచివాలయం నుండి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్థానిక ఎంపీ డా.బి వి సత్యవతి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు చిక్కాల రామారావు జిల్లా వ్యవశాయశాఖాధికారి లీలావతి, పలువురు స్థానిక నాయకులు రైతులు పాల్గొన్నారు. మూడున్నరేళ్ల కాలంలో 18వేల 035కోట్ల రూపాయలను పంట రుణాలు కింద రాయితీ మంజూరు చేశారన్నారు. రైతులకు అన్ని విధాలా సహకారిగా ఉంటూ రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వ సాయం అందిస్తున్నదన్నారు. ఏ సీజన్ లో పంట నష్టం జరిగితే అదే సీజన్‌లో పంట నష్టపోయిన రైతుకు ఈ-కెవైసీ ద్వారా నమోదు చేసి పెట్టుబడి సాయం ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. పండించిన పంటను రైతు భరోసా కేంద్రాలద్వారా సకాలంలో సరైన మద్దతు ధర పొందానన్నారు. ధాన్యం విక్రయించినవారం రోజుల్లోనే తన ఖాతాకు సొమ్ము జమ అయిందన్నారు. గతంలో అయితే దళారీల బారిన పడి తక్కువ ధరకే ధ్యానం విక్రయించకోవడమే కాకుండా నెల రోజులపైనే డబ్బుకోసం వేచి ఉండవలసి వచ్చిందన్నారు. అయితే జగనన్న ధాన్యం కొనుగోలుకు తీసుకున్న నిర్ణయం వల్ల ఎలాంటి కష్టాలు లేవన్నారు. రైతులకు సబ్సిడీపై డ్రిప్ ఏర్పాటు కూడా ప్రయోజనం కలిగిస్తున్నదన్నారు. ముఖ్యంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న చొరవ వల్ల పామాయల్ గెలల రేట్లు కూడా గతంకన్నా పెరిగాయన్నారు. ప్రేయర్లు, లార్పాలిన్లు కూడా రైతులకు అందించాలని ఆయన సూచించారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం


### డీసీపీ-2గా బాధ్యతలు చేపట్టిన ఆనందరెడ్డి



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని లా అండ్ ఆర్డర్ డిసిపి కె.ఆనందరెడ్డి అన్నారు. గాజువాకలోని డిసిపి -2 కార్యాలయంలో సోమవారం ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తక్షణమే పోలీస్ స్టేషన్లను ఆశ్రయించాలన్నారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోరాదని చెప్పారు. పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు జోన్-2లో అన్ని రకాల సమస్యలను అధ్యయనం చేసి సంపూర్ణ రక్షణ చర్యలను చేపడతామని తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తేల్చి చెప్పారు. అంతకు ముందు అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

## సీపీ శ్రీకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న డిసిపి-2 ఆనందరెడ్డి



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్‌ను నూతనంగా బాధ్యతలు తీసుకున్న శాంతి భద్రతల డీసీపీ-2 ఆనందరెడ్డి మర్యాదపూర ్వకంగా కలుసుకున్నారు. అనంతరం జోన్-2లోని లా అండ్ ఆర్డర్ పరమైన విషయాలను చర్చించారు.

## పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### విశాఖ పోలీస్ కమిషనర్ శ్రీకాంత్



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

పర్యావరణ పరిరక్షణతో పాటుగా భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఉదయం కమిషనరేట్‌లో నిష్కామ ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం దేశీయ అరుదైన మొక్కలు నాటడం జరిగిందని,



పండ్ల జాతి మొక్కలు, ఔషద మొక్కలు, సుగంధ ద్రవ్యాల మొక్కలు భవిష్యత్ తరాలకు అందించడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. అదేవిధంగా అన్ని పోలీస్ స్టేషన్ల ప్రాంగణాలలో మొక్కలు నాటుతామని సిపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిష్కామ ఫౌండేషన్ ప్రతినిధులు, లా అండ్ ఆర్డర్ డిసిపి సునీల్, సుమిత్ గరుడ్, క్రైమ్స్ డిసిపి జి.నాగన్న, అడ్మిన్ ఎడిసిపి ఎఆర్‌కెరాజు, ఆర్ఐ గాంధీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 42 ఫిర్యాదులు



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమాన్ని ఎస్సీ ఎస్టీ సెల్ ఏసీపీ ఎస్.బాపూజీ సోమవారం విశాఖ సిటీ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. అన్నీ పోలీస్ స్టేషన్లలో జరిగిన స్పందన కార్యక్రమాలను సీపీ సిహెచ్.శ్రీకాంత్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారు. అందులో భాగంగా ఎస్సీ ఎస్టీ సెల్ ఏసీపీ ఎస్.బాపూజీ స్వయంగా స్పందన పిటిషనర్లతో మాట్లాడి ఫిర్యాదులను పరిశీలించారు. తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ప్రజలు కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్యాభర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయానికి సంబంధించిన 42 ఫిర్యాదులను అందజేశారు.



## కొత్తగా పైపులైనులు వేసేందుకు అనుమతులు ఇవ్వొద్దు



నక్కపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త

హెటిరోడ్రగ్సు మందుల కంపెనీ విడుదలచేసే వ్యర్థరసాయనిక జలాలను సముద్రంలోకి వదలడానికి కొత్తగా పైపులైన్లు వేసేందుకు ఎటువంటి అనుమతులు ఇవ్వొద్దంటూ సోమవారం నిర్వహించిన స్పందనలో జిల్లాకలెక్టర్‌కు నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామ మత్స కారులు వినతిపత్రం అందచేసారు. ప్రస్తుతం హెటిరోడ్రగ్సు వేసిన కొత్తపైపులైనులు తొలగించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మందుల కంపెనీవల్ల ఉపాధి కోల్పోతున్న అనారోగ్యాల భారిన పడుతున్న మాకు ప్యాకేజీ ఇవ్వాలని కోరుతున్నట్లుతెలిపారు. ఈ కంపెనీలో వాడుతున్న రసాయనిక జలాలను నిభందనలకు అనుగుణంగా శుద్ధిచేయకుండా సముద్రంలోనికి వదులుతున్నట్లు తెలిపారు. దీనికారణంగా సముద్రంలో మత్స సంపద నశించిపోయి వేటసాగక ఉపాధికోల్పోయి ఇతరప్రాంతాలకు వలసలు పోయేపరిస్థితి వివరించారు. ఈకంపెనీనుండి వచ్చే జలవాయుకాలుష్యకారణంగా కంపెనీ చుట్టూ ఉన్న గ్రామాలలో ప్రజలు అనేక రోగాలబారిన పడి మరణించిచారని తెలిపారు. కంపెనీ యాజమాన్యం ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు పొందకుండా ప్రభుత్వ పారెస్టు, రెవెన్యూ భూములలో 2021 నవంబర్ నుండి 3అడుగుల వైశాల్యంతో కొత్తగా మరోపైపులైను వేస్తున్నారని ఇప్పటికే ఉన్న పైపులైను వల్ల ఉపాధికోల్పోయిన మేము కొత్తగా పైపులైను వేయొద్దని 2021 డిశంబర్ 1నుండి మహాశాంతియుత ధర్నా చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వంనుండి స్పందన లేని కారణంగా న్యాయపోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాక చెన్నైలోగల జాతీయహరిత ట్రిబ్యునల్‌లో కేసు వేయడం జరిగిందన్నారు. ఈవిషయంపై వారు వివిధవిభాగాలలో ముఖ్యమైన అధికారులతో అత్యున్నతమైన కమిటీని నియమించినట్లు తెలిపారు. నియమిత కమిటీవారు భాదితులతో మాట్లాడి 2007 నుండి కంపెనీ యాజమాన్యం ఏవిధంగా పర్యావరణ ఉల్లంఘనకు పాల్పడిందో ఇక్కడ గల ప్రజలు ఏవిధంగా నష్టపోయారో తెలుపుతూ 311 పేజీల నివేదిక రూపొందించి సమర్పించడం జరిగిందన్నారు. ఈ నివేదికలో హెటిరో డ్రగ్సు మందులకంపెనీ పర్యావరణ లోపాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. అనకాపల్లిజిల్లా అచ్యుతాపురం బ్రాండిక్సు, రాంబిల్లి, ఎస్‌రాయవరం మండలంలో నిర్వాశితులకు ఇచ్చిన ప్యాకేజీలను మాకు కూడా ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు ఎంఅప్పలరాజు, వాసపల్లినూకరాజు. అప్పలరాజు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి



నక్కపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో పనిచేస్తున్న పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు సుమారు 2ఏళ్ళుగా జీతాలు చెల్లించక పోవడంతో సోమవారం సీఐటియూ ఆధ్వర్యంలో కార్మికులు నక్కపల్లి మండలం ఈఓపిఆర్‌డి వెంకటనారాయణను కలిసి వినతిపత్రం అందచేసారు. ఈ సంధర్భంగా సీఐటియూ నాయకులు రాజేష్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి జీతాలు చెల్లించకపోతే కార్మికులు ఎలా బ్రతకాలన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చెయ్యాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఈఓపిఆర్‌డి వెంకటనారాయణ అందుబాటులో ఉన్న ఎన్‌నర్సా పురం, దోసలపాడు, గుల్లిపాడు, పంచాయితీ కార్యదర్శులతో మాట్లాడారు. కార్యక్రమంలో కార్మికులు ఐనపల్లి లోవరాజు, నంబారు గోవిందు, ఏడిదచిన అప్పన్న, పక్కుర్తి సన్యాసిరావు పాల్గొన్నారు.

## మెయిన్‌రోడ్ విస్తరణ పనులకు మొట్టమొదటగా నిధులు మంజూరు చేయించింది నేనే



పాయకరావుపేట, నవంబర్ 28 ప్రభాతవార్త

పాయకరావుపేట మెయిన్‌రోడ్డు విస్తరణకు మొట్టమొదటి నిదులు మంజూరు తన హయాంలోనే జరిగిందని మాజీగ్రంధాలయ సంస్థ చైర్మన్ తోటనగేష్ అన్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కిరణకుమార్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఆయన పాయకరావుపేట వచ్చినప్పుడు మెయిన్‌రోడ్ విస్తరణ చేయమని ఆయనను అడిగానని అప్పట్లో సీఎం కిరణ్ కుమార్‌రెడ్డి రోడ్డువిస్తరణకు 4కోట్ల రుపాయలు మంజూరుచేశారని ఆనిధులతో రోడ్డువిస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న పెద్దపెద్ద చెట్టను కరెంట్ స్థంభాలను తొలగించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారం పోయిన తర్వాత రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయని అన్నారు. అప్పట్లో మెయిన్‌రోడ్ ఆర్‌అండ్‌బి పరిధిలో ఉండేదని అన్నారు. టిడిపి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నిదులు మంజూరయ్యాయని చెప్పడం అవాస్తవమన్నారు. ఆ నిధులు తొలుత కాంగ్రెస్‌పార్టీ మంజూరుచేసిన విషయం గుర్తుచేసారు. తరువాత టిడిపి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలు అదనంగా రోడ్డువిస్తరణ నిదులు మంజూరు చేసినప్పటికీ రోడ్డువిస్తరణ పనులు మొదలుకాలేదన్నారు. రోడ్డుమార్జిన్ చిల్లర వర్తకులకు ప్రత్యామ్నాయంగా చూపించకపోవడం వల్లే పనుల్లో జాప్యం జరుగుతుందన్నారు.

## ఈదటంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సప్టు క్లినిక్ ప్రారంభం



పాయకరావుపేట రూరల్, నవంబర్ 28 ప్రభాతవార్త


పాయకరావుపేట మండలం శ్రీరామపురం ప్రాధమిక ఆరోగ్యకేంద్రం పరిధి ఈదటం గ్రామసచివాలయం వద్ద సోమవారం ప్రారంభించిన ఫ్యామిలీడాక్టర్ కాన్స ప్టు క్లినిక్‌నందు డాక్టర్ తులసినవీన, 104 మెడికల్ వైద్యాధికారి రత్నశేఖర్ సంయుక్తంగా దీర్ఘకాలిక రోగులను, గర్భిణీమహిళలను, బాలింతలను, స్కూలు పిల్లలను, వృద్ధులను పరిశీలించి వారికి తగిన సూచనలు సలహాలు ఇచ్చి రక్తపరీక్షలు నిర్వహించి మందులు అందచేసారని మలేరియా ఇంచార్జి నోడల్‌అధికారి పిఎన్‌విఎస్ ప్రసాద్ తెలిపారు. స్కూలు విద్యార్థులకు డాక్టర్ తులసినవీన, బత్తుల రత్నశేఖర్‌లు పోషకాహారం ఆవశ్యకత, లెప్రసీమచ్చలపై అవగాహన కలుగచేసారు. కార్యక్రమంలో ఆర్‌జెబాలాజీసింగ్, ఎంపిహెచ్‌ఈఓ డిసూర్యనారాయణ, హెల్తు సూఫర్ వైజర్ డిగ్లోరి, ఎంఎల్‌హెచ్‌పి రూపలత, సచివాలయం హెల్తుసెక్రటరీ, ఆశాకార్యకర్తలు, గ్రామవాలంటీర్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే గణేష్



మాకవరపాలెం నవంబర్ 29,ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం భీ మ బ్భో యి న పా లెం లో మెడికల్ కళాశాల నిర్మాణ స్థలంను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ సోమవారం పరిశీంచారు. రోడ్డు ప్రమాదం అనంతరం రెండు నెలల కాలం తరువాత కోలుకోని మాకవరపాలెం మండలం నాయుకులతో కలిసి మెడికల్ కళాశాకు కేటాయించిన స్థలం సందర్సంచారు. స్థలం నమూనా కల్గిన చిత్రపటాన్ని పరిశీలించి మెత్తం కేటాయించిన 52 ఏకరాల్లో ఏప్రాంతంలో ఏ భవనం నిర్మాణం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. మొత్తం ప్రాజెక్టుకు సంబదించి తయారుచేసిన నమూనా వివరాల ముద్రను ఎమ్మెల్యే గణేష్‌కు అధికారులు చూపించారు. వచ్చేనెల మఖ్యమంత్రి వైఎస్ జ గ న్ మో హ న రె డ్డి పర్యటలనకు అన్ని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.



ఇందులో భాగంగనే నేడు స్థలం పరిశీలించేందకు వచ్చినట్లు తెలిపారు. అక్టోబర్‌లో వాయిదా పడిన సిఎం పర్యటన డిసెంబర్‌లో శంకుస్థాపన పనులు మఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసేందుకు అన్ని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ నెలలో మఖ్యమంత్రి పర్యటన ఉంటుందని అన్నారు. ఇక్కడ నిర్మాణం జరిగే మెడికల్ కళశాల 500 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట నర్సీపట్నం మన్సిపల్ చైర్మెన్ గుడిబండ అదిలక్ష్మి, నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల బా న్క ర నా య ు డు, మాకరవ పాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్,యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, వైసీపి సీనియర్ నాయకులు గోంతిన హరిబాబు, మఖ్య నాయుకులు, అధికారులు పాల్గోన్నారు.



## సినీనటుడు ఆలీ కూతురు వివాహ కార్యక్రమంలో పాల్గొన్న దేవన్‌రెడ్డి




అల్లిపురం, నవంబర్ 28, ప్రభాతవార్త

సినీనటుడు అలీ కూతురు వివాహ కార్యక్రమంలో పాల్గొన్న గాజువాక వైస్సీర్సీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, వైస్సీర్సీపీ రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ ఎస్ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## పంచకర్లకు శుభాకాంక్షలు తెలిపిన పద్మావతి



అల్లిపురం, నవంబర్ 28, ప్రభాతవార్త

వైఎస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పంచకర్ల రమేష్‌బాబుని స్థానిక వైఎస్సార్సీపీ ఆఫీస్‌లో కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపిన ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బందాళం పద్మావతి.

## మహాత్మ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల కోసం చేసిన అభ్యున్నతిని కృషిని కొనియాడిన ఆడారి

అల్లిపురం, నవంబర్ 28, ప్రభాతవార్త



మద్రిపాలెం పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పశ్చిమ నియోజవకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని ఈ సందర్భంగా ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాపూలే అణగారిని వర్గాల కోసం కుల వివక్షను అంటరానితనాన్ని రూపుమాపుటకు ఆ విద్య నిర్మూలించుడకు చేసిన సేవలను కృషిని కొనయాడారు. ఈ కార్యక్రమంలో స్థాయి సంఘం సభ్యులు పీవీ సురేష్, జీవిఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, కార్పొరేటర్లు వార్డు ఇంచార్జిలు నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగ, బలహీనవర్గాలు, మహిళల అభ్యున్నతికి పూలే సేవలు శ్లాఘనీయం

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా కమిటీ అధ్యక్షులు డబ్బీర్

విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త



బడుగు, బలహీనవర్గాలు, మహిళల అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరావు పులే చేసిన కృషి అమోఘమైనదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేతలు కొనియాడారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా కమిటీ అధ్యక్షులు డబ్బీర్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం జిల్లా కోర్టు సమీపంలో వున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేతలు డబ్బీర్ కుమార్ స్వామి, 28వ వార్డు వైఎస్సారసీపీ ఇన్‌చార్జి పల్లా దుర్గారావులు మాట్లాడుతూ, పూలే దేశానికి చేసిన సేవలను ప్రశంసించారు. ఆనాడు పూలే చేసిన కృషి ఫలితంగానే నేడు బడుగు బలహీన వర్గాల వారు ఉన్నత స్థాయికి చేరుకోగలిగారన్నారు. మహిళలు విద్యనభ్యసించే విధంగా వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు పూలే చేసిన సేవలను వారు కొనియాడారు. నిరంతరం పూలే బడుగు వర్గాల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి చేసిన కృషి మరువలేనిదని వివరించారు. దళితులు, బీసీల హక్కుల సాధనకై రాజీలేని పోరాటం సాగించి విజయం సాధించారని తెలిపారు. పూలే చేసిన కృషి ఫలితంగా నేడు మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా రాణించగలిగారన్నారు. జ్యోతిరావు పూలే చూపిన బాటలోనే నేటితరం పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా కమిటీ నాయకురాలు రాష్ట్ర కార్యదర్శి వారణాసి అన్నాజీరావు, సంపాంగి సురేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజుగౌడ్, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి నక్క పద్మతో పాటు వైవీ నాయుడు, ఉద్దండరావు, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా తాను రాజీనామా చేస్తున్నట్టు తోట నగేష్ ప్రకటన

అల్లిపురం, నవంబర్ 28, ప్రభాతవార్త



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా తాను రాజీనామా చేస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్ ప్రకటించారు. సోమవారం విశాఖ పౌరగ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పర్యటన సందర్భంగా అనకాపల్లి జిల్లాకు లభించిన కారణంగా మనస్తాపం చెంది తాను రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రాజీనామా చేస్తున్నట్టు చెప్పారు. బీజేపీని అనకాపల్లి జిల్లాలో పటిష్టం చేసే క్రమంలో రైతాంగం మత్స్యకార వేదిక, కార్మికుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసినప్పటికీ పార్టీ నాయకత్వం సహకరించకపోయినా పార్టీ ప్రతిష్ఠ, పటిష్ఠత దృష్టిలో పెట్టుకుని ఎన్నో కార్యక్రమాలు చేశానన్నారు. అనకాపల్లి జిల్లా వాసిగా జిల్లాకు గుర్తింపు లేనిపోట పార్టీ రాష్ట్ర ఒక కార్యవర్గ సభ్యునిగా తాను కొనసాగడంలో అర్థం లేదని భావించి రాజీనామా చేస్తున్నాన్నారు. పార్టీలో సామాన్య కార్యకర్తగా కొనసాగుతానని నగేష్ తెలిపారు. ఈమేరకు పార్టీ స్పందనను బట్టి తన భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని నగేష్ తెలిపారు.

## మృతి చెందిన మత్స్యకారుని కుటుంబానికి భరోసా పరిహారం అందజేత

### రాష్ట్ర మరపడవల సంఘం అధ్యక్షుడు వాసుపల్లి జానకీరామ్

అల్లిపురం, నవంబర్ 28, ప్రభాతవార్త



కొద్దిరోజుల క్రితం వేట సాగిస్తుండగా మరణించినటువంటి రాయితీ చిన్న ఎల్లయ్య కుటుంబ సభ్యులకు రెండు రోజుల క్రితం ఓదార్పు యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం సోమవారం ఫిషింగ్ హార్బర్ అసోసియేషన్ కార్యాలయంలో పెద్దల పాలకవర్గ సభ్యులు, ఫిషింగ్ బోట్ యాజమానుల సమక్షంలో మృతుని కుటుంబ సభ్యులకు అసోసియేషన్ తీర్మానం, బోట్ యాజమాని ఫిషింగ్ బోటు యజమానుల డ్రైవర్లు కళాశాల అన్ని రకాలుగా సమకూర్చిన 3,50,000/-రూపాయలు నగదు పరిహారాన్ని అందజేయడం జరిగింది. ఇంకా వైఎస్సార్ బీమా పథకం ద్వారా మృతుల కుటుంబ సభ్యులకు రావలసినటువంటి 10 లక్షల రూపాయలను కూడా అందజేయడానికి పూర్తి సహకారాలు అందిస్తామని బాధిత కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోటు యాజమాని అర్లల ఎర్ర అప్పన్న వేసలకంటెరు గ్రామ సర్పంచ్ అర్లల నర్సింగ్, మైలపల్లి చిన్నయ్య, (జంగాలు) అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మైలపల్లి లక్ష్మణరావు, కోశాధికారి మైలపల్లి నరసింహులు, ఉపాధ్యక్షులు గుంటు దానయ్య, దూడ పోలయ్య అర్లల చిన్నారావు, కొండరాజుపాలెం గ్రామ సర్ పంచ్ చిన్నారావు, జీకే గనగల్ల రాజేష్, బడే ఎల్లాజీ, బోడ్డు రాజు, తోటయ్యపెద్ది ఎత్తన మహిళలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు




విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా స్థానిక పనిబాట్ బురుజుపేటలో వున్న అమ్మవారి ఆలయంలో సోమవారం రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలు పలువురి ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహకులు భీశెట్టి వెంకటేశ్వరరావు, దేవస్థానం ఏఈఓ రాంబాబు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సాగరతీరంలో నేవీ విన్యాసాలు

నేవీ డేను పురస్కరించుకొని ముందస్తుగా సోమవారం సాగరతీరంలో విన్యాసాలు నిర్వహిస్తున్న దృశ్యాలు (ప్రభాతవార్త, విశాఖపట్నం )





## బిసి వర్గాలు అందరికీ పెద్దపీట వేసింది రాష్ట్ర ముఖ్యమంత్రి

### -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి వెల్లడి



అల్లిపురం, నవంబర్ 28, ప్రభాతవార్త

బిసి వర్గాలు అందరికీ పెద్దపీట వేసింది అత్యున్నత పదవులు కల్పించినది రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని పశ్చిమ నియోజవకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. సోమవారం ఉదయం 57వ వార్డు



కాయిత పైడయ్య కళ్యాణమండపంనందు ఆల్ ఇండియా బదీదసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిసి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో బీసీలు కీలకమైన వ్యక్తులు, వారి హక్కుల కోసం కలిసికట్టుగా పోరాటం చేసి బీసీ కులం మరింత అభివృద్ధి చెందాలని జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం బీసీలకు ఎన్నో ప్రయోజనకరమైన పధకాలు కల్పిస్తూ అత్యంత సౌకర్యాలు సౌకర్యాలు ఏర్పాటు కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యనాయకులు గూడూరు వెంకటేశ్వరరావు బీకీ శ్యామ్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లి నూకరాజు రాష్ట్ర అధ్యక్షులు కాకర్ల రాజారావు, ఉపాధ్యక్షులు సిహెచ్ నాగేశ్వరరావు, కట్ట మల్లేశ్వరరావు, ఇతర బీసీ సీనియర్‌నాయకులు, సంఘాలు సభ్యులు వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నకి తోడుగా రొంగలి జగన్నాథం




అల్లిపురం, నవంబర్ 28, ప్రభాతవార్త

శృంగవరపుకోటలో రైతన్నకి తోడుగా వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం పాల్గొని ఆయన రైతులకు నేనున్నానని హామీ ఇచ్చారు. అమలుచేస్తున్నాను... అంటూ రైతన్నకు అండదన్నుగా నిలిచిన దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతు భరోసా సున్నా వడ్డీ, ఇన్ పుట్ సబ్సిడీ, వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం, వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా, ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ అంటూ అనేక పేర్లతో రైతులకు ఒక అన్నగా ఒక తమ్ముడిగా రైతు బాందవుడిగా, రైతు పక్షాన ఒక రైతు బిడ్డగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. రబీ 2020-21 ఖరీఫ్ 2021 సీజన్లకు సంబంధించిన వైఎస్ఆర్ సున్నా వడ్డీ రాయితీ, ఖరీఫ్ 2022 సీజన్‌లో దెబ్బతిన్న పంటలకు ఇన్ పుట్ సబ్సిడీ మొత్తం రూ. 199.94 కోట్లను సీఎం జగన్మోహన్‌రెడ్డి నేడు రైతుల ఖాతాల్లో జమ చేశారు. వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు క్రింద రైతన్నలకు అందించిన వడ్డీ రాయితీ రూ. 1834.55 కోట్లు రైతులకు ప్రతి కష్టంలోనూ తోడుగా నేనున్నాను అంటు నిలుస్తోన్న జగన్ అన్నకు ఒక రైతుబిడ్డగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టు

### -కె కె రాజు వెల్లడి



అల్లిపురం, నవంబర్ 28, ప్రభాతవార్త

పరిపాలన వికేంద్రీకరణకి సంబంధించిన పలు అంశాలపై సోమవారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పున బట్టి చూస్తే ప్రభుత్వం నిర్ణయాలను స్వాగతిస్తున్నట్టుగా తీర్పునివ్వడం చాలా ఆనందదాయకంగా ఉందని విశాఖ ఉత్తర నియోజవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్‌క్యాప్ ఛైర్మన్ కె కె రాజు అభిప్రాయపడ్డారు ఈ తీర్పు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబుకు చెంపపెట్టు లాంటిదని ఆయన అన్నారు. సోమవారం సుప్రీంకోర్టు తీర్పును బట్టి చూస్తే రాజదాని నిర్ణయించాల్సిందే రాష్ట్ర ప్రభుత్వామేనని స్పష్టమైందని కేంద్రీకృతం కావడం వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యాలను బట్టి తెలుస్తుందని అన్నారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే మంచి ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన వికేంద్రీకరణ ద్వారా మూడు రాజధానులు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని ఇది ప్రజల అందరి అభిప్రాయాలు మేరకే ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఈసందర్భంగా ఆయన అన్నారు. ఇప్పటికైనా చంద్రబాబునాయుడుకి జ్ఞానోతయం అయి పరిపాలన వికేంద్రీకరణకు అడ్డు తగలకుండా మద్దతు తెలిపేందుకు ముందుకు రావాలని కె కె రాజు కోరారు.

## 24వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె కె రాజు

అల్లిపురం, నవంబర్ 28, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వ వార్డు క్రాంతినగర్లో సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిధులు ద్వారా పన్నెండు లక్షల రూపాయల వ్యయంతో సీసీ మరియు బిటి రోడ్లు వార్డు డెవలప్మెంట్ ప్లాన్‌లో భాగంగా 19 లక్షల 40వేలు రూపాయల వ్యయంతో టిపిటీ కోలనిలోని బృందావనం పార్క్ అభివృద్ధి పనులకు సంబందించి శంకుస్థాపన



కార్యక్రమం 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో గుంటూరు భారతి, ఏఈ శ్రీరామ్‌మూర్తి, ప్రసన్న , బృందావనం పార్క్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజా సమస్యలను ప్రజల్లో తిరిగి తెలుసుకుంటూ వాటికి సత్వరమే పరిష్కార మార్గం చూపిస్తున్న పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, నవంబర్ 28, ప్రభాతవార్త



91వ వార్డు పాత గోపాలపట్నం సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమము నందు పాల్గొని సుమారు 500 గడపలను సందర్శించి వారుకి ప్రభుత్వ సంక్షేమ పధకాలు అమలు అయ్యే విధానమును లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియను ఇతరేతరసమస్యల విషయాలను స్వయంగా తెలుసుకుని తక్షణమే చిన్న చిన్న ఇబ్బందులను అధికారులతో సంప్రదించి పరిష్కరించియున్నారు. నిత్యం ప్రజా సంక్షేమమేను తపించి అమలుచేసే ఇటువంటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ని మన మందరం రాబోవు ఎన్నికలల్లో 175స్థానాలు గెలిపించి బహుమతిగా ఇవ్వాలని ప్రజలందరూ ఇస్తారని ఘంటా పధంగా చెప్పారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 91వార్డు అధ్యక్షులు జి



శ్రీనివాసరావు, 92వ వారుడ అధ్యక్షులు గొర్లి అప్పలస్వామి నాయుడు 89వ వార్డు అధ్యక్షులు దొడ్డి కిరణ్, 90వ వార్డు అధ్యక్షులు చుక్క ప్రసాద్‌రెడ్డి నమ్మి శ్రీను, స్థానిక వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, పశ్చిమ నియోజకవర్గం పరిధిలోగల కార్పరేటర్లు, స్టేట్ జిల్లా సిటీ సంఘాల సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత సచివాలయం సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాపరిషత్‌లో కావాలా... కలెక్టర్ ఆఫీసులో కావాలా..

### ఉద్యోగాలు పేరట నిరుద్యోగులకు టోకరా - చీటింగ్ కేసులో ఐదుగురు అరెస్టు

ఆరిలోవ, నవంబర్ 28, ప్రభాతవార్త



నా భర్త ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పి.ఎ గా పనిచేస్తున్నారు. మీకు ఉద్యోగాలు జిల్లాపరిషత్‌లో కావాలా... కలెక్టర్ ఆఫీసులో కావాలా లేక రైల్వే బ్యాక్లాగ్ పోస్టుల్లో కావాలా అని నిరుద్యోగులకు ఆశ చూపించి ఉద్యోగాలు వేయిస్తానంటూ ఓ మహిళ తో పాటు నలుగురు సుమారు 31 మంది నిరుద్యోగులు వద్ద నుండి సుమారు 70 లక్షలు వసూలు చేసి చివరికి పోలీసులకు చిక్కి కటకటాల్లోకి వెళ్ళిన వైనం ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆరిలోవ సీఐ ఇమ్మాన్యుయేల్‌రాజు తెలిపిన వివరాలు ప్రకారం .... ఉన్నత చదువులు చదివి సంవత్సరాలు కొలది ప్రభుత్వ ఉద్యోగం కోసం వేచి ఉంటున్న యువతి యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని శ్రీకాకుళం జిల్లా కు చెందిన బలివాడ పద్మజ అనే మహిళా ఒక్కక్కరి వద్ద నుండి లక్షలు వసూలు చేసింది. ఆరిలోవ టిఐసి పాయింట్‌కు చెందిన మొహమ్మద్ అన్సర్ వల్లీ ఇచ్చిన పిర్యాధి మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి ఐదుగురిని అరెస్టు చేసి ఒకరికి స్టేషన్ బెయిల్ ఇచ్చినట్లు సీఐ తెలిపారు. సిరిపురపు జాన్ నిరంజన్ అనే వ్యక్తి వరుణ్ మోటర్స్‌లో ఉద్యోగం చేసేవాడు. జిల్లా పరిషత్‌తో కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టు ఖాళాగా ఉందని, ముందుగా 2 లక్షలు కట్టాలని, అపాయింట్మెంట్ లెటర్ ఇచ్చిన తరువాత మరో 3 లక్షలు కట్టి ఉద్యోగంలో జాయిన్ అవ్వాలని వల్లీ అనే యువకుడికి మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేశాడు. రెండెళ్ళు గడుస్తున్న ఉద్యోగం రాకపోవడంతో వల్లీ నిరంజన్‌పై ఒత్తిడి చేయడంతో బీచ్ రోడ్డు ఓ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న బలివాడ పద్మజ వద్దకు తీసుకువెళ్ళాడు. నీకు తప్పకుండా ఉద్యోగం వేయిస్తానని, నా భర్త సీఎం పి.ఏగా పనిచేస్తున్నారని, ఉద్యోగం రాకపోతే మీ డబ్బులు మీకు వెనెక్కి ఇచ్చేస్తాను అని చెప్పగా... వల్లీ మాత్రం ఆమె మాటలు నమ్మలేదు. చివరికి పోలీసులను ఆశ్రయించి పిర్యాధి చేశాడు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టగా గతంలో పద్మజపై ఉద్యోగాలు ఇప్పిస్తానని చాలా మంది దగ్గర డబ్బులు వసూలు చేసినట్లు బయటపడడంతో పోలీసులు ఆమెను అదుపులో తీసుకొని విచారించారు. బలివాడ పద్మజతో పాటు సిరిపురపు నిరంజన్, గుడలా స్వరూప జాన్, ఈట దేవిరావు కలిసి 31 మంది వద్ద నుండి సూమారు 70 లక్షలు వసూలు చేశారని, వసూలు చేసిన నగదులో 10 శాతం కమిషన్‌ను పద్మజకు సహకరించిన వాళ్ళకు పంచినట్లు పోలీసులు తెలిపారు. మద్ది నవీన్‌కుమార్ పాత్రో డిస్టిక్ కలెక్టర్, డీఆర్ఓ ఆధికారులు సంతకాలతో ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్స్ తయారు చేసి బాధితులకు అందజేసాడిని నిర్ధారణ అవ్వడంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ స్కామ్‌లో అటు బాధితులకు ఇటు నిందితులకు మధ్యవర్తిగా వ్యవహారించి సర్దుబాటు చేసే ప్రయత్నంలో పెదగదిలికి చెందిన దూళీ రఘుపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులు ఐదుగురిని సోమవారం పోలీసులు అదుపులో తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు.



మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్, డిఆర్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు

అల్లిపురం, నవంబర్ 28, ప్రభాతవార్త



శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో హుండీలు సోమవారం లెక్కింపు జరిగింది. 39రోజులుకు గాను హుండీలో వచ్చిన నగదు, బంగారం, వెండి మొదలగు వివరములు తెలిపుతూ నగదు హుండీ 33,98,804/-, అన్నదానం హుండీ నుంచి 30,786/- రూపాయలుగాను , బంగారం ఎనబైఆరు గ్రాముల వంద మిల్లి గ్రాములు, వెండి 686గ్రాములు 200మిల్లిగ్రాములు వచ్చాయని తెలిపారు. ఫారన్ కరెన్సీ యునైటెడ్ స్టేట్ స్ ఆఫ్ అమెరికా 32డాలర్లగాను, యుఏఈ 105ద్రిరామ్ స్, సౌది ఆరేబియా 10రియాల్, యూరిపియన్ యునియన్ 10ఈరో ఇతర దేశాల నుంచి1 గాను సేకరించామని హుండీ ల లెక్కింపు కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కె శిరీష, దర్మకర్తల మండలి ఛైర్మన్ కె సింహాచలం, ధర్మకర్తల బొదిలపాటి సత్యరూపవాణి, ఏం ధనలత, బి వెంకటరత్నం, బి అనురాధ, వి మారుతిప్రసాద్ ఎస్ సురేష్, ఆలయ సహాయకార్యనిర్వహణిధికారి టా రాజగోపాల రెడ్డి, హరిసేవ సంఘం సభ్యులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహాయ మేనేజర్ ఏం అనిల్‌కుమార్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## 30న మండల పరిషత్ సమావేశం

పరవాడ, నవంబర్ 28, ప్రభాతవార్త

మండల సర్వసభ్య సమావేశం ఈనెల 30వ తేదీ బుధవారం నిర్వహిస్తున్నట్టు ఎండిఓ హేమసుందరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి అద్యక్షతన నిర్వహించనున్నామని అన్నారు. ఈ సమావేశంకు మండలంలో అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తప్పనిసరిగా హాజరు కావాలని కోరుతున్నానని అన్నారు.

## మల్లేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు

### ఆలయాభివృద్ధికి విరాళాలు అందజేత



అల్లిపురం, నవంబర్ 28, ప్రభాతవార్త

ఆరిలోవ సెక్టార్ 2 నందుగల శ్రీబాలా త్రిపురసుందరిదేవి సమేత శ్రీ మల్లేశ్వర స్వామివారిని ప్రముఖ అధ్యాత్మికవేత్త ఆలయ సలహాదారు ఎంవి రాజశేఖర్ దర్శించుకున్నారు. ఆలయకమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికి మల్లేశ్వర స్వామివారికి పేరు గోత్రనామములతో ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారికి శేష వస్త్రములతో సత్కరించి తీర్ధప్రసాదములు అందజేశారు. వీరితోపాటు నగరానికి చెందిన ఎన్నారై ప్రముఖ వైద్యురాలు వి మురళి, జి ప్రభావతి ఆలయప్రధాన ధర్మకర్త ఎం కృష్ణరాజు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు. అలయ అభివృద్ధి నిమిత్తం జి ప్రభావతి 10వేల రూపాయలు, ఎన్నారై డా.వి మురళి 5వేల రూపాయలు విరాళం ప్రధాన ధర్మకర్త ఎం కృష్ణరాజుకు అందజేశారు.

## శ్రీ లలితా హెల్త్ కేర్‌ను తనిఖీ చేసిన వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, నవంబర్ 28 (ప్రభాతవార్త)
డా.కె.విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి అధ్యక్షతన ఆర్ట్, సరోగసి బృందంతో కలిసి లైఫ్ ఫెర్టిలిటీ కేంద్రం (ఆర్ట్ లెవెల్-2, సరోగసి), గమెట్ (లేన్సెట్ ఆసుపత్రి) (ఆర్ట్ బ్యాంకు), శ్రీ లలితా డయాగ్నోస్టిక్స్ (ఆర్ట్ లెవెల్-1) శ్రీ లలితా హెల్త్ కేర్ (ఆర్ట్ బ్యాంకు) లను తనిఖీ చేసారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.కె.విజయలక్ష్మి సదరు కేంద్రాల వారికి పలు సూచనలు చేశారు. ఆపరేషన్ థియేటర్, వార్డ్, స్కానింగ్ మెషిన్ తనిఖీ చేశారు. ఈపై ఆసుపత్రులు ఆర్ట్ కేంద్రాల నిర్వహణకు అనుమతులు కలవో లేవో అని డాక్టర్స్, స్టాఫ్ యొక్క విద్యార్హతలు, ల్యాబ్ పరికరాలు పరిశీలించి తగు సలహాలు ఇచ్చారు. ఈ కేంద్రాలలో పేదవారికి కూడా ఫీజు తగ్గించి తీసుకోవాలని కోరారు. డా.గీతావందన, గైనకాలజిస్ట్, విజిహెచ్, శోభశ్రీ, సోషియాలజిస్ట్, ఎల్.వి.రమణి, ఎన్.జి.ఒ, బి.నాగేశ్వరరావు, డెమో, కె.శివాజీ, మానిటరింగ్ కన్సల్టెంట్ మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

## బావులు మరమ్మత్తులు చేయాలని వినతి



ముంచంగిపుట్టు, నవంబర్ 28 (ప్రభాతవార్త)
అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీలో గల పలు గ్రామాలలో మంచి నీటి బావుల మరమ్మత్తుల నిమిత్తం సోమవారం మండల కేంద్రంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలం ఎంపీపీ నిధులకు సంబంధించి దారెల, వనబసింగి సెగ్మెంట్ ఎంపీటీసీ పాంగి మల్లికార్జున ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఎంపీపీ అరిసెల సీతమ్మకి, ఎంపీడీవో కే కిరణ్ కుమార్‌కి వినతిపత్రాన్ని ఇచ్చారు. ఎంపీడీవోతో మాట్లాడుతూ దారెల పంచాయితీలో పెద్ద పేట, తలింబ, వనబసింకి సెగ్మెంట్లో, కొత్తూరు గ్రామాలలో మంచినీటి బావుల మరమత్తులు చేయించి ప్రజలకు మంచినీరు వాడే అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, పులిరాజు, హనుమంతరావు సోనాదోర్ తదితరులు, పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే కృషి ఎనలేనిది : ఎమ్మెల్యే



జి.మాడుగుల, నవంబర్ 28 (ప్రభాతవార్త)
అట్టడుగు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి ఎనలేనిదని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. జి.మాడుగుల మండలంలో సోమవారం పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి భాగ్యలక్ష్మి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి దేశంలోనే మొట్టమొదటిసారిగా ఉద్యమం చేసినటువంటి తత్వవేత్త పూలేనని ఆమె అభివర్ణించారు. జి బిమాడుగుల వైస్ ఎంపీపీ కుడుములు సత్యనారాయణ, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, ఉబ్బాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, సొలాభం ఎంపీటీసీ కుడా చిన్న రావు, వైసీపీ యువజన నాయకుడు కళ్యాణ్, సింగర్భ సర్పంచ్ మసడి గంగరాజు, వైసీపీ సీనియర్ నాయకులు కురిడే వలసయ్య, కోరాబు కొండబాబు, సుర్మని శ్రీను, వాసనాయుడు, వంజరి శ్రీనువాసు నాయుడు, పాంగి రామ కృష్ణ, కొరారి పోతురాజు, సరేకి కళ్యాణం, వైఎస్ఆర్‌పి సోషల్ మీడియా కన్వీనర్ సాగిన లక్ష్మణ్, మండల మహిళా నాయకులు, గడుగు వరలక్ష్మి, అన్నపూర్ణ, షేక్ హుస్సేన్ బేబీ, పాల్గొన్నారు.

## నాడు నేడు పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు



ఎస్.రాయవరం, నవంబర్ 28, (ప్రభాతవార్త)
మండలంలోని రాయవరం, కోనవానిపాలెం గ్రామాల్లో సోమవారం పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు నాడు నేడు పనులకు శంఖుస్థాపన చేశారు. సుమారు 83లక్షల వ్యయంతో కొత్త భవనాల నిర్మాణానికి పనులు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గల ప్రతీ విద్యార్థి ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యను కొనసాగించడానికి అన్ని మౌళిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్నామని ఆయన అన్నారు. రాయవరం గ్రామంలో గల ప్రభుత్వ గర్ల్స్ హైస్కూలుకు రూ.43 లక్షలు కోనవానిపాలెం గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామని ఆయన తెలిపారు. రాయవరం స్కూల్ చైర్మన్ ఏసుబాబు, కోనవానిపాలెం స్కూల్ చైర్మన్ బాబ్జి, తిమ్మాపురం సర్పంచ్ కర్రి సత్యన్నారాయణ, సింహాద్రి, ప్రభుత్వాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతీ ఒక్కరు ముందుకు తీసుకువెళ్ళాలి



ఎస్.రాయవరం, నవంబర్ 28, (ప్రభాతవార్త)
బడుగు బలహీనవర్గాలకు అండగా నిలబడి స్త్రీలకు స్వయం ప్రతిపత్తి కలిగించి విద్య ప్రతీ ఒక్కరి ప్రాధమిక హక్కు అని నినదించి పాఠశాలలను నిర్మించిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు అన్నారు. సోమవారం ఆయన వర్ధంతి సందర్భంగా కోరుప్రోలు లోని క్యాంపు కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి జ్యోతిరావుపూలే అని అటువంటి మహనీయులను స్మరించుకోవడం భారతీయులుగా ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేసినపుడే ఆ మహనీయునికి నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాముర్రాజు, పెద ఈశ్వర్రావు, నూకినాయుడు, మాతా గురునాధరావు, స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన సిఎం



పాడేరు నవంబరు 28 (ప్రభాతవార్త)
రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటోందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో బటన్ నొక్కి రైతుల ఖాతాలకు సున్నా వడ్డీ రాయితీని జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి క్రమం తప్పకుండా సున్నావడ్డీని అందిస్తున్నామన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా మేలైన విత్తనాలు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. పారదర్శకంగా ఇ-క్రాప్ బుకింగ్ అమలు చేస్తున్నామని చెప్పారు.

**రూ.62.27 లక్షలు రైతు ఖాతాలకు జమ**

జిల్లాలో 4588 మంది రైతులకు రూ.62.27 లక్షలు నగదును ప్రభుత్వం జమ వేసిందని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి చెప్పారు. 2020-21 రబీ కాలానికి సంబంధించి 669 మంది రైతులకు రూ.10.27 లక్షలు, 2021 ఖరీఫ్ కాలానికి చెందిన 1077 మంది రైతులకు 19.00 లక్షలు ప్రభుత్వం జమ చేసిందన్నారు. అదేవిధంగా గత ఏడాదికి సంబంధించిన 2842 మంది రైతులకు సున్నావడ్డీ రూ.33.00 లక్షలను జమ చేశారని అన్నారు. అధికారుల చేతుల మీదుగా సంబంధిత చెక్కును రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బిఎస్ నంద్, జిల్లా ఉద్యానవన అధికారి రమేష్‌కుమార్ రావు, సహాయ సంచాలకులు జి.వి.విజయ కుహర్, ఎం.వి. శ్రీనివాస్ పలువురు రైతులు పాల్గొన్నారు.



ఎస్.రాయవరం మండలం, తిమ్మాపురం శివారు కోనవానిపాలెం ఎలిమెంటరీ పాఠశాలల్లో నాడు-నేడు పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఎమ్మెల్యే గొల్లబాబూరావును సర్పంచ్ కర్రి సత్యనారాయణ, సింహాద్రి యాదవ్ ఆధ్వర్యంలో సత్కరించిన దృశ్యం (ఎస్.రాయవరం-ప్రభాతవార్త)

## గవర్నర్ చేతుల మీదుగా కలెక్టర్, పిఓలకు అవార్డు



పాడేరు, నవంబర్ 28, (ప్రభాతవార్త)
జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గిరిజనులకు అందిస్తున్న సేవలకు మంచి గుర్తింపు లభించింది. విస్తృతం గా నిర్వహిస్తున్న రక్త దాన శిబిరాలు, రక్త సేకరణలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణలకు పురస్కారం లభించింది. ఈ మేరకు సోమవారం రాజ్‌భవన్‌లో నిర్వహించిన రెడ్ క్రాస్ అవార్డు ప్రదానోత్సవంలో రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు బిశ్వ భూషణ్ హరి చందన్ చేతుల మీదుగా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి అవార్డులు స్వీకరించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ తరుపున అందిస్తున్న సేవలకు గాను కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారులను గవర్నర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా రెడ్ క్రాస్ సేవలను అందించాలని, రక్త నిల్వలను పెంపొందించాలని గవర్నర్ సూచించారు. జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి అభ్యర్ధన మేరకు జిల్లాకు రెడ్ క్రాస్ గ్రాంట్ నుండి మహా ప్రస్తానం అంబులెన్సును మంజూరు చేస్తామని గవర్నర్ హామీ ఇచ్చారు. పేదలకు సేవలు అందించటానికి మహా ప్రస్తానం వాహనాన్ని వినియోగించాలని సూచించారు. వచ్చే నెలలో పాడేరు ఐటిడిఎ పరిధిలో నిర్వహించనున్న మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలకు హాజరు కానున్నట్లు గవర్నర్ తెలిపారు. 2020-21 సంవత్సరంలో శ్రీకాకుళం జిల్లా సంయుక్త కలెక్టర్ గా సుమిత్ కుమార్ రెడ్‌క్రాస్ తరపున శ్రీకాకుళం జిల్లాలో అందించిన విస్తృత సేవలను, రక్తదానాన్ని ప్రోత్సహించి రక్తదాన శిబిరాలు ఏర్పాటుకు ఆయన చేసిన కృషిని గుర్తించి రెడ్ క్రాస్ అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి ఆర్‌పి సిసోడియా, రెడ్‌క్రాస్ జనరల్ సెక్రటరీ ఎకె పరీడా పాల్గొన్నారు.

## పిఎంజికెవై బియ్యం పంపిణీ

### డిసెంబర్ 03 వరకు పొడిగింపు : డిఎస్ఓ శివప్రసాద్



పాడేరు, నవంబర్ 28,(ప్రభాతవార్త)
ప్రధానమంత్రి గ్రామీణ కిసాన్ యోజన పథకం క్రింద నవంబర్ నెలలో ఉచితంగా సరఫరా చేస్తున్న బియ్యం పంపిణీని డిసెంబర్ మూడవ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా పౌర సరఫర అధికారి శివప్రసాద్ తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని, అందరు తహశీల్దార్లు, పౌర సరఫరాల ఉప తహశీల్దార్లు, ప్రజలకు అవగాహన కల్పించి ఉచిత బియ్యాన్ని పొందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రెగ్యులర్‌గా సరఫరా చేస్తున్న డిసెంబర్ నెలకు సంబంధించిన బియ్యం డిసెంబర్ ఒకటవ తేదీ నుండి పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. డిసెంబర్ కోటాను 30వ తేదీలోగా చౌక ధరల దుకాణాదారులు సిద్ధం చేసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా పలు చౌకధరల దుకాణాలను, గిడ్డంగులను డిఎస్ఓ తనిఖీ చేశారు.

## వైసీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ



హుకుంపేట, నవంబర్ 28 (ప్రభాతవార్త)
గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని, సిఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పాలనతోనే అది సాధ్యం అవుతుందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఓల్టా పంచాయితీ పరిధిలో సోమవారం నిమ్మలపాడు, కజ్జామామిడి, పెడిరాయి. కేతంపాలెం, ఇసుకగరువు, నిట్టాపుట్టు, గున్నమామిడి, నూరుపురాయి, వీరుండ్లు, పోసలగరువు తదితర గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆయ గ్రామాల్లో 285 గడపలకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరాతీశారు. గిరిజనులను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పెద్దఎత్తున థింసా నృత్యాలతో ఎమ్మెల్యేకు పూలమాలలు వేస్తు స్వాగతం పలికారు. గ్రామాల్లో మంచినీరు, సీసీరోడ్లు, డ్రైనేజీ తదితర సౌకర్యాలు కల్పించాలని గిరిజనులు విన్నవించగా ఆయన స్పందించారు. కొద్దిరోజుల్లో ఈ సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. జగనన్న పాలనలో అన్ని గ్రామాలో అభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం అంటరానితనం కులవ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు జ్యోతీరావుపూలే వర్ధంతిని నిమ్మలపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎంపిపి కూడా రాజుబాబు, జెడ్పిటీసీ రేగం మత్స్యలింగం, మండల అధ్యక్షులు గెమ్మెలి కొండబాబు, మార్కెట్ యార్డ్ చైర్మెన్ కొండలరావు, సొసైటీ బ్యాంకు చైర్మన్ రామకృష్ణా, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు, సర్పంచ్‌లు సింహాచలం, లక్ష్మయ్య, సమిడ వెంకట పూర్ణిమ, రవణమ్మ, చిన్నయ్య, మురళి, సాంబ, మాజీ ఎంపిపి బత్తిరి రవిప్రసాద్, నాయకులు వెంకట్, భూషణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై హింసను నిర్మూలిద్దాం : సీడీపీవో బాలచంద్రమణి దేవి



హుకుంపేట, నవంబర్ 28 (ప్రభాతవార్త)
మహిళలపై దాడులు, బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు నుంచి పిల్లలకు, మహిళలకు రక్షణ కల్పించాలని, గృహహింసా మొదలగువాటిని నిర్మూలించాలని స్థానిక ఐసీడీఎస్ సీడీపీవో బాలచంద్రమణి దేవి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కస్తూరిభా గాంధీ విద్యాలయంలో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. మానవహారం చేపట్టి విద్యార్థులకు మహిళ చట్టాలపై అవగాహన కల్పించారు. సీడీపీవో మాట్లాడుతూ సమాజంలో మహిళలకు దాడులు, లైంగిక వేధింపులు రోజురోజుకు పెరుగుతుందని వీటి నిర్మూలనకు మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం వచ్చే నెల 23 వరకు అవగాహన కొనసాగుతుందని వీటిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం జంపరంగి చిన్నారావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పాడి రైతులకు దుప్పట్ల పంపిణీ

పద్మనాభం నవంబర్ 28 (ప్రభాతవార్త)
విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయితీలో పాడి రైతులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం మద్ది బీసీసీ సూపర్‌వైజర్ గ్రూపు లీడర్ మహంతి అప్పల రమణ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మహేష్ మాట్లాడుతూ పాల నాణ్యతతో పాటు పాల ఉత్పత్తిని కూడా పెంచాలని రైతులకు సూచనలు ఇచ్చారు. రమణ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా విశాఖ డైరీ పనిచేస్తుందని రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని విశాఖ డైరీ ద్వారా వచ్చే సంక్షేమ ఫలాలను అందుకొని మరింత పాల ఉత్పత్తి పెంచుటకు కృషి చేయాలని రైతులను కోరారు.

## చెత్త నిల్వలు తొలగించకపోతే కఠిన చర్యలు



చింతపల్లి నవంబర్ 28 (ప్రభాతవార్త)
రహదారికి ఇరువైపుల, ముఖ్యకూడళ్లలో చెత్త నిల్వలు తొలగించకపోతే పంచాయితీ కార్యదర్శులపైన కఠినచర్యలు తప్పవని డివిజనల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని పెడబరడ పంచాయితీ పరిధిలో లోతుగెడ్డ జంక్షన్ వద్ద పెద్ద ఎత్తున పేరుకుపోయిన వ్యర్థాలను పరిశీలించి పంచాయితీ కార్యదర్శి పూర్ణచంద్రరావుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 15వ ఆర్థిక సంఘ నిధులు లక్షలాది రూపాయలు పంచాయితీలకు సర్దుబాటు చేసినా పారిశుధ్యలోపం తలెత్తితే సంబంధిత కార్యదర్శులను సస్పెండ్ చేయడానికి వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ చట్టం-2016 ప్రకారం చెత్తను కాల్చరాదని, చెత్తనుండి సంపద కేంద్రానికి తరలించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డీఐజీ



యలమంచిలి, నవంబర్ 28 (ప్రభాతవార్త)
రాంబిల్లి పోలీసుస్టేషన్‌ను సోమవారం డిఐజి ఎస్. హరికృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం వాడ రాంబిల్లిలో జరుగుతున్న ఎన్ఏఓబి ఆందోళనా శిబిరాన్ని ఆయన పరిశీలించారు. డీఐజీతో పాటుగా ఎస్పీ గౌతమ్ శాలి, డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐ షేక్ గఫూర్, మెరైన్ సిఐ షేక్ హుస్సేన్, ఎస్సై దీన బంధు, స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### -నియోజవర్గ ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం, నవంబర్ 28, (ప్రభాతవార్త)
తెదేపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నియో జకవర్గ ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలనీ భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అన్నారు. తగరపువలస శ్రీనివాస కళ్యాణ మండపంలో నియోజకవర్గ నాయకులు, వార్డు అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, కార్యకర్తలు, ఇన్‌ఛార్జ్‌లతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఇదేం ఖర్మ గోడపత్రికను ఆవిష్కరించారు. రాజబాబు మాట్లాడుతూ డిశంబర్ 1నుండి ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఒక్కరూ పంచాయితీ, వార్డులు, మండలాలు, గ్రామాలలో పాల్గొని కష్టపడి పని చేయాలని చెప్పారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలవాలని, వారి యోగ క్షేమ సమాచారాలు తెలుసుకుని వారి సమస్యలు పాంప్లెంట్ ద్వారా తెలుసుకోవాలనీ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలను ఇబ్బందులకు గురి అందరినీ భయబ్రాంతులను చేస్తూ పరిపాలన చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు తెలుసుకునే విధంగా చెప్పాలనీ అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, టీడీపీ పార్లమెంటరీ సెక్రటరీ పిట్టా సురేష్, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి పిల్ల వెంకట్రావు, రాష్ట్ర పద్మశాలి సభ్యులు వానపల్లి సత్య, మొల్లి లక్ష్మణరావు, వార్డు అధ్యక్షులు బడి గంట నీలకంఠం, చిలకా నర్సింగరావు, పాసి నర్సింగరావు, బోయి వెంకటరమణ, 1,2,3,4,5,6,7,8,98 వార్డుల అధ్యక్షులు, మహిళ అధ్యక్షురాలు బోయి రమాదేవి, నియోజకవర్గ టిఎన్‌టియుసి అధ్యక్షులు వెంకట గురుమూర్తి, టీడీపీ నాయకులు చిలకా నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## పందుల నివారణలో విఫలమైన జోన్-2 అధికారులు

**సేవా సంఘాలను ఆశ్రయించిన ప్రభుత్వ వసతి గృహాలు -సాంఘిక సంక్షేమశాఖ కళాశాల బాలుర వసతిగృహన్ని పరిశీలించిన పౌర సంక్షేమసేవా సంఘం ప్రతినిధులు -అపరిశుభ్ర వాతావరణం, చుట్టుపక్కల పందులతో భరించలేని దుర్వాసన...! -అవాక్కైన ప్రజాసంఘాలు**

మధురవాడ/పిఎంపాలెం, నవంబర్ 28 (ప్రభాతవార్త)



మధురవాడ జీవీఎంసీ జోన్-2 పరిధి మధురవాడ 7వ వార్డు ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ నుండి స్వతంత్రనగర్ మార్గంలో పందుల బెడద చాలా ఎక్కువగా ఉందని దీంతో చుట్టుపక్కల ఉన్న నిర్వాసితుల నుండి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారుల నుండి స్పందన లేక పోవడంతో విసిగి పోయిన ప్రజాసంఘాలను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన పౌరసంక్షేమ సేవా సంఘం వారు ముందుగా అక్కడ ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహం-1ను పౌరసంక్షేమ సేవాసంఘం అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్, వారి బృందం పరిశీలించారు. వసతి గృహం చుట్టుపక్కల పందులతో అపరిశుభ్ర వాతావరణం, భరించలేని దుర్వాసన, పర్య వేక్షణ లోపంతో విద్యార్థులు సతమ తమవుతున్న విధానాన్ని పరిశీలించి చలించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థుల సమస్యలను తెలుసుకునే క్రమంలో హాస్టల్ విద్యార్థులను అడుగగా విద్యార్థులు మాట్లాడుతూ హాస్టల్ పరిసరాలు పందుల పెంపకానికి ఆవాసాలుగా మారాయని, పందుల పెంపకదారులు వసతి గృహం వెనుక గోడను కూల్చివేసిన పెంపకదారులు కుళ్ళిన ఆహారాన్ని, కోడివ్యర్థాలను వాహనాలపై తీసుకువచ్చి హాస్టల్ పరిసరాలలో వేసి పందులను పెంచుతున్నారని, వారిని అడిగితే విద్యార్థులపై పెంపకందారులు బెదిరింపులకు దిగుతున్నారని, వసతి గృహంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక వెనుక, చుట్టుప్రక్కల మురికి నీటిగుంటలతో చెత్త చెదారంతో పారిశుద్ధ్య లోపంతో భరించలేని దుర్గంధంతో వసతి గృహంలో నివాసం ఉండలేక నరకం చూస్తున్నామని వాపోయారు. వసతి గృహంలో అందిస్తున్న నాణ్యతలేని భోజనం తినలేకపోతున్నా మని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై స్పందించిన పౌర సంక్షేమసేవా సంఘం ప్రతినిధులు ఈసమస్యను అధికారులకు, స్థానిక రాజకీయ నాయకులకు తెలియ పరుస్తామని, విద్యార్థులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పౌర సంక్షేమ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లాల పోటీలకు చిన్న దొడ్డిగల్లు విద్యార్థి ఎంపిక



నక్కపల్లి, నవంబర్ 28 (ప్రభాతవార్త)
మండలంలోని చిన్నదొడ్డిగల్లు హైస్కూల్లో పదోతరగతి చదువుతున్న పదో తరగతి విద్యార్థి తోట బాల గోవిందు త్రో బాల్ అంతర్ జిల్లా పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి పోటీల్లో బాల గోవిందు పాల్గొన్నారు. ఈ అంతర్ జిల్లాల పోటీలు ఎన్నికైన బాల గోవిందును హెచ్ఎం అప్పారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు దేవుళ్ళు అభినందించారు. అండర్-17లో భాగంగా ఎంపికయ్యారు.

## మా గ్రామాన్ని కాపాడండి.. స్పందనలో సర్పంచ్ వినతి



నక్కపల్లి, నవంబర్ 28 (ప్రభాతవార్త)
రొయ్యల చెరువుల వల్ల మా గ్రామంలో త్రాగడానికి మంచినీరు కరువుతుందని, మండలంలోని బంగారమ్మపేటకు చెందిన సర్పంచ్ గోసాల అప్పలనరస ఆధ్వర్యంలో సోమవారం భర్త రమణ తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రికి వినతిపత్రం అందచేశారు. మా గ్రామ రెవెన్యూ గురుపూడి గ్రామ రెవెన్యూతో ముడిపడి ఉండడం అక్కడ మా గ్రామాన్ని అనుకున్న భూముల్లో రొయ్యల చెరువులతో తవ్వడం వల్ల మా గ్రామంలో ఉన్న బోర్లలోని ఉప్పునీరు వస్తుందని ఈ చెరువులు తవ్వే ముందు మా పంచాయతీ తీర్మానం కూడా తీసుకోవడం లేదని తహశీల్దార్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి రొయ్యల చెరువులో తవ్వుతున్న యజమానుల నుంచి మా గ్రామాన్ని కాపాడాలని కోరారు. మా గ్రామస్తులే కాకుండా రైతులు కూడా పంట నష్టపోతున్నారని తెలి పారు. గునుపూడి పంచాయితీ నుంచి తీర్మానం తీసుకొని చెరువులు తవ్వుతున్నారని, దీనిపై విచారణ చేయాలని కోరారు.

## బైండోవర్ కేసులు నమోదు



నక్కపల్లి, నవంబర్ 28 (ప్రభాతవార్త)
నక్కపల్లి మండలం నాటు సారా అమ్ముతున్న 8 మందిపై బైండోవర్ కేసులను నమోదు చేసి తహశీల్దార్ సుబ్రమణ్య శాస్త్రి ఎదుట హాజరు పరిచారు. మండలంలోని చిన్న దొడ్డి గల్లు, వేంపాడు, జిజేపురం గ్రామానికి చెందిన 8 మందిపై ఎస్ఇబి కేసు నమోదు చేశారు. ఈ మేరకు తహశీల్దార్ ఎదుట సోమవారం హాజరు పరిచారు. మరొకసారి సారా అమ్మితే చర్యలు తప్పని తహశీల్దార్ సుబ్రమణ్య శాస్త్రి హెచ్చరించారు.

## కోతులు బాబోయ్..... కోతులు......

### కొత్తపేట మిలటరీ కాలనీలో అధిక సంఖ్యలో వానర సంచారం



యలమంచిలి, నవంబర్ 28 (ప్రభాతవార్త)
యలమంచిలి మున్సిపాలిటీలో కొత్తపేట, మిలిటరీ కాలనీలల్లో గత కొన్ని రోజులుగా మరలా వానరాల స్వైరవిహారం ఎక్కువయ్యింది. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు పెద్ద పెద్ద శబ్దాలతో ప్రజలను హడలెత్తిస్తున్నాయి. ఏ సమయంలో ఎక్కడినుండి వచ్చి మీద పడతాయో అని భయం భయంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. గత 5 సంవత్సరాల నుండి ఈ వానర సంచారం ఎక్కువగా ఉన్నప్పటికి కొంతకాలంగా ఇవి కనిపించలేదు. కానీ ఈ మధ్య ఒక వారం రోజుల నుండి మరలా కాలనీలో వానర సంచారం ఎక్కువైంది. వానరాలు రోడ్ మీద వెళ్తున్న ఏ ఒక్కరిని వదిలిపెట్టటం లేదు. నడుస్తున్న ప్రజల మీద పడి మరీ వీటి ప్రతాపాన్ని చూపుతున్నాయి. ఇళ్లల్లోకి చొరపడి నెలవారి అవసరాల కోసం కొనుక్కున్న కిరాణా సామాగ్రిని సైతం పట్టుకుని వెళ్లిపోతున్నాయి. ఉదయం పూట ఇళ్లలో నుండి మంచినీటి కుళాయిల వద్దకి వచ్చే ఆడవాళ్ల మీద ఎగబడుతున్నాయి. బయట పెట్టిన చెత్త డబ్బాలను సైతం కిందపడేసి రోడ్డంతా చిందర వందర చేస్తున్నాయి. దాని వెనక వెళ్లి గదమాయిద్దమంటే మీద పడి కరిచేస్తున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి వానరాల బారి నుండి తమని రక్షించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## నేడు పాతకర్ణవానిపాలెం రామాలయంలో సుబ్రమణ్యస్వామి షష్ఠి



గాజువాక, నవంబర్ 28, ప్రభాతవార్త.

గాజువాక పాతకర్ణవానిపాలెం శ్రీ గణపతి సుబ్రమణ్యస్వామి సమేత రామాలయంలో నేడు సుబ్రమణ్యస్వామి షష్టి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహిస్తామని బీజెపి గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆలయం నిర్మించిన తరువాత తొలిసారిగా సుబ్రమణ్య షష్టి పూజ చేస్తున్నామని ఉదయం 6గంటల నుండి అభిషేకంతో పూజలు ప్రారంభమవుతాయని, సాయింత్రం 6గంటలకు హోమం కూడా ఉంటుందని భక్తులందరికీ బీజెపి తరుపున తీర్ధ ప్రసాదాలు ఏర్పాటు చేసామని పరిసర ప్రాంత భక్తులంతా పూజల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఐటీసీ టెక్నిక్స్-ఫార్మింగ్ అండ్ ఎక్స్ పోర్టింగ్ మార్కెటింగ్ శిక్షణా తరగతులు ప్రారంభం




లంకెలపాలెం, నవంబర్ 28, ప్రభాతవార్త.

అనకాపల్లి జిల్లా లంకెలపాలెం శ్రీ కలాష్ ఎద్యు ప్రైవేటు లిమిటడ్ ఫార్మింగ్ జిల్లా కో-ఆర్డినేటర్ రవికిరణ్ ఆధ్వర్యంలో ఐటీసీ టెక్నిక్స్ ఫార్మింగ్ ఎక్స్ పోర్ట్ మార్కెటింగ్ అనూ అంశం పై నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, అగ్రికల్చర్ అసిస్టెంట్ సుష్మ విచ్చేశారు. వీరిరువురు మాట్లాడుతూ ఐటీసీ టెక్నిక్స్ ఉపయోగించి అధిక ఉత్పత్తి ఎలా సాధించాలి, పండించిన పంటను మద్యవర్తుల సహాయము లేకుండా ఐటీసీ టెక్నిక్స్ ఉపయోగించి ఎలా ఎక్స్ పోర్ట్ మార్కెటింగ్ చేయాలి అని రైతులకి అవగాహన కల్పించారు. అలాగే ఈ శిక్షణ తరగతులను సద్వినియోగము చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో నిస్ట్ కాలేజ్ డైరక్టర్ ఇజ్రాయిల్, ఐటీఐ ప్రిన్సిపాల్ అక్కిరెడ్డి దుర్గినాయుడు, రైతులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు ఫూలే 132వ వర్ధంతి

గాజువాక, నవంబర్ 28, ప్రభాతవార్త.



మహాత్మ జ్యోతిరావు ఫూలే 132వ వర్ధంతి కార్యక్రమం కూర్మన్నపాలెం కూడలిలో సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. జ్యోతిరావు ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివక్షత లేని సమ సమాజ స్థాపన కోసం, జీవితాంతం శ్రమించిన గొప్ప సంఘ సంస్కర్త, దార్శనికుడు జ్యోతిరావు ఫూలే అని చెప్పారు. మహిళా సాధికారితకు, అభ్యున్నతికి విద్య ఒక్కటే మార్గమని ఆచరణలో చూపిన మహాత్ముడు జ్యోతిరావుపూలే అని అన్నారు, బడుగు, బలహీన వర్గాలు కోసం శ్రమించిన ఫూలే అందరివాడని, ఆయన ఆలోచనలు, ఆశయాలు నేటికీ సమాజానికి అవసరమని చెప్పారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, 87వ వార్డు వైసీపీ ఇంచార్జి కోమటి శ్రీనివాస్, నాయకులు ఎన్నెటి రమణ, మాటూరు శ్రీనివాసరావు, మార్టుపూడి పరదేశి, దామా సుబ్బారావు, ఇల్లపువరప్రసాద్, సిరట్ల వాసు, మెడికల్‌బాబు, బోగాది సన్యాసిరావు, మస్తానప్ప, బొడ్డ గోవింద్, ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, చిత్రాడ వెంకటరమణ, కోమటి రమాదేవి, ఆడారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో కాలనీలో పర్యటించిన పుర్రె సురేష్

గాజువాక, నవంబర్ 28, ప్రభాతవార్త



జీవీఎంసీ 59వ వార్డు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గరలో గల ఎన్జీఓ కాలనీ ప్రజలు పాములు, పందుల బెడద విషయంలో వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన నాయకులు పుర్రె సురేష్‌యాదవ్ సోమవారం పర్యటించారు. సీఎంహెచ్ఓ శాస్త్రీతో కలిసి అక్కడ ప్రజలతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అక్కడ ఉన్న తుప్పలను, గోడను తొలగించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

## రాష్ట్ర మంత్రి జోగి రమేష్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన కెకె రాజు

విశాఖపట్నం, నవంబర్ 28 ప్రభాతవార్త

విశాఖపట్నం విచ్చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌ను విశాఖపట్నం కలెక్టర్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గంలో హౌసింగ్‌కి సంబంధించి వినతిపత్రాన్ని అందజేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు.

## శునకాన్ని తప్పించే ప్రయత్నంలో ద్విచక్రవాహనం కాలువలోనికి దూసుకువెళ్ళిన సంఘటనలో యువకుడు మృతి



పాయకరావుపేట రూరల్, నవంబర్ 28 ప్రభాతవార్త

శునకాన్ని తప్పించే ప్రయత్నంలో ద్విచక్రవాహనం కాలువలోనికి దూసుకువెళ్ళిన సంఘటనలో యువకుడు మృతి చెందినట్టు పాయకరావుపేట పోలీసులు సోమవారం తెలియచేసారు. పాయకరావుపేట మండలం రాజగోపాలపురం గ్రామానికి చెందిన బత్తిన వీరేంద్ర(22) గతరోజు రాత్రి 10గంటల సమయంలో ద్విచక్రవాహనంపై శ్రీరామపురం గ్రామానికి వెళతానని చెప్పి వెళ్ళి తిరిగి వస్తున్న వీరేంద్ర కోళ్ళఫారం దగ్గర రోడ్డుటర్నింగ్ చేస్తుండగా అడ్డుగా శునకం రావడంతో ఆశునకాన్ని తప్పించబోయి వాహనాన్ని అదుపు చేయలేక రోడ్డుప్రక్కన ఉన్న కాలువలోనికి దూసుకువెళ్ళిపోయాడని ఈ సంఘటనలో తలకు తీవ్రమైన గాయం కావడంతో మృతిచెందాడని మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

## 'బూడి'ని మర్యాదపూర్వకంగా కలిసిన 'పంచకర్ల'

7వపేజీ తరువాయి

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బూడి ముత్యాలనాయుడుకు పంచకర్ల శాలువతో సత్కరించగా, పంచకర్లను బూడి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కె.కోటపాడు జడ్పీటీసీ, బూడి తనయ ఈర్లె అనురాధ కూడా పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధికి జ్యోతిరావు పూలే చేసిన కృషి అమరం



7వపేజీ తరువాయి

నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనూరాధ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ప్రధాత బిసి, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం పాటుపడిన మహానేత జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకున్న రా ష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బడుగుబలహీనవర్గాలకు సామాజిక న్యాయం దిశగా అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యత కలిపిస్తూ న్యాయం చేకూరుస్తున్నారన్నారు. పూలే వంటి మహనీయులను సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందన్నారు. కార్య క్రమాల్లో దేవరాపల్లి మండల జెడ్పీటీసీ కర్రి సత్యం, దేవరాపల్లి మండల పరిషత్ అధ్యక్షులు కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, మాడుగుల మండల పరిషత్ అధ్యక్షులు వేమవరపు రామ ధర్మజా, మాడుగుల జెడ్పీటీసీ కిముదు రమణమ్మ, కె. కోటపాటు మండల పరిషత్ అధ్యక్షులు రెడ్డి జగన్మోహన్, చిడికాడ మండల పరిషత్ అధ్యక్షురాలు కురచా జయమ్మ నారాయణమూర్తి, దేవరాపల్లి మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, చీడికాడ మండల పార్టీ అధ్యక్షులు గొల్లవిల్లి రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం వ్యాఖ్యలు ప్రతిపక్షాలకు చెంపపెట్టు

7వపేజీ తరువాయి

ఎవరి పాత్ర వాళ్ళు పోషించాలన్న అభిప్రాయాన్ని ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌లో పేర్కొందన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసన్నారు. ఐదున్నర కోట్ల మంది ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా రాష్ట్ర విభజన జరిగిందన్నారు. హైకోర్టు న్యాయమూర్తులను బదిలీ చేస్తే ధర్నాలు చేయడం ఎక్కడైనా చూశామా అని ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. దీనిపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని, భవిష్యత్‌లో మరిన్ని మంచి తీర్పులు వస్తాయని ఆశిస్తున్నామన్నారు. జగనో మ్మహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు అమరావతిని రాజధానిగా అంగీకరించలేదని, విజయవాడలో రాజధానిగా ఉంచడం మంచిదని మాత్రమే అన్నారని, చంద్రబాబు తన వారి కోసం తన కోసం అమరావతిని రాజధానిగా ప్రకటించారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏప్రిల్ నుంచి విశాఖ నుంచి పాలన సాగిస్తారని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు.

## వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకుల నియామకం

7వపేజీ తరువాయి

నియోజకవర్గాలకు ఎన్నికల పరిశీలకులను నియమించారు. పరిశీలకులకు సంబంధించిన వివరాలను వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకులుగా వరుదు కళ్యాణి, అనకాపల్లికి ఎస్ఎ రెహమాన్, చోడవరంకు కోలా గురువులు, మాడుగులకు ఉరుకూటి అప్పారావు, యలమంచిలికి రొంగలి జగన్నాథం, పాయకరావుకు చింతలపూడి వెంకటరామయ్య, నర్సీపట్నంకు మళ్ళ విజయప్రసాద్‌ను నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

## విశాఖలో పటిష్టంగా పోలీస్ గస్తీ

7వపేజీ తరువాయి

చేసి, 2.16 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 89 మందిపై కేసులు నమోదు చేశారు. నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 42 కేసులు నమోదు చేశారు. ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన 1523 మందిపై కేసులు నమోదు చేశారు. ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 17 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్‌మెంట్ కేసులు, విజిబుల్ పోలీసింగ్, దిశా పెట్రోలింగ్, బీచ్ సాండ్ బందోబస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్, లోన్ యాప్స్, ఓటిపి ఫ్రాడ్స్, తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## 33వ వార్డులో 300 గర్భిణులకు సీమంతం కార్యక్రమం

7వపేజీ తరువాయి

వార్డులో ఉన్న సుమారు 300 మంది గర్భిణులకు సీమంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 29వ వార్డు కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వైస్సీర్సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ లాంటి మంచి మనసున్న నాయకుడిని మన ఉత్తరాంధ్ర వైస్సార్సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నియమించడం మన అందరి అదృష్టం అని తెలిపారు. జగనన్న అమలుపరుస్తున్న నవరత్నాలు మార్గదర్శకత వ్వంలో నగుస్తూ చిన్న చిన్న సేవ కార్యక్రమాలు చేస్తున్న సీతంరాజు సుధాకర్ వెంట నేను నడవడం తన అదృష్టంగా భావిస్తున్నానని 29వ వార్డు కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు తెలియజేయడం జరిగింది. దక్షిణ నియోజకవర్గంలో ఎవరికికీ ఏ సహాయం కావలసి వచ్చినా సీతంరాజు సుధాకర్ తనవంతు సహాయ సహకారాలు అందజేస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలలో అన్ని పథకాలు ప్రజలకు చేరవచ్చే విధంగా పనిచేస్తూ అమ్మఒడి విద్యాదీవెన్ నాడు నేడు చేయూత వంటి మహత్తర కార్యక్రమాలు చేపట్టి దేశంలోనే గొప్ప ముఖ్యమంత్రిగా వెలుగొందుతున్నారు. అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కోడూరు అప్పలరత్నం, చెన్న, జానికీరామ్ ఉరికిటి నారాయణరావు మాజీ కార్పొరేటర్లు బోదులపాటి ఉమామహేశ్వరరావు పచ్చిరపల్లి రాము, స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు కోరుకుండా సూర్యప్రసాద్, వెంకటలక్ష్మీ, శ్రీనివాసరావు, నాగమణి, అలమండ విజయ్, చిన్న, పాటు 29వ వార్డు నాయకులు కండిపల్లి సతీష్‌కుమార్, చోల్లంగి శేఖర్, ఓమ్మి కిషోర్, భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## యుద్ధప్రాతిపదికన జగనన్న కాలనీల్లో నిర్మాణాలు పూర్తి చేయాలి

7వపేజీ తరువాయి

సాధిస్తున్నామన్నారు. ప్రతీ ఒక్క ఇంటి నిర్మాణం పూర్తి చేసి లబ్ద్దిదారునికి అందజేయడం అధికారుల బాధ్యత అన్నారు. అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని, బిల్లులు అప్లోడ్ చేయని విషయంలో వెంటనే స్పందించాలని లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీల గృహ నిర్మాణాలు పూర్తయ్యేవరకు ప్రతీ శనివారం హౌసింగ్ డే గా పాటించాలని అన్నారు. పై స్థాయి నుంచి క్రింద స్థాయి వరకు అధికారులందరూ ప్రతీ శనివారం జగనన్న లేఔట్లు పరిశీలించి ఇళ్ల నిర్మాళ్ల ప్రగతిపై సమీక్షించాలన్నారు. గృహ నిర్మాణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ మాట్లాడుతూ రాష్ట్రంలో విశాఖ జిల్లాలోనే అత్యధికంగా ఒక లక్ష 34 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతీ లబ్ధిదారునికి సుమారుగా రూ.2.60 లక్షల నుంచి 2.70 వరకు లబ్ధి చేకూరుతుందన్నారు. అధికారులందరూ ప్రతీ శనివారం లేఔట్లు తనిఖీ చేసి లేఔట్లలో సమస్యలను పరిష్కరించడంతో పాటు నిరంతరం పనిచేసే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున్ జిల్లాలో ఇళ్ల నిర్మాణం-ప్రగతిని మంత్రికి వివరించారు. తదుపరి ప్రజా ప్రతినిధులు జిల్లాలో గృహ నిర్మాణ కార్యక్రమం పరంగా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమీక్షా సమావేశంలో జీవీఎంసీ కమీషనర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శివ ప్రసాద్, నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్, తిప్పల నాగిరెడ్డి, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, పి.రవీంద్రబాబు, నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, ఆర్డీఓలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వాతంత్రం కోసం పోరాడిన యువస్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్‌రామ్



పాయకరావుపేట, నవంబర్ 28 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ తర్వాత స్వాతంత్రంకోసం పోరాడిన మహావ్యక్తి బాబూ జగజ్జీవన్‌రామ్‌ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ కొనియాడారు. మండలంలోని పాల్తేరు గ్రామంలో నూతనంగా నిర్మించిన బాబూజగజ్జీవన్‌రామ్ విగ్రహాన్ని మందకృష్ణ మాదిగ ఆవిష్కరించారు. అనంతరం దళితనాయకుడు కడెంపల్లిరాజు ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో దళితహక్కులకోసం సైతం బాబూజగజ్జీవన్‌రామ్ పోరాడారని అన్నారు. దేశచరిత్రలో చెప్పుకోదగ్గ మొట్టమొదటి పదిమందివ్యక్తుల్లో ముగ్గురువ్యక్తులు దళితులేనని అందులో ప్రధమవ్యక్తి జ్యోతిరావుపూలే, రెండోవ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మూడోవ్యక్తి బాబూ జగజ్జీవన్‌రామ్ అని కొనియాడారు. ఈ ముగ్గురు వయస్సులో వ్యత్యాసం ఉన్నప్పటికీ ఒకేనెలలో వీరు జన్మించడం వీరి గొప్పతనం అన్నారు. దళితులకోసం వీరు చేసిన పోరాట పటిమ మరువలేమన్నారు. దళితులహక్కుల కోసం తాను రాజీలేని పోరాటం చేస్తానని అన్నారు. ఇంకా దేశంలో కులవివక్షత కొనసాగుతుందని చదువుకు దూరంగా ఉంచి ఊరికి దూరంగా కులవివక్షత సాగుతుందని అందరూ వ్యతిరేకించాలని పిలుపుఇచ్చారు. కులవివక్షతను పెంచి పోషించిన వారు ఉన్నతసామాజిక వర్గాలేనని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగనాగరాజు, ఎంఈఓ గాంధీ, దేవవరపురాజబాబు, కడింపల్లినాగేశ్వరరావు, శేషు హుస్సేన్ దిలీప్ కడింపల్లి అప్పారావు అలాగే అరుందతి యువజన సేవాసంఘం యూత్ గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## మధ్యవర్తిత్వంపై డిసెంబర్‌లో అంతర్జాతీయ సదస్సు

### గీతం న్యాయ కళాశాలలో ఏర్పాట్లు

రుషికొండ, నవంబర్ 28. ప్రభాతవార్త

నూతన శతాబ్దిలో మద్యవర్తిత్వం ద్వారా న్యాయ పరమైన వివాదాలను పరిష్కరించుకునే పద్దతులపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గీతం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో రానున్న డిసెంబర్ 8, తేదీలలో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్ అనితారావు తెలిపారు. ప్రపంచంలోని అధిక శాతం దేశాలలో కోర్టులలో కేసుల సంఖ్య పెరుగుతుండగా వాటిపై తీర్పులు వెలువరిచడంలో జాప్యం జరుగుతోందని ఈ కారణంగా వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాలను న్యాయస్థానాలు సూచిస్తున్నాయని ఆమె తెలిపారు. దీనిపై అవగాహన పెంచడానికి మీడియోషన్ యాజ్ యోడ్ ఆఫ్ సెటిల్మెంట్ ఆఫ్ డిస్ప్యూట్స్ ఇన్ న్యూ మిలియనీయం పేరిట రెండు రోజుల పాటు దేశ విదేశీ న్యాయ నిపుణులతో అంతర్జాతీయ వెబ్‌నార్‌లను నిర్వహిస్తున్నామని ఆమె వెల్లడించారు. ఈ సదస్సులో మద్యవర్తిత్వం ప్రాధాన్యత వంటి అంశాలను నిపుణులు చర్చింస్తారని ఆమె పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయ మూర్తి లావు నాగేశ్వరరావు డిసెంబర్ 8వ తేదీన కీలకోపన్యాసం చేస్తారని తెలిపారు. ఈ అంతర్జాతీయ వెబ్‌నార్‌లో హాంగ్‌కాంగ్ మీడియోషన్ సెంటర్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ప్రాన్సిస్‌లా యుకె లా స్కూల్ డిప్యూటీ అధిపతి ప్రొఫెసర్ బ్రయోన్‌క్లార్క్ జర్మనీకి చెందిన మీడియోషన్ శిక్షకుడు సమీర్‌షా, న్యూయార్క్‌లోనరి ఐక్యరాజ్య సమితి అనుబంధ మేధోహక్కుల విభాగం మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ రామారావు, సింగపూర్‌లోని ప్రముఖ ఆర్బిట్రేటర్ అజీజ్ త్యా బలి సామివాలా, జార్జియాలోని మీడియోషన్, ఆర్బిట్రేషన్ సంస్థ ప్రతినిధి ప్రజ్ఞాశర్మ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి యు.యతిరాజులు, జింధాల్ గ్లోబల్ లా స్కూల్ అసిస్టెంట్ డైరెక్టర్ వాసిక్ అబ్బాస్ ధర్ పాల్గొని ప్రసంగిస్తారని వెల్లడించారు. ఈ సదస్సులో న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులు బోధించే అధ్యాపకులు, పరిశోధకులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకుని హాజరుకావచ్చునని సూచించారు.

## ఉత్సాహంగా క్రీడా పోటీలు

పరవాడ, నవంబర 28, ప్రభాతవార్త




విద్యార్థులకు పాఠ్యాంశాలే కాకుండా క్రీడా పోటీల్లో కూడా శిక్షణ నిస్తె మంచి క్రీడా కారులు అవుతురారని శివశివాని పాఠశాల ప్రధాన కార్యదర్శి సుధీర్ కుమార్ అన్నారు. సోమవారం స్టీల్‌ప్లాంట్‌లో గల శివశివాని పాఠశాల క్రీడా వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో బాలురు, బాలికలుకు వేరువేరుగా నిర్వహించారు. వీటిలో గెలుపొందిన విజేతలకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు బహుమతులు అందజేసారు.క్రీడల్లో అత్యతం ప్రతిభ కనపర్చిన షేక్ ఉమర్ షారుక్, నవ్యశ్రీలు ఓవర్‌అల్ చాంఫియన్‌గా ఎంపిక అయ్యారు. ఈకార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ కెవి కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ కె జ్యోతి, పరిపాలన అధికారి సాక్షీ సంపత్,ప్రధానోపాధ్యాయురాలు శైలజా చౌహాన్,సిబిఎస్ఇ ప్రిన్సిపాల్ శ్రీనువాసరావు,అద్యాపకులు ఖాదర్ జిలానీ,ప్రసాద్,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ డైరీ పాడి రైతులకు ఉచిత పశు వైద్యశిబిరం

కశింకోట, నవంబరు 28,ప్రభాతవార్త



మండలంలోని విసన్నపేట గ్రామంలో హెరిటేజ్ పాడి రైతులకు హెరిటేజ్ జోనల్ మేనేజరు వి.దివార్‌రావు ఆద్వర్యంలో పశువైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఆయన రైతులతో మాట్లాడుతూ హెరిటేజ్ డైరీలో పాలు పోసిన రైతులందరికీ ఉచితంగా మందులు అందజేశారు. హెరిటేజ్ పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అందించబడునని తెలిపారు. అంతేకాకుండా పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టినందుకు 500 రూపాయలకే అందజేయబడునని తెలిపారు. రీజనల్ మేనేజరు పి.నాగఅప్పారావు మాట్లాడుతూ హెరిటేజ్ డైరీకి పాలు పోసిన రైతులు ప్రమాదవాశాత్తు మరణిస్తే నామినీకి 2 లక్షలు రూపాయలు, సహజంగా మరణిస్తే 50వేల రూపాయలు అందజేస్తామని తెలిపారు.ఏరియా మేనేజరు జి. గోవిందరావు, మేనేజరు కూంద్రపు శేషు,పాల సంఘ అధ్యక్షుడు జి.వెంకటరమణ, పాడి రైతులు పాల్గోన్నారు.

## సత్యసాయి మందిరంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

కశింకోట, నవంబరు 28, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోటలో గల శ్రీసత్యసాయి మందిరంలో సోమవారం మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు జన్మదిన వారోత్సవాల్లో భాగంగా వృద్దులకు దుప్పట్లు పంపిణీ మద్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి సాధికార సమితీ రాష్ట్ర కన్వీనరల్ మళ్ల సురేంద్ర పాల్గొని మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు జన్మదిన వారోత్సవాలు సంధర్భంగా సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామాలని గంటా యువసేన సభ్యుల్ని అభిన oదించారు. కార్యక్రమంలో జె.నూకినాయుడు. గంగాధర్, మీగడ సత్తిబాబు, వేగి గోపికృష్ణ, సిదిరెడ్డి శ్రీనివాసరావు కలగా సోమేశ్వరావు, తాకాశి కృష్ణ, ముక్కా అప్పలనాయుడు, ఉల్లింగల రమేష్, గొల్లవిల్లి ప్రవీణ్ పాల్గోన్నారు.

## అందుబాటులోకి టీకేఎం ఇన్నోవా హైక్రాస్

అల్లిపురం, నవంబర్ 28, ప్రభాతవార్త

టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) ఇన్నోవా హైక్రాస్ అనే ఒక సెల్ఫ్ చార్జింగ్ గల శక్తివంతమైన హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్ (ఎస్‌హెచ్‌ఐవీ) ని ప్రవేశపెట్టింది టయోటా ఇన్నోవా చీఫ్ ఇంజనీర్ హిడెకి మిజుమా చెప్పారు. ఇన్నోవా ఒక ఐకానిక్ వాహనంగా మారిందని ఎస్యూవీ వంటి సరికొత్త ఇన్నోవా ఒక ఐకానిక్ వాహనంగా మరిందని ఎస్యూవీ వంటి సరికొత్త ఇన్నోవా హైక్లాస్ లాంచ్ టీకేఎంలో కీలకంగా కొనసాగుతోందన్నారు. శక్తివంతమైన హైబ్రిడ్ ఎలక్ట్రిక్ సిస్టమ్‌తో టీఎన్ఏ 2.0లీటర్ 4 సిలిండర్ల గాసోలీన్ ఇంజిన్, ఇడ్రైవ్ సీక్వెన్షియల్ షిప్ టతో మోనోకాక్ ఫ్రైంతో 137కిలోవాట్ గరిష్ట పవర్ ఔట్పుట్ని అందిస్తుందన్నారు. ఇది వేగవంతమైన యాక్సిలరేషన్, సెగ్మెంట్ ఫ్యూయల్ ఎకానిమీలో అత్యుత్తమగా ఉంటుందన్నారు. తీఎన్ఏ 2.0లీటర్ 4 సిలిండర్ గ్యాసోలిన్ ఇంజిన్ని ఎంపిక చేసిన గ్రేడ్ ల్లో డైరెక్ట్ షిఫ్ట్ సీవీటీ కలిగి ఉండి 128కిలోవాటల్ల పుట్ ను అందిస్తుందన్నారు. కుటుంబ అసరాల కోసం డిజైన్ చేసిన ఫీచర్ లోడ్ చేసిన క్తొ ఇన్నోవా హైక్రాస్ గ్లామర్ దృఢత్వం సౌకర్యం భద్రత, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉండి ఉపయోగపడుతుందని చెప్పారు.

# డైరీలు రాస్తున్నారు.. టెస్టులు చేయించుకుంటున్నారు

## 50 సంవత్సరాలు పైబడిన నలుగురు హార్ట్‌ఎటాక్‌తో మృతి

**మాధవధార, నవంబర్ 28 ప్రభాతవార్త**

మాధవధార ప్రాంతానికి చెందిన వారు వరుస హార్ట్ ఎటాకులతో ఈ మధ్యకాలంలో నలుగురు చనిపోవడంతో ఈ ప్రాంతానికి చెందిన యువతి యువకులు మెడికల్ టెస్టు చేయించుకోవడంతో పాటు డైరీలో ప్రతి విషయాన్ని రాసుకుంటున్నట్లు తెలియజేశారు. ఆదివారం మాధవధార మాధవస్వామి కళ్యాణమండపంలో ప్రముఖ సంఘ సేవకులు సనపల అప్పలస్వామి పెద్దకర్మ సందర్భంగా నివాళులు అర్పించిన అనంతరం తనతో పాటు చదువుకున్న విద్యార్థులు, మాధవధార గ్రామస్తులు, ఇతర ప్రాంత వ్యక్తులు ప్రభాతవార్తకు తెలియజేశారు. మాధవధార ప్రాంతానికి చెందిన ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు నంబాల రాంప్రసాద్, ప్రముఖ వ్యాపారస్తుడు చౌదరి కళ్యాణ్ కుమార్, అంజలి సప్లయర్స్ అండ్ క్యాటరింగ్ సర్వీస్ యజమాని సనపల అప్పలస్వామి ఒకే నెలలో హార్ట్ ఎటాక్‌తో చనిపోవడంతో ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తపరుస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, చేసే ప్రతి విషయాన్ని డైరీలో రాసుకుంటున్నట్లు తెలిపారు. ఊబకాయం ఉన్నవారు మిత ఆహారం తీసుకొని ప్రతిరోజు వ్యాయామం చేయాలని కుటుంబ సభ్యులు, స్నేహితులతో తరచుగా కలిసి మాట్లాడుకోవాలని ఎక్కువ ఆందోళన పడే పనులకు దూరంగా ఉండాలని నిర్ణయించు కున్నట్లు ప్రముఖ వెండి బంగారం హోల్‌సేల్ వ్యాపారస్తుల యజమాని మూల గోవిందరావు నిర్ణ యించుకున్నట్లు స్నేహితుల సమక్షంలో తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంపైన దృష్టి పెట్టాలని డాక్టర్ ఇచ్చిన మందులు తప్పనిసరిగా వాడాలని ఎక్కువగా కరోనా బారిన పడిన బాధితులలోనే హార్ట్ ఎటాక్ సమస్యలు వస్తున్నాయని ఆరోగ్యం పైన నిర్లక్ష్యం చేయవద్దని వైద్య నిపుణులు తెలియజేశారు. కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు ప్రముఖులు తెలిపారు.

# నాడు-నేడులో పాటించని ప్రోటోకాల్

**జి.మాడుగుల, నవంబర్ 28 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం వంతల పంచాయితీలో ఎం.సంఘం గ్రామంలో నాడు నేడు కార్యక్రమంలో సర్పంచ్ జి.పద్మ ఎంపీటీసీ, వైస్‌ఎంపీపీ వి.కళ్యాణి వైస్ సర్పంచ్ పి.తిరుపతమ్మ మాట్లాడుతూ వైసీపీ నాయకులు ప్రోటోకాల్ పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఏఓ రాంమోహన్ రావుని కలవడం జరిగిందని వైసీపీ నాయకులు స్థానిక సర్పంచ్‌లు ఎంపీటీసీలకు వైస్ సర్పంచ్ లకు ఎటువంటి సమాచారం లేకుండా నేరుగా నాడు నేడులో భూమి పూజ చేయటం సరికాద న్నారు. స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ వైస్ సర్పంచ్ అలాగే గ్రామ పంచాయితీ వారికీ తెలియజేసి ఏ కార్యక్రమాన్నైనా జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంతల కృష్ణమూర్తి జి.కొం డబాబు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి లకే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**పాడేరు, నవంబర్28, ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి గరిబ్ కళ్యాణ్ అన్న యోజన (ఉచిత బియ్యం) పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు కోరారు. సోమవారం వనుగుపల్లి పంచాయితీ బంగారుమెట్ట గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న డిఆర్ డిపోను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కరోనా కష్టకాలం నుంచి దేశంలోని సుమారు 80 కోట్ల పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఉచిత బియ్యం అందిస్తున్నారని తెలిపారు. ప్రతి నెల ఇచ్చే బియ్యంతో అదనంగా మరో 5 కేజీల చొప్పున అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్లక్ష్యంతో ఆరు నెలలు పాటు ప్రజలకు అందించాల్సిన ఉచిత బియ్యాన్ని పక్కదారి పట్టించి పేద ప్రజల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, మండల కార్యవర్గ సభ్యులు దూరు బాలకృష్ణ, జిల్లా విస్తరక్ అనంత మహతి, మాజీ సర్పంచ్ పాంగి చిన్నారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ కోర్సుల్లో అవగాహన పెంచుకోవాలి

**పాడేరు, నవంబర్ 28 ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు రసాయన శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసంను నిర్వహించడమైనది. దీనిలో భాగంగా రసాయన శాస్త్ర విభాగాధిపతి కుమారి అనిత మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో డిజిటల్ కోర్సులు, ఆన్‌లైన్ కోర్సుల్లో అవగాహన పెంచుకోవాలని సింది గా తెలియచేస్తూ ముఖ్య అతిథిగా విచ్చేసిన జె.కె.సి.చీఫ్ కో-ఆర్డినేటర్ డా.వి.రామ్‌గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు, సాంకేతిక పరిగ్నానం, చదువుతున్న విద్యను ప్రయోగాత్మకంగా అభివృద్ధి పరుచుకోవాలని తెలియచేశారు. గణిత శాస్త్ర విభాగం, భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసం నిర్వహించారు. సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ప్రభుదాస్, రామకృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక దినోత్సవం

**పాడేరు, నవంబర్ 28 ప్రభాతవార్త**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాడేరు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), మహిళా సాధికారిక శాఖ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిని నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు యునైటెడ్ క్యాంపెయిన్ నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డా.సామ్సన్ చిట్టిబాబు తెలిపారు. దీనిలో భాగంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళలు సృష్టికి మూలమని వారు అనుకున్న పనులను పూర్తి చేయడానికి సరైన వాతావరణాన్ని పురుషులు కల్పించాలని తెలిపారు. మహిళా సాధికారిక శాఖ కన్వీనర డా. ఎం.అశ్విని రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు సోషల్ మీడియాకు ఆకర్షితులు కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మహిళా సిబ్బంది విద్యార్థినులకు దిశయాప్ పై అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపల్ డా.టి.ఎస్.రసూల్, సీనియర్ అధ్యాపకులు ఎ.మురళీధర్‌రావు, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు కుమారి అనిత మహిళా సాధికారిక సభ్యులు ఈవి జయలక్ష్మి, రాధాకుమారి, సునీత, పరిజ, హిమబిందు, జీవనజ్యోతి ప్రసన్న, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జి గౌరీ శంకర్రావు, పి రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సిటు పాడేరు మండల నూతన కమిటీ ఎన్నిక

**పాడేరు, నవంబర్ 28 ప్రభాతవార్త**



జిల్లా అధ్యక్షులు సిటు పడాల్ ఆధ్వర్యంలో సిటు పాడేరు మండల నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. సిటు మండల అధ్యక్షులుగా దాసన్న, మండల కార్యదర్శిగా కె.ప్రసాదరావు ఎన్నుకోవడం జరిగిందని దీనితో పాటు వివిధ రంగాల నుండి మండల కమిటీలో చేర్చడం జరిగిందని కార్మిక రంగాలపై జరుగుతున్న దాడిని తిప్పికొడదామని, కనీసవేతనాలు, ఉద్యోగ భద్రతకై పోరాడుతామని నూతన కమిటీ అన్నారు.

# అనంత పద్మనాభ స్వామి, కుంతీమాద స్వామికి వట్టివేర్లతో మాలలు

**పద్మనాభం, నవంబర్ 28 ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభంలో వెలిసిన శ్రీ అనంతపద్మనాభ స్వామి, కుంతీమాధవ స్వామికి విశాఖపట్నానికి చెందిన కిరణ్ అనే భక్తుడు ప్రత్యేకంగా చెన్నై నుంచి తయారు చేయించిన వట్టివేర్లు లవంగాలతో అరదుగుల పొడవు ఉండి చేసిన మాలలను స్వామికి ఇచ్చారు. ఈ మాలలను అర్చకులు స్వామి వారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

# వనగల లక్ష్మయ్యకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**చింతపల్లి నవంబర్ 28 ప్రభాతవార్త**

మండలంలోని కొమ్మంగి పంచాయితీ కేంద్రంలో వనగల లక్ష్మయ్యకు ఒక యాక్సిడెంటులో గత రెండు సంవత్సరాల క్రితం కాలు విరిగిపోయి అనేక ఇబ్బందులు పడుతున్న సమయంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సహాయం చేసింది. గతంలో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన విషయం పాఠకులకు విధితమే. ఈయనకు సదరన్ క్యాంప్‌లో ఎమ్మెల్యే సదరన్ సర్టిఫికెట్ ఇప్పించడం జరిగింది. సోమవారం జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, సర్పంచ్ పోరుస్ ఆధ్వర్యంలో దురియా పుష్పలత, ఎంపిపి అనూషదేవి ఆధ్వర్యంలో రూ.31 వేలు, బియ్యం, కందిపప్పు, నిత్యావసర వస్తువులు, రెండు జతలు బట్టలు, ఒక గర్గు అందజేశారు. ఈ కార్యక్రమంలో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన చింతపల్లి వర్తకసంఘం, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గణబాబు కో ఆప్షన్ మెంబర్ నాజర్వల్లి ఎంపిటిసీ దాసరి పద్మ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బరోడా బ్యాంక్ ఆధ్వర్యంలో కిసాన్ దివాస్

**యలమంచిలి, నవంబర్ 28 ప్రభాతవార్త**




యలమంచిలి పట్టణంలో సోమవారం బరోడా బ్యాంక్ ఆధ్వర్యంలో రైతు ప్రగతే-దేశ ప్రగతి అనే నినాదంతో కిసాన్ దివాస్ పేరిట ఘనంగా రైతు పక్షోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రీజనల్ మేనేజర్ వై.వి.ఎస్. కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎం కోటేశ్వరరావు మాట్లాడుతూ రైతన్నల అభివృద్ధి కోసమై బరోడా బ్యాంక్ అందిస్తున్న వివిధ రుణా లు, బీమాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. అదే విధంగా మెప్మా, వెలుగు విభాగాలకు సంబంధించిన రిసోర్స్ పర్సన్స్ అందిస్తున్న సేవలను కొనియాడుతూ నూతన ఖాతాలు బరోడా బ్యాంక్‌లో తెరిపిస్తున్నందుకు ఆర్పీలకు, సీఏలకు పారితోషకాలు ఇచ్చేది కేవలం బరోడా బ్యాంక్ మాత్రమే అని అన్నారు. స్వయం సహాయక సంఘాల వారు బ్యాంక్‌లో తీసుకున్న రుణాలు ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. తదుపరి మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముక కాబట్టి బరోడా బ్యాంకు రైతులకు అందించే వివిధ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో గల రైతులు వినియోగించుకోవా లన్నారు. వెలుగు ఏపీఎం రాణి లింగ వివక్షతపై మాట్లాడుతూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మెప్మా సిఎంఎం పద్మావతి, సిఓ రమాదేవిలు మాట్లాడుతూ ఎపి టిడ్కో లబ్ధిదారులు 60 సంవ త్సరాలు దాటిన వారు 8 మంది హౌసింగ్ లోన్లు బరోడా బ్యాంక్ పరిధిలో పెండింగ్‌లో ఉన్నా యని అవి చేయించాలని కోరారు. ఈ విషయమై ఆర్ ఎమ్ కోటేశ్వరరావు సానుకూలంగా స్పం దించి తక్షణమే రుణాలు చేయాలని యలమంచిలి బరోడా బ్యాంక్ అధికారులను ఆదేశించారు. అనంతరం రూ.3,15,00,000ల చెక్‌లు రైతులకు, డ్వాక్రా మహిళలకు అందజేసి, కమీషనర్ చేతుల మీదగా రైతులను సన్మానించి ఆర్పీలకు అవార్డులు బహుకరించారు. బ్యాంక్ మ్యానేజర్ శేఖర్, బరోడా బ్యాంకు సిబ్బంది శ్రీనివాస్, రైతులు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎంపీపీ

**యలమంచిలి, నవంబర్ 28 ప్రభాతవార్త**



మండలంలో సోమవారం రైతు భరోసా కేంద్రంలో రాయితీపై అపరాలు, మినుములు, పెసర, విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆయన పాదయాత్రలో రైతుల ఇబ్బందులను తెలుసుకుని వారికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా వారి పరిధిలోనే ఉండే విధంగా ఆర్బికేలను ఏర్పాటు చేసి రైతు పక్షపాతిగా రైతుల హృదయాలలో సుభిక్ష స్థానం ఏర్పరు చుకున్నారన్నారు. ఈ పంట నమోదు చేసుకుని ఈకేవైసి కూడా పూర్తి చేసుకున్న ప్రతీ రైతుకు ధృవీకరణ పత్రం అందజేస్తామన్నారు. అదే విధంగా యలమంచిలి మున్సిపాలిటీ కట్టుపాలెం గ్రామంలో ఎమ్మార్వో రాణి అమ్మాజీ ఆధ్వర్యంలో పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖల ఆధ్వ ర్యంలో ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించిన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి రెండు క్లస్టర్‌లు ఏర్పాటు చేశామని దానికి గాను రైతులకు ఇవ్వడానికి గోనె సంచులను సిద్ధం చేశామన్నారు. ఇన్‌చార్జ్ ఏడీఏ ఉమాదేవి మాట్లాడుతూ రాయితీపై మినుములు, పెసర, విత్తనాలు కావాల్సిన వారు తమ పరిధిలో గల ఆర్బికేలలో పనిచేస్తున్న వివిఎలను సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపీపీ బొదుపు గోవిందు, ఏఈఓ దేవుడు, విఎఎ దివ్య స్వాతి, రైతులు భాస్కరరావు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



**యలమంచిలి, నవంబర్ 28 ప్రభాతవార్త**

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఎండిఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎంపీపీ బి.గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా, పట్టణ వైఎస్సార్సీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొరలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పూలే ముఖ్యంగా అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశాడని తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి కృషి చేశారన్నారు. ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, కౌన్సిలర్లు పి.సత్తిబాబు, జి.వెంకట్, కో-అప్షన్ సభ్యులు డి.నర్శింహమూర్తి, ఎంపిటిసి, వైసీపీ నాయకులు డా.త్రినాధ్, కోడి గుడ్డు రమణ పాల్గొన్నారు.

# జీవిత బీమా ప్రతినిధిగా బ్యాడ్మింటన్ ఛాంపియన్

**విశాఖపట్నం, నవంబర్ 28 ప్రభాతవార్త**



ఒక ఆటగాడిగా సమర్థత పట్ల మక్కువను దేశానికి సే చేయాలనే గొప్ప నిబద్ధతను కలిగిన ప్రణయ్ స్టార్ యూనియన్ డై ఇచి లైఫ్ ఇన్స్యూరెన్స్ ప్రభుత్వ రంగ బ్యాంకులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా మధ్య జాయింట్ వెంచర్, డ్రై ఇచి లైఫ్ హోల్డింగ్స్ జపాన్ అర్జున అవార్డుకు నామినేట్ చేయబడిన బ్యాడ్మింటన్ ఛాంపియన్ హెచ్.ఎస్.ప్రణయ్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించారని మార్కెటింగ్ హెచ్.అరిందమ్ తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ విశాఖ జిల్లా అధ్యక్షులుగా

# శివకోటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా బందరు శివప్రసాద్




**విశాఖపట్నం, నవంబర్ 28 ప్రభాతవార్త**

వేలాదిమంది విశ్వబ్రాహ్మణులు ఒకే చోటకు చేరి ఆత్మీయ కలయిక ఏర్పాటు చేయడం ఎంతో సంతోష దాయకమని భవిష్యత్తులో మన సత్తా చూపించేందుకు మంచి తరుణమని స్థానిక 13వ కార్పొరేటర్ భర్త కెల్లా సత్యనారాయణ, 37 కార్పొరేటర్ గోడి విజయ లక్ష్మి భర్త గోడి నరసింహాచారి ఆనందాన్ని వ్యక్తం చేశారు. విశాఖపట్నం ముడసర్లోవ గ్రీన్ గార్డెన్‌లో ఆదివారం జరిగిన విశ్వబ్రాహ్మణ ఆత్మీయ కలయికలో గోడి నరసింహాచారి కెల్లా సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెల్లా సత్యనారాయణ మాట్లాడుతూ చాలా ఏళ్ల తర్వాత విశ్వ బ్రాహ్మణులు అందరూ కలిసి తమ సమస్యలను చెప్పుకునే ఈ ఆత్మీయ కలయిక ఎంతో ఉత్తేజాన్ని ఉల్లాసాన్ని ఇచ్చిందన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి అందాల్సిన ఫలాలు ప్రతీ విశ్వబ్రాహ్మణుడికి అందే విధంగా కృషి చేస్తానన్నారు. గుడి నరసింహాచారి మాట్లాడుతూ ఈ ఆత్మీయ కలయక నిర్వహించకుండా అడ్డుపడేందుకు ఎన్ని శక్తులు అడ్డు వచ్చినా సభ సక్సెస్ అవ్వడం ఎంతో విజయాన్ని చేకూర్చిందన్నారు. భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా ఇలాంటి సమావేశాలు నిర్వహించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తానన్నారు. అయితే నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు పాలూరి హనుమంత రావు ప్రమాణ స్వీకారం చేయించి అనంతరం వారికి సన్మానించి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

# విద్యార్థులకు రైన్ కోట్ల వితరణ

**భీమునిపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త**



చదువుకుంటూ పేపర్ వేసే బాయ్స్‌కు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి సాగి రఘువర్మ సోమవారం స్థానిక ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రైన్ కోట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. 30 మంది విద్యార్థులు చిట్టివలస, తగరపువలస పేపర్ వేస్తూ చలికి బాధపడుతున్న పేపర్ బాయ్స్‌ను చూసి భీమిలి ప్రెస్ క్లబ్ తగరపు వలస సాగి రఘువర్మని సంప్రదించగా ఆయన మంచి మనసుతో సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా చేసిన మైల్లపల్లి లక్ష్మణ రావు మాట్లాడుతూ ఒకప్పుడు అబ్దుల్ కలాం పేపర్ బాయ్‌గా పనిచేసి భారత రాష్ట్రపతిగా ఎదిగారని, ఆ మహనీయుని అడుగుజాడలో కూడా ఎదగాలని ఆశిస్తున్నాను. వి.వి. ఇన్‌ఫ్రా డెవలపర్స్ అధినేత టీ.వి.ఎస్. నాయుడు, ప్రెస్‌క్లబ్ నాయకులు పి.రంగధామారావు, లచ్చుబుగత గణపతి రావు, వాసుపల్లి వెంకట్, నమ్మి శ్రీరామ్, ఈశ్వరరావు, జయంత్ తదితరులు పాల్గొన్నారు. పేపర్ బాయ్స్‌కు ముఖ్య అతిథులు చేతుల మీదుగా రైన్ కోట్స్ పంపిణీ జరిగింది.

# బంధువులకు మృతదేహాల అప్పగింత

**యలమంచిలి, నవంబర్ 28 ప్రభాతవార్త**

మండల జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం పాదచారులను కారు ఢీకొట్టిన ప్రమాదంలో మృతి చెందిన మొల్లేటి శివాజీ, భీశెట్టి కుమారి, ఎడ్ల గోవింద్ మృతదేహాలకు సోమవారం పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు రూరల్ ఎస్సై కె.సన్నిబాబు తెలిపారు. ఈ సంఘటనలో ఆదివారం మృతుని బంధువుల ఆందోళనలో డిఎస్పీ శ్రీనివాస్, సిఐ షేక్ గఫూర్, రూరల్ ఎస్సై కె.సన్నిబాబులు సమయస్ఫూర్తిగా వ్యవహరించడంతో పరిస్థితి కుదుట పడినట్లు స్థానికులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ఆనందపురం నవంబర్ 28, ప్రభాతవార్త**

మండలంలోని పెద్దిపాలెం జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. విశాఖపట్నం పూర్ణ మార్కెట్‌కు చెందిన కలగర్ల నరసింహులు(55) ఆదివారం విజయనగరం జిల్లా, గుర్ల మండలం పెద్ద బంటుపల్లి గ్రామానికి తమ్ముడు భవాని అంబలపూజకు వంటలు చేయి నిమిత్తం వెళ్ళాడు. తిరుగు ప్రయాణంలో స్కూటీపై వస్తుండగా పెద్దిపాలెం బ్రిడ్జి పైన అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్నారు. ఈ సంఘటనలో నరసింహులకు తలకు తీవ్ర గాయాలై అక్కడి కక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న వంట సహాయకుడు ఎస్కే. నాగూర్ మీరా(65)కు తీవ్ర గాయాలై విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు స్థానిక పోలీసులు పోస్ట్ మార్టం నిర్వహించి ఆనందపురం ఎస్ఐ శ్యామ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఆనందపురం నవంబర్ 28, ప్రభాతవార్త**

మండలంలోని గుడిలోవ పర్యాటక స్థలంలో 1995 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. చంద్రంపాలెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1994-1995 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఎంతో ఆప్యాయతతో అందరూ ఒక యువ సమూహంలా కలుసుకున్నారు. వీళ్ళల్లో ఉద్యోగాలు చేస్తున్నవారు, వ్యాపారాలు చేస్తున్నవారు, రోజు వారి కూలి కూడా చేసిన వారున్నారు. అయితే వీరందరి మధ్య ఎటువంటి తారతమ్యాలు లేకుండా కలిసి మెలిసి వుంటారు. వీళ్లలో ఒకరికి ఇబ్బంది కలిగిన అందరు కలిసి సహాయం చేసుకుంటారు. అటువంటి వీళ్ళందరూ ఆనందపురం పరిసర ప్రాంతమైన గుడిలోవలో వేదిక ఏర్పాటు చేసుకొని అందరూ కలవడం జరిగింది. వీళ్ళందరికీ నాలుగు దశాబ్దాలు పూర్తయి వుండటం గమనార్హం. వీరంతా విద్యాభ్యాసం పూర్తయి 27 సంవత్సరాలు కావచ్చినా సరే ప్రతి ఏడు లాగే ఈ ఏడు కూడ ఇలా అందరు కలుసుకుని వారి బాల్య స్మృతులను నేమరువేసు కున్నారు. చిన్ననాటి స్నేహాలు గురించి గొప్పగా ఒకరికొకరు చెప్పుకుంటూ, డాన్సులు చేస్తూ పాటలు పాడుకుంటూ వాళ్ళ వయసులనే మర్చిపోయారు. ఇటువంటి సంతోషకరమైన రోజును ప్రతి సంవత్సరం జరుపుకోవాలని అనుకోవడమే కాకుండా ఇలా కలిసినప్పుడల్లా పేదలకు, విద్యా ర్థులకు, అనాధలకు ఇదివరకు చేసినట్టు ఇకపై కూడా సేవా కార్యక్రమం చేపట్టాలని ఆశిస్తున్నారు. కొంతమంది ఉద్యోగ, వ్యాపార కారణాల వలన హాజరు కాలేక పోయిన సరే చాలామంది హాజరు అయ్యారు. ఇంత మంచి కార్యక్రమానికి ముందడుగు వేసిన కోరాడ ఆది నారాయణ, రాము, శ్రీను, మంగరాజు, బంకురాజు, చిన్నారావు, గణేష్, సూరిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగనన్న ఉండగా మనకేదిగులు అవసరం లేదు

## ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

### - వీల్ చైర్‌సహాయంతో గడప గడపకు పెట్ల ఉమాశంకర్‌గణేష్

### - ఘనంగా స్వాగతం పలికిన శృంగవరం గ్రామస్థులు

**నర్సీపట్నం,నవంబర్28,ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రంలో ఉంటుండగా ఏ ఒక్కరూ కూడా ఎటువంటి దిగులు చెందాలి ్సనవసరం లేదని నర్సీపట్నం శాసన సభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని 50రోజుల అనంతరం ఎమ్మెల్యే గణేష్ వీల్ ఛైర్‌సహాయంతో ప్రజలను కలుసుకొనేందుకు సిద్ధమయ్యారు. ఈమేరకు వీల్‌ఛైర్‌తో నాతవరం మండలం శృంగవరం గ్రామానికి గడప గడపలో పాల్గొనేందుకు వచ్చారు. హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర ్భంగా గ్రామంలో ఉన్నవారందరినీ వీల్ చైర్‌సహాయంతో పలకరిస్తూ, ఒకచోట కూర్చొని వారి సమస్యలపైన, ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ ఫలాల పైన చర్చించారు. సచివాలయ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలు భవిష్యత్ తరాలకు కూడా కొనసాగుతాయని అన్నారు. ఏ ఒక్కరూ కూడా పస్తులున్నామనే మాట ఉండకూడదనే ఉద్దేశ్యంతో చరిత్రలో నిలిచిపోయే విధంగా అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతూ, ప్రతీ ఒక్కరి కళ్లల్లో



ఆనందంచూసేటట్లు ముందుడుగు వేస్తున్న ముఖ్యమంత్రిజగన్మోహన్‌రెడ్డని అన్నారు. మూడు రాజదానులకు మద్దతుగా చేసిన బైక్‌ర్యాలీ ద్వారా జరిగిన ప్రమాదం వల్ల 50రోజుల పాటు ఇంటి దగ్గర ఉండిపోయానని, కానీ ఈ గడప గడప ద్వారా ప్రజలను కలుసుకోవాలనే ఆలోచనతో డాక్టర్ సలహా తీసుకొని వీల్‌ఛైర్ సహాయంతో కలుసుకోవడానికి వచ్చానని చెప్పారు. ఈవిషయం తెలుసుకున్న శృంగవరం గ్రామస్థులు మీలాంటి శాసన సభ్యులు మాకుండటం మా అదృష్టమని, మీరుంటుండగా మాకు ఎటువంటి ఢోకాలేదని హారతులు పట్టి దీవించారు. ఈమేరకు పలు సమస్యలను ఆయన దృష్టి కి తీసుకువచ్చారు. ఆయనతో పాటు గడప గడప కార్యక్రమంలో సినీనటుడు జె.డి.నాయుడు పాల్గొని, గడప గడపకు ఆయనతో వెళ్లి ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటు ఎంపిపి లక్ష్మణమూర్తి, వైస్ ఎంపిపి సునీల్, జెడ్పిటిసి అప్పలనర్స, మండలపార్టీ అధ్యక్షులు పోతురాజు, మండలయూత్ అధ్యక్షులు బందారునాయుడు, సర్పంచ్ ఉలబాల, ఎల్లయ్యమ్మ, శ్రీనివాస్, కామిరెడ్డి వెంకటలక్ష్మి, గవిరెడ్డి కృష్ణం రాజులు ఉన్నారు.

**ఘనంగా జ్యోతిరావు పూలేకు నివాళులు :**

స్వర్గీయ మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. శృంగవరం గ్రామంలో వెళ్లే గడప గడప కార్యక్రమానికి వెళ్లే ముందుగా జ్యోతిరావుపూలేకు నివాళులర్పించారు. మంచి సంఘసంస్కర్తని , అంటరాని తనాన్ని పారద్రోలి బీసీల హక్కుల కోసం పోరాడిన యోదుడని, అనగారిన వర్గాలతో పాటు స్త్రీ హక్కుల కోసం చేసిన కృషిచేసి వెలకట్టలేనిదని అన్నారు.



గడప గడప కార్యక్రమంలో భాగంగా నాతవరం మండలం శృంగవరం గ్రామానికి వచ్చిన నర్సీపట్నం శాసన సభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను ఘనంగా స్వాగతం పలికి సత్కరించిన గ్రామస్థులు. సినీ నటుడు జె.డి.నాయుడు , ఎంపిపి, జెడ్పిటిసి, సర్పంచ్, ఎంపిటిసిలు ఉన్న దృశ్యం. (నర్సీపట్నం - ప్రభాతవార్త )



# రవీంద్ర భారతి స్కూల్లో బుక్ క్లబ్ యాక్టివిటీ



**గాజువాక, నవంబర్ 28, ప్రభాతవార్త.**

కూర్మన్నపాలెంలో గల రవీంద్రభారతి పాఠశాలలో వారాంతపు ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు బుక్ యాక్టివిటీలో మాస్ రీడింగ్ 1వ తరగతి నుండి 9వత రగతి వరుకు విద్యార్దులు పాల్గొన్నారు. విద్యార్దులలో పఠనాశక్తి, ఆలోచనాశక్తి, సృజనాత్మకతను వెలికి తీసే ప్రయత్నమే ఈ మాస్ రీడింగ్ ఆవశ్యకత అని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సంధ్యారాణి అన్నారు. మాస్ రీడింగ్ అనగా పాఠశాలలోని 1వ తరగతి నుండి 9వ తరగతి వరుకు ఉన్న ప్రతి విద్యార్ది ఒకే సమయంలో వివిద రకాల విజ్ఞాన వైజ్ఞానిక పుస్తకాలు చదవడం చదివిన తరువాత ఆ పుస్తకాలలో ఉన్న ముఖ్య విషయాలను ఒకరితో ఒకరు చర్చించుకోవడం అని ఏజీఎం వంశీ అన్నారు. కార్యక్రమంలో భాగంగా నార్త్ ఆంధ్ర జోనల్ ఇంచార్జి వెంకటేశ్, అసిస్టెంట్ జోనల్ ఇంచార్జి జగదీష్, డీజీఎం శ్రీమతి రమ్య, శ్రీమతి మాదవి పాత్రో, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం

వార్త

25 Glorious years

మంగళవారం, 29 నవంబర్ 2022

## ఆమదాలవలసలో పర్యటించనున్న ఎస్సీపిసిఆర్ సభ్యులు సీతారాం




**ఆమదాలవలస, నవంబర్ 27 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా ఈ నెల 29వ తేదీ మంగళ వారం ఆమదాలవలస మండలంలో పర్యటించనున్నట్లు గుంటూరులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పర్యటనలో భాగంగా మండలంలోని అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలతోను, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. మండలంలో కొన్ని ప్రైవేటు, కార్పోరేట్ స్కూళ్లను పరిశీలించనున్నారు. పోలీసు, కార్మికశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ తదితర శాఖల అధికారులతో సమావేశమయ్యే అవకాశముందని పేర్కొన్నారు.

## గ్రిక్స్ ఖోఖో పోటీలు ప్రారంభం



**సోంపేట, నవంబర్ 28 ప్రభాతవార్త :**

సోంపేట మండలం కర్తలిపాలెం పంచాయతీ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన మండలస్థాయి గ్రిక్స్ ఖోఖో పోటీలు ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా సోంపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. సోంపేట ఎంపీపీ దాసు మాట్లాడుతూ విద్యార్థి, విద్యార్థులకు ఆటల వలన శారీరక, మానసిక, ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎంపీపీ దాసుతో జెడ్పీటిసి సభ్యులు తడక యశోద జోగారావు, ఎంపీటీసీ సభ్యులు మంగి గణపతి, సర్పంచ్ పొందూరు గున్నయ్య, ఎంఈఓ జోరాడు, మంగి ధనలక్ష్మి, పేరెంట్ కమిటీ ఛైర్మన్ వెంకటరావు, పీడీ అసోసియేషన్ సభ్యులు, పాఠశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థి, విద్యార్థునులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేడు వైసీపీ పార్టీ కార్యాలయం ప్రారంభం




**మందస, నవంబర్ 28 ప్రభాతవార్త :**

ఈ నెల 29 మంగళవారం ఉదయం 9 గంటలకు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నిర్మాణం చేసిన పార్టీ కార్యాలయం (ప్రగతిభవన్) వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది. కావున ఆ కార్యక్రమానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, సొసైటీ ఛైర్మన్లు, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్లు, యువశక్తి కన్వీనర్లు, మహిళా శక్తి కన్వీనర్లు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల పరిషత్ అధ్యక్షులు డొక్కరి దానయ్య తెలిపారు.

## నరసన్నపేటలో విశాలాంధ్ర సంచార పుస్తక ప్రదర్శన



**నరసన్నపేట, నవంబర్ 28 ప్రభాతవార్త :**

నేటి ఆధునిక కాలంలో పుస్తక పఠ నాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, తద్వారా విజ్ఞానాన్ని పొందాలని శ్రీశయన కార్పోరేషన్ చైర్మన్ చీపురు రాణి కృష్ణమూర్తి అన్నారు. సోమవారం ఉదయం ఆమె విశాలాంధ్ర బుక్ హౌస్‌కు చెందిన సంచార గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో సెల్ ఫోన్లు, టీవీలకు అలవాటు పడిన ప్రతి ఒక్కరికి పుస్తక పఠనం ద్వారా మంచి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు, మహిళలకు అవసరమైన పుస్తకాలను అందజేస్తున్న విశాలాంధ్ర బుక్ హౌస్ యాజమాన్యానికి చైర్మన్ రాణి కృష్ణమూర్తి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుక్ హౌస్ మేనేజర్ మహమ్మద్ నజీర్‌ఖాన్, ప్రతినిధి ఎన్.ఈశ్వరరావు, ఎఐవైఎఫ్ కన్వీనర్ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తోట కుటుంబాన్ని పరామర్శించిన జనసేన నేత గేదెల



**కొత్తూరు, నవంబర్ 28 ప్రభాతవార్త :**

కొత్తూరు మండలం పారాపురం గ్రామానికి చెంది, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తోట తోలసీదాస్ నాయుడు సతీమణి స్వర్ణమ్మ ఇటీవల అనారోగ్యం బారిన పడిన విషయం పాఠకులకు తెల్సిందే. ఈమేరకు పాతపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ కీలకనేత గేదెల చైతన్య మాజీ ఎమ్మెల్యే సతీమణి తోట స్వర్ణమ్మను పరామర్శించేందుకు ఆమె కుమారులైన జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్ మండల వైకాపా నేతల్లో ఒకరైన తోట కిరణ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వారి మాతృమూర్తి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గేదెల చైతన్య తోట కుటుంబంతో తనకున్న పాత పరిచ యాలు, జ్ఞాపకాలను తెలపడం విశేషం. కార్యక్రమంలో గేదెల చైతన్య వెంట తన తండ్రి గేదెల రఘుఉన్నారు.

## భాషా వాలంటీర్‌లు వినూత్న నిరసన



**సీతంపేట, ప్రభాతవార్త నవంబర్ 28 :**

ఐటిడిఎ పరిధిలోని నాలుగు మండలాల్లోని పాఠశాలల్లో పనిచేస్తున్న భాషా వాలంటీర్‌లు బకాయి వేతనాలు చెల్లించాలని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. సోమవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయం ప్రధాన గేటు వద్ద భిక్షాటన చేసారు. అనంతరం ఐటిడిఎ కార్యాలయ వరకు వెళ్లి స్పందనలో ఐటిడిఎ పీవో బి నవ్యను కలిసి వినతపత్రం అందజేసారు. భాషా వాలంటీర్‌లకు ఉద్యోగ భద్రత కల్పించి, తమకు చెల్లించాల్సిన వేతన బకాయిలను ఇప్పించాలని వారు పీవోను కోరారు. దీని పై ఐటిడిఎ పీవో నవ్య స్పందిస్తు సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో భాషా వాలంటీర్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ డొంబు, మాతృభాషా విద్యా వాలంటీర్‌ల సంఘం ప్రతినిధులు, భాషా వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## గ్రీన్‌ఫ్యూచర్ సదస్సు నిర్వహించిన అట్రియా యూనివర్శిటీ

**బలగ, నవంబర్ 28 ప్రభాతవార్త**

భారతదేశపు మొట్టమొదటి లిబరల్ సైన్స్ యూనివర్శిటీ అట్రియా యూనివర్శిటీ బియాండర్ ఎమర్జెన్స్, గ్రీన్ ఫ్యూచర్ సమ్మిట్‌ను నిర్వహించింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని అట్రియా యూనివర్శిటీ వద్ద నిర్వహించారు. అట్రియా గ్రూప్ ఛైర్మన్ సుందర్‌రాజు, అట్రియా యూనివర్శిటీ ఫౌండర్ నాగరాజు, ఫౌండర్ మరియు మేనేజింగ్ ట్రస్టీ కౌశిక్‌రాజు, అట్రియా యూనివర్శిటీ నుంచి కార్తీక్‌రాజు మరియు షాహీమ్ రహీమాన్‌లు ఈ కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చారు. బియాండర్ ఎమర్జెన్స్ వద్ద అట్రియా యూనివర్శిటీ (ఎయు) విద్యార్థులు డజనుకుపైగా ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇవన్నీ కూడా వాస్తవ ప్రపంచపు సమస్యలను పరిష్కరించే రీతిలో ఉన్నాయి. ఇక్కడ ప్రదర్శించిన పరిష్కారాలన్నీ కూడా సామాజికంగా బాధ్యత కలిగి ఉండడంతో పాటుగా నైతిక పరిష్కారాలుగా నిలుస్తాయి మరియుఅత్యంత అప్రమత్తతతో కార్బన్ ఫుట్‌ప్రింట్‌ను కనీసానికి తగ్గిస్తాయి. ఎనర్జీ ఆడిట్, ఈ మొబిలిటీ, మానవ రహిత ఏరియల్ వాహనాలు, ఎక్స్‌టెండెడ్ రియాల్టీ హైడ్రోపోనిక్స్, సైనోటైప్ ప్రింట్ మేకింగ్ వంటివి ఇక్కడ ప్రదర్శించిన కొన్ని ప్రాజెక్టులు. గ్రీన్ ఫ్యూచర్ సమ్మిట్‌లో 25 మందికి పైగా పరిశ్రమ నాయకులు పాల్గొన్నారు.

## రైతుకు ఉన్నత స్థానంలో ఉంచడమే జగనన్న లక్ష్యం

### – సున్నా వడ్డీ చెక్ పంపిణీలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**పాతపట్నం, నవంబర్ 28 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ప్రతి రైతుకు ఉన్నతమైన స్థానంలో ఉంచడమే జగనన్న లక్ష్యమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక శాసనసభ్యురాలు క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు సోమవారం సున్నావడ్డీ చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగిది. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో వ్యవసాయం దండుగ అన్నారని ప్రస్తుత ప్రభుత్వ కాలంలో జగనన్న వ్యవసాయం పండగ అన్నారని చెప్పారు. నియోజకవర్గంలో 8,573 మంది రైతులకు గాను ఒక కోటి 38 లక్షల రూపాయలు సున్నావడ్డీగా రైతులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సచివాలయం సిబ్బందితో పాటు పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం, కొత్తూరు, ఎల్‌ఎన్‌పేట మండలాలకు చెందిన అధికారులు కింజరాపు రవి, దానకర్ణ, సంధ్యారాణి, స్వర్ణలత, లతశ్రీతో పాటు పాతపట్నం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్, వైస్‌చైర్మన్‌లు కొండాల అర్జునుడు, మద్దు తాతయ్య, వైసిపి కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## జగనన్న హౌసింగ్ కాలనీ గురించి ప్రజలకు తెలియజేయండి

### – పిఎసిఎస్ అధ్యక్షులు ఎ.వి.సురేష్



**హిరమండలం, నవంబర్ 28 ప్రభాతవార్త :**

స్థలం ఉండి లేదా జగనన్న స్థల పట్టా పొందిన ప్రతి ఒక్కరికి జగనన్న హౌసింగ్ కాలనీ కోసం తెలియజేయాలని గ్రామ వాలంటీర్లను ఉద్దేశించి పిఎసిఎస్ అధ్యక్షులు అందవరం వెంకట్ సురేష్ అన్నారు. సోమవారం హిరమండలం మేజర్ పంచాయతీ పరిధిలోని 72 మంది గ్రామ వలంటీర్లుతోనూ, 3 సచివాలయాల్లోని ఇంజనీర్ అధికారులుతో వెలుగు కార్యాలయంలో సర్పంచ్ దేవుదల సుందరమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వాలంటీర్లును ఉద్దేశించి ఎ.వి.సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు కొంత మంది వాలంటీర్లు తెలియజేయడం లేదని, వాలంటీర్ల పరిధిలోని ఇల్లు పేర్లు కూడా తెలియకపోతే ఎలా పని చేస్తారని అన్నారు. అలాగే వంశధార నది ఒడ్డున గల సంతతోటలోని సర్వే నంబరుతో 80 మందికి పట్టాలు ఇచ్చారు గాని ఇంత వరకు లేఅవుట్ వేయలేదని అర్హులైన వారు కాలనీ ఎలా నిర్మించుకోగలరని అన్నారు. ఈ సమావేశంలో డి.పోలయ్య, మండల కోఆప్షన్ మెంబర్ విష్ణుప్రసాద్ పండా, పంచాయతీ జూనియర్ సహాయకులు ఎ.నర్సింగరావు, వార్డు మెంబర్లు టి.మాధవరెడ్డి, బూర లచ్చయ్య, తోనింగి తవుడు, నక్క ఆనంద్, మండల కన్వీనర్ ఎం.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## రాజకీయాలకు అతీతంగా పాలన



**జలుమూరు, నవంబర్ 28 ప్రభాతవార్త :**

రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఆదరించాలని మాజీ డిప్యూటీ సిఎం, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాసు ప్రజలను కోరారు. మండలంలోని లింగాలవలస గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని సోమవారం మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు బుక్కా లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగింది. అంతకు ముందుగా అల్లాడ పంచాయతీ రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు, పద్మప్రియ, అల్లాడ పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నాన ముసలినాయుడు ఆధ్వర్యంలో జరిపారు. సిఎంగా జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందిస్తున్నామని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసి, వివిధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు పూర్తిచేయండి

### – స్పందనకు 43వినతులు



**సీతంపేట, ప్రభాతవార్త నవంబర్ 28 :**

వజ్జాయిగూడ పంచాయతీలో ఉన్న గ్రామ సచివాలయ భవణం, వలగెడ్డలో గ్రామంలో జీసిసి డిఆర్ డిపో భవనాల నిర్మాణలు పూర్తి చేయాలని వజ్జాయిగూడ, వలగెడ్డ గ్రామాలకు చెందిన సవర రామారావు, హెచ్ బాలక్రిష్ణలు కోరారు. సోమవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్‌ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఐటిడిఎ పీవో బి నవ్య ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఏనుగుల వలన నష్టపోయిన అరటి, జీడి, చీపురు పంటకు నష్టపరిహారం అందించాలని భూచెంద్రి, కడగండివలస, పెదవంగర గ్రామాలకు చెందిన పి మల్లేసు, పెంటమ్మలు కోరారు. బొండి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎం భరత్‌కుమార్ కోరారు. ఇలా అనేక సమస్యలు పరిష్కారం కోరుతు స్పందనకు 43వినతులు వచ్చాయి. స్పందనలో పీవోతో పాటు డిడి నగేష్, జీసిసి డిఎం సంధ్యారాణి, సీడీపీవో రంగలక్ష్మి, ఓఎస్‌డి యుగంధర్ పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేపట్టాలి



**ఇచ్ఛాపురం, నవంబర్ 28 ప్రభాతవార్త :**

ధాన్యం కొనుగోలు చేపట్టాలని పట్టణ రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సమావేశమై చర్చించారు. పలాసలో 11 రకాల ధాన్యాన్ని సేకరిస్తున్నారని ఈ నియోజకవర్గంలో కేవలం మూడు రకాలు మాత్రమే తీసుకుంటున్నారని అన్నారు. కారణం తెలియజేసి కొనుగోలు చేయాలని కోరారు. పందుల బెడద నివారించాలని కోరారు. ఎరువులపై సబ్సిడీ ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సంఘం కన్వీనర్ జన్నెల సూర్యవరప్రసాదరావు, దక్కత విశ్వనాథరెడ్డి, దుర్గాశి పాపారావు, చాట్ల లోహిదాసురెడ్డి, గిన్ని వెంకటరమణ, మేఘనాథం, బడే కూర్మ, కొచ్చెర్ల ధనుంజయరెడ్డి, కూన మాధవరావు, రెయ్యి కేశవరావు, తిప్పన కూర్మ, బడే దొరబాబు, కొండ శంకర్‌రెడ్డి, బుడ్డెపు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచదామ క్షేత్రంలో చాగంటి ప్రవచనాలు

**కోటబొమ్మాళి, నవంబర్ 28 ప్రభాతవార్త :**

మండలంలోని చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలోని పంచదామ క్షేత్రంలో జనవరి 2, 2023 ముక్కోటి ఏకాదశి సందర్భంగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు భక్తి ప్రవచనాలు నిర్వహించబడునని క్షేత్ర ప్రతినిధి ఉప్పాడ కనకరాజు తెలిపారు. ఆరోజు సాయంకాలం 5.30 గంటల నుంచి 8.30 గంటల వరకు ఆ కార్యక్రమం జరుగనున్నారు. కావున భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పాలకొండ నగరపంచాయతీ కమిషనర్‌గా సర్వేశ్వరరావు



**పాలకొండ, నవంబర్ 27 ప్రభాతవార్త**

పాలకొండ రెగ్యులర్ నగర పంచాయతీ కమిషనర్‌గా ఎస్.సర్వేశ్వరరావును నియమించారు. ఈ మేరకు సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ముందుగా పాలకొండ కోటదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాదాయశాఖ ఇఒ రాధాక్రిష్ణ, ఆలయ అర్చకులు దార్లపూడి లక్ష్మిప్రసాద్‌శర్మలు కమిషనర్‌కు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాలకొండ నగరపంచాయతీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నగరపంచాయతీ సిబ్బంది పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో సమావేశమై వారి విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు. పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ముఖ్యంగా శానిటేషన్ మెరుగు పరచాలని, వీధిదీపాలు, నీటిసరఫరా నిర్వహణ సక్రమంగా వుండేలా చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ సర్వేశ్వరరావు విలేకర్లకు తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే వహించరాదని హితబోధ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ప్రసాదరావు స్థానంలో నూజివీడు నుండి తాను వచ్చినట్టు వెల్లడించారు.

## పత్రిపుట్టుగలో అగ్నిప్రమాదం



**ఇచ్ఛాపురం, నవంబర్ 28 ప్రభాతవార్త :**

మండలం కొఠారి పంచాయతీ పత్రిపుట్టుగ గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించింది. బతకల సాయమ్మ అనే నిరుపేద వృద్ధురాలు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ ప్రమాద బాధితురాలిని పరామర్శించి వెయ్యి రూపాయలు తక్షణ ఆర్థికసాయం చేశారు. బాధితురాలికి పక్కా ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విఆర్వో ఉప్పాడ రాజారెడ్డి, సర్పంచ్ దుక్క ధనలక్ష్మి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి భవన్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి



**పలాస, నవంబర్ 28 ప్రభాతవార్త :**

పలాస వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రగతి భవన్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బలహీన వర్గాల ప్రజలను విద్య ద్వారా సమాజంలో ముందుకు తీసుకుని వెళ్లాలని చెప్పిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని ఆయన అన్నారు. పూలే ఆలోచనలను ఆ రోజు మన దివంగత మహానేత వైఎస్సార్, ఇవాల మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆచరణలో చూపిస్తున్నారని, అభినవ పూలే వైఎస్ జగన్ అని, అంతరాలు తగ్గించడానికి ఏకైక ఔషదం విద్య అని అటువంటి ఆలోచనా విధానాలు, ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్తున్న నాయకుడు జగన్ అని ఆయన అన్నారు. అందుకే ఇంగ్లీష్ మీడియం విద్యను అమలు చేస్తున్నారని, జగనన్న ముఖ్యమంత్రి ఆయన తర్వాతే బలహీన వర్గాల్లోనూ ఉన్నత చదువులు చదవాలన్న ఆకాంక్ష కలిగిందన్నారు. అడగకుండానే బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జనగ్మోహన్‌రెడ్డికి మనం అందరం అండగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరితో పాటు పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్‌చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బోర బుజ్జి, ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్, మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అపారిశుద్ధ్య (పాల)కొండ

### – నిర్మూలించేందుకు సబ్‌కలెక్టర్ చర్యలు – క్లీన్ పాలకొండగా మారేదెన్నడు..!



**ప్రభాతవార్త, పాలకొండ :**

ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందాన తయారైంది పాలకొండ డివిజన్ హెడ్‌క్వార్టర్ పరిస్థితి. ఎక్కడ చూసినా అపారిశుద్ధ్యం విలయ తాండవం చేస్తుండడం కనిపిస్తోంది. పట్టణంలో కుక్కలు, పందుల స్వైరవిహారం షరా మమూలే. అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నా ఇక్కడి ప్రజలు తీరు మాత్రం మారే యోచనలో లేరన్న వ్యాఖ్యలు బలంగా వినిపిస్తున్నాయి. అందుకే కాబోలు అపారిశుద్ధ్య కొండగా పాలకొండను ప్రస్తుతం పిలువనిస్తున్నారు. కొత్తగా వచ్చిన సబ్‌కలెక్టర్ ఈ అపారిశుద్ధ్యాన్ని పారద్రోలేందుకు విశ్వప్రయత్నాలు చేసిన ఫలించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి నిత్యం వేకువజామునుండే అపారిశుద్ధ్యాంపై యుద్ధం చేసేందుకు రెవెన్యూ డివిజన్ సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ సన్నద్ధమవుతున్నా మరుచటి రోజుకు యధారాజ తథాప్రజగా కనిపిస్తోంది. దీనంతటికి కారణం ఇక్కడ ప్రజలకు సరైన పారిశుధ్య అవగాహన లేదన్నట్టుగా తేటతెల్లమవుతోంది. సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు ప్రతినిత్యం తమ పనులు తాము నిర్వర్తిస్తున్నా ఈ అపారిశుద్ధ్యాన్ని మాత్రం నివారించలేకున్నారు. పాలకొండ పట్టణంలోని మెయిన్‌రోడ్డుతో పాటు పలు వీధుల్లో అపారిశుద్ధ్యం తాండవిస్తోంది. ఒక్క కాంప్లెక్స్ ఆవరణ పరిశీలిస్తే మూసీ నదికి మారుపేరుగా, అపారిశుద్ధ్యానికి నిలయంగా కనిపిస్తోంది. ఆంజనేయకాలనీ ప్రవేశ ద్వారం అవలోకిస్తే మురికి కాలువలు క్లీనింగ్ లేకపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. కాలనీల్లో నిత్యం వినియోగించే వాడుక నీరంతా ఈ కాలువల ద్వారా ప్రవహిస్తుండడంతో మురికినీరంతా ఒకేచోట నిల్వ వుండి దోమలకు నిలయకేంద్రాలుగా మారాయి. విద్యాధికులు, చిన్నారులు ఎక్కువగా నివసించే ప్రాంతం కావడంతో ఇక్కడ నిత్యం జ్వరపీడితులు కనిపిస్తునే వుంటారు. ఇక నగరపంచాయతీకి వస్తే రెగ్యులర్ కమిషనరను నియమించకపోవడంతో నగరపంచాయతీ పర్యవేక్షించే దక్షత లేకుండా పోయింది. కనీసం దోమల నియంత్రణకు ఫాగింగ్ యంత్రాన్ని కూడా వినియోగించడం లేదంటే పంచాయతీ నిర్వహణ ఏమిటో ఇట్టే అర్దమవుతోంది. అదృష్టవశాత్తూ పట్టణాన్ని పటించుకునే సబ్‌కలెక్టర్ వచ్చారని ప్రజలు సంబరపడుతున్నా అపారిశుద్ధ్యాన్ని మాత్రం నియంత్రించలేకపోతున్నారన్న ఆరోపణలు పట్టణవాసుల నుండి వినిపిస్తున్నాయి. సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ కఠిన నిర్ణయాలు తీసుకుంటే తప్ప ఇక్కడ వాతావరణం కుదుట పడే అవకాశం లేదని పలువురు స్థానికులు కోరుతున్నారు. రోడ్లపై చెత్తాచెదారం వేసేవారిపై అపరాధ రుసుం విధించడం, పారిశుద్ధ్య కార్మికుల పనులు సరిగా నిర్వర్తించకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుని పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దితే బాగుంటుందని పలువురి ఉవాచ. ఇక పాలకొండ పట్టణం ఏ విధంగా మారుతుందో చూడాలి మరి.



## ఆలీ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన 'మెగాస్టార్' దంపతులు

ప్రముఖ నటుడు, ఏపి ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు ఆలీ పెద్దకుమార్తె ఫాతిమా వివాహ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ దంపతులు ప్రత్యేకంగా ఈ వేడుకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆలా కుటుంబంతో మెగాస్టార్ దంపతులు దిగిన గ్రూప్ ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

## కోలీవుడ్‌లో మరో జంట వివాహం

కోలీవుడ్‌లో తాజాగా మరో జంట వివాహం చేసుకుంది.. నటి మంజిమా మోహన్, గౌతమ్ కార్తీక్ తమ ప్రేమబంధాన్ని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ క్యూట్ కపుల్ ఇరు కుటుంబాల సమక్షంలో పెళ్లితో ఒకటయ్యారు. మంజిమా తన ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్‌లో తన పెళ్లి ఫొటోలను షేర్‌చేస్తూ అధికారికంగా ప్రకటించారు. సోమవారం ఉదయం చెన్నైలోని ఓప్రైవేటు రిసార్ట్స్‌లో గౌతమ్‌తో తన వివాహం జరిగింది మంజిమా మోహన్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ జంట పెళ్లిఫొటోలు సోషల్‌మీడియాలో క్షణాల్లో వైరల్ అయ్యాయి. వీరి కొత్త ప్రయాణం ఆనందంగా సాగాలని సినీప్రముఖులు, అభిమానులు వీరిని ఆశీర్వదిస్తూ పోస్టులు పెడుతున్నారు.



## 'గుర్తుందా శీతాకాలం' గుర్తుండిపోతుంది

టాలెంటెడ్ వెర్సటైల్ హీరో సత్యదేవ్, మిల్కీ బ్యూటీ తమన్నా జంటగా నటించిన చిత్రం 'గుర్తుందా శీతాకాలం'.. కన్నడలో ప్రముఖ దర్శకుడు, నటుడు నాగశేఖర్‌ను తెలుగులోకి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని వేదాక్షర ఫిల్మ్స్, నాగశేఖర్ మూవీస్, మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై నిర్మాతలు చింతపల్లి రామారావు, భావన రవి,నాగశేఖర్‌లు నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్ని చినబాబు, ఎం.సుబ్బారెడ్డి సమర్పించగా, కాలభైరవ సంగీతం అందిస్తు




న్నారు. ఈచిత్రాన్ని డిసెంబర్ 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. నిర్మాత రామారావు మాట్లాడుతూ, శీతాకాలంతో నాకు ప్రత్యేకమైన పరిచయం లేకపోయినా, ఈ శీతాకాలం మాత్రం నాకు గుర్తుండిపోతుందన్నారు. ఈసినిమాలో హీరో సత్యదేవ్, తమన్నా, మోఘా ఆకాష్, కావ్యశెట్టిలు వాళ్ల పాత్రల్లో పరకాయ ప్రవేశం చేశారన్నారు. పాత్రలు మాత్రమే కన్పిస్తాయన్నారు. సత్యదేవ్ తమన్నా ఇంతకుముందు చాలా చిత్రాల్లో అద్భుతంగా నటించి ఉండొచ్చు.. భవిష్యత్తులో మరిన్ని చిత్రాల్లో అద్భుతంగా నటించవచ్చు.. కానీ వారి కెరీర్‌లో మరియు ప్రేక్షకుల గుండెల్లో మా గుర్తుందా శీతాకాలం మాత్రం గుర్తుండిపోతుందన్నారు. కార్యక్రమంలో చిత్ర సమర్పకుడు ఎం.సుబ్బారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నవీన్‌రెడ్డి, ప్రియదర్శి, దర్శకుడు నాగశేఖర్, హీరో సత్యదేవ్ తదితరులు మాట్లాడారు.

## ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు

### -'మట్టి కుస్తీ' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో రవితేజ

హీరో విష్ణువిశాల్ హీరోగా చెల్లా అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కిన ఫ్యామిలీ, స్పోర్ట్స్ డ్రామా 'మట్టి కుస్తీ'.. ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఆర్‌టి టీమ్ వర్క్స్, విష్ణువిశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణు విశాల్ నిర్మించిన ఈచిత్రం డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. రవితేజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. దర్శకులు సుధీర్ వర్మ, వంశీ, జ్వాలా గుత్తా తదితరులు పాల్గొన్నారు.. ఈసందర్భంగా రవితేజ మాట్లాడారు.. మట్టి కుస్తీకి పనిచేసిన సాంకేతిక నిపుణులందరికీ థాంక్స్ అన్నారు. ఈసినిమాకు సంగీతం అందించిన జస్టిస్



ప్రభాకరన్, సౌండ్ అంటే తనకు ఇష్టమని తనతో సినిమా కూడ చేయాలని విష్ణుతో చెప్పానన్నారు. అందం, ప్రతిభ కలిపితే ఐశ్వర్యలక్ష్మి అన్నారు. ఈచిత్రంలో ఆమె పాత్రను కచ్చితంగా ఎంజాయ్ చేస్తారన్నారు. విశాల్, ఐశ్వర్యలక్ష్మి కెమిస్ట్రీ స్టన్నింగ్‌గా ఉంటుందన్నారు. ఇది కేవలం స్పోర్ట్స్ ఫిల్మ్ మాత్రమే కాదని, ఎమోషన్, ఫ్యామిలీ, లవ్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ ఉంటాయన్నారు. సినిమా చాలా బాగా వచ్చిందని, అందరూ టీం వర్క్‌గా ఎంతో కృషిచేశారన్నారు. ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్ చేసేలా ఉంటుందన్నారు. డిసెంబర్ 2న థియేటర్లలో కలుద్దాం అని అన్నారు. విషు విశాల్ మాట్లాడుతూ, రవితేజగారు నాపై పూర్తి నమ్మకం ఉంచారన్నారు. తెలుగుప్రేక్షకులు మంచి కంటెంట్‌ను ప్రేమిస్తారని, రవితేజగారి వంటి గొప్ప వ్యక్తి సపోర్ట్‌తో మీ ముందుకు వస్తున్నానని అన్నారు. మహిళా ప్రేక్షకులు సినిమాను చాలా ఇష్టపడతారన్నారు. కార్యక్రమంలో ఐశ్వర్యలక్ష్మి, దర్శకుడు చెల్లా అయ్యావు, జ్వాలా గుత్తా, సుధీర్‌వర్మ, వంశీ, అజయ్, కృష్ణచైతన్య, జస్టిస్ ప్రభాకరన్, రిచర్డ్ ఎం.నాథన్, రాకేందుమౌళి మాట్లాడారు.

## 'నేను స్టూడెంట్ సర్' ఫస్ట్‌సింగిల్ డేట్




యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ యాక్షన్‌థ్రిల్లర్ నేను స్టూడెంట్ సర్.. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ లో ప్రొడక్షన్ నెంబర్ 2గా వస్తున్న ఈచిత్రాన్ని నాంది సతీష్‌వర్మ నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు రాకేష్ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు. దర్శకుడు కృష్ణచైతన్య కథను అందించారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా యూనిట్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేసింది.. ఫస్ట్‌సింగిల్ మాయే మాయే డిసెంబర్1 న విడుదల చేస్తున్నారు.. ఈసందర్భంగా విడుదల చేసిన సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో గణేష్, అవంతిక జోడీ ముచ్చటగా ఉంది.. అలనాటి నటి భాగ్యశ్రీ కూతురు అవంతి క దస్సాని హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. సముద్రఖని, సునీల్ కీలకపాత్రలు పోషిస్తు న్నారు. మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు..

## 'హను-మాన్' టీంకు కిషన్‌రెడ్డి అభినందన



క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఫస్ట్ ఎవర్ ఒరిజినల్ ఇండియన్ సూపం హీరో మూవీ 'హను-మాన్'.. యంగ్ హీరో తేజ సజ్జా టైటిల్ రోల్ పోషిస్తున్నారు. ఇటీవలే విడుదలైన టీజర్ సంచలనం సృష్టించింది.. దేశవ్యాప్తంగా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. టీజర్ 36 మిలియన్ ప్లస్ వ్యూస్ క్రాస్ చేసి, పాన్‌ఇండియా ప్రశంసలు అందుకుంటూ యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లోఉంది.. తాజాగా ఈచిత్రం యూనిట్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అభినందించారు. టీజర్ అద్భుతంగా ఉందని ప్రశంసించారు.. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ క్రేజీ పాన్‌ఇండియా చిత్రాన్ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. వరలక్ష్మీశరత్‌కుమార్, వినయ్ రాయ్, రాజన దీపక్‌శెట్టి కీలకపాత్రల్లో కన్పించనున్నారుర. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్‌జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలోఉంది. త్వరలో విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.




## ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'దోస్తాన్'

శ్రీ సూర్య మూవీస్ క్రియేషన్స్ పతాకంపై సిద్ స్వరూప్, కార్తికేయ, ఇందు ప్రియ, ప్రియ పల్లవి నటీనటులుగా సూర్యనారాయణ అక్కమ్మగారి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం దోస్తాన్. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని డిసెంబర్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా చిత్ర దర్శక,నిర్మాత సూర్యనారాయణ అక్కమ్మగారు మాట్లాడారు. సిద్ స్వరూప్ అందించిన కథ నచ్చటంతో ఈసినిమా చేశానని అన్నారు. తుని, లంబసింగి, తలకోన, వరంగల్, హైదరాబాద్, వైజాగ్,. కాకినాడ పోర్ట్ వంటి ప్రదేశాల్లో షూటింగ్ జరుపుకున్న ఈ సినిమాలో ఫైట్స్ రియలిస్టిక్‌గా ఉంటాయన్నారు. అన్ని వర్గాల వారికి నచ్చేలా తెరకెక్కిన ఈసినిమాలో ఫ్యామిలీ ఎమోషన్‌తోపాటు లవ్, ఫ్రెండ్‌షిప్ ఇలా మూడు జోనర్స్ మీద తీసిన సినిమా అన్నారు.



చూసిన వారందరికీ తప్పకుండా నచ్చుతుందన్నారు. టీం మొత్తం బాగా సహకరించటంతో సినిమా చాలాబాగా వచ్చిందన్నారు. ఇంతకుముందు హరీష్‌రావు విడుదలచేసిన సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. ఇండస్ట్రీలోపెద్దలందరూ తమకు ఫుల్ సపోర్ట్‌చేశారని తెలిపారు. త్వరలోప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నామని తెలిపారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకని డిసెంబర్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని తెలిపారు. మా దోస్తాన్ చిత్రాన్ని అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

## సూపర్‌స్టార్ ధనుష్ చిత్రం ప్రారంభం

కోలీవుడ్ సూపర్‌స్టార్ ధనుష్ దేశంలోని అత్యుత్తమ నటుల్లో ఒకరు..కెరీర్‌లో బెస్ట్ ఫేజ్‌ని ఎంజాయ్ చేస్తున్న ఈ నేషనల్ అవార్డు విన్నింగ్ యాక్టర్ తన తొలి సినిమాతోనే నేషనల్ అవార్డు గెలుచుకుని, కళాత్మక విలువలతో కమర్షియల్ విజయాలను అందుకుని, సౌత్ బ్రేకింగ్ చిత్రాలను తెరకెక్కించటంలో మాస్టర్ అయిన టాలవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్‌కమ్ములతో జత కట్టారు.. ధనుష్, శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీఎస్ట్ చిత్రం తెలుగు, తమిళ,



హిందీ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరణ జరుపుకుని విడుదల కానుంది.. నారాయణదాస్ కె.నారంగ్ ఆశీస్సులతో , అమిగోస్ క్రియేషన్స్ ప్రై.లి.తో కలిసి శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి 'ఏషియల్ గ్రూప్ యూనిట్) నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మించనున్నారు. సోనాలి నారంగ్ సమర్పణలోన ఇంకా టైటిల్ ఖారారు కాని ఈచిత్రం సోమవారం పూజాకార్యక్రామలతో ప్రారంభమైంది.. వివిధ భాషలకు చెందిన ప్రముఖ నటీనటులు, అగ్రశేణి సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేయనున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన ఇతర వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు.

## '18 పేజీస్' కోసం పాటపాడిన శింబు

తమిళ స్టార్ హీరో శింబు.. నటుడిగానే కాకుండా మంచి సింగర్‌గా పేరుతెచ్చుకున్నారు. ఆయనకు పాటలు పాడటం కొత్తేమీ కాదు.. ఇదిలా ఉండగా కార్తికేయ చిత్రంతో పాన్‌ఇండియా హీరోగా ఎదిగిన నిఖిల్ ప్రస్తుతం చేస్తున్న 18 పేజీస్ చిత్రం కూడ ఉంది.. ఈచిత్రానికి సుకుమార్ కథను అందించారు.. ఆయనశిష్యుడు సూర్యప్రతాప్ పల్నాటి దర్శకత్వం వహిస్తు న్నారు. ఇటీవల టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి నన్నయ్య రాసిన అనే పాట విడుదలైన సంగతి తెలిసిందే.. కాగా తమిళస్టార్ హీరో శింబుతో ఈ చిత్రంలో టైం ఇవ్వు పిల్ల.. అనే పాటను పాడించారు మేకర్స్.. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ పాటను డిసెంబర్ 5న విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే మంచి అంచనాలను నెలకొల్పిన ఈచిత్రాన్ని క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 23న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే.



## రైతుల తిరుగుబాటు నేపథ్యంలో 'నాగలి'

1995లో తపస్సు అనే సినిమాలో నటించిన ప్రముఖ దర్శకుడు భరత్ పారేపల్లి మళ్లీ 27 సంవత్సరాల తర్వాత ప్రముఖ పాత్రలో ఒక రైతుగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో దిడ్రీమ్స్ కంపెనీ బ్యానర్‌పై శ్రీమతి పావని





మొక్కరాల సమర్పణలో నాగలి అనే చిత్రాన్ని తెరకెక్కించారు.. ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. ఈ సందర్భంగా దర్శకుడు భరత్ పారేపల్లి మాట్లాడారు.. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో నూతన నటీనటులతో చిత్రీకరణ జరిపినట్టు తెలిపారు. నూతన కథానాయకుడు సుదీప్ మొక్కరాల నిడదవోలు, కథానాయకి అనుస్మతి సర్కార్ ముంబాయి, హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఈచిత్రంలో నాఉలగు పాటలు ఎంఎల్ రాజా సంగీత సమర్పణలో జరిగాయి.. రైతుల ఆత్మహత్యలు, వాళ్ల కథలు,, వెతలు కలయబోసిన 1857 , 58 మధ్య జరిగిన సిపాయిల తిరుగుబాటును తలపించేలా ఇపుడు రైతుల తిరుగుబాటు ముఖ్య నేపథ్యంలో ఈసినిమా చేశామన్నారు. ఇందులో చాలెంజింగ్ పాత్రలో నటిస్తూ నిర్మించారు.. రాజమండ్రి పరిసన ప్రాంతాల్లో నెలరోజులు నిర్విరామంగా షూటింగ్ పూర్తిచేసుకుని ఇపుడు పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. జనవరిలో ఆడియో విడుదల చేసి ఫిబ్రవరిలో సినిమా రిలీజ్ చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## బోయపాటి శ్రీను అసోసియేట్ సుబ్బు కొత్త చిత్రం

నూతన దర్శకులు మంచి కాన్సెప్ట్‌తో వచ్చి వండర్స్ క్రియేట్ చేస్తున్నారు.. అదే కోవలోకి నూతన దర్శకుడు సుబ్బు ఒక సరికొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. స్టార్ డైరెక్టర్ బోయపాటి శ్రీను వద్ద పలు సినిమాలకు దర్శకత్వ శాఖలో పనిచేసిన సుబ్బు కొత్త హీరో శ్రీకాంత్ కవుటూరితో సినిమా చేయబో తున్నారు. త్రిశూల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఏఎన్‌రెడ్డి ఈసినిమాను నిర్మించ బోతున్నారు. శ్రీకాంత్ కవుటూరి లుక్, బాడీ లాంగ్వేజ్ ఈ కథకు కరెక్ట్‌గా సెట్ అవుతుందని దర్శకుడు సుబ్బు ఈమూవీకి ఆయన్ని సెలక్ట్‌చేసుకున్నారు. ప్రీపొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈసినిమా త్వరలో సెట్స్‌మీదకు వెల్లనుంది.. స్టైలిష్ లవ్, అండ్ యాక్షన్ మూవీగా తెరకెక్కబోతున్న ఈసినిమాలో నటించే నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో యూనిట్ ప్రకటించనుంది.. టైటిల్ ఫస్ట్‌ఉలక్ కూడ త్వరలోనే విడుదల చేయనున్నారు.





## నిజ జీవితంలోనూ గోపీలాగే ఉంటా ..

స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో రూపుదిద్దుకుంటున్న మూడో చిత్రం 'మసూద'. సంగీత, తిరువీర్, కావ్య కళ్యాణ్‌రామ్, బాంధవి శ్రీధర్, శుభలేఖ సుధాకర్ సత్య ప్రకాష్ తదితరులు నటించిన ఈచిత్రంలో సాయి కిరణ్‌ను దర్శకుడిగా పరిచయం చేశారు నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా. నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన నేటికీ విజయవం తంగా దూసుకుపోతోంది.. ఈసందర్భంగా హీరో తిరువీర్ మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే.. పరేషాన్ సినిమా చేస్తున్న సమయంలో మసూద గురించి తెలిసింది. సినిమాటోగ్రాఫర్ జగదీష్ చీకటి ద్వారా ఈసినిమా గురించి నాకు తెలిసింది.. స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్న బ్యానర్‌లో సినిమా ఆఫర్ నీకు వస్తుంది..అని చెప్పాడు.. స్వధర్మ్ బ్యానర్ కాబట్టి కథ కూడ వినకుండా ఓకే చెబుదామని అనుకున్నా., మసూద డైరెక్టర్ నన్ను ఓ సారి కలిశారు. కలిసినంత మాత్రాన నిన్ను సినిమాలో తీసుకుంటానని అనుకోకు. నిర్మాతకు నచ్చితేనే తీసుకుంటాను అని అన్నారు. ఆడిషన్ కోసం ఓ సీన్ చేశాం.. అందులో ఇంగ్లీషు డైలాగ్ చెప్పాల్సి ఉంది.. ఐదారు టేక్స్ తీసుకున్నా.. ఇక సినిమా ఆపర్ రాదని అనుకున్నా. కానీ చివరకు దర్శక, నిర్మాతలకు నచ్చింది. మసూద ఆఫర్ వచ్చింది.. ఒకే రకమైన పాత్రలు చేయటం నాకు బాధగా అన్పించింది.. నాకు ఎక్కువగా విలన్, సైకో పాత్రలే వచ్చాయి.. నాకు చిన్నప్పటి నుంచి చీకటి అంటే భయం. నేను నా జీవింతలోనూ గోపీలాగే ఉంటాను. నాకు ఈ పాత్రను పోషించటం పెద్ద కష్టంగా అన్పించలేదు.. మిగతా సినిమాల్లో చేసిన క్యారెక్టర్లే కష్టంగా అన్పించాయి.. మసూదలో క్లైమాక్స్‌లో చేసిన స్టంట్స్ కాస్త కష్టంగా అన్పించాయి.. నేను చేసిన చిత్రాలన్నీ అవార్డు విన్నింగ్, విమర్శకుల ప్రశంసలు వచ్చేలాగే ఉంటాయి. మసూదలో గోపీపాత్ర వల్ల కామన్ ఆడియెన్స్ వరకు చేరాను.. నన్ను వారు గుర్తుపడుతున్నారు. సోషల్‌మీడియాలో మెసేజ్‌లు పెడుతున్నారు.నెగెటివ్ మాత్రమే కాదు. ఇలాంటి పాత్రలు కూడ పోషించగలడని అంతా నమ్ముతున్నారు. దిల్ రాజు గారికి నా పాత్ర చాలా నచ్చింది.. గోపీ పాత్రతో జనాలు ఎక్కువగా కనెక్ట్ అయ్యారు. హీరో అనే ట్యాగ్ నాకు ఇష్టం ఉండదు.. ప్రస్తుతం పరేషాన్ సినిమా రిలీజ్‌కు రెడీగా ఉంది.. మోక్షపటం అనే చిత్రం కూడ లైన్‌లో ఉంది.. వైజయంతీ మూవీస్‌లో ఓ వెబ్‌సిరీస్ ఉంది. పారాహుషార్ అనే మరో సినిమా కూడ లైన్‌లోఉంది. అలా మూడు సినిమాలు, ఒక వెబ్‌సిరీస్ ఉన్నాయి. కొత్తగా ఏప్రాజెక్టును అంగీకరించలేదు. కథ నచ్చితేనే సినిమాలు చేద్దామని, కౌంట్ కోసం చేయకూడదని అనుకుంటాను.



## రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు



శృంగవరపుకోట, నవంబర్ 28 ప్రభాతవార్త : రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం ఎస్.కోట లోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్యసమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే వైసిపి ప్రభుత్వ విధానమని అదేవిధంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. సంక్షేమ పథకాల పంపిణీలో ప్రజల నుంచి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా అధికారులు బాధ్యత వహించాలని, అందువలన సంక్షేమ పథకాలు పంపిణీలో సక్రమంగా అర్హులైన వారిని గుర్తించాలన్నారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అందించేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ సచివాలయ వ్యవస్థను అమలు చేశారని ప్రస్తుతం సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల సమస్యలు అక్కడకక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పలు గ్రామ సమస్యలను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి సుధారాజు, వైస్ ఎంపిపి వెంకటరమణ, మండలంలో సంబంధిత అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైఎస్సార్ సిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఫిజియోథెరపీని వినియోగించుకోండి



రామభద్రపురం, నవంబర్ 28 ప్రభాతవార్త : రామభద్రపురం మండల కేంద్రంలో గల దివ్యాంగుల భవితలో ప్రతీ సోమవారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరిపీని వినియోగించుకోవాలని ఎంఇఒ ఆమిటి తిరుమల ప్రసాద్ తెలిపారు. ఫిజియోథెరిపీని రామభద్రపురం మండలంలో ఉన్న 18 ఏళ్ళ వయస్సు లోపు గల దివ్యాంగులు, ఫిజియోథెరిపీ అవసరం గలవారు వినియోగించుకోవాలని పక్షవాతం ప్రమాదాలకు గురైనవారు. ఎముకలు, నరాలు సంబంధ ఉన్న వారికి ఫిజియోథెరిపీ వలన మందులతో నయం కానివి కూడా ఫిజియోథెరిపీ వలన నయం అవుతాయని డాక్టర్ చేయించిన వ్యాయామాలు ఇంటి వద్ద కూడా క్రమం తప్పకుండా చేస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బి.యామిని, ఐఇఆర్పీ చింతల రాజశ్వరి, బి.ఆద్బుతరావు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ కబడ్డీ పోటీలకు శ్రీరాంనగర్ విద్యార్థులు



గరివిడి, నవంబర్ 28 ప్రభాతవార్త : అంతర్ విశ్వవిద్యాలయాలు సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు శ్రీరాంనగర్ ఎస్.డి.ఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాలకు చెందిన మనికంఠ, మోహన్ అనే ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. డిసెంబర్ 8,9 తేదీల్లో బెంగుళూర్‌లో జరిగే సౌత్‌జోన్ పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ నెల 24,25,28 తేదీల్లో అంతర కళాశాల స్థాయి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగిన క్రీడల పోటీల్లో మణికంఠ, మోహన్‌లు అత్యుత్తమ ప్రతిభకనబరిచి దక్షిణ బారతజోనల్ ఆటల పోటీలకు ఎంపికయ్యారు. సౌత్‌జోన్ ఆటల పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ టి.కమలాకర రావు, ఎస్.డి.ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నలక్ష్మి, ఎస్.ఆర్.జె.కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బాస్కరరావు, పి.డి.బి.శ్రీనివాసరావు, బి.రవి, బానుమూర్తి, హర్షం వ్యక్తం చేసి అభినందించారు. జోనల్‌స్థాయిలో ప్రతిభ కనబరిచి, జాతీయ క్రీడల్లో స్థానాన్ని సాధించాలని వారు ఆకాంక్షించారు.

## నర్సీపురంలో ఆరోగ్య కేంద్రం సంచార సేవలు



పార్వతీపురం రూరల్, నవంబర్ 28 ప్రభాతవార్త : మండలంలోని నర్సీపురం గ్రామంలో సోమవారం 104 సంచార సేవలు స్థానిక గ్రామ హెల్త్ సెంటర్లో డాక్టర్ తిరుమల ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం రోగులకు, స్థానిక గ్రామ ప్రజలకు బి.పి, టి.బి, సుగర్ పరీక్షలు జరిపి వారికి సంబందించి వ్యాధులకు జబ్బులకు మందులను అందించడం జరిగింది. అనంతరం డాక్టర్ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ ఈసీజన్లో వచ్చే జ్వరాలు టైఫాయిడ్, అంటుశ్యాధులకు గాని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. పలు వ్యాధులకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోగ నిరోధకశక్తిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ సర్పంచ్‌లు, ఎ.ఎన్ఎంలు, ఆశాలు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు




సాలూరు, నవంబర్ 28 ప్రభాతవార్త : మహిళలను గౌరవించే సమాజం ఉన్నతంగా నిలబడుతుందని ఇప్పుడు మహిళలు అన్ని రంగాలలో దూసుకు పోతున్నారని సాలూరు అర్బన్ సిడిపిఒ సత్యవతి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం పనివేళల్లో మహిళలపై వేదింపులు నివారణ, నిషేధం, సంస్కరణపై సిడిపిఒ ఆధ్వర్యంలో స్థానిక 16,17,18,19 వార్డులలో అంగన్వాడీ కార్యకర్తలు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ ఆడవారు, మగవారు సమానమనన భావం అందరిలోని రావాలని అలా వచ్చిన రోజు మహిళలు ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. లింగ వివక్షకు సంబంధించి సమాజంలో మార్పు రావాలని, దీనిపై విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. ఈ ర్యాలీలో వార్డు కౌన్సిలర్ గుల్లిపల్లి నాగేశ్వ రావు, సూపర్‌వైజర్ తిరుపతమ్మ, మూడు సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు, జె.సత్యవతి పి.సత్యసూర్యకళ, జి.అమ్మాజీ, సి.హెచ్.రమణమ్మ, బి.దేవిక, కె.రేణుక పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతీరావు పూలే వేడుకలు



బొబ్బిలి, నవంబర్ 28 ప్రభాతవార్త : మహాత్మాజ్యోతిరావ్‌పూలే 132వ వర్ధంతి సందర్భంగా బొబ్బిలి క్యాంపు కార్యాలయంలో వైసిపి మండల పార్టీ అద్యక్షులు శంబంగి వేణుగోపాల నాయుడు, చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు మహాత్మాజ్యోతిరావ్ పూలు వర్ధంతి గణంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తత్వవేత్త ఉద్యంమా కారుడని అన్నారు. మహారాష్ట్రలో సతారా జిల్లాలో వ్యవవసాయ కుటుంబంలో జన్మించారనిస్త్రీలకు ఆత్మ దౌర్యాన్ని కల్పించారని వారికి హక్కులకోసం పోరాడని అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పటీసి సంకిలి శాంతకుమారి మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలునుండి అనిచివేతకు గురవుతున్న బడుగు బలహీనవర్గాల ప్రజలకు పూలే అండగా నిలిచారని అన్నారు. సమాజంలో మహిళలకు విద్యావంతులు కావాలన్నఆలోచనతోతనభార్య సావిత్రీబాయ్ పూలేను పాఠశాలకు పంపించారు. 1948లో మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించారు. ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జ్యోతీరావు పూలే జీవితం స్పూర్తిదాయకం

– ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య



గజపతినగరం, నవంబర్ 28 ప్రభాతవార్త : మహాత్మా జ్యోతీరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్పూర్తి దాయకమని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలతో ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1827లో మహారాష్ట్రంలో జన్మించిన పూలే సమాజంలో ఎన్నో దురాచారాలు రూపుమాపేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. అలాగే చదువుపట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగిన పూలే నిర్లక్షరాస్యులను అక్షరాస్యులుగా తయారు చేసేందుకు విశేష కృషి సల్పారన్నారు. స్వాతంత్ర్యానికి ముందే సమాజాన్ని పట్టిపీడిస్తున్న రుగ్మతలను అంత మొందించారన్నారు. ప్రస్తుత తమ ప్రభుత్వం జ్యోతీరావుపూలే ఆశయాలకు అనుగుణంగా విద్యారంగ అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. విద్యాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని మహాత్ములు ఆనాడే గ్రహించారన్నారు. మహాత్ముల ఆశలను, ఆశయాలను జగన్మోహన్‌రెడ్డి తుచ తప్పకుండా పాటిస్తున్నారన్నారు. మహాత్మాగాంధీ కలలుకనన గ్రామ స్వరాజ్యం, పూలే స్పూర్తితో విద్యాప్రతికి ఆచరణ చేసి చూపుతున్నారన్నారు. ఇంగ్లీషు విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ నియోజకవర్గానికి ఒక స్కిల్ డవలప్‌మెంటు కాలేజి వంటి ఉన్నత ఆలోచనలు తమ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలోచనలు తమ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, మాజీ చైర్మన్ పల్లి సంజీవరావు, పిఎసిఎస్ అద్యక్షులు కరణం ఆదినారాయణ, మండల పార్టీ అద్యక్షులు బూడి వెంకటరావు, వైకాపా నాయకులు మండల సురేష్, కర్రి రామునాయుడు, కర్రి నానాజీ, మండల లక్ష్మునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతీరావు పూలే సేవలు చిరస్మణీయం



కొత్తవలస, నవంబర్ 28 ప్రభాతవార్త : జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలే 132వ వర్ధంతి సందర్భంగా సోమవారం కొత్తవలస జ్యోతిరావుపూలే పాఠశాలలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే అణగారిని వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని, సమాజానికి గొప్ప స్పూర్తి ప్రదాత అని, దిశానిర్ధేశం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో ఎన్నో అసమానతలు ఉన్నప్పుడు పోరాటం చేసి సమాజ ఉన్నతికి కృషి చేశారని అన్నారు. బాలికల విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి 1848లోనే పాఠశాల స్థాపించారని ఆయన పేర్కొన్నారు. విద్య ప్రాధాన్యతను ఆనాడే పూలే తెలియజేశారన్నారు. సమాజంలో రుగ్మతల పట్ల సంస్కరణ ఉద్యమాలను నిర్వహించారని ఆయన అన్నారు. అట్టడుగు, బడుగు బలహీనవర్గాల పట్ల అండగా నిలిచిన వ్యక్తి పూలే అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జ్యోతిరావు పూలే అడుగుజాడలలో నడుస్తూ సమసమాజ స్థాపనకు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పలన అందిస్తూ అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నారని చెప్పారు. ప్రతి కుటుంబ అభ్యున్నతి సాదించాలని ఆర్థిక సహాయం కార్యక్రమాలను వివిధ సంక్షమ పథకాలు ద్వారా అమలు ఏస్తున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పలవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడుబాబు, ఎల్.కోట ఎంపిపి గేదెల శ్రీనివాసరావు, జడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, వైస్ ఎంపిపి అవాల శ్యామల, రంగాపురం అవాల సత్యనారాయణ, ఎంపిటిసి యడ్ల కిశోర్‌కుమార్, కసిరెడ్డి శ్రీను, గనిశెట్టి పాలెం జామి సర్పంచ్ ఈశ్వరరావు, గులివిందాడ సర్పంచ్ గణేష్, ఎంపిటిసి వెలగల రమణ, పాఠవ్రూల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీల దరఖాస్తులు స్వీకరణ పొడిగింపు



మక్కువ, నవంబర్ 28 ప్రభాతవార్త : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఓటుహక్కు నమోదు కోసం డిసెంబర్ 9 వరకు దరఖాస్తు దారులు దరఖాస్తు చేసుకోవచ్చని తహశీల్దార్ అవాల సూర్యనారాయణ తెలిపారు. సోమవారం తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నూతనంగా 695 దరఖాస్తులు వచ్చాయని ఆయన అన్నారు. అదేవిధంగా మండలంలో 81 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హత కలిగిన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.

## వేదపండితుడు నాని దంపతులకు ఘన సత్కారం



నెల్లిమర్ల, నవంబరు 28 : ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం రిటైర్డు ప్రధాన అర్చకులు, ప్రముఖ వేద పండితుడు సుదర్శనం రామనరసింహాచార్యులు (నాని)కి విజయనగరంలో బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ప్రతి నిధులు సోమవారం ఘన సత్కారం చేశారు. సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లాలో 75 సంవత్సరాల వయసు దాటిన బ్రాహ్మణోత్తములను సత్కరించారు. వారి పాటు నాని, సత్యవతి దంపతులను ఘనంగా సత్కరించారు. నూతన వస్త్రాలను, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా నాని కార్యక్రమ నిర్వాహక ప్రతినిధులకు కృతజ్ఞతలుతెలిపారు

## ఘనంగా మహాత్మాజ్యోతీరావు పూలే వర్ధంతి



తపార్వతీపురం, నవంబర్ 28 ప్రభాతవార్త : మహాత్మజ్యోతిరావు పూలే 132 వర్ధంతిని పురస్కరించుకుని నియోజక వర్గ కేంద్రంలో గల వైసిపి కేంద్ర కార్యాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో పార్టీ శ్రేణులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మాజ్యోతిరావు గోవిందరావు పూలే భారత దేశంలోని గొప్ప సంఘ సంస్కర్తలలో ఒకరు అన్నారు. పేద, అణగారిని వర్గాలకు మహిళలకు సమాన హక్కులు కోసం పోరాడే వ్యక్తిగా పేరు గాంచారుని, ఏప్రిల్ 11,1827న జన్మించిన పూలే మహిళలకు అట్టడుగు కులాల ప్రజలకు విద్యనందించడంలో ఆయన చేసిన కృషికి నేటికీ ఆయన భౌతికంగా మన మద్య లేకపోయినా ఆయన చేసిన కృషితో శాశ్వతంగా గుర్తుండి పోయారన్నారు. అతను అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన, స్త్రీ విముక్తిపై విస్తారంగా రాసిన రచయిత కూడా అని, ఈ గొప్ప సంఘ సంస్కర్త 1890 నవంబర్ 28న తుదిశ్వాస విడిచారన్నారు. మన పార్టీ కార్యాలయంలో మన అందరి మద్య గొప్ప సంఘ సంస్కర్త అయిన పూలేను స్మరించుకుని నివాళులు అర్పించడం గొప్ప గౌరవంతో కూడుకున్న విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, మూడు మండలాల పార్టీ అద్యక్షులు బొంగు చిట్టిరాజు, ఎంపిపిలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపిపిలు, వార్డు కౌన్సిలర్ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
మంగళవారం, 29 నవంబర్ 2022

## పూలే కూడలి అభివృద్ధి చేస్తాం

– ఉప సభాపతి కోలగట్ల



విజయనగరం (ప్రభాత వార్త) : బీసీల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే చేసిన కృషి భావితరాలకు ఆదర్శ ప్రాయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. సోమవారం జ్యోతిరావు పూలే 132వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక కలెక్టరేట్ ప్రాంతంలో ఉన్న పూలే జంక్షన్‌లో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పూలే సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని నివాళులు అర్పించడంతో పాటు ఆయన ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నామన్నారు. అలాగే దేశ తొలి ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి జనవరి 3వ తేదీన సావిత్రి బాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. బీసీ సంఘం నాయకులు ముద్దాడ మధు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా రాష్రటంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగుతోందన్నారు. బీసీలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ముదావహమన్నారు. వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు మాట్లాడుతూ కోలగట్ల వీరభద్రస్వామి నేతృత్వంలో అన్ని వర్గాలకు సమాయ సహకారాలు అందుతున్నాయన్నారు. అందుకే ఆయన అందరివాడయ్యారని గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, బిసి సంక్షేమ సంఘం నాయకులు ముద్దాడ మధు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటిపన్ను బకాయిదారుల కుళాయి కనెక్షన్లు తొలగించాలి

– కమిషనర్ శ్రీరాములునాయుడు



విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 28 ప్రభాతవార్త : సంవత్సరాలు తరబడి నీటిపన్ను చెల్లించకుండా కాలయాపన చేస్తున్న మొండిబకాయిదారుల కుళాయి కనెక్షన్లను తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఆదేశించారు. సోమవారం 35,38 నెంబర్ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులతో ఆయన మాట్లాడుతూ నీటిపన్ను వసూళ్ళ లక్ష్యాన్ని శతశాతం పూర్తి చేయాలన్నారు. ఈ విషయంలో ఏ మాత్రం అశ్రద్ద చేయకూడదని ఆదేశించారు. మొండిబకాయిదారులు కుళాయి కనెక్షన్‌ను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. అదేవిధంగా జగనన్న కాలనీలో గృహ లబ్దిదారులతో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. తడిచెత్త, పొడిచెత్త సేకరించే సమయంలో చెత్తవర్గీకరణ తప్పనిసరిగా జరిగేటట్లు కార్యదర్శులు బాధ్యత వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల రికార్డులను పరిశీలించారు.

## శివారు కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి

– నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి



విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 28 ప్రభాతవార్త : నగరంలోని శివారు కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, అన్నారు. నగరంలోని 32వ డివిజన్ తోటపాలెం నర్సింహా నగర్‌లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో సంక్షేమపాలన సక్రమంగా జరుగుతుందని చెప్పారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బోగాపురపు లక్ష్మి, వైసిపి జోనల్ ఇన్‌చార్జి రెడ్డి గురుమూర్తి, వైసిపి నాయకుడు బోగాపురపు రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ అనుమతి లేని వారి నుంచి

## ఆర్థిక లావాదేవీలు జరపరాదు

– డీసీసీబీ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ ప్రభాకరరావు




విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 28 ప్రభాతవార్త : ప్రభుత్వ అనుమతిలేని ప్రైవేటు వ్యక్తులవద్ద ఆర్థిక లావాదేవీలు జరపరాదని డీసీసీబీ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ పి.ప్రభాకరరావు అన్నారు. డీసీసీబీ మెయిన్ బ్రాంచ్‌లో సోమవారం సాయంత్రం ఆర్.బి.ఐ ఆదేశానుసారం జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం, నాబార్డు ఆదేశానుసారం ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలు, వాటి నిర్వహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబరు నేరాలు, వాటి తీరుతెన్నులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీలకు అప్పులు తీసుకోరాదని కోరారు. డీసీసీబీ డిజిఎం పి.విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని బ్రాంచ్‌లను ఆధునీకరించామన్నారు. కంప్యూట రీకరణతో పాటు తగినంత సిబ్బంది నియమించామన్నారు. వ్యవసాయ రుణాలతో పాటు ఇతర రుణాలు కూడా ఎరువుగా ఇస్తున్నామన్నారు. పొదుపు డిపాజిట్లపై అధిక వడ్డీలు ఇస్తున్నామని తెలిపారు. బ్రాంచి మేనేజర్ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్ ఎం.భారతి తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిరావు పూలే 132వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక కలెక్టరేట్ ప్రాంతంలో ఉన్న పూలే జంక్షన్‌లో జ్యోతిరావు పూలే విగ్రహానికి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విజయనగరం, ప్రభాతవార్త :

## భారత ఒలింపిక్స్ అసోసియేషన్

# తొలిమహిళా అధ్యక్షురాలిగా పిటిఉష!



**న్యూఢిల్లీ:** పరుగులరాణి పిటి ఉషకు అరుదైన గౌరవం దక్కింది. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఆమె బాధ్యతలుచేపడుతున్నారు. 95 ఏళ్ల ఐఒఎ చరిత్రలో ఓమహిళ అధ్యక్షపదవిని చేపట్టడం ఇదే తొలిసారి. జాతీయ ఒలింపిక్ సంఘం హెడ్‌గా వ్యవహరిస్తున్న తొలి ఒలింపియన్ అంతర్జాతీయ పతకాలుసాధించిన క్రీడాకారిణిగాను ఉష రికార్డు సృష్టించారు. ఐఒఎ అధ్యక్షపదవికి వచ్చేనెల 10న ఎన్నికలు జరగనుండగా 58 ఏళ్ల ఉషమాత్రమే నామినేషన్ దాఖలుచేసారు. శుక్ర శనివారాల్లో అధ్యక్షపదవి కోసం ఎవరూ నామినేషన్ దాఖలుచేయలేదని రిటర్నింగ్ అధికారి ఉమేష్‌సిన్హా తెలిపారు. ఆఫీస్ బేరర్ల పోస్టులకోసం 24 నామినేషన్లు వచ్చాయి. దీనితో ఉషనే ఏకగ్రీవంగా ఎన్నిక అవుతున్నారు. మేరీకోమ్ నేతృత్వంలోని ఐఒఎ అథ్లెటిక్స్ కమిషన్ ఎంపికచేసిన ఎనిమిది మంది స్పోర్ట్స్‌పర్సన్స్ ఆఫ్ ఔట్‌స్టాండింగ్‌మెరిట్‌లో ఉష ఒకరు.

లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో సెకన్లో వందోవంతు తేడాతో కాంస్యపతకం గెలిచే ఛాన్స్‌మిస్ అయిన ఉష ఐఒయ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల సీనియర్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గోల్డెన్ గర్ల్ పిటి ఉషకు అభినందనలు, ప్రఖ్యాత ఐఒఎ ఆఫీస్‌బేరర్లుగా ఎన్నికవుతున్న దేశక్రీడా హీరోలకు అభినందనలు, దేశం వాళ్లనుచూసి గర్విస్తోంది అని క్రీడా న్యాయ శాఖమంత్రి కిరణ్‌రిజిజు ట్వీట్‌చేసారు. పయ్యోలి ఎక్స్‌ప్రెస్‌గా ఫాన్స్ పిలిచే ఉషను ఈ ఏడాది జులైలో బిజెపిరాజ్యసభకు నామినేట్‌చేసింది. 2000వ సంవత్సరంలో ఆమె అథ్లెటిక్స్‌నుంచి రిటైర్ అయ్యారు. ఆసియా క్రీడల్లో 11 పతకాలు సాధించిన ఉష, 1986లో సియోల్‌లో జరిగిన ఆసియా క్రీడల్లోనే నాలుగుపతకాలు సాధించారు. 1983నుంచి 1998 వరకూ ఆసియన్ ఛాంపియన్ షిప్‌లో 14 స్వర్ణాలుసహా 23 పతకాలను ఉష గెలుచుకున్నారు.

ఉష పూర్తిపేరు పిల్లవుల్లకాండి తెకేప్రరంబిల్ ఉష. కేరళలోని కోజికోడ్‌సమీపంలో కుట్టాలిలో 1964 జూన్ 24న ఉషజన్మించింది. 1977లో ఒఎం నంబియార్ అనే స్పోర్ట్స్‌కోచ్ ఉషను గుర్తించారు. బక్కపలచగా ఉండి వేగంగా నడిచే ఆమె మంచి స్ప్రింటర్ అవుతుందని భావించిన ఆయన కోచింగ్ ఇవ్వడంప్రారంభించారు. 1982లో ఢిల్లీలోనిర్వహించిన ఏసియన్ గేమ్స్‌లో 100 మీటర్ల 200మీటర్ల విభాగాల్లో ఉష రజత పతకాలుసాధించారు. సిఐఎస్ఎఫ్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసే వి.శ్రీనివాసన్‌ను ఉష 1991లో వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడున్నాడు.





# ఒకే ఓవర్‌లో ఏడు సిక్స్‌లు

## ధోనీయే నాకు స్ఫూర్తి: రుతురాజ్ గైక్వాడ్

**కాన్పూర్:** 'లిస్ట్:ఎ' క్రికెట్‌లో ఒకే ఓవర్‌లో ఏడు సిక్స్‌లు బాదిన తొలి బ్యాటర్‌గా రుతురాజ్‌గైక్వాడ్ రికార్డు సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీలోభాగంగా ఉత్తరప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈమహారాష్ట్ర బ్యాటర్ 159 బంతుల్లో 220 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 109 బంతుల్లో సెంచరీచేసిన రుతురాజ్ 138 బంతుల్లో 150 పరుగులుపూర్తిచేసాడు. 49వ ఓవర్‌కు ముందు 147 బంతుల్లో 165 పరుగులతో నిలిచిన గైక్వాడ్ అసాధారణ రీతిలో బ్యాటింగ్‌చివరివరకూ 220 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అంటే 40 బంతుల్లో 120 పరుగులు రాబట్టాడు. ఐపిఎల్‌లో సిఎస్కె తరఫున ఆడిన రుతురాజ్ ధోనీనుంచి తానెంతో నేర్చుకున్నట్లు చెప్పాడు. జట్టు గెలుస్తున్నప్పుడు అతిగా స్పందించకపోవడం, భావోద్వేగాలనను నియంత్రించుకుని న్యూట్రల్‌గా ఉండటాన్ని చెన్నై సూపర్‌కింగ్ ఆడేసమయంలో ధోనీనుంచే నేర్చుకున్నట్లు తెలిపాడు. ఆకాశ్‌చోప్రా ఛానల్‌లో మాట్లాడిన గైక్వాడ్ జట్టు ఓడినా సరే డ్రెస్సింగ్‌రూమ్‌లో ధోనీ సానుకూల దృక్పథం నింపేందుకు యత్నించేవాడన్నాడు.

ధోనీ సపోర్టుతో క్లిష్టపరిస్థితుల్లోనూ జట్టు ఏకతాటిపై ఉండేదని, టీమ్ స్పిరిట్‌పెరగడానికి మహీసాయం అమూల్యమని రుతురాజ్ వెల్లడించాడు. మ్యాచ్ ఓడిన తర్వాతప్రతి ఒక్కరూ 15 నిమిషాలపాటు సైలెంట్ అయిపోయేవారు. కానీ మహీభాయ్‌ప్రెజంటేషన్‌నుంచి తిరిగొచ్చాక మమ్మల్ని సౌకర్యవంతంగాఉంచేడాడని, రిలాక్స్ బాయ్స్ ఇలా జరుగుతుందనేవాడని అన్నాడు. గెలిచినా ఓడినా జట్టు స్ఫూర్తి ఒకేలా ఉండేలా ధోనీచూసేవాడన్నాడు. ధోనీ వైఖరి తనను ఎంతో ఇంప్రెస్‌చేసిందని రుతురాజ్ అన్నాడు. ఓటమివస్తే టీమ్‌లోనే రకరకాల గ్రూప్‌లుంటాయి కానీ సిఎస్కెలో కింగ్ ధోనీ అలా జరగనీయలేదన్నాడు. మ్యాచ్ తర్వాత ధోనీ సమావేశాలు కూడా తక్కువసేపే ఉంటాయని, రెండులేదా మూడునిమిషాలు మాత్రమే ఉంటుందని, డిన్నర్‌ప్లాన్ ఉంది కాబట్టి అంతా రెడీ అయి వచ్చేయండి అని ధోనీ మాతో చెప్పేవాడని, సిఎస్కె ప్రతిసారి గెలవడం సాధ్యం కాదని మాకు అర్థం అయ్యేలా చెప్పేవాడన్నాడు.

# బిసిసిఐ మీటింగ్‌కోసం రోహిత్, ద్రవిడ్‌లకు పిలుపు



**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్‌లను బిసిసిఐ ప్రత్యేక సమావేశానికి రావాలనికోరింది. డిసెంబరు ఒకటిన బంగ్లాదేశ్ పర్యటనకు భారత జట్టు బయలుదేరి వెళ్లనుంది. ఈలోపే రోహిత్‌ద్రావిడ్‌తో బోర్డుపెద్దలు మాట్లాడనున్నారు. వారిద్దరితోపాటు మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీతోను చర్చలు జరుపుతారు. ముంబయిలో జరిగే సమావేశానికి సెలక్షన్‌కమిటీ బాధ్యతలనుంచి తప్పుకుంటున్న సెలక్టర్లుకూడా హాజరుకానున్నారు. టి20 ప్రపంచకప్‌లో భారత జట్టుప్రదర్శనపై ఈ భేటీలో రివ్యూ నిర్వహిస్తారు. టి20లు వన్డేలు, టెస్టులకు వేర్వేరు కెప్టెన్లు, కోచ్‌ల నియామకం అంశంకూడా చర్చకురానుంది. భారత జట్టు టి20 ప్రపంచకప్ ఫైనల్‌చేరలేకపోవడంతో బిసిసిఐ ముందు చేతన్‌శర్మ ఆధ్వర్యంలోని సెలక్షన్‌కమిటీపై వేటువేసింది. పొట్టిఫార్మాట్‌లో హార్దిక్ పాండ్యను కెప్టెన్‌గా నియ మించాలని, ఆఫార్మాట్‌లోకోచింగ్ బాధ్యతలను ధోనీకి అప్పగించాలని బిసిసిఐ భావిస్తోంది. మీటింగ్ జరుగుతుంది. ఎప్పుడో చెప్పలేను. బంగ్లాదేశ్‌కు బయలుదేరి వెళ్లేముందు రోహిత్ రాహుల్‌ను కలుస్తాం. కొన్ని అంశాలు చర్చించాల్సి ఉంది. రివ్యూలాంటిదేం లేదు. వచ్చే వరల్డ్‌కప్‌కోసం ప్లాన్‌చేసుకోవాలి. మనకు ఎలాంటి మార్పులు కావాలో రోహిత్,రాహుల్ ఇద్దరికీ తెలుసు. స్ప్లిట్ కెప్టెన్సీ, కోచ్‌కోసం కోచ్; కెప్టెన్‌తో పాటు సెలక్టర్లతోకలిసి సమావేశం ఏర్పాటుచేసి ఓనిర్ణయానికి వస్తామని బిసిసిఐ అధికారులు చెపుతున్నారు. ఈసారి బిసిసిఐ సమావేశంలో టి20 జట్టుకోసం ప్రత్యేకంగా కోచ్; స్ప్లిట్ కెప్టెన్సీ, టి20ల్లో కెప్టెన్సీనుంచి తప్పుకోవాలని రోహిత్‌ను కోరే ఛాన్స్ లేకపోలేదు.

# జట్టు ఓటమితో బెల్జియంలో ఫాన్స్ అల్లర్లు!



**దోహా:** ప్రపంచకప్‌లో తమజట్టు ఓడిపోయిందని బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో ఘర్షనలు పెద్ద ఎత్తున చోటుచేసుకున్నాయి. ఆజట్టు ఫిఫా వరల్డ్‌కప్‌లో మొరాకో చేతిలో ఓటమి పాలయింది. ఈ ఓటమిని జీర్ణించుకోలేని బెల్జియం అభిమానులు పెద్ద ఎత్తున అల్లర్లకు దిగారు. ఒక కారు, రెండు ఎలక్ట్రిక్‌బైకులకు నిప్పు పెట్టారు. సాయంత్రం ఏడుగంటలకు పరిస్థితి అదుపులోకి వచ్చిందని పోలీసులు తెలిపారు. పోలీసు పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తూ ఎక్కడా గుంపులు కట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పలువురి నిరసనకారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒక జర్నలిస్టుసహా పలువురికి గాయాలయ్యాయి. కర్రలు, ఇతర ఆయుధాలతో వీధుల్లోకి వచ్చిన ప్రజలు వాహనాలకు నిప్పుపెట్టారని అతికష్టం మీద పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారని తెలుస్తోంది. ప్రపంచకప్ గ్రూప్ ఎఫ్‌లో భాగంగా బెల్జియం, మొరాకో తలపడ్డాయి. ఈమ్యాచ్‌లో ఎవరూ కూడా మొరాకో విజయం సాధిస్తుందని అనుకోలేదు. అయితే ఈప్రపంచకప్ ఆరంభంలోనే పలు సంచనలనాలు నమోదయిన సంగతి తెలిసిందే. ఇదే విరుసలో మొరాకోకూడా బెల్జియంను 2:0తో ఓడించింది. ఆట మొదటినుంచి మొరాకోజట్టు ఎటాకింగ్ గేమ్ ఆడింది. ఫస్టాఫ్‌లో ఎలాంటి గోల్స్ నమోదుకాలేదు. అయితే సెకండాఫ్‌లో మరింత చెలరేగిన మొరాకోజట్టు దూకుడుపెంచింది. రెండుగోల్స్ సాధించి బెల్జియంను ఆత్మరక్షణలో పడేసింది. ప్రత్యర్థిపై బెల్జియం జట్టు ఒక్కగోల్‌కూడా చెయ్యలేకపోయింది. దీనితో బెల్జియం ఓటమి మూటగట్టుకుంది. ఫిఫా ప్రపంచకప్‌ల చరిత్రలోనే మొరాకోకు ఇది కేవలం మూడో విజయమే కావడం గమనార్హం.

# ఫిఫా టోర్నీనుంచి కెనడా నిష్క్రమణ

**దోహా:** ఖతార్‌వేదికగాజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్‌నుంచి మరోజట్టు నిష్క్రమించింది. ఆతిథ్యజట్టు ఖతార్ సెనెగల్‌చేతిలో ఓటమి పాలయి ఇంటిదారిపట్టింది. ఇపుడు కెనడా కూడా అదేబాటలో ఉంది. క్రోయేషియాతో జరిగిన మ్యాచ్‌లో తేలిపోయిన కెనడా 4:1 తేడాతో ఓటమిపాలై వరల్డ్‌కప్‌నుంచి ఎలిమినేట్ అయిపోయింది. ఈ మ్యాచ్‌లో కెనడాకు అదిరే ఆరంభం లభించినప్పటికీ ఆధిక్యం కాపాడుకోలేకపోయింది. గత మ్యాచ్‌లో బెల్జియం చేతిలో 1:0తేడాతో ఓడిన కెనడా జట్టు ఎంతో పట్టుదలతో కనిపించింది. మొరాకోతో మ్యాచ్‌ను డ్రాచేసుకున్న క్రోయేషియాకూడా గెలుపుకోసంకృషిచేస్తోంది. ఈక్రమంలోనే మ్యాచ్‌మొదలైన వెంటనే దూకుడుగాఉన్న కెనడా 70 సెకన్లలోనే తొలిగోల్‌చేసింది. ప్రపంచకప్‌లో మ్యాచ్ మొదలైన తర్వాత అత్యంత వేగంగా గోల్‌చేసిన జట్టుగా కెనడా నిలిచింది. అయితే తొలిగోల్‌షాక్‌నుంచి తేరుకున్న క్రోయేషియా బలంగాకట్టడిచేసింది. 36వ నిమిషంలో తొలిగోల్‌చేసింది. 44వ నిమిషంలో క్రోయేషియా ప్లేయర్ మార్కో లివాజా మరోగోల్‌చేసాడు. దీనితో ఫస్టాఫ్‌ను 2:1 ఆధిక్యంతో ముగిచింది. సెకండాఫ్‌కూడా క్రోయేషియా దూకుడుపెంచింది. మరో రెండు గోల్స్‌చేసింది. ఆటచివరికి 4:1 తేడాతో కెనడా ఓటమిపాలయింది. దీనితో ప్రపంచకప్‌నుంచి నిష్క్రమించిన రెండోజట్టుగా కెనడా నమోదయింది.

# వాణిజ్యం

## ఒక్కో వ్యాపారాన్ని మూసేస్తున్న అమెజాన్





**వాషింగ్టన్, నవంబరు 28:** ప్రపంచంలోనే అతిపెద్ద ఇ-కామర్స్ వ్యాపార సంస్థల్లో ఒకటైన అమెజాన్ ఇటీవల వరుసగా తన వ్యాపారాలను మూసివేస్తోంది. మన దేశంలో అమెజాన్‌డాట్‌కామ్ కేవలం వారం రోజుల వ్యవధిలో తన మూడవ వ్యాపారాన్ని మూసివేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. నవంబరు 24న అమెజాన్ అకాడమీని, నవంబరు 25న అమెజాన్ ఫుడ్‌ను నిలిపివేసింది కంపెనీ. తాజాగా ఇ-కామర్స్ దిగ్గజం దేశంలో ఖర్చులను తగ్గించుకోవడం కష్టతరంగా మారటంతో మరో వ్యాపారానికి ఫుల్ స్టాప్ పెట్టేసింది. హోల్‌సేల్ ఇ-కామర్స్ వెబ్‌సైట్ అమెజాన్ డిస్ట్రిబ్యూషన్‌ను నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. అమెజాన్ డిస్ట్రిబ్యూషన్ తాజా నిర్ణయం వల్ల కర్ణాటకలోని బెంగళూరు, మైసూర్, హుబ్లీ నగరాల చుట్టుపక్కల ప్రాంతాల్లోని దుకాణాలకు డిస్ట్రిబ్యూషన్ సేవలను నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న కస్టమర్లు, భాగస్వాములను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని దశలవారీగా నిలిపివేస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. దేశంలో కిరాణా, కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ బి2బి ఆఫర్ల వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టడాన్ని కొనసాగించనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. అమిత్ అగర్వాల్ నేతృత్వంలోని అమెజాన్ ఇండియా దాదాపు దశాబ్దపు కార్యకలాపాల్లో లాభదాయకతను పొందడం చాలా కష్టమైంది. భారత దేశంలో అమెజాన్ ఇప్పటివరకు 6.5 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టబడింది. అయితే లాభదాయకత అస్పష్టంగానే ఉండడంతో ఇటీవల సంచనల నిర్ణయాలు తీసుకుంటోంది.

## ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, నవంబరు 28:** అంతర్జాతీయ సానుకూల సంకేతాల ప్రభావంతో గతవారం స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. అదే ధోరణి ఈ వారం ప్రారంభమైన సోమవారం కూడా కనబరచాయి. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గడం, ప్రధాన కంపెనీల షేర్ల పుంజుకోవడం కూడా సూచీలకు కలిసొచ్చింది. దీంతో సూచీలు జీవితకాల గరిష్టాలకు చేరాయి. చైనాలో జీరో కొవిడ్ పాలసీకి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల కారణంగా ఆసియా షేర్లు సోమవారం ఉదయం స్తబ్ధుగా ప్రారంభమయ్యాయి. దీంతో మన సూచీలు కూడా స్వల్ప నష్టాలతో ప్రారంభమయ్యాయి. కాసేపటికే కోలుకున్నాయి. చైనాను కొవిడ్ పట్టిపీడిస్తున్న వేళ ఆ దేశ చమురు దిగుమతులు తగ్గే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గాయి. బ్యారెల్ క్రూడాయిల్ 2 డాలర్ల మేర క్షీణించడంతో దేశీయ సూచీలకు కలిసొచ్చే అంశంగా మారింది. దిగుమతులపై ప్రధానంగా ఆధారపడే మన దేశానికి ఇది ప్రయోజనం కలిగించే అంశంగా మారడంతో దేశీయ మార్కెట్లపై ఇన్వెస్టర్లలో సానుకూలత ఏర్పడింది. అంతర్జాతీయంగా బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 3.11 శాతం క్షీణించి 81.03 వద్ద ట్రేడయింది. ఉదయం సెన్సెక్స్ 62.077 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై చివరికి 211.16 పాయింట్లు లాభపడి 62,504.80 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 10 పాయింట్లు పెరిగి 18,562.75 పాయింట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఏసియన్‌పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.66గా ఉంది.






## కుమార్తె వల్లే బిస్లరీ అమ్మకం

**ముంబై, నవంబరు 28:** బిస్లరీ వ్యాపారాన్ని టాటాలు హస్తగతం చేసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ డీల్ విలువ దాదాపు రూ.7వేల కోట్లుగా ఉంది. నీటి వ్యాపారంలో అనేక సంవత్సరాల చరిత్ర కలిగిన కంపెనీ అమ్మాల్సిన పరిస్థితి ఎదుకొచ్చిందో తెలుసుకుందాం. బిస్లరీని తదుపరి స్థాయి విస్తరణకు తీసుకెళ్లేందుకు తగిన వ్యక్తి లేనందునే కంపెనీని విక్రయించాలని నిర్ణయించినట్లు బిస్లరీ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ చౌహాన్ తెలిపారు. అయితే ఆయన కుమార్తె జయంతి చౌహాన్ బిస్లరీ వ్యాపార వృద్ధిని దృష్టిసారించకపోవడం కూడా ఈ నిర్ణయానికి దారితీసినట్లు తెలుస్తోంది. అందుకే దశాబ్దాలుగా ఉన్న వ్యాపారాన్ని టాటాలకు విక్రయించాలని నిర్ణయించారు. శీతల పానీయాల వ్యాపారంలో రమేష్ చాలా అనుభవజ్ఞులు. తాజా ఒప్పందంతో రెండు సంవత్సరాల పాటు కంపెనీ నిర్వహణని చేపట్టి ఆ తర్వాత దానిని టాటా గ్రూప్‌కు అప్పగిస్తారని తెలుస్తోంది. ప్రస్తుతం దీనిపై చర్చలు చివరి దశకు చేరుకున్నాయి. టాటాగ్రూప్ బిస్లరీని బాగా నడుపుతుందని సెలహన్ కొద్దిరోజుల క్రితం అన్నారు. కంపెనీని అమ్మటం బాధాకరంగా ఉన్నప్పటికీ తప్పని పరిస్థితుల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బిస్లరీ ఒక లాభదాయకమైన కంపెనీ. కంపెనీకి సారథ్యం వహిస్తున్న రమేష్ చౌహాన్‌కు వారసురాలుగా ఒక కుమార్తె ఉంది. కానీ జయంతి ఫ్యాషన్ డిజైన్ కోర్సు చేశారు. దీనికి తోడు ఆమె లండన్‌లో ఫోటోగ్రఫీ, ఆధునిక డిజైన్‌లో తన ఆర్ట్‌కోర్సును పూర్తిచేశారు. అయితే 37 యేళ్ల జయంతి చిన్నప్పటి నుంచి విదేశాల్లోనే గడిపారు. అలా ఆమె తన 24యేళ్ల వయస్సులో తండ్రి బాటలో వ్యాపారంలోని అడుగుపెట్టారు. అలా 2011లో ముంబై కార్యాలయాన్ని పర్యవేక్షించడం ప్రారంభించింది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో కంపెనీ వ్యాపారాన్ని తరువాతి స్థాయికి తీసుకెళ్లేందుకు బిస్లరీని టాటాలకు విక్రయించాలని నిర్ణయించడం జరిగింది. జయంతి పూర్తిస్థాయిలో వ్యాపారంపై దృష్టిసారించలేకపోతున్నందున లాభదాయకంగా నడుస్తున్న కంపెనీని టాటాలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. రమేష్ చౌహాన్ 1969లో బిస్లరీ బ్రాండ్‌ను ఇటాలియన్ వ్యాపారవేత్త నుంచి ఈ కంపెనీని కొనుగోలు చేశారు. ప్రస్తుతం కంపెనీకి మొత్తం 133 తయారీ ప్లాంట్లున్నాయి.



## జిడిపి అంచనాలు ఎస్‌అండ్‌పి డౌన్





**న్యూఢిల్లీ, నవంబరు 28:** భారత్ జిడిపి వృద్ధిరేటు అంచనాల్లో ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్ సంస్థ స్టాండర్డ్ అండ్ పూర్ కోత పెట్టింది. 2023 ఆర్థిక సంవత్సరానికి గానూ 7శాతం వృద్ధి రేటు నమోదు చేయొచ్చని అంచనా వేసింది. గతంలో భారత వృద్ధి రేటు 7.3 శాతంగా ఉండొచ్చని పేర్కొన్న ఆ సంస్థ, తాజాగా అంచనాల్లో 30 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 2024 ఆర్థిక సంవత్సరం వృద్ధి అంచనాలను కూడా రేటింగ్ సంస్థ తగ్గించింది. ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించి 6శాతం వృద్ధి రేటు నమోదవ్వొచ్చని పేర్కొంది. ఈ యేడాది చివరి వరకు దేశ ద్రవ్యోల్బణం 6శాతం కంటే ఎగువనే ఉంటుందని తెలిపింది. ప్రపంచవ్యాప్త పరిణామాల కారణంగా పసిఫిక్ దేశాల సెంట్రల్ బ్యాంకులపై ఒత్తిడి కొనసాగుతుందని అంచనా వేసింది.

## వాహనాలకు మళ్లీ కొత్త రూల్స్

**న్యూఢిల్లీ, నవంబరు 28:** ప్రభుత్వ వాహనాల విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో ప్రభుత్వ పాత వాహనాలను స్క్రాప్‌గా మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆ వాహనాల్ని రద్దు చేస్తూ స్క్రాప్‌గా మార్చేలా ముసాయిదాగా నోటిఫికేషన్ జారీ చేసినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. 2023 ఏప్రిల్ 1 నుంచి దేశంలో 15యేళ్లు దాటిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాహనాలను రద్దు చేయనున్నట్లు ఆ నివేదిక తెలిపింది. రాష్ట్ర కార్పొరేషన్లు, రవాణా శాఖల బస్సులు, ఇతర వాహనాలకు ఈ కొత్త నియయం తప్పనిసరి. రాబోయే 30 రోజుల్లో దీనికి సంబంధించిన సూచనలు, అభ్యంతరాలను కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ కోరింది. 15 యేళ్లపైబడిన భారత ప్రభుత్వ వాహనాలన్నింటినీ స్క్రాప్‌గా మారుస్తామని, దీనికి సంబంధించిన విధి, విధానాల్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపినట్లు అగ్రికల్చర్ కార్యక్రమం 'ఆగ్రో విజన్' ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఓల్డ్ గవర్నమెంట్ వెహికిల్స్‌ను రద్దు చేస్తున్నట్లుగా ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన అధికారిక ఫైల్‌లో సంతకం చేశామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాన్ని అన్ని రాష్ట్రాలకు పంపాను. ఆయా ప్రభుత్వాలు రాష్ట్రస్థాయిలో వెహికల్ స్క్రాపేజ్ పాలసీని అమలు చేయాలని కోరారు.



## సిప్ ఇన్వెస్టర్లతోనే మెర్సిడెస్‌కు పోటీ

**ముంబై, నవంబరు 28:** లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడిస్ బెంజ్ భారత్‌లో ఇన్వెస్టర్ల 'సిప్' సాధనం తమకు పోటీ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సిప్ అనేది సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌కు సంక్షిప్త రూపం. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్ని రోజులకు ఒకసారి అంటే వారం, పక్షం, మాసం కోరుకున్నంత దీని ద్వారా ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. కానీ ఇప్పుడు ఈ సిప్ లగ్జరీ కార్ల అమ్మకాల వృద్ధికి అవరోధమని మెర్సిడిస్ బెంజ్ ఇండియా సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ సంతోష్ అయ్యర్ వ్యాఖ్యానించారు. బెంజ్ కార్లను సాధారణంగా ధనవంతులే కొనుగోలు చేస్తుంటారు. వారికి ప్రతి నెలా సిప్ రూపంలో పెట్టుబడులనేవి కార్ల కొనుగోలుకు అడ్డుకాబోవు. కనుక ఎగువ మధ్యతరగతి వారిని లక్ష్యంగా చేసుకుని సంతోష్ అయ్యర్ ఇలా మాట్లాడినట్లు తెలుస్తోంది. ప్రపంచంలో భార్ బిలియనీర్ల పరంగా మూడో అతిపెద్ద దేశం కావడం విశేషం. సిప్‌లు మాకు పోటీదారులు. సిప్ పెట్టుబడుల సైకిల్‌ను విచ్చినం చేయగలిగితే, భారీ వృద్ధి వస్తుంది అని అయ్యర్ చెప్పారు. కరోనా క్రాష్ తర్వాత ఈక్విటీ మార్కెట్లలోకి పెద్దఎత్తున రిటైల్ ఇన్వెస్టర్లు ప్రవేశించారు. వీరి రాకతో సిప్ పెట్టుబడులు కూడా పెరిగాయి. ప్రతి నెలా 12వేల కోట్ల రూపాయలు సిప్ రూపంలో ఈక్విటీ పథకాల్లోకి పెట్టుబడులుగా వస్తున్నాయి. విషయం ఏమిటంటే బెంజ్ కంపెనీ సెప్టెంబర్ తన చరిత్రలోనే అత్యధికంగా విక్రయాలు జరిగాయి. పాశ్చాత్య ప్రపంచంలో మాదిరిగా కాకుండా భారత్‌లో సామాజిక భద్రత రక్షణ పెద్దగా లేని విషయాన్ని సంతోష్ అయ్యర్ ప్రస్తావించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.